Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జానపద నృత్యకళ

డాక్టర్ చిగిచర్ల కృష్ణారెడ్డి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

313

कुल कांगड़ी विश्वविद्यालय

DONATION

Forwarded Free of Cost And
With the Complements of The
Department of Education,
Government of India, New Delhi

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జానపద నృత్యకళ

(Janapada Nrutyakala)

(1986లో శ్రీకృష్ణ దేవరాయ విశ్వవిద్యాలయం నుంచి పిహెచ్.డి. పట్టా పొందిన సిద్ధాంత వ్యాసం. Thesis awarded of the Degree of Ph D. from the Sree Krishnadevaraya University in the year 1986)

8312

డాక్టర్ చిగిచర్ల కృష్ణారెడ్డి
Dr. Chigicherla Krishna Reddy

ప్రచురణ :

జానపద యువకళాకారుల సంఘం
(రిజిష్టర్డ్ 245/88)
సుబ్బరావుపేట (పోస్టు)
ధర్మవరం మండలం, అనంతపురం జిల్లా.

ఈ గ్రంథం తెలుగు విశ్వవిద్యాలయంవారి ఆర్థిక సహాయంతో ముద్రింపబడింది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రథమ ముద్రణ - 1989

ప్రతులు : 1000

ముఖపత్ర రచన :
శ్రీ చంద్ర, శ్రీ కాలప్ప

వెల : రూ. 75-00

ప్రతులకు :

1. శ్రీమతి లక్ష్మీకాంత
C/o. చిగిచర్ల కృష్ణారెడ్డి
జానపద కళల శాఖ
తెలుగు విశ్వవిద్యాలయం
కళాభవన్, సైఫాబాద్, హైదరాబాద్-4

2. జానపద యువకళాకారుల సంఘం

3. విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్

ముద్రణ :
శ్రీ లక్ష్మీవేంకటేశ్వర పవర్ ప్రెస్
హిమాయత్‌నగర్, హైదరాబాదు-29

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



DONATION

పుట్టింది : సుబ్బరావుపేట. 1954 జులై 25.

చదివింది : సుబ్బరావుపేట - ధర్మవరం - అనంతపురం

వృత్తి : తెలుగు అధ్యాపక వృత్తి - 10-8-1981 నుండి 15-5-1987 వరకు శ్రీ వై.యస్. రాజారెడ్డి డిగ్రీ కళాశాల - పులివెందుల, కడప జిల్లా 16-5-1988 నుండి తెలుగు విశ్వవిద్యాలయం లలితకళా పీఠంలోని జానపద కళల శాఖలో అధ్యాపక వృత్తి.

జీవిత ధ్యేయం : రాయలసీమ జానపద కళారూపాల సేకరణ, కళారూపాల ప్రచారం, జానపద కళాకారులకు సహాయపడటం

ముద్రిత గ్రంథాలు :
1. ధర్మవరం తాలూకా జానపదగేయాలు
2. గ్రామీణ సంస్కృతి (అనంతపురం జిల్లా జానపద గేయాలు)
3. జానపద కళారూపం - చెక్కభజన
4. జానపద నృత్యకళ

అముద్రిత గ్రంథాలు :
1. జానపద కళారూపం —ఉరుములు
2. ,, —కోలాటం
3. ,, —గొరవయ్యలు
4. తిమ్మమ్మ మర్రిమాను బుర్రకథ
5. రాయలసీమ జానపద కళారూపాలు
6. జానపదుల ఆటపాటలు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆశీస్సులు

డాక్టర్ చిగిచర్ల కృష్ణారెడ్డిగారిని నేను చాలా కాలంగా ఎరుగుదును రెడ్డి గారు పదహారణాల జానపదుడు. పుట్టింది, పెరిగింది పల్లెసీమ అగుటవలన కృష్ణారెడ్డిగారు ఆడగలడు. పాడగలడు. జానపదుల సంగీత సాహిత్యములను, ఆచార వ్యవహారములను శ్రమించి పరిశోధించిన దిట్ట. కోలాటము, చెక్కభజన లాంటి జానపద నృత్యములను ప్రదర్శించి ప్రజాహృదయాలకు దగ్గరగా తీసుక వెళ్తున్న పరిశోధకులలో రెడ్డిగారొకరు. వీరు ఇదివరకే గ్రామీణుల సంస్కృతీ సౌరభములను వ్యాపింపచేశారు. జానపదుల గేయములలోని మధురిమలను రుచి చూపించారు. చెక్కభజనలోని జానపదుల కళాసొగసులను విరజిమ్మి పాఠకలోకమునకు అందించారు.

ప్రస్తుతము "జానపద నృత్యకళ" అను గ్రంథమును ఆంధ్ర సాహితీ ప్రపంచమునకు అందించుచున్నారు. జానపదుల నృత్యభంగిమలను, కొన్ని జానపదుల నృత్యములను ముఖ్యంగా రాయలసీమ మండలములోని నృత్యాలను పరిచయము చేస్తున్న ప్రథమ గ్రంథమిది. జానపద విజ్ఞానకాంతులను ప్రసరింపజేస్తూ, ఇంకా కృషి చేస్తూ జానపద కళాసరస్వతిని ఇంకెన్నో అలంకారములతో అలంకరింపజేయగలడని ఆశిస్తున్నాను. అందుకై రెడ్డిగారిని ఆశీర్వదిస్తూ ఆ పరాత్పరుడు దీర్ఘాయురారోగ్యములను ప్రసాదించగలడని కోరుకుంటున్నాను.

ఇంతటి ఉత్తమ గ్రంథాలను పాఠకలోకమునకు అందించినందులకు కృష్ణారెడ్డిగారిని హృదయపూర్వకముగా అభినందించుచున్నాను.

ఆచార్య బిరుదురాజు రామరాజు

చిక్కడపల్లి, హైదరాబాదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శుభాశీస్సు

బిరుదు పట్టాల జోలికి, భేషజాల పాలికి పోకుండా జానపద వాఙ్మయోద్ధారకులు ఎందరో మహానుభావులు సలిపిన కృషికి ఫలితంగా తెలుగునాట జానపద కళా క్షేత్రంలో ముక్కారు పంటలు పండుతున్నవి. పరిసర రాష్ట్రాలలోను, పరాయి సీమలలోను ఈ ముఖంగా సాగుతున్న పరిశోధనా పద్ధతులను ఆకళింపు చేసుకొని తమదైన ప్రతిభావాన్ని విభవాన్ని జోడించి మన యువ పరిశోధకులు త్రివిక్రమ క్రమంలో పరిక్రమిస్తున్నారు. "అహం పూర్వ మహం పూర్వ"మ్మని పోటాపోటీలు పడి పరాక్రమిస్తున్నారు. ఇట్టి వారిలో ఏతత్కృతికర్త డాక్టర్ చిగిచర్ల కృష్ణారెడ్డి ఒకరు. శాస్త్రీయమైన అవగాహనను మరింతగా పెంపొందించుకొని, ఇతోఽధిక సాధన సంపత్తిని సమకూర్చుకుని డా॥ రెడ్డి ఉదాత్త కృషీవలుడై ఉద్యమిస్తారని ఆశిస్తున్నాను.

నవంబరు 1, 1989
హైదరాబాదు

ఆచార్య తూమాటి దోణప్ప

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆశీస్సు

జానపద వాఙ్మయ కళారంగాలతో విడదీయలేనంతగా ముడిపడ్డ వ్యక్తి డా॥ చిగిచర్ల కృష్ణారెడ్డి. పరిశోధనం, అధ్యాపనం, ప్రయోగం- ఈ మూడు విభాగాల్లో కృష్ణారెడ్డి జానపదుల జీవితాల్నే ఎన్నుకున్నాడు. తెలుగు విశ్వవిద్యాలయ అధ్యాపకుడుగా కూడా వీటితో ప్రగాఢ బంధం పెంచుకున్నాడు.

కృష్ణారెడ్డి ప్రచురిస్తున్న 'జానపద నృత్యకళ' కేవలం ఇంతవరకున్న సామగ్రిమీద ఆధారపడింది కాదు. అతడు స్వయంగా సేకరించిన ఎన్నెన్నో పల్లెపాటలు ఈ పుస్తకంలో పీట వేసుకున్నాయి.

కృష్ణారెడ్డికున్న ఈ జానపద వాఙ్మయ జిజ్ఞాస మరింత ఎదిగి మరికొన్ని మౌలిక రచనలకు బాసె కట్టాలని ఆశిస్తున్నాను. ఇదే నా ఆశీస్సు.

ఆచార్య సి. నారాయణరెడ్డి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శుభాకాంక్ష

డాక్టర్ చిగిచర్ల కృష్ణారెడ్డిని నేనెరుగుదును. మనిషి వినయశీలి. తెలుసుకుందామనే జిజ్ఞాసను కాపాడుకుంటున్న నిత్యవిద్యార్థి.

ఆయన ప్రచురించిన 'ధర్మవరం తాలూకా జానపద గేయాలు' గ్రామీణ సంస్కృతి, 'జానపద కళారూపం - చెక్కభజన' అనే పుస్తకాలను చూచాను. ఇపుడు తిరిగి ఈ జానపద నృత్యకళల మీద మక్కువ పెంచుకొని, మిక్కిలిగా శ్రమిస్తున్న ఈ యువపరిశోధకునకు తెలుగు విశ్వవిద్యాలయంలో ప్రవృత్తికి అనుగుణమైన వృత్తి లభించడం చక్కటి సంవిధానం. విషయగ్రహణం చేసి పరిశీలనాత్మక దృష్టితో దాన్ని విశ్లేషించడమేగాక 'కోల' చేతబట్టి స్వయంగా 'కోలన్నల్ని', చెక్కభజనల్ని మొ॥ వాటిని నడిపించడం ఇతనిలోని ఒక విశిష్టత. గొంతెత్తి మధురంగా, జానపద పద్ధతుల్ని చెదరగొట్టకుండా, పైపై మెరుగులు లేకుండా వాటిని పరిరక్షించుకుంటూ, పాడగలగడం ఇతని ప్రత్యేకత.

ఇక ఈ పుస్తకాన్ని గురించి! నాలుగైదు సంవత్సరాల క్రిందటిదాకా, జానపద సాహిత్యాధ్యయనానికి విద్యార్థి ఎక్కువగా ఇంగ్లీషు హిందీ పుస్తకాలను ఆశ్రయించవలసి వస్తుండేది. ఏదో నాలుగైదు పుస్తకాలు తప్ప తెలుగులో కాని, తెలుగు జానపద సాహిత్యాన్ని గురించి కాని, తెలుగు జానపద సాహిత్యాన్ని గురించి కాని, సమాచారం విరివిగా అందేది కాదు.

కాని ఈనాడు జానపద విజ్ఞాన రంగంలో పరిశోధన విశ్వవిద్యాలయాల్లో ముమ్మరంగా సాగుతోంది. పరిశోధకులు ఈ రంగంలో ప్రవేశించి వివిధ విషయాల మీద తమ దృష్టిని వ్యాప్తం చేశారు. చేస్తున్నారు తొలిరోజుల్లో ఎక్కడో బిక్కుబిక్కుమంటూ ఐచ్ఛిక విషయంగా మాత్రమే పరిమితమయిపోయిన ఈ రంగం, ఈనాడు విశ్వవ్యాప్తిని పొందగలుగుతోంది. స్నాతకోత్తర స్థాయితో ప్రారంభించి, పరిశోధక విద్యార్థుల ప్రావేశిక పరీక్షలలో నిలదొక్కుకుని, ముందు ముందు ఔద్యోగిక పరీక్షలలో కూడా తప్పనిసరి స్థానాన్ని పొందే దిట్టవుతనాన్ని సంతరించుకుంటున్నది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అసలు ఏ మనిషయినా వర్తమానాన్ని ప్రేమిస్తూ, భవిష్యత్తుపై ఆశ పడ్తూ, ఊరుకొనడమేకాక, గతాన్ని తెలుసుకుని పొంగడమూ చేయవలసిన పనే! నీవెవరో తెలిస్తే తప్ప నీవింత ఎత్తుకు ఎదిగిన శ్రమవల్ల కలిగే ఆనందలబ్ధి పరిపూర్ణంగా అనుభవయోగ్యం కాదు.

జానపద విజ్ఞానాధ్యాయనం మనిషికి అతని గతాన్ని అద్దంలో చూపిస్తుంది.

పరిశోధకుడు తన పరిశోధనా ఫలాన్ని మూటకట్టి అటకకెత్తకుండా మథించి నలుగురికీ ఈనాడు పంచగలుగుతున్నాడు. అందుకు తెలుగు విశ్వవిద్యాలయం వారి ఆర్థిక సహకారం ఒక కారణమని ఇక్కడ చెప్పడం అస్థానపతితం కాబోదు.

ఈనాడు తెలుగులో జానపద విజ్ఞానాధ్యయన ఫలాలుగా ఎన్నో గ్రంథాలు వెలువడ్డాయి. ఎంతో విస్తృతంగా జరిగిన క్షేత్రకార్యం (Field Work) వలన జానపద గేయాలు, కథలు, ప్రదర్శన కళారూపాలు, గ్రంథస్థం కావించబడ్డాయి. ఇప్పుడు జానపద పరిశోధకులకు, తెలుగులో అకర గ్రంథాలకు కొరతలేదు, విశ్లేషించడానికి వీలైన పాఠాలు (Texts) కూడా ఎక్కువగా లభిస్తున్నాయి.

అటువంటి గ్రంథాలలో ఈ జానపద నృత్యకళ ఒకటి. ఇందులో చిగిచర్ల కృష్ణారెడ్డి నృత్యకళకు సంబంధించిన సాంప్రదాయిక కళామూలాలను ఆటవిక మూలాలను వివరించడం జరిగింది. మానవ సమాజ చరిత్ర ప్రక్రియలో తొలి భూమిక అడవి. మలిభూమిక జానపదం. మూడవది నగరం. నాగరిక స్థితిలో సంస్కృతి అభివృద్ధి చెందుతున్నప్పుడే మనం ఈనాడు సాంప్రదాయక (Traditional) కళ అంటున్న రూపం అభివృద్ధి చెందింది దీనికి భూమికలైనవి ఆటవిక జానపద రూపాలే. ఈ ప్రక్రియాన్ని దృష్టిలో ఉంచుకునే జానపద నృత్యకళను, అక్కడక్కడా తికమక పడకుండా కృష్ణారెడ్డి విశ్లేషించినట్లే తోస్తున్నది. కానీ ఈ విశ్లేషణకి మరింత గాఢత, విపులీకరణ అవసరం.

రచయిత, జానపద నృత్య భేదాలలో వ్యష్టి, సమష్టి నృత్యాలను, చక్కగా వింగడించారు. నామాలసింగడు, యామయ్యసాములు, లంకిణీ నృత్యాల వంటి వ్యష్టినృత్యాలు ఆంధ్రప్రదేశ్‌లో అన్ని ప్రాంతాలకు చెందినవి కావు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అటువంటి ప్రాంతీయ నృత్యభేదాలను వివరించడం బాగుంది. సర్కార్ ప్రాంతంలో 'వాలకం'తో పోలిన 'నామాల సింగడు' జ్ఞాపకం ఉంచుకోదగ్గ వ్యష్టి ప్రక్రియాధోరణి ఇందులో నాలుగో అధ్యాయం నిజానికి ఈ గ్రంథానికి ఆముఖంగా ఉండవలసింది. ఈ అధ్యాయంలోనే ఔత్తరాహనృత్య కళలతో తులనాత్మకతను చూపించడం జరిగింది. తులనాత్మకాధ్యయనం పేర మరింత విపులంగా ఒక అధ్యాయం వెలువడి ఉంటే బాగుండేది.

కొన్ని క్రొత్త జానపద నృత్యధోరణుల్ని పరిశోధకుల ముందుకి తెచ్చిన ఈ గ్రంథానికి నా ఆహ్వానం. గ్రంథకర్తకు నా శుభాకాంక్షలు.

హైదరాబాదు
19-10-89

ఆచార్య నాయని కృష్ణకుమారి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"జానపద కృష్ణుడు"

"19వ శతాబ్ది చివరిదాకా ఆంగ్ల పల్లీయులకు సొంత కళాసంపద ఉండేది. దానికి మూలాలు ఏ గతంలోనో ఉన్నాయి. నేటికీ సృజనాత్మకంగా సజీవంగా బ్రతికిన కళాసంపద అది పాటలు- ఆటలూ ఆయా ఋతువుల్లో విందులు- వినోదాలు- నాటకాలు అన్న వ్యావసాయిక వృత్తితో ముడిపడినవీ అద్భుత విషయకాలూ (Magical) ఇంత విస్తృత కళాప్రపంచం ఒక్క తరంలో సమూలంగా విధ్వంసం చేయబడింది ఇంగ్లండులో.

1870లో వచ్చిన విద్యాశాసనంతో పట్టణవాసుల కనుగుణమైన విద్యా వ్యాసంగం పల్లీయుల నెత్తిన రుద్దబడటంతో పల్లీవైభవం కళాసంపద అంతా నాశనమై పోయింది. పట్టణ నివాసమే ప్రమాణమై పోయింది. విద్యావ్యాసంగానికి పారిశ్రామిక వ్యాపారవృత్తి పెత్తనం క్రింద వ్యావసాయిక జీవనం పూర్తిగా దెబ్బ తిన్నది. 1870-1900 మధ్య జరిగిన ఈ దారుణమైన సంఘటనలో కొంత తెలిసీ- కొంత తెలియని తనముల్నా- జరిగిన నష్టం మాత్రం- ఒక నాగరకతా సంస్కృతి నాశనం కావటం.

దీనితోపాటు పట్టణాల్లో ఉన్న పేదవారికీ ఒక జానపద కళాసంపద ఉంది. అదీ (Magical) అద్భుతాంశకమే. పారిశ్రామిక లోహముష్టికి మతాతీత వ్యవస్థానామం క్రింద అదీ నలిగిపోయింది. 1900 నాటికి అతీంద్రియ శక్తులతో ముడిపడిన Magical- జానపద కళలన్నీ మట్టిలో కలిసిపోవడం జరిగింది. మాజికల్ కళలమీద ఆధునిక నాగరికత అలా తన కసి తీర్చుకొన్నది పల్లీయుల మనస్సులావిధంగా రిక్తగృహాలై పోయాయి.

ఈ కళాసంపద మాజికల్ తప్ప సొలంకారం కాదు అది సంప్రదాయ బద్ధం. అంటే కాలమానంతో ముడిపడిన ఆర్తవ- ఋతుసంబంధమైన కృషితో- పండగలతో పబ్బాలతో ముడిపడిన కళ. ఈ కళాకారులు పారిశ్రామిక నాగరి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కతలో దోచుకోబడ్డారు. వారి సంప్రదాయం గొడ్డలితో నరకబడిన కొమ్మలు-బోదెలై పోయింది. తిరిగి ఆ చెట్టు పుష్పించదు.

ఈ కళ మాజికల్ తప్ప అలంకారాది శాస్త్ర సామగ్రితో కొలవబడేది కాదు. అది కర్మకాండా బద్ధమైనది. దీక్షావిధి- (ఇనీషియేషన్) కి సంబంధించింది. అతీంద్రియ శక్తులను వికసింప చేయటానికి ఆ ఆటాపాటా వచ్చాయి తప్ప మన సాహిత్య విమర్శాసూత్రాలిక్కడ పనికి రావు. వాటికోసం అది పుట్టలేదు. అది కల్గించే భావోద్రేకాలు నిత్య జీవితానికి తోడ్పడేవి. ఇది వినోద కళలో ఉండదు. **The Various and Complicated magic which sorrounds and accompanish the agriculture of a peasant society expresses that societies emotions towards its flocks and herds, its crops and the instrumenis of its labeur or rather evoks in its members at each critical point in the calender that emotion, from among all these which is appropriate to the corresponding phase as its annual work–**

మా మాటలన్నీ కళాసూత్రాలన్న గ్రంథంలో R.G. కోలింగ్‌వుడ్ వ్రాసినవే. వాటినతడు ఆంగ్లదేశ సంబంధంగా చర్చించాడు. ఇందులో జానపద సంపద కాల/పంచాంగ (Calendar) సంబంధం కావటంవల్ల ఆర్తవ కళ.

పై విషయ విశ్లేషణ ద్వారా రెండంశాలు రూఢి అవుతున్నాయి.

1. పారిశ్రామిక విద్యావిధానం - నాగరికతవల్ల జానపద కళ మరణించింది.

2. అది మాజిక్ కళ తప్ప వినోదాత్మకం కాదు. ఆలంకారికం కాదు.

కాల సంబంధమనటం వల్ల అది క్రతుకళ (ritualist) తప్ప కావ్య నాటక కళ కాదు. అంటే కాలగమనం ద్వారా ఏర్పడుతున్న పండుగలు-పబ్బాలు ఏటితో ముడిపడి వ్యావసాయిక జీవన విధానాన్ని ఒక చేత్తో మరొక చేత్తో పద్యాదులను పట్టుకొని నడిచిన కళ జానపద కళ. మత- మతాతీత వ్యవస్థావిభేధం ఇక్కడ చేయటానికి వీల్లేదు.

జీవిత గమన ప్రేరణకు మూలం అవిష్కృత సుప్త చైతన్యం. ఇది

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జాగ్రచ్చైతన్యంతో సమన్వితమైనపుడు జీవితంలో భౌతికాభౌతికల విభేదం లేదు.

"భారతీయ జీవన విధానంలో పర్వదినాలు కీలక స్థానాన్ని ఆక్రమిస్తున్నాయి. అవి కాల (Calendar) సంబంధాలు. శరన్నవరాత్రులు- చైత్ర నవ రాత్రులు సంవత్సర కాలాన్ని రెండు అయనాలుగా పక్షాలుగా చీల్చిన బిందువులు. కాలమాత- కాలకృష్ణపక్ష ప్రతీక- సృష్టి పూర్వదశకూ ప్రతీక. శుక్ల పక్ష = వ్యక్త సృష్టికి ప్రతీక హైమవర్ణ దుర్గ ప్రతీక. కనుకనే కృష్ణ- శుక్లాష్టమీ తిధులు దేవీతిధులు.

This dark/luminous duality is charactiristic of the Goddess and Centrol to her myth as cosmic deity. Both aspects are essential tc the cult of Devi and manifest themselves in turn with the waning and waxing of the moon.

ఏకాదశి తిధులు విష్ణుదేవతాకములైనవి. శయన ఏకాదశి ఆషాఢ శుక్లం- ఉత్థాన ఏకాదశి కార్తీకంలో. ఇందులో మొదటిది ప్రధానం. అది విష్ణువు ఆద్యాశక్తి గర్భంలోకి ప్రవేశించటానికి ప్రతీక. కనుక పు(పూ)రి[1] రథ యాత్రోత్సవం ఆనాడే జరుగుతుంది.

కృష్ణజన్మాష్టమి వంటివి దేవీమాసమైన శ్రావణంలో రావటం- ఆ రోజు కాళికాదేవికి ప్రధానం కావటం ఇద్దరి సమైక్యాన్ని సూచిస్తుంది. దీపావళి గోవర్ధన పూజా సంబంధం కావటం- రాసక్రీడాదులు- పశుపూజోత్సవాలు- ఈ క్రీడా మండలమంతా- గోపకుల (Postoral Castes) జీవన విధానంతో ముడిపడినదే."

ఈ విషయం The Divine Consort అన్న పుస్తకంలో Vawalevillo వ్రాసినది. (వివరాలకు ఆ గ్రంథం సంప్రదించాలి.)

---

1. ఇది బుద్ధక్షేత్రం. ఆ కాలంలో దీనిపేరు దంతపురి. బుద్ధుని దంతాన్ని నిక్షేపించి స్తూపం కట్టారట. అందుచేత అది దందపురి. తరువాతి కాలంలో అది వైష్ణవ క్షేత్రంగా మారిపోయింది. అందుచేత అది పురి తప్ప పూరి కాదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇదంతా పంచాంగ - కాలెండరుతో ముడిపడిన విషయము ఉత్సవాలు - ఆటలు - పాటలు ఈ మండలమంతా జీవనోత్సాహాన్ని కల్పించే కళా జీవన విధానం.

ఈ నేపథ్యంలోనే జానపద కళా సంపత్తిని సమీక్షించాలి, తప్ప కావ్య విమర్శ చట్రంలోనో - భౌతిక దృష్టితోనో వివేచించరాదు.

ఆధునిక జానపద నృత్యం కర్మకాండకు సంబంధించింది. దానినుండి భరతాదులు రస నాట్యాన్ని మలిచారు ఇది రసరమ్యం ఈ విషయాన్ని సూచిస్తూనే మహర్షి-

ఋగ్వేదం నుండి పాఠ్యాన్ని - సామం నుండి గీతాన్ని యజుస్సులనుండి అభినయాన్ని - అథర్వం నుండి రసాన్ని గ్రహించానని చెప్పిన శ్లోకం యాజ్ఞిక నేపథ్యంలో క్రతునర్తనాధారంగా కావ్య నాట్యం. వచ్చిందని చెప్తున్నది. (దీన్ని గురించి డా॥ పాటిబండ మాధవశర్మగారు తమ ఛందః శిల్పంలో అపూర్వంగా వ్యాఖ్యానించారు) కాళిదాసు మాళవికలో ఇదే విషయాన్ని వ్యాఖ్యానిస్తూ నాట్యం చాక్షుష యజ్ఞమన్నాడు. యజ్ఞం కర్మకాండ సంస్కృతికి సంబంధించింది. కనుక భరతనాట్యం పూర్వరూపం యాజ్ఞిక క్రతు నర్తనం. అది అతీంద్రియ శక్తులను జాగృతం చేసే ఒక దీక్షా విధి. ఆటవిక నృత్యం దీనికి సంబంధించిందే నంటాడు యూంగ్.

ఇక్కడ అన్య విషయమైనా ప్రస్తావించుకోక తప్పదు. గర్జీఫ్ అన్న ఒక పాశ్చాత్య మహాయోగి ఆసియా ఖండంనుండి ఈ క్రతునర్తనాలను పాశ్చాత్య దేశాలకు తీసుకొనిపోయి అవి యోగాభ్యాస ప్రక్రియలని ప్రచారం చేసాడట. ఈ యుగారంభంలో (ఆయనకంటె చాలా ముందున్న వేజమ్ బ్లావట్కీ కాలజ్ఞానం చెప్పిందట ముందు ముందొక పాశ్చాత్య యోగి వచ్చి ఆసియా నాట్య కళ యోగ ప్రక్రియగా ప్రచారం చేస్తాడని. తర్వాత అలాగే జరిగిందట. చూ. కెన్నెత్‌వాకర్ రాసిన గర్జీఫ్ అన్న గ్రంథం) కనుక భరతనాట్య పూర్వరూపం క్రతునాటం. రాసక్రీడాదులు - జాయపసేనాని ప్రస్తావించిన దేశి నృత్యభేదాలన్ని జానపదకళలే. క్రతు సంబంధాలే కాక పర్వ, సమన్వితాలే.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ నేపథ్యంలో ఈ గ్రంథంలో ప్రథమాధ్యాయం వ్రాయబడటం చాలా మెచ్చుకోదగ్గ విషయం. పుట ౯ లో చెప్పబడ్డ అంశం చాలా అందమైనది. అంటే గొప్ప నిజం. పాశ్చాత్య జానపదకళలో కోల్పోయిన దైవీ స్పృహ భారతీయ కళల్లో అంటే భరతనాట్యంలో క్రతురూపం పోలేదు. అదేపైన కాళి దాసన్నమాట లాస్యతాండవ భేదంగా వున్న నాట్య వ్యాఖ్యలో శ్రీమదభినవులు- "కొంచెం లాస్యానికే అమ్మవారు సంతోషిస్తుంది. ఇంత తాండవానికి అయ్యవారానందపడతారు." అన్నమాట రసనాట్యాన్ని తిరిగి క్రతునర్తనానికి లంకె పెట్టడమే. ఈ నాట్యం పవిత్రం. అతీంద్రియ స్పృహాళువైన మానవ నిర్మాణం. కనుకనే భారతీయ కళలన్నిటికీ నాట్యమే మూలం. శిల్ప- చిత్రలేఖనాదులకు- సాహిత్యానికి భంగిమలేని శిల్పం భారతదేశంలో లేదు. ఉన్న శిల్పం పాశ్చాత్య దేశాల్లో లేదు. (అక్కడి తీరుని వేరుగా చూడాలి.) కళను వేరుచేసేది భంగిమ. ఇందుకే నాట్యమంటే రసమే నన్నాడు. రసర్షి గుప్తశ్రీపాదులు. అంటే నాట్యం సర్వకళాధారమనీ ఆ నాట్యం శివపార్వతుల నుండి- కృష్ణుని నుండి వ్యాపించిందని చెప్పటంలో (చూ. పుట. ౩౫ గంగాదేవి- విషయం) క్రతు సంబంధాన్ని నాట్యం కాపాడుకోవటమేనని తాత్పర్యం.

ఇందుకే గంగావతరణ కథవంటి వాటినీ అభినయించే లక్షణం నాట్యంలో ఉంది. భరతార్ణవంలో దీని విషయముంది. నాట్యం ఆరాధనా విషయంగానే భారతీయుడు భావించాడనటానికి దేవాలయాల్లో దాని ఉనికినిబట్టి గుర్తించాలి. (ఇవ్వాళ నాట్యశాలల్లో దీని ప్రయోగ విషయం క్రతు తత్త్వాన్ని త్రెంచుకొన్న ప్రదర్శన) ఇందుకే బాణుని కథలో బాణుడు తన చేతులను నరికినప్పుడు కృష్ణుడు- శివప్రీతిగా నర్తించాడని హరివంశం చెప్పటం- నర్తనం ఆరాధనా విశేషమనటమే. తాత్పర్యమేమంటే నాట్యం రసరమ్యమైనా- అది తన పూర్వ కర్మకాండా స్పృహను కోల్పోలేదని- (ముద్రలు వంటివి యోగంలోను- నాట్యం లోనూ ఉండటం- నాట్యం యోగంగా అభినవ భారతి వ్యాఖ్యానించటం శిల్ప విశేషాలు ఎన్నో దీనికి తార్కాణాలు.)

జానపద నృత్య లక్షణాలను ఈ గ్రంథకర్త ౬1వ పుటలో సరిగ్గానే ఉల్లేఖించాడు. కానీ ౬వ లక్షణం సరిగా వాగ్బద్ధం కాలేదు. అటవిక నృత్యం వారి జీవితంలో ఒక అంశం కాదు. వారి జీవిత ఆధారసూత్రం ౬౮వ పుటలో ఈ మాట అన్నారు వారి జీవితమంతా నాట్యమేనని. నాట్యమంటే భావాభి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వ్యక్తీకరణను అభినయం ద్వారా చేయటమేకాక- జీవన విధానాన్ని అతీంద్రియ విషయంగా భావించటం. కనుకనే అటవికులు వేటాడే ముందుగా జంతువు బొమ్మను రంగులతో భూమిమీద చిత్రించి- దానిని ఈటెతో క్రుమ్మినట్లుగా వ్రాసి- తర్వాత జంతువును వేటాడుతారట. ఒకసారి ఒక పాశ్చాత్యు డొక అడవిలో జంతువును కాల్చి చంపితే ఆ అటవికులతనిని దండించ బోయారట. ఈ విషయం యూంగ్ వ్రాస్తూ వారి జీవితమంతా క్రతువే మనకది అర్థంకాని భాష అన్నాడు. ఈ ప్రేరణ వారి కదలికలో ఉన్నందువల్ల అది నృత్యం. సామూహికత నృత్య ప్రధాన లక్షణం కావటంలో చారిత్రక- మానసిక దృష్టు లున్నాయి. వారి జీ-తం అభద్రం కనక కలిసికట్టుగా జీవించటం. జానపద మనస్తత్వంతో వ్యష్టి దృష్టిలేదు. జానపదుడంటే గ్రామంలోని వారంతా ఒకే వ్యక్తిగా జీవించటం. వాడికి మనస్సుండదు. ప్రవర్తనకు ప్రేరణ హృదయం. కనుక ఉమ్మడి బ్రతుకు క్రతువు వ్యష్టిజీవనం వారి శ్రామిక నాగరికత నుండి ఏర్పడిన శాపం. జానపదుడంటె రాసక్రీడలో నర్తించే ఏ వ్యక్తి వ్యక్తికాక సమష్టి ప్రతినిధి అసమిష్టిభావం జానపదం.

ఆనాటి నృత్యాన్ని ఈ గ్రంథకర్త చెప్పిన తీరులో క్రమవిధానముంది. సామాన్యంగా గ్రామీణ సంస్కృతి శక్తి దేవతా సంబంధం. గ్రంథ సంస్కృతి పురుష సంబంధం. మతాల్లో ఆచార్యమతాలు- పీఠాలు ఇవన్నీ **acadamic** మతాలు. గ్రంథ ప్రాధాన్యం కలవి: అపండితులైన జానపద మతం అనుభవ ప్రమాణం తప్ప గ్రంథప్రమాణం కాదు. ఇది అమంత్రకం. పూజారులు అబ్రాహ్మణులు. ఇది వ్రాత్య/వామ/సంప్రదాయంగా ప్రాచీనులు గుర్తించారు. (అథర్వవేదంలో వ్రాత్య సంప్రదాయం గొప్పదిగా స్తుతింపబడినది.) ఇక్కడ తమ ఆహార పానీయాలు శక్తికి నైవేద్యంగా అర్పించబడటం వల్ల కల్లు-మాంసం నివేదన వస్తువులు కావటం **acadamic** మతాల దృష్ట్యా తప్ప గ్రామీణ సంస్కృతిలో వేదసంస్కృతిలో నిర్దుష్టాలు. కనుక వీరి చేష్టల్లో కామ స్పర్శ ఉండటమూ క్రతు విషయమే. కల్లుకోసం చెట్టుకు పెట్టే కత్తిగీత స్త్రీ మర్మాంగం లాగా ఉంటుందన్న (పు. ౫౯) మాట వెనుక మనస్తత్వ శాస్త్ర రీత్యా చాలా విచారణ జరగాల్సి ఉంది. వామాచారంగా పండిత బ్రువులు- **acadamic** ఆచార్యులు కొట్టిపారవేసిందంతా చాలా శాస్త్రీయమైన విషయంగా ఆధునిక పరిశోధనలు వెల్లడిస్తున్నాయి. ఇందుకే జానపద గేయాల్లో బూతు చోటు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చేసుకున్నది. క్రతురూప పర్వదినాల్లో ఉచ్చరించిన బూతు- దేవతార్పితంగా భావించుటవల్ల మనిషి మనస్సులో ఒక కెథారిసిస్. కామభావంలో ఉత్కృష్టతా- [1] ఉత్తీరణీకృతి జరిగి- మనస్సు లోపలి పొరలన్ని క్షాళితాలై మనిషిలో స్ప్రెషన్ లేకుండా పోతుంది. ఎకాడమిక్- మతాల్లో స్ప్రెషన్ ఎక్కువ. సన్యాస బ్రహ్మచర్య వ్రతాది రూపాల్లో అది సంభవిస్తుంది. ఇందుకే సన్యాసం గొప్పదనుకొన్న మత ప్రభావంచేత- అదొక సాంఘిక ఉత్కృష్టతగా భావించినవాడు సన్యసించి- మనస్సులో కోర్కెలన్ని చంపుకోవడం వల్ల- క్షాళనం జరగనందు వల్ల- వాడి తరంలో భవిష్యత్తులో వచ్చినవాడు మహావ్యభిచా రవుతున్నాడు. మనం వీణ్ణి దోషిగా భావిస్తాం. కానీ ఆ దోషం బలవంతపు [2]సన్యాసాన్ని స్వీకరించి సంఘంలో గొప్పగా చెలామణి అయినవాడి తాత దోషం. ఈనాటి తిరుగుబాటంతా ప్రాచీన సంప్రదాయం పేరున జరిగిన స్ప్రెషన్- తిరగబడటం. ఈ దృష్టితో చూస్తే కామక్రతువు అర్థమవుతుంది. కామశిల్ప రహస్యం బోధపడుతుంది. కనుక అమాయక గ్రామీణ సంస్కృతిలో బూతుక్రయ రూపాంశం. పది మంది సంతానాన్ని కని సన్యసించటం- లేదా కామాన్ని జయించాలని ఉపన్యసించటం లాంటి ఆత్మ వంచనలక్కడ ఉండవు. వారి సంస్కృతి నేటివారికర్థం కాదు. కారణాలనేకం (1) తంత్రమతంలో వామాచారం లౌకిక కామాన్ని దివ్యకామంగా పరిణమింప చేసిన లక్షణముంది. దాని మూలాలు ఈ గ్రామ దేవతోత్సవాల్లో ఉంది. పండితులు దీన్ని నిరసించడానికి కారణం అనుభవంలేని పాండిత్యం దృష్టితో తప్ప అన్యం కాదు. **The Devine Consort** అన్న గ్రంథంలో- ఈ విషయానికి సంబంధించిన- (గుడిచౌటిక- అన్న వ్యాసంలో) ప్రస్తావనముంది.

౮౪వ పుటలో ఆనాటి నృత్యమేలా ఒక పండుగతో ముడిపడి ఉందో ఈ గ్రంథకర్త ఒక కథ చెప్పాడు. దేవతకు ఎనుబోతును బలివ్వడం వెనుకనున్న కథలో మహిషాసురమర్దిని కథ ఎంత అందంగా దాగి ఉందో భావించాలి.

---

1. పర్గేషన్ నీచ మనస్సు ఉచ్చ భావనగా పరిణామం పొందే విధానం - క్రియ రూపకళా లక్షణం.

2. ఇందుకే డా॥ ఆనందకుమార స్వామిగారు 'ఆధ్యాత్మిక గురువు కావాలనుకునేముందు నీకు **Intellective Preparation**' వుండా 'లన్నారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

(ఆ కథా పరమార్థమేమిటో వేరే చూచుకోదగింది.) ఎనుబోతును నరకటం దాని కుడికాలును తెగిన తలనోట్లో కుక్కటం - తర్వాత ఆ నెత్తుటితో అమ్మ వారికి బొట్టుపెట్టడం -

పోర్మిహిషున్ నిజాంఘ్రిగల బోటన వ్రేల్తుదమట్టుపెట్టిమున్
పేర్మిదదంగమున్ మెదిచి పెట్టిన నెత్తురు బొట్టువోలె - జ్యో
తిర్మయ వీక్షణం బలికదేశితమునం గల దుర్గ -

అన్న రామకృష్ణుని పద్యాన్ని గుర్తుకు తెస్తున్నది. రాయలసీమలో చాలా దుర్గాల్లో అనేక స్థలాల్లో ఈ మహిషమర్దిని బొమ్మలు చూచాను.

ఈ కథను ఆసాదివారు 9 రోజులు చెప్పటం నవరాత్రోత్సవాలతో సంధించదగ్గ విషయమేమో చూడాలి.

ఆసాది. ఉరుములు- కీలుగుఱ్ఱం- కోలాటం- అందులో భేదాలు- వీటి వివరణ ఈ గ్రంథంలో చాలా అద్భుతంగా వ్యాఖ్యానింపబడటం చూస్తే కృష్ణారెడ్డి కేవలం పరిశోధనేకాక అందులో జీవించే మనస్తత్వం కలవాడని తెలుస్తున్నది. ఇతడు ఈ జానపద సాహిత్యకళా రంగంలో 4, 5 పరిశోధన గ్రంథాలు ముద్రించాడు.

1) ధర్మవరం తాలూకా జానపదగేయాలు 1984
2) గ్రామీణ సంస్కృతి (అనంతపురం జిల్లా జానపదగేయాలు) 1987
3) జానపద కళారూపం - చెక్కభజన 1989
4) జానపద నృత్యకళ 1989

అముద్రితంగా 5, 6 ఉన్నాయి.

1) జానపద కళారూపం గొరవయ్యలు
2) జానపద కళారూపం ఉరుములు
3) జానపద కళారూపం కోలాటం
4) జానపద కళారూపం ఆసాదులు
5) తిమ్మమ్మ మర్రిమాను - బుర్రకథ
6) జానపదుల ఆటలు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇదంతా అతనికి విద్యమీద ఉన్న పరిశోధన దృష్టికంటె అందులో జీవించటాన్ని చిత్రించటం కోసం చెప్పబడింది. 1) పరిశోధన వేరు, 2) అదే తిండిగా - తపస్సుగా బ్రతకటం వేరు. తోలుబొమ్మలాటలు రవీంద్రభారతిలో ప్రదర్శించవచ్చు. కాని పల్లెలో చూసిన ఆనందముండదు. ఆ వెన్నెల రాత్రిలో - కిరసనాయిలు దీపాల వెల్తుర్లో తెరమీద బొమ్మలు కదలుతుంటే అమాయక - శైశవ మనస్కుడైన ప్రేక్షకుడు ఆకాశం క్రింద మట్టిలో కూర్చుని చూచే ఆనందాన్ని ఆ వాతావరణాన్ని - మనం రవీంద్రభారతిలో కాని, ఆ సినిమా ప్రేక్షకునిలోగాని సృష్టించలేం. మా కృష్ణారెడ్డి పల్లెలో బ్రతికేవాడు. ఆ మనస్సు కలవాడు, కనుకనే ఈ విద్యలో బ్రతుకుతున్నాడు.

ఈ గ్రంథం నాల్గు అధ్యాయాల విభజన కలది. చివరిదానిలో జానపద నిర్వచనం. భారతదేశంలో ఇతర ప్రాంతాల నృత్యరీతులు ప్రస్తావితాలైనాయి. ఇందులో నృత్యాలవంటివీ చర్చింపబడ్డాయి. ఇవ్వాళ మనం టి వి. లో వీటిని చూస్తున్నాం. నగరవాసులు నేర్చుకొని ప్రదర్శించటం వేరు. అసలు స్వగాలీలే ప్రదర్శించటం వేరు.

ఈ పద్ధతి ఇతర రాష్ట్రాల్లోని నృత్య రీతులు - చాలా బృహద్విషయమైనా వ్రాయదగ్గది ఈ గ్రంథకర్త ఈషత్తుగా స్పృశించాడు. భవిష్యత్తులో వ్రాయగలడని ఆశిస్తాను.

2, 3 అధ్యాయాల్లో చాలావరకు రాయలసీమలోని జానపద నృత్యాలే చర్చింప బడ్డాయనుకుంటాను. ఇలాగే ఇతర ప్రాంతాల్లోవీ గ్రంథస్థం కావాలి.

ప్రాచీన శిల్ప - వాస్తుకళల్లో ఈ జానపద నృత్యాలు కొలాటం వంటివి - హంపీ మొదలైనచోట్ల చిత్రింపబడటం చూస్తే శిష్ట శిల్పికి జానపద నృత్యరీతులు ఎంత ఉత్సాహాన్ని కల్పించాయో తెలుస్తుంది. ఈ విషయాలు ప్రథమాధ్యాయంలో గ్రంథకర్త చిత్రించాడు.

48 వ పుటలో తండు - తాండవ-తండా శబ్ద విచారణమున్నది. తాండవానికి - తండా జానపద నృత్యానికి సంబంధం స్థాపిస్తే తప్ప తండు - తండా శబ్ద సాహిత్యాన్ని నిర్ధారించలేం. అసలీ 'శబ్దం' చాలా విచిత్రమాయా శక్తి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆఫ్రికా గిరిజనుల్లో ములుంగు - శబ్దముంది. దానిభావం సూర్యుడని యూంగ్ వ్రాశాడు. వరంగల్లు ప్రక్క ములుఁగు గ్రామముంది. ములుఁగు పాపయారాధ్యులని కవీ ఉన్నాడు. ములుఁగు = ములుంగు అనగలమా? ఏమో నేను శబ్ద శాస్త్రినికాను.

ఈ గ్రంథ రచనలో చాలా గొప్ప విషయమేమంటే ఒక్కొక్క నృత్య కళా వివరణానంతరం ఆ కళాకారుల పేళ్ళు ఊళ్ళు పేర్కొనటం. పరిశోధకునికి వినయం **(Honesty)** ఉండాలి.

వారినుండి తీసుకున్న విద్యను గూర్చి వ్రాస్తూ వారిని కబళించకూడదు. చాలామంది విమర్శకులు కవిని కబళించి త్రేణుస్తూ ఉండటం పరిపాటికదా. ఆ పద్ధతి ఇతనిలో లేనందుకు సంతోషిస్తూ ఈ రచనా ధారాప్రవాహం కావాఁనీ దానికితడు భగీరథుడు కావాలని కోరుకోవడంలో తప్పేమిటి?

భవతు

ఆచార్య తుమ్మపూడి కోటేశ్వరరావు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భరతవాక్యం

ఈ సిద్ధాంత వ్యాసానికిది భరతవాక్యం (epilogue) అంటే ఏ అంశాన్ని సూచిస్తూ చిగిచెర్ల కృష్ణారెడ్డి తన గ్రంథానికి ముగింపు చెబుతున్నాడో ఆ తరువాతి అంశమన్నమాట. నాటకంలో సూత్రధారి (గాయకుడు) కదా భరతవాక్యం పలుకుతాడు! పరిశోధనలో పర్యవేక్షకుడిది సూత్రధారి స్థానం కాబట్టి ఈ పని చేస్తున్నాను. మా కృష్ణారెడ్డి (కృష్ణ అనటం నా అలవాటు) మంచి గ్రంథాన్ని రచించాడని చెప్పడం కోసం ఈ మాటలు వ్రాయడం లేదు. నిజానికి ఇతరులు కృష్ణలోని కళాతృష్ణను, పరిశోధనాతత్పరతను గుర్తించి ప్రశంసించినపుడే అది నాకూ సంతోషదాయకం. ఆచార్యులు తూమాటి దొణప్ప గారు రాయలసీమ కళాకారుడిగా కృష్ణకు ఒక ప్రత్యేకమైన చోటును వారి వ్యాడ్త్రుంలో చూపించబట్టే మావాడు ఈనాడు ఇంతవాడయ్యాడు వారికి నా తరపున, మా ఆంధ్రభారతి పక్షాన ధన్యవాదాలు, అలాగే ఈ గ్రంథం మూలరూపాన్ని చూసి తగు మార్పులు చేర్పులు సూచించిన ఆచార్యులు బిరుదురాజు రామరాజు గారికి, ఆచార్య నాయని కృష్ణకుమారి అక్కయ్యకీ నా నమస్కారాలు.

ఎందుకంటే ఈ సిద్ధాంత వ్యాసరచన చేస్తున్నప్పటికి నాకూ, మాకృష్ణకూ ఇద్దరికీ జానపద విజ్ఞానం అంటే తెలిసింది అంతంత మాత్రమే. భాషావిజ్ఞానం మీద నాకున్న కమిట్‌మెంటుతో గిరిజనుల మీద పరిశోధన చేస్తూ పోగా పోగా జానపద విజ్ఞానమూలాలు బాగా అర్థమవటంవల్ల ఈ థీసిస్ ఇలా కాదు రాసి వుండాల్సింది అని నాకు తెలిసింది. తెలుగు విశ్వవిద్యాలయంవారు నిర్వహించిన వర్క్‌షాపులలోను, దేశంలో ఇతర రాష్ట్రాలలో జరిగిన సదస్సులలో పాల్గొన్న కృష్ణకూ తెలిసింది. ఫలితంగా దిద్దుకున్న రూపమే ఈనాడు మీ చేతిలో వున్న జానపద నృత్యకళ.

ఈ థీసిస్ చదివినవాళ్ళకి కృష్ణ పడ్డ శ్రమ, కళాకారుడుగా అతని నేర్పు, సహకళాకారులతో కలిసిమెలిసి కళను ప్రదర్శించగల ఓర్పు- అన్ని వర్గాల కళాకారుల నుండీ ప్రతి కళా ప్రయోగానికి సంబంధించిన వైధానికం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

(methodology), వాద్యాల తయారీ మొదలు- అందులో వాడే పదజాలందాకా మొత్తం పట్టుకురాగల క్షేత్ర పరిశీలన నైపుణ్యం- ఇవన్నీ తెలుస్తాయి. కాని సిద్ధాంతం కోసం రాగారాగా నాగరికచ్ఛాయ ఉన్న నృత్యాలు- అంటూ కొన్నిటిని ప్రస్తావించాడు. అక్కడ మాత్రం కొన్ని సందేహాలు రావటానికి అవకాశం వుంది. ఆ ప్రశ్నలను నేనే వేసుకుని ఈ నాలుగు మాటలూ రాస్తున్నాను.[1]

భరతుణ్ని నాట్యవేద సంప్రదాయ ప్రవక్తగా గుర్తించటంలోనే జానపద నృత్యకళ మూలాలున్నాయని నాకు ఇటీవల పరిశోధనల్లో తెలియటంవల్ల ఈ విషయాన్ని రాస్తున్నాను మన సంస్కృతి అంతా జానపదమే అని కాదు నేను రాయబోతున్నదాని కర్థం. ఈనాడు శిష్టమని మనం గుర్తిస్తున్న భరతనాట్య సంప్రదాయానికి కూడా జానపద మూలాలున్నాయని చెప్పడమే ఇక్కడి నా ఉద్దేశ్యం. అందుకే భారతదేశంలో పండితులు- ధనవంతులు ఆదరిస్తే దానికి శిష్టత్వం; పామరులు, బీదసాదలు ఆదరిస్తే- జానపదమవుతుందని- ఈ పరిగణన అశాస్త్రీయమని జానపద విజ్ఞాన పరిశోధకులు ఇప్పటికే గుర్తించి ఉన్నారు, కాని మన దేశంలో జానపద విజ్ఞానం పేరిట సేకరణ జరిగినంతగా విశ్లేషణ జరగ లేదు. భాషావిజ్ఞానం లాంటి శాస్త్రీయ శాఖగా ఇంకా రూపుదిద్దుకోలేదు. సాహిత్య శాఖలు జానపద విజ్ఞానానికి చోటిచ్చినా 'సవతి' చూపు మాత్రం పోలేదనే గుర్తించాలి. ఈ దృష్టితో చూసినపుడు అలంకారశాస్త్ర నిష్ణాతులకు అనబడేవారికి- భరత సంప్రదాయం అపభ్రష్టమై జానపద నృత్యాలుగా మారినట్టు అనిపిస్తుంది తప్పా- భరతంలో జానపద మూలాలున్నాయంటే ఒక పట్టాన అంగీకరించ బుద్ధెయ్యదు. ఇది ఇప్పట్లో మార్చగల్గిన దృష్టి కాదనుకోండి. అయినా మనం శాస్త్రీయతా దృష్టితో రాయాల్సింది రాయక తప్పదు.

* * *

జానపద నృత్యానికి ప్రధానమైనది 'పని'తో దానికి ఉన్న అవిభాజ్య సంబంధం. కాలక్రమంలో ఈ పనే తంత్రం (ఆచారం : ritual) గా మారి

---

1. నేను రెండు నెలల క్రితం రాసి పంపిన పీఠిక పోయింది- తపాలాశాఖ వారి పుణ్యమా ! అని - మరి ఆ మూడ్ రాకపోవటంవల్ల కేవలం అకడెమిక్‌గా ఈ మాటలు రాస్తున్నా D.L.O. లో పడి వున్న నా పీఠికను భవిష్యత్ పరిశోధకులైనా బయటపెట్టాలి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పోయింది. అంచేత పూజాపునస్కారాది రూపంలో ఏదో ఒక మతాధారంతో నృత్యకళారూపాలు ముడిపడి కనిపిస్తాయి. కాని భరతనాట్యం చేసే అమ్మాయికి కాని, నేర్పే గురువుకి కాని భరతం వెనుక కూడా ఇలాంటి 'తంత్రం' ఒకటి వుందని గుర్తించకపోవటంలోనే అది 'కళ'గా మిగిలిపోయి 'శిష్ట' ముద్ర వేసుకొంటోంది. నటరాజస్వామి బొమ్మకు నట్టువాంగానికి గురువుకి నమస్కారాలు చెయ్యటం లేదా అంటే వుండొచ్చు- కాని అదికాదు అసలు భరతనాట్య మూల తంత్రం. అసలు ఈ పీఠిక చదివి అలాంటి తంత్రం ఒకటుందని అందరూ గుర్తిస్తే అదే చాలు. దీనిద్వారా మనం సాహిత్యాన్ని చూస్తున్న దృష్టిలో ఏ పిసరంత మార్పు వచ్చినా అది మహావిప్లవంగా సంతోషిస్తాను.[1]

* * *

భరతుడు ప్రపత్తి చేసిన నాట్యం ఒక యజ్ఞం. అందుకే ప్రేక్షా గృహ నిర్మాణాన్ని ఒక బ్రహ్మాండమైన ప్రక్రియగా నిరూపించాడు. తొలుత భూవిభాగాన్ని పరీక్షించాలి. అది ఎవుడులేనినేల కృష్ణగౌరవర్ణం కల్గిందీ కావాలి. తొలుత భూశోధనం చెయ్యాలి. నాగలితో దున్నాలి. పుష్యనక్షత్రయుక్తమైన కాలాన్ని చూసుకొని పిష్టరంజనం వున్న శుక్లసూత్రాన్ని పట్టాలి. చర్మసూత్రం పనికిరాదు. ఆ తాడులో ముడులుండరాదు. సూత్రం సాచిపట్టాలి. మధ్యలో తెగిపోకూడదు. అలా తెగితే ఏమవుతుందో భరతుడు ఇలా చెప్పాడు:

అర్ధచ్ఛిన్నే భవేత్ సూత్రే స్వామినో మరణం ధ్రువమ్
త్రిభాగచ్ఛిన్నయా రజ్జ్వా రాష్ట్రకోపో విధీయతే
ఛిన్నాయాంతు చతుర్భాగే ప్రయోక్తుర్నాశ ఉచ్యతే
హస్తాత్ ప్రభ్రష్టయా వాపి కశ్చిత్త్వపచయోభవేత్

(నాట్యవేదం: శ్లో. 62-63 పు. 40)

ఈ 'సూత్రపట్టు' మధ్యలో తెగిపోతే ప్రేక్షాపతి (స్వామి = రాజు) కి

---

1. ఈ దృష్టితో నేను ఇటీవల రాసిన గ్రంథం 'శిష్టసాహిత్యంలో జానపదాంశాలు' అన్నది (1988). ప్రస్తుతం ముద్రణలో ఉంది. రామాయణ భారతేతిహాసాంలో కూడా మూలాంశాలు జానపదాలే అని నిరూపించిన గ్రంథమది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మరణం కలుగుతుంది. మూడోవంతు తెగితే రాజ్యానికి అనర్థం. నాల్గోవంతు తెగితే ప్రయోక్త (నాట్యాచార్యుడు) కు నష్టం. చేతినుంచీ జారిపడితే అనర్థం. ఏదో ఒక రూపంలో జరుగుతుంది. ఈ విధి నిషేధాల్ని (taboos) అంటారు. ఇప్పుడు సూత్రధారుడనే శబ్దం ఎక్కడి నుంచీ పుట్టి దో చూడండి

ఇక్కడ మనకు ప్రధానమైన అంశం భూశోధనం జరపటం వగైరాలు ఎందుకు చేయాల్సి వచ్చిందంటే తొలుత భరతుడు చేసిన నాట్యప్రయోగం విధ్వస్తమయింది. అపుడు బ్రహ్మ విశ్వకర్మను పిలిపించి నాట్యమండపాన్ని ఏ దోషాలూ లేకుండా నిర్మించమంటే జరిగిన తంతు ఇది. తొలుత చేసిన ప్రయోగం ఎందుకు విఫలమయిందో చూద్దాం.

భరతునికి వంద మంది కొడుకులు. వారికే భరతుడు నాట్యాన్ని తొలుత నేర్పాడు. వారి పేర్లను గమనిస్తే (తండువు - తాండాయని - వితండ్య - తాండ్య) అన్న నాలుగు పేర్లు మాత్రం చాలా చిత్రంగా కనిపిస్తాయి. 'తండ' శబ్దం బృంద సూచకం. 'తండు'-ల శబ్దంలో కూడా ఇదే వుంది.[1] అంటే గిరిజన దశ నుంచి- జానపదుడుగా- వ్యవసాయం చేపట్టి- పంటలు పండించిన దశలో పుట్టినదన్నమాట ఈ భరత నృత్యసంస్కృతి. ఈ మాట సాధారణంగానే అంటున్నాను.

ఆటవికులకు- గిరిసానువులు- పశువులు ఆధారం. అందుకే బంజరాలు అనాటినుంచీ ఈనాటిదాకా కొండ చరియల్లోనే నివసిస్తున్నారు. ఇదే వారిలో జీర్ణించిపోయిన వ్రజ సంస్కృతి. అందుకే హరివంశంలో శ్రీకృష్ణుడు తన జాతివారు చేస్తున్న ఇంద్రమఖాన్ని కాదని 'గిరి'మఖాన్ని చేయమన్నాడు. రైవతకోత్సవం భారతంలో కూడా సుప్రసిద్ధమైన ఘట్టం. రైవతం ఒక కొండ దానిచుట్టూ చేరి గోపబృందం బాగా తాగి ఎలా గంతులు వేశారో నన్నయ చాలా అందంగా వర్ణించాడు కూడా.

---

1. బంజారాల సెటిల్‌మెంటులను 'తాండా' అంటారు. గ్రామం కన్నా భిన్నమైనవి- సంచార గ్రామాలివి. వారిలో బృంద నృత్యమే చాలా ప్రధానం. తాండవంలో మొదట ప్రమథగణాలతో కూడిన బృంద నృత్యమే వుండి వుండాలి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇంద్రోత్సవాన్ని కృష్ణుడు ఎందుకు కాదన్నాడు అంటే కాలక్రమంలో ఆటవికులు కూడా వ్యవసాయం చేస్తూ- జలం కావాలి- కాబట్టి మేఘాలు కావాలి- అంచేత ఇంద్రుడికి పూజ చేశారు ఇంద్రుడి వజ్రాయుధానికి పూజ చేయటమే ఈ ఇంద్రమఖం. అది మనకు సంప్రదాయం కాదని వృద్ధులవల్ల 'వింధుము' అని కూడా వృద్ధప్రమాణాన్ని ఉదాహరిస్తాడు కృష్ణుడు. అంటే వారిని మళ్ళీ పాత ఆచారంవైపు కృష్ణుడు తిప్పాడన్నమాట.

ఇప్పుడు భరతునికి బ్రహ్మదేవుడు ఏం చెబుతున్నాడో చూద్దాం. 'ఇదిగో గొప్ప సమయం వచ్చింది. ఇది దేవేంద్రుని పతాకోత్సవ సమయం. ఇప్పుడు ఈ నాట్యవేదాన్ని ప్రయోగించండి ఈ పతాకోత్సవం 'ధ్వజమఖ(హం)' అనే పేరుతో ప్రసిద్ధంగా వుంది. భాద్రపద శుక్ల ద్వాదశినాడు దేవేంద్రుడు అసురుల పైన విజయాన్ని పొందాడట.[1]

సరే! భరతునికి పూజ చేసుకోవడానికి సాక్షాత్తు ఇంద్రుడే తన ధ్వజాన్ని (జర్జరం = వజ్రం) ఇచ్చాడు. దానికి పూజ జరిగింది. ఇంద్రుడు ఎందుకిచ్చాడు! అంటే ఇలా ఇంద్రవిజయాన్ని రాక్షస పతనాన్ని నాట్యంలో చూసి దైత్యులు సంక్షోభం పొంది అదృశ్యరూపులై విఘ్నాలు కల్గించారు. సపరివారంగా సూత్రధారుడు విధ్వంసమయ్యాడు. దీనికి కారణం ఏమిటా అని ఇంద్రుడు ఆలోచించగా నాట్యమండపం- దుష్టలక్షణ భూయిష్ఠంగా వుండటమే కారణం అని గుర్తించి అపుడు తన వజ్రాయుధంలో అసురుల్ని నిర్జించి తన ఆయుధాన్నే పూజకోసం ఇచ్చాడన్నమాట. ఈ ఇంద్రుడే ఉపరిచరవసువుకి కూడా తన ధ్వజాన్ని (వేణుయష్టిని) ఇచ్చాడని భారతం చెబుతోంది. దీన్నంతా సమన్వయించుకుని ఆలోచిస్తే వ్యవసాయ సంస్కృతిలోనే భరతవేదం పుట్టిందని సులభంగా అర్థమవుతుంది. ఈ అంశంలో బలరాముడి ఆయుధం 'హలం' (నాగలి) కావటాన్ని సంధానించుకుంటే వజ్రం = ధ్వజం = నాగలిగా ఒక రేఖ గీయవచ్చు. శిలప్పదికారంలో ప్రస్తావించబడ్డ 'శక్రసవం' (ఇంద్రోత్సవం)తో ఈ అర్థాన్ని సమన్వయం చేసుకొని యూరోప్ దేశాలలో ఉన్న 'May pole' ఉత్సవ సంబ

1. చూ. నాట్యవేదం పుట. 16. అట అని ఎక్కడ ప్రయోగిస్తామో అక్కడ 'ఐతిహ్యం' (legend) వుందని అర్థం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రాలతో పోల్చి చూసుకుంటే వ్యవసాయ సంస్కృతి నేపధ్యం భరత సంప్రదాయానికి ఎలా వెన్నెముకగా వుందో తెలియడం లేదూ?

*　　　*　　　*

ఈ కారణాలవల్ల నాట్యమండప నిర్మాణం ఒక యజ్ఞం కావాల్సి వచ్చింది. ఈ మండపంలోకి జైనసన్యాసుల్ని, వికలాంగుల్ని, బౌద్ధ పరివ్రాజకుల్ని రానివ్వకూడదట. ఆ రాత్రి నానా భోజనపదార్థాలతో 'బలి' జరపాలి తరువాత స్తంభ స్థాపనం చెయ్యాలి. ఇందులో చలన- వలన- కంపాలన్న మూడు దోషాలు రాకూడదు. స్థాపనం చేస్తున్నపుడు స్తంభం చలిస్తే దేశంలో వర్షాలుండవు. వలనం (తిరుగుడు) కలిగితే మృత్యుభయం తప్పదు. కంపనం (Shaking) వుంటే ఇతరులవల్ల భయం కలుగుతుంది- నాల్గు వర్ణాలవారికి నాలుగు స్తంభాలు పాతాలి. బ్రాహ్మణ స్తంభస్థాపన సమయంలో బ్రాహ్మణులకు గోదానం ఇవ్వాలి. ఇతర స్తంభాలు పాతినప్పుడు కర్మకారులకందరికి భోజన సంతర్పణ జరగాలి. అప్పుడు రంగపీఠం పక్కన కల్లుకుండ (మత్తవారణి)[1]ను ఉంచాలి.... ఇంకా ఇలాంటి ఆచారాలు మరికొన్ని ఉన్నాయి.

ఇలాంటి నాట్యగృహంలో ఏడుదినాలు జపశీలులైన బ్రాహ్మణులతో గోవులు నివసించాలి. తరువాత నాట్యాచార్యుడు కొత్త బట్టలు కట్టుకొని మూడు రోజులు ఉపవాసం వుండి మహాదేవుడి మొదలు భూతపిశాచాది గములదాకా వున్న సర్వ జీవరాసులకూ- అధిదేవతలకు నమస్కరించాలి.

ఇట్లా దేవపూజ అయిన పిమ్మట జర్జరాన్ని దించి పూజించాలి. ఆ జర్జరంలో సర్వదేవతాగములనూ ఆవాహనంచేసి ఆయా నైవేద్యాలు సమర్పించాలి. మధుపర్కంతో బ్రహ్మను, పాయసంతో సరస్వతిని, కుడుములతో శివవిష్ణు మహేంద్రాదులను, మధుపాయసాలతో విశ్వేదేవతలను, అపూపమోదకాలతో యను మిత్రులను, ఆజ్యక్షీరాలతో పితృపిశాచోరగులను, పక్వాన్న మద్యమాంస ఫలాసకాలతో భూతసంఘాలను అర్చించాలి. రక్షోగములను చేపలతోకూడిన అన్నం తోనూ, రాక్షసులకు సురామాంసాలతోనూ ఆరాధించాలి. చేపలతో, పిష్టభక్ష్యాలతో సరిత్సాగరాలను సేవించాలి.

---

1. 'మత్తవారణి' భావం స్పష్టం కావటం లేదని వ్యాఖ్యాతలు (చూ. నాట్యవేదం పుట. 44)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బ్రాహ్మి, మహేశ్వరి మొదలైన నాట్యమాతృకలకు కూడా అర్చన జరగాలి. ఆ తరువాత ఉదకకుంభాన్ని (నీటికడవ) రంగమధ్యలో ఉంచాలి. జర్జరమంత్రాల్ని పఠించి దేవతా సమర్చనం పూర్తి అయ్యాక నాట్యాచార్యుడు ఆ కుంభాన్ని పగలగొట్టాలి. ఆ కుండ పగలకపోతే స్వామికి శత్రుభయం. పగిలితే శత్రునాశం అంతంలో రంగమండపంలో జ్యోతి వెలిగించాలి. వాద్యాలు మోయించాలి. అదొక భయంకర యుద్ధంలా వుండాలి రక్తస్రావం జరగాలి. ఇలా కావటం జనపదానికి శ్రేయస్సు.[1]

ఇదంతా పల్లెల్లో రూపాంతరాలలో ఇప్పటికీ ప్రతి పండుగతోను, పబ్బం లోనూ ఉన్న ఆచార తంత్రమే. కాని రవీంద్రభారతిలో 'నాట్యం' ప్రయోగించే కళాకారులకి మాత్రం ఇది తెలియదు. అందుకే వారు శిష్టులుగా మిగిలిపోయారు. ఈ కళ్ళతో ఈ గ్రంథం చదవాలని ప్రార్థిస్తూ సెలవు.

అనంతపురం
18-10-89

—హెచ్. ఎస్. బ్రహ్మానంద

1. జానపదమనేమాట నాట్యవేదంలోనిదే (చూ. పు. 57) - జమ్ముల మడక మాధవరామశర్మగారి అనువాదాన్ని ఆధారంగానే ఈవిషయాల్ని రాశాను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అక్షరజ్ఞానం లేకపోయినా అక్షయమైన
జానపద కళాసంస్కృతికి పునాదులువేసి
భారతీయ జీవన విలువల్ని ప్రతిబింబింప
జేస్తూ, జాతి జీవనవైఖరిని, ఆధ్యాత్మిక
సాంఘికాచారాల సుగంధాల్ని
తమ నృత్యకళా సంప్రదాయం ద్వారా
ప్రపంచానికి వెదజల్లిన
జానపద కళాకారులకూ—,
జానపద కళలకు ప్రజల హృదయా
లపై పెద్ద పీటనువేసి జానపద
కళావికాసానికి తోడ్పడిన
జానపద కళావిమర్శక శేఖరులకు—
హృదయపూర్వక నమస్సుమాంజలులతో

సమర్పితం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విషయసూచిక

	పుట
కృతజ్ఞతా సుమాంజలి	
నృత్యకళాతత్వం	
మనిషిలోని నృత్యశీలత	
ఒకటవ అధ్యాయం - నృత్యమూలాలు	1- 49
రెండవ అధ్యాయం - ఆటవిక జాతుల్లో నృత్యాలు	50- 58
మూడవ అధ్యాయం - జానపద నృత్యభేదాలు	59-193
నాల్గవ అధ్యాయం - నాగరికచ్ఛాయలు కల్గిన జానపద నృత్యాలు	194-219
ఉపసంహారం	220
ఆధార గ్రంథాలు	221-224

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కృతజ్ఞతా కుసుమాంజలి

'జానపద నృత్యకళ'పై ప్రప్రథమంగా పరిశోధన చేయడానికై అవకాశం కల్పించిన శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయానికీ, ఆంధ్రభారతికి కృతజ్ఞతలు.

నా పరిశోధనకు పర్యవేక్షకులుగా వ్యవహరించడమేగాక పరిశోధనకు ఒక రూపాన్ని కల్పించి నిర్మాణాత్మకమైన సూచనలిచ్చి నన్ను నడిపించి పరిశోధన సఫలీకృతం కావడానికి కారకులూ, గురువులూ అయిన డాక్టర్ హెచ్. హెస్. బ్రహ్మానంద గారికి....

ఈ వ్యాసరచనా విషయంలో అమూల్య సలహాలనిచ్చి సందేహాలను తొలగించి శిష్యవాత్సల్యంతో ప్రోత్సహించిన ఆంధ్రభారతి అధ్యాపక బృందానికి.....

నృత్యాన్ని గూర్చి తమ అమూల్యమైన సలహాలనిచ్చి పరిశోధనకు తోడ్పడ్డ అమృతమూర్తులు కళాప్రపూర్ణ డాక్టర్ నటరాజ రామకృష్ణగారికి....

నా పరిశోధన వ్యాసంగంలో అడుగడుగునా వాత్సల్యంతో ప్రోత్సహిస్తూ నాలో క్రొత్త భావాలను నింపడమేగాక వెన్నుతట్టి నడిపిస్తున్న ఆచార్య బిరుదు రాజు రామరాజుగారికి, ఆచార్య సి. నారాయణరెడ్డిగారికి, ఆచార్య తుమ్మపూడి కోటేశ్వరరావుగారు, ఆచార్య నాయని కృష్ణకుమారిగారికి. ఆచార్య పి యశోదా రెడ్డిగారికి....

పరిశోధనా సిద్ధాంత గ్రంథానికి న్యాయనిర్ణేతలుగా వ్యవహరించిన తెలుగు దేశపు జానపదబ్రహ్మ ఆచార్య బిరుదురాజు రామరాజుగారికి, రాయలసీమ జానపదబ్రహ్మ ఆచార్య తూమాటి దొణప్పగారికి, ఆచార్య జి. నాగయ్యగారికి హృదయపూర్వక నమస్సుమాంజలులు.

ఈ గ్రంథానికి ఆశీస్సులనందించిన ఆచార్య బిరుదురాజు రామరాజు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గారికి, ఆచార్య తూమాటి దొణప్పగారికి, ఆచార్య సి. నారాయణరెడ్డిగారికి, ఆచార్య నాయని కృష్ణకుమారిగారికి, ఆచార్య తుమ్మపూడి కోటేశ్వరరావుగారికి డాక్టర్ హెచ్. ఎస్. బ్రహ్మానందంగారికి కృతజ్ఞతాభివందనములు.

పరిశోధనకు అవసరమైన గేయసాహిత్యాన్ని వినిపించడమేగాక నృత్యాల్లోని వివిధ భంగిమల్ని ప్రదర్శించి వివరించిన జానపద నృత్యకళాకారులకు, కావలసిన గ్రంథాలను సమకూర్చి సహకారాన్నందించిన మిత్రులు డాక్టర్ ఋక్నుద్దీన్, బి నారాయణరెడ్డిగార్లకు, క్షేత్రపర్యటనలో సహకరించిన గ్రామాధికారులకు, జానపద కళాకారులకు, ముఖచిత్రాన్ని తయారుచేయడంలో తన సేవలనందించి తోడ్పడ్డ ప్రముఖ చిత్రకారులు శ్రీ చంద్ర, శ్రీ కాలప్ప గార్లకు, గ్రంథాన్ని ముచ్చటగా ముద్రించి యిచ్చిన శ్రీ లక్ష్మీవేంకటేశ్వర పవర్ ప్రెస్ యాజమాన్యానికి, కార్మిక సోదరులకు హృదయపూర్వక ధన్యవాదములు.

—రచయిత

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉపోద్ఘాతం

జానపద నృత్యకళ మీద పిహెచ్.డి. చేయటం ఇదే మొదలు. ముందు వేసిన బాట లేకపోవటంవల్లా, సిద్ధాంతపరంగానూ, విశ్లేషణపరంగానూ చాలా సమస్యల్ని ఎదుర్కొని ఇరవై సంవత్సరాల జానపద రంగానుభవంతో ఐదు సంవత్సరాల పరిశోధన ప్రవేశంతో ఈ గ్రంథాన్ని తయారుచేయగలిగాను.

శ్రీ నటరాజ రామకృష్ణగారు మొదలైనవారు ఆంధ్రుల నృత్యకళ మీద చాలా విస్తారంగా వ్రాశారు. గిరిజన నృత్యం- జానపద నృత్యం ఇవి శిష్టనృత్య రీతులకన్నా ఎలా భిన్నమో వివరించడాన్ని ఆయన ఒక పనిగా పెట్టుకోలేదు. ఇతర గ్రంథాల్లో కూడా ఈ ప్రసక్తి అంతంత మాత్రమే కనిపిస్తోంది. అందువల్ల **Joann Wheeler Kealiinohomoku, Frojesh Banerji** ల ప్రతిపాదనలను ఆధారంగా గ్రహిస్తూ, నృత్యపరిణామంలో రెండు ప్రధాన దశలున్నాయని ప్రతిపాదించటం జరిగింది. (చూ. నాల్గవ అధ్యాయం, పుట. 198). 1) మౌళిక దశ, 2) అభ్యస్థ దశ. వీటి నాధారంగా గిరిజన నృత్యం జానపద నృత్యం కన్నా, జానపద నృత్యం శిష్టనృత్యం కన్నా ప్రాచీనమని గుర్తిస్తూ 'నృత్త - నృత్య - నాట్య' పరిభాషను ఈ దశలతో సమన్వయం చేసేవిగా నిరూపించటం జరిగింది. ఇలా జానపద నృత్యంలోని సంధిలక్షణాన్ని (గిరిజన - శిష్ట లక్షణాల్ని రెంటిని కలిగి ఉండటం) గుర్తించాక అసలు జానపద నృత్యం ఎందుకు పుడుతుందో అర్థం చేసుకోవాల్సి వచ్చింది. అందుకే ఈ సిద్ధాంత వ్యాసానికి మౌలిక ప్రతిపాదనలన్ని మొదటి అధ్యాయంలో చేశాను. ఆ విధంగా ఐదు రకాల నృత్యమూలాలను ప్రతిపాదించటం జరిగింది. ఆంగిక- మానవ పరిణామ సంబంధ- చారిత్రక- పౌరాణిక- నాట్యశాస్త్ర (ఒకటవ అధ్యాయం - పుట. 1-46) మూలాలు. రెండవ అధ్యాయంలో ఆంధ్రదేశంలో కనిపించే ఆటవిక నృత్యరీతుల్ని సమీక్షించాను.

జానపద నృత్యంలో అనుస్యూతంగా వస్తున్న గిరిజన నృత్యలక్షణాలను గుర్తించటం జరిగింది. మూడవ అధ్యాయంలో జానపద నృత్యభేదాలను గూర్చి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వివరించాను. ఈ అధ్యాయం జానపద నృత్యకళను గురించి సమగ్రంగా వివరిస్తుంది. ప్రతి నృత్యాన్ని ఈ క్రింది ఆరు అంశాలను ఆధారంగా చేసుకొని వివరించటం జరిగింది.

1. నేపథ్యం - ఆహార్యం
2. వాద్యాలు - సంగీతం
3. పాట - రాగం - తాళం (గతి)
4. పల్లవి
5. చరణాల సంఖ్య - నృత్యగతిలో భేదం
6. శ్రోతలు - ప్రతిక్రియ

ఇలా వివరించటంవల్ల రెండు ప్రయోజనాలు సాధించటం ఉద్దేశ్యం.

1. జానపద విజ్ఞానంలో భాగంగా నృత్యాన్ని చూడటం.
2. కేవలం వినోదం కోసం కాకుండా ప్రయోజనవంతమైన కళా రూపంగా నృత్యకళ ఎలా జీవిస్తుందో చెప్పటం.

చివరి అధ్యాయంలో జానపద నృత్యనిర్వచనం, మొత్తం భారతదేశంలోని నాగరక ఛాయలు కల్గిన నృత్యాల్ని గూర్చి వివరించాను.

ఉపసంహారంలో భవిష్యత్తులో చేయతగిన పరిశోధనాంశాలను గుర్తిస్తూ కళారంగానికి మనం ఎలా ఋణపడి ఉన్నామో వ్రాయటం జరిగింది.

—రచయిత

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

క్షేత్ర పరిశోధన

నా యం ఫిల్. సిద్ధాంత వ్యాసరచన కోసం ధర్మవరం తాలూకాలో పర్యటించిన గ్రామాల్లోనే జానపద నృత్యరీతుల కోసం కూడా పర్యటించాను. ప్రతి గ్రామంలోనూ ఆయా కళాకారుల్ని కలిసికొని రోజుల తరబడి వారిదగ్గర విషయాలను సేకరించి వివిధ భంగిమలను గుర్తించి ఆయా సందర్భాలలో వారితోపాటుగా పాల్గొని సేకరించిన అంశాలే ఈ గ్రంథంలో ప్రదర్శించాను. వీలైనంతవరకు ఫోటోలను కూడా తీశాను. వీటిని ఆయా నృత్యాల దగ్గర పొందుపరచటం జరిగింది.

ఆయా ప్రక్రియను గూర్చి చర్చించేటప్పుడే ఆయా కళాకారుల వివరాలు కూడా పొందుపరచటం జరిగింది. కీలుగుర్రం, బుర్రకథల కళాకారులు ఈ తాలూకాలో లేరు. వేరే ప్రాంతాల నుంచి ఇక్కడికి వచ్చి వాటిని ప్రదర్శిస్తారు. కాబట్టి ఆ వివరాలు ఇవ్వలేదు.

ధర్మవరం తాలూకాను చెన్నేకొత్తపల్లి, పుట్టపర్తి తాలూకాలుగా విభజించారు. ఇపుడు ధర్మవరం తాలూకాలో 105 గ్రామాలున్నాయి. వీటిలో బ్రిటిష్ వారి పాలన ప్రకారం మూడు సోత్రిం (శోత్రియం) గ్రామాలున్నాయి. (చంద్రాయునిపట్నం - తిరుమలాపురం - కొండమనాయునిపాలెం).

ధర్మవరం, తాడిపత్రి ఫిర్కాలున్నాయి కానీ ఇపుడు మండలాలు రావటంతో మూడు మండలాలుగా ధర్మవరం తాలూకాను విభజించారు. (ధర్మవరం-బత్తలపల్లె - తాడిమర్రి).

ఈ తాలూకాలో 80 గ్రామాలున్నాయి. 75 కుగ్రామాలున్నాయి. ఈ గ్రామాలన్నింటినీ తిరిగాను. కుగ్రామాలు కొన్నింటిని తిరిగాను. గ్రామాల వివరాలు 1) అప్పరాజుచెర్వు-గుమ్మళ్ళకుంట, 2) అగ్రహారం యం. - పత్రపల్లి - శివంపల్లి, 3) ఓబుళాపురం-విశ్వనాథపురం-కొడేకండ్ల, 4) కుణుతూరు-కామిరెడ్డిపల్లి-పోతుకుంట, 5) గొట్లూరు-బడన్నపల్లి-గొల్లపల్లి, 6) గొటికనపల్లి-

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జలాలపురం, 7) చిగిచర్ల-చింతపల్లి, 8) చిన్నకోట్ల-మొగిలిచెట్లపల్లి, 9) చిన్న చిగుళ్ళరేవు-మర్రిమేకలపల్లి, 10) చెర్లోపల్లి-కాటమకుంట్ల-పత్రాపురం-నల్లబోయిన పల్లి, 11) తుమ్మల-మల్లేనిపల్లి-మాలగుండ్లపల్లి, 12) తాడిమర్రి - జగన్నాత పురం-బంగారంపేట-మేడిమేకలపల్లి, 13) దంపెట్ల-ఉప్పరపల్లి, 14) ధర్మ వరం-చిన్నూరు, 15) నిడిగల్లు-నారసింపల్లి 16) పిన్నదరి-భూమరాయునిపేట-ఏకుమాదంపల్లి, 17) పెద్దకోట్ల-గుడ్డపల్లి, 18) పెద్ద చిగుళ్ళరేవు-హుసేన్ పురం, 19) బత్తలపల్లి-పొట్లమర్రి-గంటాపురం, 20) మల్లాకాల్వ-తుంపర్తి, 21) మాల్యవంతం-అనంతసాగరం - చీమలనాగేపల్లి - వెంకటగారిపల్లి, 22) ముష్టూరు - సంజీవపురం - లింగారెడ్డిపల్లి - యర్రాయపల్లి, 23) రావులచెర్వు-చిన్నూరి బత్తలపల్లి-ఆకుతోటపల్లి-ధరుంపూర్, 24) రాగంపల్లి 25) రేగాటిపల్లి-ముచ్చురాం-సీతారాంపల్లి, 26) సంగాల-వరదాపురం - సుగాలితాండా-జ్వాలా పురం-తంబాపురం, 27) సుబ్బరాపుపేట.

ధర్మవరం చరిత్రకు సంబంధించిన విషయాలు ఎన్నో ఉన్నాయి. గ్రామ నిర్మాణాన్ని, చెరువు నిర్మించడానికి సంబంధించిన రకరకాల జానపద కథలు కూడా ప్రచారంలో ఉన్నాయి. నా "ధర్మవరం తాలూకా జానపదగేయాలు" గ్రంథంలో వివరించాను.

—రచయిత

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నృత్యకళాతత్వం

కళారూపంగా నృత్యం ఎప్పుడూ చావదు. కళగానే కాకుండా సామాజికమైన ఆచారం(తంత్రం)గా అది పునర్జన్మను పొందుతూనే ఉంటుంది. ఎప్పటికప్పుడు ఆనాటి ప్రజల అంతరాత్మల స్పందంగా, నిత్య నూతనంగా బయటపడుతూనే ఉంటుంది.

Dancing as an art, we may be sure, cannot die out but will always be undergoing a re-birth, not merely as an art, but also as a social custom. It perpetually emerges afresh from the soul of the people.

(Havelock Ellis in the Dance of Life)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మనిషిలోని నృత్యశీలత

మనిషిలోని నృత్యశీలత చాలా సహజమైంది. చరిత్ర ఎంత ప్రాచీనమో అంత ప్రాచీనమైంది. కొన్ని కోట్ల సంవత్సరాల మానవ(పరిణామ)చరిత్రలో పరిణమిస్తూ వచ్చిన జీవ పదార్థ నైజం 'నృత్యం'. విశ్వాంతరాళంలోని గోళాల నడుమ ఒక నిర్దిష్ట క్రమ విన్యాసంతో కూడిన గతి చలనం ఉంది. అలా ఏర్ప డిందే మనిషిలోని సహజమూ అనభ్యాస్తమూ అయిన 'నృత్యకళ' విశ్వాంత రాళంలో జరిగే ఈ ఖగోళ చలనమే మన కంటికి రేయింబవళ్ళను సృష్టిస్తోంది. కాలంతో ముడిపడిందే మనిషిలోని క్రియాశీలత-అందే పుట్టిన మొదలు గిట్టేదాకా మానవుడి కార్యకలాపాలన్నీ దీన్ని గుర్తిస్తే మానవుడి జీవితంలోని గతి భిన్న చారిత్రక దశల్లో సామాజిక రంగాల్లో పొందుతూ వచ్చిన ప్రతీకాత్మక ప్రతి ఫలనమే 'నృత్యం'గా అర్థం చేసుకోవచ్చు. నడిచేటపుడు రెండు కాళ్ళను ప్రపంచంలోని ఏ మానవుడు ఒకేసారి కదిలించడు. అలా కదిలిస్తే గెంతటం అవుతుంది. కానీ నడక కాదు., ఇక్కడే మానవుడిలోని గతి ప్రథమంగా బయట పడేది. చుట్టూ వున్న ప్రతి జీవరాశిలోనూ ఉన్న కదలికే మనిషిలోని క్రమబద్ధ మైన నడకగా పరిణతిని పొందింది. బుద్ధి జీవిగా వికసించడంతో పాటు మాన వుడు తన నడకను అభినయంగా మార్చుకోగలిగాడు. కేవలం ఆంతరికమైన గతికి అభివ్యక్తీకృలిగా వున్న నడక మానవుడిలోని ఆలోచనల్ని ప్రకటించే అభినయమైంది. ఆటవిక జాతుల్లో కనిపించే నృత్యం [నృత్తం] విశ్వాంత రాళంలోని ఖగోళాల గతిలాంటిది. మానవుడు నడుస్తున్నపుడు కుడి కాలును ఎడమ చేతిని, ఎడమ కాలును కుడి చేతిని వేరువేరుగా ఒక్కొక్కసారి ముందుకీ వెనక్కీ ఆడించడం లాంటిది. జానపదుల్లో నాగరికుల్లో కూడా ఈ చేష్టాత్మక అభి వ్యక్తి వున్న క్రమంగా మానవుడిలో ఎదిగిన సామాజిక చారిత్రక తాత్త్విక దృక్పథాన్ని ఆవిష్కరించే ప్రయత్నం కూడా కన్పిస్తుంది. ఇక్కడే నడక అభి నయంగా మారుతోంది. అందుకే ఆదిమ నృత్యాలంత సహజంగా కాకుండా జానపద నృత్యాల్లో అన్నీ కాకపోయినా కొన్నైనా నేర్చుకోబడుతున్నాయి. కానీ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ నేర్చుకోవటం శిష్ట నృత్య సంప్రదాయాల్లోని శాస్త్ర జ్ఞాన సంపాదనా లాంటిది కాదు. నృత్యకళను మొత్తంగా గురువు ద్వారా నేర్చుకోవటం లాంటిది. ఇక్కడ శాస్త్రం-ప్రయోగం అన్న తేడా లేదు. గురువుతో పాటు శిష్యుడు కూడా వేదం చదివి నేర్చుకోవటం లాంటిది.

పాద సూచికలు

1. రెండు కాళ్ళు ఒకేసారి కదిలించే గుణం పిచ్చుక(గువ్వ)ల్లో ఉంది. దీనికి సంబంధించిన కథ ఇలా ఉంది. మొదట మనిషికి రెండు కాళ్ళను ఒకే సారి కదిలించే గుణం ఉండిందట. అపుడీ గువ్వలు చూసి మనిషి నడకను అవి తీసుకొని మనిషికి మామూలు నడకను ఇచ్చాయట. ఆనాటి నుండి జానపదులు ఇళ్ళ ముంగిట ధాన్యాన్ని గువ్వలు తింటున్నా వాటిని అదిలించరు. అంతేగాక గువ్వలకోసం తలవాకిట జొన్న కంకుల్ని వ్రేలాడదీస్తారు.

2. అన్ని రకాల నాట్యభేదాల్ని 'నృత్యం' అనే సామాన్య పరిభాష క్రింద ఇక్కడ చర్చిస్తున్నాను. భేదాలు తర్వాత పుటల్లో స్పష్టం చెయ్యబడ్డాయి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఒకటవ అధ్యాయం

నృత్య మూలాలు

(అ) ఆంగికమూలాలు

ఆంగికం భువనం యస్య
వాచికం సర్వ వాఙ్మయమ్
ఆహార్యం చంద్రతారాది
తం వందే సాత్త్వికం శివమ్. [నాట్యశాస్త్రం]

ఈ సృష్టిలోని జీవరాసుల కదలికలన్నీ పరమశివుని యొక్క ఆంగికాభినయాలు. సృష్టిలో వివిధ ధ్వనులన్నీ శివుని యొక్క వాచికాభినయాలు. అనంతమైన ఆకాశంలో మెరిసే చంద్రుడు, తారలు అతనికి ఆహార్యాభినయాలు. ప్రకృతిలోని సాత్త్వికాభినయాలు. అట్టి మహానటుడు శివునికి నమస్కరించుచున్నాను.[1]

పై శ్లోకం వివరిస్తున్నది నాట్యం ఎలా పుడుతోంది అన్న విషయాన్ని. ఈ లోకంలోని సర్వ భూతరాశి (సర్వ పదార్థరాశి) శివుడి ఆంగికమైన అభినయం-అంటే అవయవరూప విన్యాసం.[2] చైతన్యం పొందే వికారమే 'అంగ'మని పిలువబడుతుంది. వికారమంటే ఆకారాన్ని పొందుట తప్పా అందలి హీనమైంది కాదు. అంటే లోకంలోని అన్ని జీవరాసులలోను ఒక దివ్య చైతన్యగతి రూపమైన అభినయం ఉందని అర్థం.

మానవుడిలోని అవయవాలన్నీ పదార్థ జగత్తునుంచే పుట్టాయి. ఒక్కొక్క పదార్థం ఒక్కొ భావ ప్రకల్పంగా మనిషిలో జీర్ణించివుంది. అందుకే జంతు క్రిమికీటకాదులలో కేవలం గతిచేష్టలుగా వున్న నృత్యశీలత, మనిషిలో సర్వ సమగ్రంగా ఆవిష్కరింపబడుతోంది. ఒకదశలో మనిషి కూడా నాల్గుకాళ్ళున్న పశువే రెండు కాళ్ళమీద నిలబడగల్గినపుడే తక్కిన రెండు కాళ్ళు చేతులుగా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మారాయి. అపుడే మానవుడి మేధ అభినయశీలాన్ని కూడా పొందింది. తన శరీరంలోని ప్రతి అవయవానికి పదార్థ జగత్తులోని మరియొక వస్తుప్రనాధారంగా మనిషి పేర్లు ఎపుడూ కల్పించుకొన్నాడో అపుడే అనుభవానికి రూపాన్ని ఇవ్వటాన్ని మనిషి నేర్చుకొన్నాడు. ఈ పరిణామం ఎంతవరకు వెళ్ళిందంటే భౌతికమైన ప్రతిచేష్టకి సంఘటనకి పదార్థానికి కేవలం వ్రేళ్ళకదలికల ద్వారా (ముద్రలు) సంకేతాలు ఏర్పరచటం వరకు వెళ్ళింది. మానవుడు అభినయ విద్యలో సాధించిన అత్యుత్తకు దశ ఇది. అతిసునిశితమైన మేధస్సంపత్తి గల్గిన ఆధునిక మానవుడు పదార్థాలకు శాస్త్రీయసంగీతం ఇవ్వటంలాంటిది ఇది. అందుకే ఈనాడు నాట్యం నేర్చుకొంటున్న వాళ్ళను పరిశీలిస్తే దాన్ని ఒక శాస్త్రంలాగా నేర్చుకొంటున్నారని తెలుస్తున్నది. ఉదాహరణానికి కొన్ని ముద్రలు చూద్దాం—

ముష్టి - శిఖరం - సూచీముఖం - పద్మకోశం - బాణం - సర్పశిరం - భృగశీర్షం - సింహముఖం - భ్రమరం - హంసపక్షం - ముకుళం - తామ్రచూడం - త్రిశూలం - చంద్రిక - కపోతం - కర్కటం - డోల - కర్తరి - శివలింగ - శంఖ - చక్రపాశ - మత్స్య - కూర్మ - నాగబంధ ఇవన్నీ స్పష్టంగా భౌతిక వస్తుసూచకాలే. కానీ ఆయా ముద్రలను నాట్యంలో వాడే సందర్భాలు మాత్రం భిన్నంగా ఉంటాయి. కొన్ని ముద్రల వివరణ చూద్దాం—

ముష్టి :- అన్ని వ్రేళ్ళను కలిపి బొటనవ్రేలిని వానిపై నుంచిన యెడల ముష్టి హస్తమవుతుంది (పిడికిలి)

శిఖర :- ముష్టి హస్తమందలి బొటనవ్రేలిని చాచిన యెడల శిఖరహస్తమవుతుంది.

కపిత్థం :- బొటనవ్రేలిమీద తర్జనీ వ్రేలిని వంచిపట్టి మిగిలిన వ్రేళ్ళను క్రమంగా వంచిన యెడల కపిత్థహస్తమవుతుంది.

కటకాముఖం:- కపిత్థహస్తమందు మధ్యవ్రేలును కూడా వంచుటచే కటకా ముఖమవుతుంది.

పై వివరణ చూస్తే మనకుతెలిపే విషయం ఈ ముద్రలన్నీ ఒకానొక దశలో పదార్థసూచకాలే అయివుంటాయని. ఈ పదార్థ ప్రతిబింబాలుగా మనిషిలో భిన్న అవయవాలు రూపుదిద్దుకొన్నాయి. కాబట్టి నృత్యానికి ఆంగికమూలం దొరుకుతుంది. ఉదాహరణానికి రెండు మూడు సందర్భాలు చూద్దాం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భూమిపైన ఎత్తైన వస్తువు పర్వతం. అందుకే ఈ క్రింది శ్లోకంలో భూదేవి స్తనమండలాలుగా పర్వతాలు చెప్పబడ్డాయి—

సముద్ర వసనేదేవీ పర్వత స్తన మండలే
నాట్యం కరిష్య భూదేవి పాదఘాతం క్షమస్యమే[4]

సముద్రాన్నే వస్త్రంగా, పర్వతాలను స్తనాలుగా కల్గిన ఓ భూమాతా నాట్యం చేస్తున్న నా అడుగుల తాకిడిని క్షమించు.

ఒక్కొకక్క కొండలో అమ్మవారి ఒక్కొ అవయవ సౌందర్యాన్ని దర్శించిన కళాకారులూ ఉన్నారు.

సొంపులనీ వదనపు సోమశిల కనుమ
యిరిపులెల్ల జేకొనగ నిల్లు నీపతికి
కలికి నీ పిఱుదనే గద్దేరాతి కనుమ
మొలనూళ్ళ లతలనే ముంచుకొన్నది
కలయబోక ముదినే కట్టు పడ్డది
అలరు పిలుతు దాడి కడ్డమునీ పతికి
ఇదివో నీకెమ్మోవి యెఱ్ఱశిలకనుమ
కదిసి లేజిగురుల గప్పు కొన్నది
వదల కింతకుందల వాకిలై నది
మననుని బొరికి మాటు వోసీపతికి
కాంతనీ చిత్తమే దొంగల సానికనుమ
యింతటి వేంకటపతికిరవై నది
పంతపు నీ గుబ్బలే గుబ్బలి కొండకనుమ
మంతనాల కనుమాయె మగువ నీ పతికి[5]

పై పాటలో వదనం - సోమశిల కనుమ, పిఱుదు - గద్దేరాతి కనుమ, కెమ్మోవి - ఎర్రశిల కనుమ. నీ చిత్తం - దొంగలసాని కనుమ, గుబ్బలు - గుబ్బలి కొండ కనుమలుగా పోల్చబడ్డాయి. ఈ కొండలన్నీ రాయలసీమలోని కడప జిల్లాలోనివి. కొండల్లోని అందాలన్నీ అమ్మవారిలో అవయవాలుగా చూచి తరించిన కళాకారుడు అన్నమాచార్యులు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఎండిపోయిన నదిలో శుష్కించిన ఒక తామరకాడ నాధారంగా ఒక నాట్యభంగిమను అక్షరశిల్పంగా మార్చిన కవిమూర్ధన్యులూ ఉన్నారు—

అతివృష్టమ్మని వార్ధి గూర్చు నెదకాదౌటందమిం గూర్చున
న్మతి లంచంబుగ హేమటంకములు మిట్టంబాల్చు సర్జన్య దే
వతకీ నెత్తిన కేలనా బొలిచె నిర్వారి స్రవంతిస్ప య
శ్చ్యుతినే ప్రమచ్ఛద దృశ్యకర్ణికములై యున్నాళ నాళీకముల్[6]

నది - స్త్రీ, సముద్రుడు - పురుషుడు, వర్షాకాలం ఆగిపోయింది. నదులు ఎండిపోయాయి. తామరలు వాడిపోయాయి. కాడ కృశించిపోయింది. రేకులు వాడి పాలిపోయాయి. నడుమన కర్ణిక కనిపిస్తోంది. అది ఎలా ఉందంటే మేఘునికి మళ్లె వర్షం కురిపించమని హేమటంకాలను లంచం చూపిస్తూ నదీమతల్లి ఎత్తిన చేయిలాగా ఉంది.

చంద్రబింబంలో నట్టువకత్తె ముఖసౌందర్యాన్ని చూసిన సౌందర్య పిపాసులూ ఉన్నారు.

'హరిదంభోరుహలోచన ల్గగనరంగా భోగరంగ త్తమో
భర నేపథ్యము నొయ్య నొయ్య సడలింపన్, రాత్రి శైలూషికిన్
వరుసన్ మౌక్తిక పట్టమున్, నిటలమున్, వక్త్రింబునుం దోచెనా
హరిణాంకాకృతి వొల్చె రేకయి, సగంబై, బింబమై తూర్పునన్"[7]

రాత్రి అనే శైలూషిక ఆడుతోంది. ఆమె నాట్యం ఆకాశ మండపంలో నాటకాలలో వేషం వచ్చినపుడు తెరపట్టడం ఆచారం. హరిదంబోరుహలోచనలు తమోభరనేపథ్యాన్ని నొయననొయ్యన సడలించారు. ఆ శైలూషి ధరించిన మౌక్తిక పట్టము ఆమెనిటలము వక్త్రము క్రమంగా తోచాయి. అవి మూడూ చంద్రుని రేఖలాగా అర్థభాగంలాగా, నిండు రూపంలాగా వరుసగా తోచాయి. క్రమాలంకారం.

కిన్నెరసాని తెలుగువాడికి 'ఎంకి'లాగే ప్రీతిపాత్రమైంది. అది ఏరు, ఆమె పేరు, ఏటికి కిన్నెరసానికీ కవిదర్శనం ఎలా అభేదాన్ని గుర్తిస్తుందో చూద్దాం.

తెరటాలలో నుర్వు
తెర టాలులో నీటి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పొరజిలులో కిన్నె
రటుకదలి యిటుకదలి
చిటితరంగాలతో పొటితరంగాలతో
నాటనాలు మొదలెట్టెనే క్రొన్నీటి
తుటుములా కదలాడెనే

సురగాలిలో పొంగు
తరగాలిలో నీటి
తెరడాలులో కిన్నె
రటుపొరలి యిటు పొరలి
పరుగెత్తునురుగుతో దరులొత్తు నురుగుతో
గల్లుగల్లున మ్రోగినే జల్లు మని
వెల్లువల్ విరజమ్మెనే
తెగపాడుతూ అంద
ముగ నాడుతూ తేనె
వగలోడుతూ కిన్నె
రటువాలి యిటువాలి
తళుకు వాకలతోడ
బెళుకు వాకలతోడ
మలకత్తె నటియించెనే తెలినీటి
వులకత్తె బుగ్గెత్తెనే

లయ పెంచుతూ మధ్య
లయదించుతూ పాట
లయ పెంచుతూ కిన్నె
రటుసోలి యిటుసోలి
తెలినీటి మేనితో తవిరాకు మేనితో
ఒయ్యారములు పోయినే - కిన్నెరా
అయ్యారే యనిపించెనే

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ధణ ధంగిణాం ధధోం
గిణ తక్కిణాంమద్దె
లల మ్రోతలై కిన్నె
రటు మ్రోగి యిటు మ్రోగి
చిఱులొల్లు సోసిలై సిలులొల్కు సోనలై
మృదుతాండవము చేసెనే- వనవీధి
పడుపుపాయలు కట్టెనే[8]

కళాకారులందరూ జగత్తును చైతన్యానికి ఆకారరూపాలుగానే చూస్తారని చెప్పటం కోసమే ఇంత చర్చించాల్సి వచ్చింది. ఈ గుణం మానవుడిలో చాలా సహజమైంది. అందుకే నృత్యశీలం కూడా ఒక బౌతికమైన ఆవశ్యకతగా పుడుతోంది తప్పా కేవలం విరామకాలంలో సంతోషంకోసం మనిషి నేర్చుకొన్నదిగా కనిపించటంలేదు. ఈనాడు నృత్యం ధనికుల వినోదంకోసం పనికొస్తున్నా అది జానపదుని శ్రమైక జీవనసౌందర్యంగా గుర్తించడంలో విప్రతిపత్తి, లేదు. మానవ పరిణామ చరిత్ర కూడా ఈ అంశాన్నే నిరూపిస్తోంది.

(ఆ) మానవపరిణామ సంబంధ మూలాలు

ముందు అధ్యాయంలో సూచించినట్టుగా రెండు కాళ్ళమీద నిటారుగా నిలవగల్గి నడవకల్గిననాడే 'నాట్యం' మొదలైంది. తక్కిన రెండు కాళ్ళే హస్తాలుగా పరిణమించాయి. అంటే సుమారు ఐదులక్షల సంవత్సరాల క్రితం అనాదినుంచీ ఈనాటిదాకా మానవజాతి పరిణామక్రమాన్ని గురించి ఆలోచిస్తే, ఎలా వుంటుందో కంభంపాటి సత్యనారాయణ గారు ఇలా తెలియజేశారు— "మానవజాతి పరిణామ క్రమాన్ని ఒక గంట చిత్రంగాతీస్తే, అందులో 59 నిముషాలు ఆదిమ దశ నుంచి పైకి పెరగడానికే సరిపడుతుంది. నాగరిక మానవ జీవితం యావత్తు ఒక్క నిముషంలో గడిచిపోతుంది. యంత్రయుగం నుంచి ఈనాటివరకు వచ్చిన అభివృద్ధి ఒకటిన్నర సెకండ్లకన్న వుండదన్నాడు. హైమైన్ లేవీ తన "సోషల్ థింకింగ్" అనే పుస్తకంలో.[9]

పైన ఆయన గుర్తించిన 59 నిముషాలనే ఇక్కడ ఆటవిక జాతుల్లో కనిపించే 'నృత్తంగా' తర్వాత పుటల్లో ప్రతిపాదించటం జరుగుతుంది. సుదీర్ఘ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మైన మానవపరిణామ చరిత్రలో భాగంగా నృత్త - నృత్య - నాట్య పరిణామం తరువాత అధ్యాయాల్లో విస్తృతంగా చర్చించబడుతుంది,

భారతదేశంలో ఆటవిక - జానపద - నాగరిక జీవితాల మధ్య వైరుధ్యం కన్నా పోలికలే అధికంగా వున్నాయి. పాశ్చాత్య దేశాల్లోలాగా కాకుండా నాగరికత వ్యాపించినా జానపద ఆటవిక జీవితాలు తమ తమ ప్రాచీనతల్ని నిలుపుకొంటూ చాలావరకు అలాగే కొనసాగిపోతున్నాయి. జానపద ఆచారాలు ఎలా పాతబడలేదో అలాగే కళా సంప్రదాయాలు కూడా దాదాపు యధా పూర్వకంగానే సంప్రదాయాలుగా నిలిచిపోయి కన్పిస్తున్నాయి. నృత్య సంప్రదాయాలు అంతే భారతదేశ నైసర్గిక స్థితి ప్రకృతి వాతావరణంలో తేడాలు, కొండలు, నదులు, అరణ్యాలు వీటిచేత ఏర్పడ్డ సామాజిక సంస్కృతి లోని తేడాలు, వీటి కారణంగా భారతదేశంలో ఎక్కడికి అక్కడ ప్రజాజీవితం తెగలు తెగలుగా వారి వారి సాంస్కృతిక పరిధిల్లో మాత్రమే బ్రతుకుతూ వుండటం వల్లా ప్రాచీనత అర్వాచీనత రెండూ కలాగాపులగంగా కనిస్తాయి. అందుకే ప్రాచీనతను సులభంగా మనం పునర్నిర్మాణం కూడా చేయగలుగుతున్నాం. భారతదేశంలోని ఈ విలక్షణ పరిస్థితులను గురించి సుప్రసిద్ధ చారిత్రక విమర్శకులు ఇలా అభిప్రాయబడ్డారు.

1. భారతదేశంలో ప్రకృతిలో లభ్యమయ్యే ఆహారపదార్థాలు అసంఖ్యాకం. ఒక్క జంతువుని కూడా చంపనక్కర లేకుండా భారతదేశ వాతావరణంలో మనిషి సులువుగా బతికెయ్యవచ్చు. ఆదిమ తెగలవారు ఈనాటికీ ఇక్కడ కొనసాగుతుండడానికి అదే కారణం అంటాడు డి. డి. కోశాంబి[10]

2. ఈ ఆదిమ తెగలలో కొన్ని విశ్వాసాలూ నమ్మకాలూ పాతుకుపోయి ఉన్నాయి. ప్రారంభంలో జీవితపోరాటానికి అవి ప్రోత్సాహం, వత్తాసునిచ్చాయి. కాని కాలక్రమంలో అవి పెరుగుదలకు ఆటంకకారులయి కూర్చున్నాయి. సాహసం, చొరవ వున్న తెగలు పాత ఆచారాల్ని వదిలేసి వచ్చిన కొత్త అవకాశాల్ని వుపయోగించుకొని సుఖజీవితం వైపు పురోగమిస్తుంటే మిగిలినవారు పాత నమ్మకాల్నీ, మూఢాచారాల్ని కర్మకాండల్నీ పట్టుకుకూర్చుని, కొత్త మార్గాలవైపు చూడ్డానికి కూడా భయపడ్డారు ప్రకృతివారి అవసరాల్ని దండిగా తీర్చగలగటం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చేతనే వారింతవరకూ మనగలుగుతున్నారు. ఈ విడ్డూర స్థితినే కొశాంబి పూర్వ చరిత్ర, సజీవచరిత్ర" అన్నారు.[11]

అంటే ఇక్కడ చరిత్ర గతంకాదు. ఇంకా నడుస్తున్నదని అర్థం.

ఈ సిద్ధాంత వ్యాసంలో నాట్యంకన్నా నృత్యం దానికన్నా నృత్తం ప్రాచీనమన్న విషయాన్ని నిరూపించడానికి ప్రయత్నం జరిగింది. మానవ పరిణామంలో ఈ అంశానికి సంబంధించి ఎలాంటి సమర్థన కనిపిస్తుందో చెప్పడానికి ఈ పజీవ చారిత్రక దృష్టి బాగా ఉపయోగపడుతుంది. తరువాతి అధ్యాయాల్లో భిన్నమైన కోణాలద్వారా నిరూపించటం జరుగుతుంది. ఇక చరిత్ర ద్వారా చరిత్ర పూర్వ మూలాలను నాట్యశాస్త్రం అంతకన్నా ప్రాచీన దశను ఉత్తరోత్తరంగా ఎలా నిరూపిస్తున్నాయో మూడునాలుగు భాగాలలో చూడవచ్చు.

(ఇ) చారిత్రక మూలాలు

భారతదేశ చరిత్రను ప్రాచ్యపాశ్చాత్య దేశచరిత్రలను పోల్చి చూస్తే నృత్య మూలాలలో కూడా తేడా కనిపిస్తుంది. ప్రపంచ నృత్య చరిత్రను గురించి వ్రాసిన వాళ్ళు ఇలా అంటున్నారు—

ప్రపంచమంతటా నృత్యం ఆదిమదశల్లో మత కార్యకలాపాల్లో భాగంగా పుట్టింది. ప్రాచీన గ్రీక్ నాగరికతల్లోనూ ఈజిప్సియన్ నాగరికతలోనూ మతపరమైన తంత్రాలన్నీ నాట్యంతో అనుసంధింపబడి వున్నాయి. ఈ పద్ధతివల్లనే కాలక్రమంలో ఒకనాటి తాంత్రిక ఆచారం మరొక కాలానికి కేవలం అభినయంగా - కళారూపంగా, నాట్యంగా, చిత్రంగా మిగిలిపోయింది. ఒకనాటి పురోహితుడే మరోనాటి సూత్రధారి అయ్యాడు. ఆచారమెలా అద్భుతమైన మానసిక సంసారానికి హేతువైందో అలాగే నాట్యం కూడా అద్భుతమైన రసానుభవాన్ని కల్పించే సాధనమైపోయింది. ఈ పరిణామంవల్లా తూర్పుదేశాలలో మతపరమైన స్పృహ ఏ మాత్రం చావలేదు. కొత్తకొత్తగా పుడుతున్న నృత్యకళా రూపాల్లో కూడా మత చైతన్యం భిన్న రూపాలతో ప్రవహిస్తూనే వచ్చింది. అందుకే భారతదేశంలో నృత్యం ప్రజల ఆధ్యాత్మిక అనుభవానికి, ఆధ్యాత్మిక జీవితానికి సంబంధించింది. మీదు మిక్కిలి ఆ చైతన్య ఉద్దీప్తితోనే కొత్తదనం ఎప్పటికప్పుడు పుట్టుకొస్తోంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పాశ్చాత్య దేశాల్లో తంత్రానికి అభినయానికి మధ్యవున్న ఈ సంబంధం తెగిపోయింది. జానపద నృత్యంలో కాని శిష్టనృత్యంలో కాని ఆ జాతి జీవనం లోని ఆధ్యాత్మిక స్పృహ కనిపించదు. అక్కడ పురాతన నృత్యం మీద వున్న పిచ్చి అభిమానానికి తార్కాణంగానో ఆ స్పృహను కృత్రిమంగా కాపాడుకోవా లన్న ప్రయత్నంలో భాగంగా జానపదనృత్యం కన్పిస్తుంది. శిష్ట్య నృత్యంలో నాగరికతా జీవనం అధునిక స్పృహ ఈ రెండు కన్పిస్తాయి. మనిషి తనలోని భావాలను ప్రతిబింబించడానికి చేసే ప్రయత్నంగానే కన్పిస్తుంది. ప్రాచ్యదేశా లలో లాగా భగవంతుడు మతం చైతన్యం వీటి సంబంధం ఎక్కువగా కన్పిం చదు.[12]

లలితకళలు - కళాసూత్రం

శిల్పం - నృత్యం - సాహిత్యం - చిత్రలేఖనం - సంగీతం వీటినడుమ ఒకే అంతస్సూత్రం భారతదేశంలో ప్రతిపాదించబడినట్లు విష్ణుధర్మోత్తర ప్రమా ణాన్ని ఆధారంగా పండితులంతా చెప్తున్నారు.

కపిలా వాత్సాయన్‌గారు "డాన్స్ ఇన్ ఇండియన్ పెయింటింగ్స్" అనే గ్రంథంలో ఇలా చెప్తున్నారు.

నాట్యంలో కానీ, చిత్రంలోకానీ ఆ నేత్రాలు ఆ భావాలు ఆదే అభినయం అంగఉపాంగాలు పరమాద్భుతమైన పరం చిత్రకల్పన చేస్తాయి. ఇక్కడ ఈ రెంటికి సంబంధం ఏమిటి ? ఎలా అవి రెండు కలుస్తున్నాయి. అనే ప్రశ్నకు సమాధానం చూడాలంటే మనం రెండు విషయాల్ని గురించి అర్థంచేసుకోవాలి.

1. చిత్రనృత్యాలకు సంబంధించిన మౌళికసూత్రాలు.

2. భారతీయ చిత్రకారుల నృత్య పరిజ్ఞానాన్ని ఆధారంగా నృత్యచరిత్ర మూలాలు.

నృత్యచిత్రకళల నడుమ రెండిటా రసమే ప్రధానమైంది. భావం అన్ని కళలలోనూ సర్వసాధారణమైంది. అంగ ఉపాంగలే ఆయా కళలకు భిన్న మైనవి. అంటే సాహిత్యం వాగ్రూపంగా, నృత్యం గతి రూపంగా, శిల్పం వస్తు రూపంగా, సంగీతం శబ్దరూపంగా, ఇవే అంగ ఉపాంగ బేధాలు - బయట

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పడ్తున్నాయని అర్థం. చిత్రంలో గీతంలోని అభినయం నృత్యంలోని గతి రెండూ అనుసంధానాన్ని పొందుతాయి. అందుకే ఆయా దేశాలలో ఆయా ప్రాంతాలలో పుట్టిన చిత్రలేఖనలు ఆయా సంస్కృతులలోని నృత్య సంప్రదాయాలను మనకు తెలపగలిగే ఏకైక సాధనాలే చిత్రలేఖనాల ద్వారా భారతదేశంలో వచ్చిన నృత్య పరిణామాన్ని మూడుదశల్లో చెప్పవచ్చని కపిలావాత్స్యాయన్ అంటు న్నారు.

(అ) ప్రాక్చారిత్రక దశ
(ఆ) పురాతన దశ
(ఇ) చారిత్రక దశ

ప్రాక్చారిత్రక దశలో మనకు కన్పించే చిత్రలేఖనాల్లో ఎక్కువగా మనకు వేటకు సంబంధించినవే కన్పిస్తున్నాయి. భారతదేశంలో కనిపించే ఆటవిక జానపద నృత్యాలలో చాలా వాటిలో ఒక సాధారణ బంధం కనిపిస్తుంది. అది పిడిబంధం అంటే సామూహికంగా ఒకరిచేతులు ఒకరు పట్టుకొని వలయాకారంగా చేసే నృత్యమన్న మాట. ఇదే తర్వాత నాట్యశాస్త్రంలోనూ కన్పిస్తుంది.

శిల్పచిత్రలేఖనాలు

అమరావతి, నాగార్జునకొండ, అజంతా, ఎల్లోరా, ఖజురహో, బేలూరు, హళేబీడులలో కన్పించే శిల్పసంపద నృత్యకళకు తార్కాణాలు. అమరావతీ శిల్పాల్లో పిడిబంధాలనే బృందనృత్యాలున్నాయి. ఇక్కడ నలుగురు నాట్య కత్తెలు కలిసిచేసే నృత్యాలున్నాయి. బ్రిటిష్ మ్యూజియంలో భద్రపరచిన అమరావతి శిల్పాల్లో ఒక నృత్య దృశ్యముంది. ఒక స్త్రీ వల్లకిని మీటుతుండగా ఇంకొక స్త్రీ వేణుగానం చేస్తోంది. దానికనుగుణంగా ఒక నర్తకి నృత్యం చేస్తోంది.[13]

గుంటూరు జిల్లాలోని 'గోలిశిల్పం'లో ఒక స్త్రీ విపంచిని మీటుతున్నట్లు శిల్పముంది. నాగార్జున కొండలో ముగ్గురు స్త్రీలు బృంద నృత్యం చేస్తున్న శిల్ప దృశ్యముంది.

నృత్యకళ శాతవాహన, ఇక్ష్వాకుల కాలంలో మహారాజుల సంపన్నుల ఆశ్రయంలో వర్ధిల్లింది అనటానికి నాగార్జునకొండ అమరావతి శిల్పాల్లోని చిత్రాలే నిదర్శనం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పూర్వ చాళుక్య పరిపాలనలో శివాలయానికి గాను అగ్రహారాన్ని దాన మివ్వటానికి గల ప్రయోజనాలలో తత - ఘన - సుషిర - ఆనర్ధ - వాద్య - వాదక - గాయక[14] నటకాచార్య విలాసినీ జనాన్ని పోషించటం కూడా ఒకటి.

విజయవాడలో అక్కన్న మాదన్న గుహలకు కొద్దిదూరంలో నున్న జమ్మిదొడ్డిలోని మండపస్తంభ 'చూళిక'ల మీద, దూలాలమీద పూర్వచాళుక్య[15] సంప్రదాయానికి చెందిన నాట్యచిత్రా లున్నాయి.

హొయసలుల కాలంలోని హలేబీడు, బేలూరు శిల్పాల్లో రామాయణం మనకు దర్శనమిస్తుంది.[16]

కాకతీయులు కట్టించిన దేవాలయాల్లో శిల్పాలు అనేకాలు నృత్యశిల్పాల్లో రామప్ప దేవాలయంలోనివి ప్రశస్తాలు, జాయపసేనాని చేత నృత్తరత్నావళిని రచింపచేసిన కాకతీయ గణపతిదేవుని కాలంలో చెక్కబడ్డ శిల్పాలు కావటం వీటి కున్న విశిష్టత.

తంజావూరులోని పాలంపేటలో పెద్దదేవాలయంలోని ద్వారా బంధాల మీద, స్తంభాలమీద నృత్య శిల్పాలున్నాయి. పాలంపేటలోని రామప్పచెరువుకట్ట తూర్పు చివరనున్న దేవాలయంలోపలి భాగంలో స్త్రీలు మద్దెల వాయిస్తుండగా వివిధ భంగిమలతో నృత్యం చేస్తున్న నాట్యకత్తెల శిల్పాలున్నాయి. పడమటివైపు ద్వార బంధాల మీద మృదంగం వాయిస్తున్న స్త్రీల నృత్యశిల్పా లున్నాయి.

వరంగల్లు కోట ద్వార బంధంపై 'రాతిగొడుగు పలకమీద నృత్య శిల్పా లున్నాయి. కోటలో స్వయంభూలింగేశ్వర దేవాలయంలో ఒక చిన్న శివతాండవ శిల్పంకూడా వుంది.

విజయనగర రాజులకాలంలో అనేక శిల్ప చిత్రలేఖనాలు కాళహస్తి, తిరుపతి, తాడిపత్రి, హంపి మొదలగుచోట్ల నృత్య భంగిమలు అనేకాలు. హంపిలో స్త్రీలు కోలాటమేస్తున్న వివిధ భంగిమలున్నాయి. అనంతపురం జిల్లా లేపాక్షిలో కుడ్యచిత్రాలలో రకరకాలుగా మనకు కన్పిస్తాయి. తాడిపత్రిలో చింతలరాయుని దేవాలయంలోని శిల్పాల్లో నృత్య భంగిమలున్నాయి. వాటిలో కోలాట నృత్యాన్ని ప్రతిబింబించేవి చాలా వున్నాయి. ఈ జిల్లాలో ప్రతి దేవాలయ గోపురంలోను,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గోడలమీద ఏదో ఒక నృత్య భంగిమున్న కొన్ని శిల్పాలు మనకు దర్శన మిస్తాయి.

ధర్మవరంలో శిథిలమైన అలనాటి బురుజుల్లో ఈనాటికీ కొన్ని నృత్య భంగిమల్ని ప్రదర్శించే శిల్పాలు మిగిలివున్నాయి. చెరువుకట్ట వద్ద వుండే ఈశ్వ రాలయంలో కొన్ని శిల్పాలున్నాయి. ఈ శిల్పాలన్నీ దేశంలో అతి ఉచ్ఛదశ నందిన నృత్యరీతుల్ని స్ఫురింపచేస్తున్నాయి.

శాసనాలు

దాక్షిణాత్యశాసనాలలో ఇతర కళలతోపాటుగా నృత్యానికి సంబంధించిన ప్రసక్తి కూడా కనిస్తోంది. 10వ శతాబ్దానికి ముందు చాలా శాసనాల్లో భారత ప్రసక్తే ఎక్కువగా కనిపిస్తోందని ఆచార్య చిదానందమూర్తిగారు "కన్నడ శాసన గళు సాంస్కృతిక అధ్యయన అనే తన గ్రంథంలో తెలిపారు. (1970: 457) 6, 11 శతాబ్దాల నడుమ వచ్చిన అనేక కన్నడ శాసనాలను గూర్చి చర్చిస్తూ చిదానందమూర్తిగారు రెండు విషయాలు చెప్పారు.

1. భారతనాట్య సాంప్రదాయమే జైన, బౌద్ధ, హైందవ సమూహాలలో ప్రచారంలో ఉండేదని.

2. దేవాలయంలో (జినాలయాలలో కూడా) ఒక భాగం నాట్యశాలగా వుండేదని.

ఆచార్య చిదానందమూర్తిగారు 'నాగావిశాసనం' (ఇన్స్క్రిప్షన్స్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, జి 63) నుంచి క్రింది భాగాన్ని ఉదాహరించారు. "అనేక కూట కోటి విశాల సాల భంజికారంజి తమున్ నాట్యశాలాలంకృతమున్".

రేచెరువుల రామిరెడ్డి పిల్లలమర్రి శాసనంలో దేవాలయం కైంకర్యం చేసే గాయక, మార్దంగిక, నర్తకీ జనాలకు గృహదానం ఇచ్చినట్లుగా వుంది.[17]

మైలాంబ పానుగల్లు శాసనం ప్రకారం గాయకులకు నర్తకులకు దాన మిచ్చినట్లు వుంది.[18]

ధర్మసాగర శాసనంలో కొన్ని నివర్తనాల భూమిని గాయకులకు అనేక మంది నాట్యగత్తెలకు ఇచ్చినట్లుగా చెక్కబడి వుంది. 'జలజకరండం' అనే ఒక అపూర్వవాద్యం ఈ శాసనంలో ప్రస్తావించబడింది.[19]

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చేబ్రోలు శాసనంలో (కాకతి గణపతిదేవ, జాయపసేనాని) పదునాల్గురు ఆటకత్తెలకు గృహాలు ఇచ్చినట్లుగా చెప్పబడింది.[20]

మల్కాపుర శాసనంలో (21) కాకతీయ మహారాణి రుద్రమదేవి దానంగా ఇచ్చిన 'మందారం' అనే గ్రామంలో విశ్వేశ్వర శివాచార్యుడు స్థాపించిన గోళకీమఠ విద్యాస్థానాన్ని, దేవాలయాన్ని పదిమంది నర్తకులకు, మద్దెల వాళ్ళకు ఎనమండ్రుకు, కాశ్మీరదేశీయులైన గాయకునికి, పదునాల్గురు గాయినులకు కూడా నాదనాదులలో చతురులైన ఆరుగురికి వృత్తి మాన్యాలు ఇచ్చినట్లు నాట్య సంగీత పోషణ కల్పించిరని వుంది.

సాహిత్యంలో నృత్యచరిత్ర

నన్నయ

ఆదికవి నన్నయ వ్యాసుని ప్రకారమే భారతాన్ని రచించినా ఆనాటి సమకాలీనమైన విషయాలు చొప్పించాడు రైవతకాద్రిని ఏ విధంగా ఆడుతూ పాడుతూ పూజచేశారో ఆటవిక ఆచారంలోని కొండపూజను నృత్యంగా చెప్పిన సందర్భం—

"ప్రభాతంబ వాసుదేవుండు వాసవనందను
నందయుండంబంచి కాంచనరథా రూఢుండై
పురంబునకుం జని పౌరజనప్రధానసమక్షంబున
రైవతక మహోత్సవంబు ఘోషింపంబంచిన—

పొలుపుగబూసి గట్టితొడి భూరి విభూతి ప్రకాశితంబుగాఁ
గలయఁగఁ దత్పురీ జనులు కాంస్య మృదంగ ముకుందవేణుకా
హళపటహధ్వనుల్ చెలఁగ నాటలుఁ బాటలు నొప్పనెల్ల వా
రలుఁ జని చేసి రర్చనలు రైవతకాద్రికి నృత్యవంబుతోన్[22]

ఆ పురీజనులు అందంగా మైపూతలు పూసుకొని దుకూలాలు ధరించి భూషణాలు తొడిగి ఐశ్వర్యాతిశయంచే మృదంగ - వేణు - కాహళ - పటహాది వాద్య ధ్వనులొప్పార ఆటలాడుచు పాటలు పాడుచు రైవతకాద్రికి చని - ఉత్సాహంతో పూజలు గావించిరి.

2

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గిరిజన ఆచారంలో త్రాగటం సహజం త్రాగి ఆడటం వీరి నృత్యాలలో విశిష్టత క్రింది పద్యంలో తెలుస్తోంది.

"గురుకుచయుగ్మముల్ గదలఁ గొమ్ముడులందుల పుష్పముల్ పయిం
దొరఁగ సదాఘటి దుపితతుల్ చెదరన్ మదిరా మదంబునం
బరవశలయ్యు నింపెసగఁ బాడుచుఁ దాళము గూడ మెట్టు చుం
దరుణియు లొప్పానాడిరి ముదంబునఁ దమ్మ జనాలి మెచ్చగన్[23]

నన్నె చోడుడు

లాస్య నృత్యాన్ని నన్నెచోడుడు రతిలీలా వాజకంలో ఒక సందర్భంలో ఇలా వర్ణించాడు.

"గళనాదంబులు మంజుగానములుగాఁ గాంచీల సత్కింకిణీ
కల నాదంబులు హృద్య వాద్యములుగా గాంతోరుపీఠోన్నత
స్థం రంగమ్ములఁ గాముడన్నటికుఁ డోజంగూడ నాడింపగా
లలనా పాత్రములాడి రొప్ప రతిలీలా లాస్యలోలాస్యలై[24]

కంఠ నాదాలు మనోహరమైన పాటలుగను మొలనూలు నందలి చిరు మువ్వల ధ్వనులు మనోహరమైన వాద్యాలుగను నారీమణుల ఊరు(తొడల) భాగాలు రంగస్థలముగను ఒప్పుచుండ మన్మథుడనెడు నటకుడు ఆడింపగా రతి క్రీడ యందు ఆసక్తిగల తరుణీమణులు విలాసముతోడి లాస్యనృత్యం గావించిరి.

తిక్కన

లోక పరిశీలనలో అద్వితీయుడైన తిక్కన నాట్యాచార్యుడుగా అర్జునుడు (బృహన్నల) విరటుని కొల్వులోకి ఎలా వెళ్లాడో క్రింది పద్యంలో తెలిపాడు.

కాళ్ళయొప్పిద మాఁడు కట్టనుజ్వలము చేయంగ సంకుల బాహులంద మెద
లఁ గంచుక మగంబు కాంతికిమాటుగా మెడ హేమపట్టిక మెఱయ కుండ
వదనంబు కొమరు భావనఁజేసి వేఱుగా నుదుటి పెంపలఁ కలఁబొదువ బడగ
బవదంపు జొత్తులఁజెవుల రూపదరంగఁ బాపట తలకట్టు భంగిదప్ప

మంచు మఱుగువడిన మార్తాండుఁడును బోలె
నీఱుగవిసి యున్న నిప్పుఁబోలె

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వేషధారియైన విష్ణుండు బోలెన
వ్వీరటు కొలువు చేర నరుడు వచ్చె[25]

తర్వాత సమకాలీనమైన నాట్యరీతుల్ని ఇలా తెల్పాడు

ఒండు పనులకు నెలవు లేకునికిఁ జేసి
యభ్యసించితి శైశవ మాదిగాఁగ
దండలాసక విధమును గుండలియును
బ్రెక్కణ బు తెలుంగునుఁ బేరణంబు[26]

ఇతల పనులకు నేనర్హుడను కానందున శైశవము (బాల్యం) నుండి దండలాసకం, కుండలి, ప్రెక్కణము, పేరణము నృత్య విద్యల నభ్యసించితి.

విశ్రుత వాద్యంబులు మం
జుశ్రుతి సంభావ్యగీత సుగతులు సద్భా
వాశ్రమములుఁ దజ్జన్యర
సాశ్రయములునైన యభినయంబు లెఱుగుదున్[27]

ప్రసిద్ధికెక్కిన వాద్యాలు మనోహరమైన శ్రుతులు పాటలందలి సుగతులు భావాశ్రయాలు ఆ భావాలనుండి ఉత్పన్నాలైన రసాశ్రయాలైన అభినయాలు నేనెరుగుదును.

ఎత్తా ప్రెగ్గడ

రంగస్థలంమీద కట్టిన తెరను రెండువైపులకు లాగే విషయాన్ని ఎఱ్ఱన నృసింహ పురాణంలో ఇలా తెలుపుతున్నారు.

"సురుచిర తారకాకుసుమ శోభినభోంగణభూమి గాలమ
న్గరువపు సూత్రధారి జతనంబున దిక్పతికోటి ముందటన్
సరసముగ నటింపగ నిశాసతికెత్తిన క్రొత్తతోఁ పుఁజెం
దెరయన నొప్పె సాంధ్యనవదీధితి పశ్చిమదిక్తటంబునన్ (3-78)

నక్షత్రాలనే పుష్పాలచేత అలంకరింపబడిన నభోంగణంలో కాలమను సూత్రధారి, దిక్పాలకుల ముందట సరసంగా నటించుటకు రాత్రి యనెడి నాట్య

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కర్తైకు ఎత్తినట్టి పెద్దలతోపు రంగు తెరయేమో అన్నట్లు సంధ్యాకాల మందలి అరుణద్యుతి పశ్చిమదిగ్భాగమున మనోహరమై ఒప్పారెను.

పాల్కురికి సోమన్న

12 వ శతాబ్దివాడైన పాల్కురికి సోమన పండితారాధ్య చరిత్రలో నృత్యాన్ని ఇలా తెలియజేశాడు.

భ్రమరులు జాళెముల్ బయనముల్ మెరసి
రమణ పంచాంగ పేరణి యాడువారు
ప్రమథ పురాతన పటు చరిత్రములు
క్రమమొంద బహు నాటకము లాడువారు
లలితాంగరస కళాలంకార రేఖల నద
బహురూప మాడెడు వారు
అమరాంగనలు దివినాడెడు మాడ్కి
సమరంగ గడలపై నాడెడు వారు
అవియద్గతి యక్షులాడెడునట్టి
భారన మ్రోకులపై నాడువారు
భారతాది కతల చీరమరగు
నారంగ బొమ్మల నాడించువారు
కడు నద్భుతంబుగ గంథ సూత్రంబు
ఉదరంగ బొమ్మల నాడించువారు
నారట గంధర్వ యక్ష విద్యా ధ
రాదులై పాత్రల నాడించువారు

ఇంకా నృత్యకళకు సంబంధించిన వివరాలు (జానపద నృత్యకళా విషయం) దేశినృత్య భేదాలు వివరిస్తూ శ్రీశైలంలో శివరాత్రి మహోత్సవంలో శైవసంబంధమున్న దేశినృత్యాలు ఇలా తెల్పాడు.

1. పెడ యాటచిందు
2. కోడ(ణ)ంగి ఆట
3. పేరిణ ప్రమథ గణాల చేష్టితాలను వర్ణించు బహునాటకాలు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

4. బహురూపులు
5. పెద్దంగం
6. అమర గంధార్వాంగనల నృత్యను కరణాలు
7. పక్షుల ఆటలు
8. గడాటలు, దొమ్మరాట
9. బొమ్మలాటలు
10. పగటి వేషాలు

నృత్యంలో నడకల్ని ఇలా తెల్పాడు

ముందరి కాళ్ళపై నడక - ఒంటికాలుపై నడక - మోకాలిపై నడక - కూర్చొని ముందుకు వెళ్ళుట - రొమ్ముతో ప్రాకుట - గిరగిర తిరుగుతూ పోవుట - బొంగరంవలె గిర్రున తిరిగే నృత్యం.[28]

అనేక రకాల పక్షుల నృత్యాలు కూడా తెలిపాడు. నెమళ్ళు - చిలుకలు - హంసలు - కోయిలలు - కోతులు - జింకలు-ఎద్దులు - ఏనుగులు - పెద్దపులులు - తుమ్మెదలు - చేప - పాము మొ॥ వానివలె నడుస్తూ నృత్యం చేసినట్లు వర్ణించాడు.

దేశిలాస్యాంగాల్ని, వివిధాంగాల యొక్క అభినయాల పట్టికను ఇలా తెలియజేశాడు. ముఖం - నాలుగు, కనుబొమలు - ఏడు, కన్నులు - ఇరువది ఆరు, నాసాపులూలవి - ఆరు, చెవులవి - పది, కుత్తుక - తొమ్మిది, రొమ్ములవి - మూడు, పాదాలవి - ఐదు, తొగలవి తానకములు - ఇరువదిరెండు, దృష్టులు - ముప్పదినాలుగు, హస్తాలు - అరువదినాలుగు, చారులు - ముప్పదిరెండు, భ్రమరులు - ఏడు, కరణములు - నూటయెనిమిది, అలంకారాలు - నూరు, శిరోభినయాలు - పదమూడు, దండనములు - ముప్పదిరెండు.

చివరిగా హంస, నెమలి, పాము, ఏనుగు, ఎద్దు, కోతి, మేక మొ॥ వివిధములగు పక్షుల, మృగాల గతుల ననుసరించిచేసే నృతాల పట్టికనిచ్చాడు.[29]

బసవ పురాణంలో బసవని వివాహఘట్టంలో కోలాటం, పాత్ర, గొండ్లి, పేరణి, ఆనందగీతాలు, జతిగీతాలు తెలియజేశాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కోలాటమును, జాత్ర, గొండ్లి, పేరణము
గేళిక జాకములీల నటింప
బాయకబాగు బళా యనుశబ్ద
మాయతి నాక సంబంధి ఘూర్ణిల్ల
నలిరేగి వేణువీణా వాద్య వితతు
లురియుచు లీలతో నొక్కలు మ్రోయు
నాగంగ గీతంబు లగ్గించువారు
.... గీతములు పాడువారు
జతిగీతములు మీద జప్పులు ఏడుచు
నతిశయ శివభక్తి యాడెడు వారు
నీది పురాతన పాదితస్తుతులు
వేదార్ధములు గాగ వివరించు వారు
నేణిశివ మరులున గురులేనిపొద
నటిమఃటి పిన్నంది యాడెడి వారు[30]

ఇంకోచోట ముగ్ధ సంగయ్య గుడిలో పూజానృత్య విధానం వర్ణించబడింది. వేశ్యాసంభోగం కూడా ఒకరకమైన లింగార్చన మనుకొని ముగ్ధ సంగయ్య భక్తురాలైన ఒక గణిక ఇంటికేగినపుడు చంద్రోదయానంతరము నృత్యం చేయించింది.

ఆనయంబులింగ పూజనల నటించు
తనదు విలాసినీజనులరావించి
యక్కమహదేవి యల్లమద్దెలు
జక్కల్పి వేగంబరాసంధించుకొనుము
స్వరమానమున బసవ ప్రమథవ్వ
కరమర్దీః బట్టుము కాహళలోలి
సకళవ్వ నీవును సంగళవ్వ యును
నొకరీతి నిలువుడు సుకరంబుగాగ
బాలరుద్రమ ! యొత్తుపట్టుగవాసె
గ్రోలు వాయింపుము గుడ్డవ్వ నీవు
సిద్ధితాళము కట్టు శివదేవి నీవు
సద్ధిన నృత్యంబు సరసంబెఱింగి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సంగుదాసమ ! మహేశ్వరి ! వీరభద్ర
లింగవ్వ మీరు గేశికలు సేయుండు
రమణదుకూలాంబరమను గంచుకము
సమరించికొని చల్లడము బిగియంచి
యేతెమ్ము నీవు పూరాతమ్మ శీఘ్ర
మాతతమ్ముగ నృత్యమాడుదుగాని
తాళముల్వట్టుడు దాళగింపుండు
నాళతి వేళకు నందఱు ననుచు
సవిరళంబుగ నంతనార్భటం బిచ్చి
జవనిక రప్పించి సరసమై నిలిచి
పొలుపగు ముఖరసంబును సౌష్టవమ్ము
లనియు భావంబు దూకళియు ఝుంకళియు
మరియు రేవయు విభ్రమమును రేఖయును
నెఱమంగనీ రీతి నృత్యంబు సలుప
లింగార్చనంబు సల్లీలఁ జేయుచును
మంగళారవములు సంగడినులియ

శ్రీనాథుడు

15 వ శతాబ్ధిలోని పలనాటి వీరచరిత్రలో నృత్యం ఇలా వుంది.

నాట్యమేళములవారు నవవిలాసముల
వచ్చినమ్రత మొక్కి ప్రక్కగా నిల్వ
ఘన వైభవంబున కామభూవిభుడు
నవ్వుచు సెలవిచ్చె నాట్యంబు చేయ
వీర మృదంగములెన్స వాయించుమేటి
కుడి భాగమునయందు కుదురుగా నిలిచె
తాళమానజ్ఞులు దాపటి దిశను
నిలిచిరుత్సాహంబు నేరుపుమీర
ముఖవీణ వాయించు ముఖ్యుదొకండు
రాగమాలపించు రమణులిద్దరును

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నిండు వేడుకతో నిలిచిరి వెనుక
కంజతో చనయను ఘనమైన పాత్ర
మడనుపట్టపుదంతి మంజుల వాణి
భరత శాస్త్రోచిత బహురాగములను
గరిమతో నేర్చిన కంతుబాణంబు
వచ్చిసభాసదుల్ వర్ణించిచూడ
నిలిచి నాట్యమునకు నేర్పరియైన
నేత్రపాణికి దగ వినయంబు జూపి
అతడొసంగిన గజ్జలతి భక్తితోడ
పాదములం గట్టి పంచవర్ణముల
కాశగట్టిగ గట్టికడు జపంబడర
మద్దెల తాళాల మధ్య నిల్చుండి
ఓరచూపున రాజునొయ్యన జూచి
సమపాదయుతమైన స్థానక స్థితిని
తాత్పర్యమున దేవతలకును మ్రొక్కి
పుష్పాంజలి యొసంగి పూని నాట్యంబు
సమకట్టి నాదంబు సభయెల్ల గ్రమ్మ
కైకోలు విడుదలల్ ఘన కళాశైలి
కైముడి కట్నముల్ కనుపింపజేసి
వెలియంగ తొమ్మిది విధములయినట్టి
భూచారి నాట్యంబు పొందుగా సలిపి
పదునారు విధములై పరగిన యట్టి
ఆకాశచారియనునురంగ నాడి
అంగహారాఖ్యగలట్టి నాట్యంబు
విధితమౌ తొమ్మిది విదముల నాడి
గతిచారి భేదముల్ గనుపడునట్లు
భ్రమణ సంయుతదీప్త పటిమ మీరంగ
పాణి భేదములను బాటించి చూపి
స్థానక సంచయ సంయుక్తి అమర

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

8312

ప్రేరణిదేశిని ప్రేంఖణ శుద్ధ
దండికాకుండలి తగు బహుచారి
సప్తతాండవములు సల్పె చిత్రముగ
సభ వారలాశ్చర్య సంయుక్తులైరి
తరువాత నిరుమేలదగు చెలులమర
సంయుతా సంయుత చలనసంకుచిత
నానార్థకరములు నాట్య హస్తములు
శిరమును చూపులు చెక్కిళ్ళు బొమలు
దంతోష్టకంఠముల్ తగుచు బుకంబు
ముఖరాగ వక్షముల్ మొదలుగానెన్న
అంగంబులారు ఉపాంగంబులారు
ప్రత్యంగ సముదాయం బారునుం గూడి
యెనిమిది పదియగు నెసగునంగంబు
లను రంగసభినయంబాశ్చర్యముగను
మాచర్ల చెన్నుని మహిమంబు దెలుపు
ఆంధ్ర సంస్కృత వాఙ్మయాది గీతముల
భావంబులెస్సగా ప్రకటంబు చేయ
చూచి రంభాదులు చోద్యంబు నొంది
శిరసులు వంచియు సిగ్గును జెంది
రప్పుడు భూమిపుడాదరం బొప్ప
వస్త్ర భూషణములు వారల కిచ్చె[31]

రెడ్డిరాజులు ఈశ్వరుని పూజచేసే సమయంలో నృత్యాలు జరిగేవని శ్రీనాథుడు 'కాశీఖండం'లో ఇలా తెల్పాడు.

'వల్లకిచక్కి కాహళము వంశము ఢక్క హుడక్క ఝర్ఝరల్
ఝల్లరి యాదిగాఁగలుగు శబ్ద పరంపర తాళబద్ధమై
యుల్లసిత ప్రబంధముల కొప్పుగ నాడుదురగ్ర వేదిపైఁ
బల్లవపాణు లీశ్వరునిఁ బంట మహీశులు పూజసేయగన్'[32]

పంట మహీశులు (పంటరెడ్లు) శివపూజచేయు సందర్భంలో వీణ-చక్కి-తప్పెట - పిల్లనగ్రోవి - ఢక్కి - హుడక్క ఝర్ఝరి - ఝల్లరి ఆదియైన వాద్య

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విశేషాలు తాళబద్ధమై ఒప్పుగా చక్కని పాటలచే అచ్చటి పల్లవప్రాణులు (స్త్రీలు) రంగస్థలమునందు నృత్యం సల్పుదురు.

రెడ్డిరాజులు

కొండవీటి రెడ్డిరాజులు నృత్యకళను మిక్కుటంగా పోషించారు. కర్పూర వసంతరాయ బిరుదాంచితుడగు 'కుమారగిరిరెడ్డి' ఆస్థాన నర్తకి 'లకుమాదేవి'. ప్రియురాలు కూడా, ఈమె కుమారిగిరి ప్రభువు రచించిన నాట్యశాస్త్రమందలి రహస్యాల్ని అద్భుతంగా అభినయించేదట.

1. జయతి మహిమాలోకాతీతః కుమారగిరి ప్రభోః
సదసిలకుమాదేవీ యస్యాశ్రియా సదృశ్రీప్రి యా
నవమభినయం నాట్యార్థానాంతనోతి సహస్రధా
వితరతి బహుర్థ్యాననర్థి ప్రజాయ సహస్రశః[33]

2. జాదర జాదర జాదరయంచును
చర్చర గీతలు పాడెడు వారలు
ధ్రుతతాళమ్ము నధుంత ధుంతక
ధుంధుంకిటయని ఆడెడు వారలు
తుమ్మెద పదములు వెన్నెల పదములు
కమ్మగ గానము చేసెడు వారలు
ఏలలు పాడుచు ఈలలు వేయుచు
సోలుచు తూలుచు సాగెడు వారలు
ఝుల్లరి ఝుర్ఝురి మోదెడు వారలు
వల్లకి వంశిక మ్రోసెడు వారలు
డమరువులను మ్రోగించుచు ఙల్ ఛీ
ట్కారమ్ముతో తూగెడువారలు[34]

తరిగొండ వెంకమాంబ

చిత్రాబుఖానుడు పరిపాలించే ఏకశిలానగరంలో శివుని యెదుట నిత్యమూ నృత్యాలు జరుగుచున్నట్లు వర్ణించారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సంతతోత్సవతోషిత శంభులింగ
సమ్ముఖేందు శిలానందచారుమంట
పస్థలీనృత్య దంగనా పాదరణిత
నూపురంబగు నేకశిలా పురంబు (1-10)

ఏకశిలానగరము నిరంతరము ఉత్సవాలతో ఆనందమయమైన శివలింగ సమీపమునందలి చంద్రకాంతపు రాళ్ళచే నిర్మితమైన మనోహర మండపమందు నృత్యముచేయు అంగనా పాదనూపురములచే రణితమైనదై ఒప్పుచుండెను.

కొఱవి గోపిరాజు

సింహాసన ద్వాత్రింశికలో గంగానదిలో ఉష్టతీర్థం నుండి వెలువడిన ఎనమండుగురు స్త్రీలు ఒడ్డునగల శివుని గుడిలో ఒకనాటిరాత్రి, శశిమౌళిన హేమజలములతో పూజించి నాట్యసన్నాహం చేసిరి. అప్పుడు తతఘన మర్దళాది నినదంబులు నర్వదినాల్గు వాస్తలిగతులును దృగ్విలాసములు, గన్నుల పండుగా గరళ సంగతులు చెలంగబాద కటకంబులు మ్రోయగ నాట్యమాడొనొక్కతె తొలుకారు క్రొమ్మెఱుగు కైవడి దద్రసభావ పుష్టిగన్ (8-12)

గొప్ప మద్దెల యొక్క నినదంబులు అరువదినాల్గు హస్తవిన్యాసాలు. విలాసవంతమైన చూపులు కలిగి పాదముల కడియాలు మ్రోయగ క్రొక్కారు మెరుగువలె రసభావ పుష్టితో ఒకర్తుగా నాట్యమాడెను.

సింగ భూపాలుడు

రేచెర్ల వంశంలో సర్వజ్ఞ బిరుదాంచితుడుగ సింగభూపాలుడు రసనాట్య విషయాల్ని అభివర్ణించే రసార్ణవ సుధాకరమునే కాక చివరి అధ్యాయంలో నాట్య విషయాన్ని అభివర్ణించే ఒక వ్యాఖ్యానాన్ని రచించినట్లు, ఇదే కాలంలో యక్ష గానాన్ని నృత్యనాటక ముప్పతిర్లినది.

విజయనగర రాజులు

శ్రీకృష్ణదేవరాయల ఆస్థానంలో రంజకంకుప్పాయి అనే దేవదాసి ఉండేది. ఈమె వంశంలోని వారే శ్రీవేంకటేశ్వరుని సన్నిధిలో నృత్యంచేసేవారని తిరుమల తిరుపతి దేవస్థానంవారు ప్రకటించిన శాసనాల ద్వారా తెలుస్తోంది. వీరికి దానములిచ్చినట్లు ఆ శాసనాల్లో వుంది.[35]

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రాయల ఆస్థానంలోనే చిన్నాదేవి అనే వేశ్య వుండేదని ఆమెనే రాయలు వివాహం చేసుకొన్నట్లు చరిత్ర చెబుతోంది.

విజయనగర రాజుల కాలంలో వచ్చిన పార్శీయాత్రికుడు 'అబ్దుల్ రజాక్'[36] దశరా ఉత్సవాన్ని నాట్యప్రదర్శనలను గూర్చి వర్ణిస్తూ,

"నృత్యంచేస్తున్న సమయంలో మంటపాలకు నడుమ చక్కగా తీర్చిన కాశస్థలం ఉందట. అందులో గాయకులు గానం చేస్తుండగా, కథకులు కథలు చెబుతారట. శ్రీకృష్ణదేవరాయల కాలంలో అంతఃపుర స్త్రీ జనానికి నాట్యచార్యాత్వాన్ని వహించిన బండారు లక్ష్మినారాయణ అనే పండితుడు 'సంగీత సూర్యోదయ' అనే గ్రంథాన్ని రచించినట్లు తెలుస్తోంది. ఇందులో నృత్యానికి సంబంధించిన అధ్యాయముంది.[37]

దేవదాసి

ఊర్వశి సంతతి వారనబడే దేవనర్తకీగణం మాత్రం ఆలయాల్లో నాట్యం చేయటానికి అర్హత కలిగియుండేవారు. వీరికి బాల్యంనుండి నృత్యసంగీతాదులందు సంస్కృతాంధ్రాదులందు, ఆగమరీతులందు శిక్షణ ఇవ్వబడేవారట. ఇలాంటి దేవదాసీలను పండితులు పరీక్షించి ఎన్నికచేసి తర్వాత దైవసాన్నిధ్యంలో నృత్యమాడే అర్హతను ప్రసాదించేవారు.

వీరు దేవదాసి కులంవారు. వీరుగాక ఇతరులకు ఆలయంయొక్క సింహద్వారం దాటి గజ్జెగట్టి నృత్యమాడే అర్హత వుండేది కాదు. పండితులు పరీక్షించిన దేవదాసి అప్పటినుంచీ ఆ దేవుడికే అంకితమయ్యేది. ఆమె ఆ దేవుని దాసీత్వంలోనే వుండేది. దేవదాసీలు ఆలయాలందు మాత్రమే నృత్యం చేసేవారు. రాజులైన వీరు నృత్యాన్ని ఆరాధనా సమయాల్లో ఆలయాలల్లో చూడాల్సిందే. దేవదాసీలు దైవారాధనలో సేవలో ఉత్సవాలందు, పండితసభలందు, నాట్యమాడేవారు.

దేవదాసీలు యుక్తవయస్సు వచ్చిన తర్వాత దేవునికి దాసీగా ఆ భగవంతుని సేవలో సర్వమూ స్వామికే అర్పించేవాళ్ళు. ఇతరులు ఎవరూ వారిని కామదృష్టితో చూడకుండా భక్తితో చూసేవారు. వీరు చిన్నతనంలో ఎంతో కష్టపడి నృత్యాన్ని నేర్చుకొనే వారని 'మల్హణ చరిత్ర'లో ఇలా వుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"ఆలోన బుష్పగంధిని జాలకుడనునటునియొద్ద సాముసకడినస్
మేలైన నాట్యవిద్యయు బాలిక తగనేర్చి రాజ పాత్రంబయ్యెన్ (1-19)

దాసి ఆట లేక దాసి భరతం

దేవదాసీలు నృత్యకళను ఆరాధించుట 'దాసి ఆట' అంటారు. భరత మనగా భావ రాగ తాళాలతోకూడిన కేళికా విధానం. ఇందు నృత్తం - నృత్యం - అభినయం - గీతం - వాద్యముంటుంది. వీటినన్నింటితో కూడిన దేవదాసి నర్తనం కావున 'దాసిభరతం' అంటారు.

భోగం ఆట

సానులు, భోగంవారు, యక్షులు, నాగాసులు అనే తెగలవారు ప్రాచీన కాలం నుంచీ ఈ నృత్యాన్ని ఆరాధిస్తున్నారు. సానులు ముఖ్యంగా ఆలయాల్లో నృత్యం చేసేవారు. భోగంవారు రాజదర్బారుల్లో, పండిత సభల్లో, విద్యాప్రదర్శన చేసేవారు. యక్షుల్ని జక్కులని కూడా పిలుస్తారు. వీరు అతి ప్రచీన సంగీత సంప్రదాయాన్ని రూపొందించారట. అదే "యక్షగానం" అనేక రాజదర్బారుల్లో సానులు, భోగంవాళ్ళు వుండేవారు. ఇప్పటికీ సానులు, భోగంసానులు అనే పేర్లతో మిగిలి వున్నారు. వీళ్ళు నృత్య కళాకారిణులు.

తెలుగుదేశంలో ప్రాచీనకాలం నుండి దేవాలయాలే లలిత కళలన్నింటికిని పట్టుకొమ్మలు. వాటిలో నృత మొకటి. ఆలయంలో స్వామి సన్నిధిని జరిగే ఆరాధనా నృత్యాలు, కళ్యాణ మండపంలో జరిగే కేళికానృత్యాలు నట్టువమేళ సంప్రదాయానికి చెందినవి వీనిని దేవదాసీలే చేస్తారు. అందులో స్వామి సన్నిధిని రంగమండపంలో నృత్యం చేయు అధికారముద్రల్ని పొందిన దేవదాసీలకి కలదు అచ్చట నృత్యం చేయుటకు తక్కిన వారికి అర్హతలేదు. విజయనగర రాజుల కాలంలో దేవదాసీలు పవిత్ర జీవనాన్ని గడిపేవారని దేవదాసీ కావాల్సిన స్త్రీని పదేండ్ల ప్రాయమందే దేవాలయానికర్పించి అపుడు దేవునికి ఆమెకు పెండ్లి మహోత్సవ పురస్సరంగా జరుగునని, ఆమె దేవుని సేవకు అర్పింపబడినదగుట "దేవదాసి" అయిందని "బార్బోజా" అనే విదేశీ యాత్రికుడు వర్ణించాడు. తన జీవిత సర్వస్వాన్ని దేవదేవునికే అంకితమొనర్చి ఆ సన్నిధిలో తహతహపడి భగవంతునితో లయించిన దేవదాసి (గిరిక) కవి సామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణగారి 'వేయి పడగలు'లో వర్ణితమైనది. అట్టివారు దేవదాసీలు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దేవాలయాల్లో నృత్యం

ప్రొద్దున్నే దేవుణ్ణి మేల్కొలిపింది మొదలు రాత్రి నిద్ర పుచ్చేవరకు జరిగే ఉపచారాలన్నింటిలో గానం తప్పనిసరిగా ఉండేకళ. కొన్నిచోట్ల నాట్యం కూడా. అనేక రాగాలు పాడుతూ, రకరకాలైన నాట్యాలు చేసేవారు. దేవునికి మేలుకొలుపు పాటలు, జోలపాటలు, యాలపాటలు నాట్యాలు విడిగా అవసరంగా చేసేవారు. ఎందుకంటే అతి ప్రాచీనకాలం నుండి వస్తున్న కొన్ని నృత్యాలు, సంగీతాలు మరుగున పడకుండా నిలవటానికి ఆ పూజా విధానం సహాయపడుతుంది. అందుకే భారతీయ సంస్కృతి గుడిలో పుట్టిపెరిగి రూపురేఖ దిద్దుకొంది. దీనినుండే యితర దేశాలకు వ్యాపించిందని పెద్దలు చెబుతారు. అందుకే భారతీయ సంగీతం ఉత్తమమైంది. గుడిలో దేవుళ్ళను స్తోత్రం చేస్తూ పాడేవారు భక్తితో ఆడేవారు. అందుకే నృత్యంపై అంత భక్తిశ్రద్ధలున్నాయి. ఇలా దేవుని పూజలో ఒక భాగంగా నృత్యం ఎంతో మేలుచేకూర్చింది ప్రాచీనతను నిలుపుకొంది.

తంజావూరు నాయకరాజులు - నృత్యకళ

అచ్యుతప్ప నాయకులు (1561 ప్రాంతం) ఆంధ్రదేశంలోని గోదావరి జిల్లా 'పూళ్ళ' గ్రామంనుండి భాగవతుల్ని పిలిపించి ఇప్పటి తంజావూరు, మేల. ట్టూరు (అచ్యుతపురం)ను దానపట్టాగా ఇచ్చినట్లు నృసింహజయంతినాడు వారి నృత్యాన్ని ప్రదర్శించేట్టు ఏర్పాటు చేశాడు. ఇంకా నాట్యమంటపాలు నిర్మించి దేవదాసీలకు అగ్రహారము లొసంగి ఉత్సవ సమయాల్లో ప్రదర్శనలు ఏర్పాటు చేసినట్లు శాసనాలవల్లా తెలుస్తోంది.[38]

రఘునాథ నాయకులు (క్రీ.శ. 1614-1633) లలితకళా ప్రియుడు కవి 'సంగీతసుధ' అనే గ్రంథాన్ని రఘునాథమేళమనే కొత్తరాగాల్ని, రామానంద మేళమనే కొత్త తాళాన్ని సృష్టించాడు. ఇతన్ని గూర్చి తంజాపురీ తాళపత్ర గ్రంథంలో ఇలా వుంది.

"రాజకంఠీరవ! రాజాధిరాజ!
రాజన్య మూర్ధన్య! రాజరఘునాథ!
బహువిధనాట్య ప్రపంచమెల్ల
నభినయించిరి తమపేరు లతిశయిల్లు"

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విజయ రాఘవనాయకని (క్రీ. శ. 1633-1673) ఆస్థానంలో కళావతి, చంద్రావతి అనే నర్తకీమణులు రూపావతి, చూడామణి, చంద్రరేఖ, కోమలవల్లి, శశిరేఖ అనే నాట్యకత్తెలు, సంగీత నాట్య విద్యాపారంగతులైన రంగాజమ్మ, కృష్ణాజమ్మ మొ॥వారు అనేక ప్రబంధాలు యక్షగానాలు రచించి కళాకారులకు నర్తనం కాలించారు.

పెనుకొండను పాలించే శ్రీరంగరాయలకు సహాయపడి శత్రువుల్ని చెల్లాచెదరు గావించి బహుమతిగా పెనుగొండ ఆస్థాన నాట్యకత్తె 'చంద్రరేఖ'ను తంజావూరికి తీసుకొనివచ్చి రాజనర్తకిగా చేశాడు.

"మహోత్సవ మండపమునందు పేరోలగంబు పండి
కుండలీ, దండ, రాసక, ప్రేరణీ, ప్రింఖణ, సింధు
కందుక, ధమాళిచేల, యత్రల్లి, హల్లీసకాది
నృత్యంబుల నవలోకించు నాతంజ భూవిడు" (రంగాజమ్మ)

మన్నారుదాసు హేయాబ్జనాయికా విలాసమనే యక్షగానాన్ని రచించాడు. క్షేత్రయ రచించిన పదాలను ఆస్థాన నర్తకీమణులకు నేర్పించి తన ఆస్థానంలో అభినయించినట్లు విజయరాఘవ నాయకుడు చేశాడు.

కూచిపూడి నాట్యచరిత్ర

కూచిపూడి అనేది ఒక గ్రామం. కృష్ణాజిల్లా లోనిది. దీనికి 'కుశీలపురమని' మరోపేరు. కుశీలవులు లేక కుచీలురు అంటే దేశదిమ్మరులైన నటులు అని అర్థం. మువ్వగోపాల పదాల్ని క్షేత్రయ్యగారి జన్మస్థలం కూచిపూడి పొలిమేరలోనే వుంది. క్షేత్రయ్య పదగీతాల బోధకు కూచిపూడివారు గురువులై చాలాకాలం వరకు దేవదాసీలకు నేర్పేవారట. హైందవరాజుల పాలన అంతమొందిన తర్వాత నవాబుల ఏలుబడిలో మన సంస్కృతి తగినంత పోషణ లేకుండా క్షీణదశ ఏర్పడినప్పుడు గోల్కొండ తానీషా (1685 ప్రాంతం) కూచిపూడి యక్షగానం భామాకలాపం తిలకించి మాన్యాలు ఇచ్చారట. వీరు పాడే రాగాలు మోహన, ఆనందభైరవి, శంకరాభరణం, షణ్ముఖప్రియ, సహనా, ఆరభి, రఘుపతి, తోడి, మధ్యమావతి, నాటభైరవి హరప్రియ మొదలగునవి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కూచిపూడి నృత్య సంప్రదాయం

కూచిపూడి నృత్యం శృంగారంగా, వేదాంతంగా రూపుదిద్దుకొంది. అంతే గాక సిద్ధాంతంగా నాట్యశాస్త్రం ప్రయోగికంగా కూచిపూడి నృత్యం రూపుదిద్దు కొని ప్రస్తుతం ప్రచారంలో వుంది. ముఖ్యంగా కూచిపూడి నృత్యంలో భామా కలాపం (శృంగారం) గొల్లకలాపం (వేదాంతం) అనేవి రెండూ కూడా శాస్త్ర రూపం దాల్చినవి. వీటన్నిటికి మూలం జానపద నృత్యాలే. అయితే ప్రభువుల, ప్రభుత్వం ప్రోత్సహంతో భరతనాట్యం దక్షిణాదిన అనన్యంగా ప్రాచుర్యం పొందింది. దేవస్థానాలుకూడా పోషించాయి. కూచిపూడి నాట్యం ఆదిలో బ్రాహ్మణ యువకులచే ప్రదర్శింపబడటంవల్ల వీక్షకులకు అంత ఆసక్తిగా వుండేదికాదు. కూచిపూడి విధానంలో 'సంచార భావాలు' చాలా వున్నాయి. వివిధముఖభావాలతోపాటు అతిశీఘ్రగతిన పదవిన్యాసం అన్నీ ఏకకాలంలో. భరతనాట్యంలో ఇదిలేదు. ఒకసారి భావం, ఒకసారి లయ అంతే.

భాగవత మేళమంటే భగవత్సంబంధమైన భారత - భాగవత-పురాణ గాథల్ని నాటకాలుగా ప్రదర్శించటం. అందుచేతనే దీన్ని నాటక మేళమని కూడా పిలిచారు. ఇందు నర్తకులే ఎక్కువ మంది పాల్గొంటారు. స్త్రీ పాత్రలునూ పురుషులే ధరిస్తుంటారు.

కూచిపూడి సంప్రదాయంలో మరో విషయం చెప్పారు. నందికేశ్వరుని 'అభినయదర్పణం' కూడా కూచిపూడి నాట్యానికి లక్షణగ్రంథం. ఇది తెలుగు లిపిలో ఉండటం ఒక విశేషం. అందుకే నందికేశ్వరుడు ఆంధ్రుడని విశ్వసించ బడుతున్నాడు. క్రీ.శ. 13వ శతాబ్దంలో రచింపబడిన జాయపసేనాని 'నృత్త రత్నావళి' ఆంధ్రుల నృత్యకళా ఔన్నత్యానికి గీటురాయి. ఇలా తెలుగుదేశం నాట్యాధిదేవత నటరాజు నర్తించే ఆదిపీఠమై అలరారుతోంది. క్రీస్తు పూర్వమే 'నృత్యకళ' ప్రచారంలో వున్నట్లు హాలుని 'గాథాసప్తశతి' తెలుపుతోంది.

భామా కలాపం

భామాకలాపాన్ని సిద్ధేంద్రయోగి రచించాడు. ఇతడు మహాభక్తుడు. యోగి. సకలకళాప్రవీణుడు. నాట్య కళాభిమాని. సన్యాస స్వీకారానికి శ్రీకృష్ణ పారిజాత రచనకు సంబంధించిన కథ ఇలా ప్రచారంలో వుంది. యోగీశ్వరుల

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గ్రామానికి అత్తగారి గ్రామానికి మధ్యలో ఏరు (వంక) వుండేదట. గురుకులంలో విద్య ముగించాక పునస్సంధాన ముహూర్తాన్ని తల్లిదండ్రులు నిశ్చయించి అత్తవారింటికి పంపారు. ఏరు దాటుతుండగా ప్రవాహం ఎక్కువైంది. భయపడి 'అయ్యో బ్రతికుంటే సన్యాసమైనా పుచ్చుకుందునే' అన్నాడట ప్రవాహం ఆగి పోయింది.

అత్తవారింటికెళ్లి భార్యకీ విషయం చెప్పి ఆశ్రమ స్వీకారం చేసి ఆ శృంగార విలాసమంతా శ్రీకృష్ణ గానంలో తీర్చుకున్నారట.

యోగీంద్రుల కాలంలో యక్షగానాలు జానపదుః చేత ఆడబడుతూ పామర జనానికి ఉద్దేశింపబడి ఆడబడుతుండేవి. జానపదులలో ఉన్న దృశ్య కళను ముఖ్యంగా ఈ వీధినాటకాలను గ్రహించి దానికి శాస్త్రముఖం కల్పించి, పాండిత్య స్ఫోరక లక్షణాన్ని జతచేసి సంస్కరించి, నాగరక కళగా తీర్చిదిద్దే ప్రయత్నం చేశారు. అనగా కూచిపూడి యక్షగానం సిద్ధేంద్ర యోగివలన జానపద వీధి నాటకంతో ఆకారయష్టిలో (Frame Work) చాలావరకు పోలికలు కలిగి ఉన్నా, దానికంటే భిన్నంగా నాగరక యక్షగానంగా రూపుదిద్దుకొన్నది. ఇవి ప్రాంతీయంగా తమకిష్టమైన రూపంగా (యక్షగానమనీ, వీధినాటకమనీ, వీధిభాగవతమనీ, చిందుభాగవతమనీ, చెంచునాటకమనీ) మలుచుకొని ప్రదర్శిస్తున్నారు. వీటన్నింటికీ మూలం జానపద కళారూపాలే. ఇక వాటికి ఆయా పేర్లు ప్రాంతీయంగా ఎలా వచ్చాయో పరిశీలిస్తే యోగీంద్రులవారు సత్యభామ విరహ బాధను శ్రీకృష్ణపారిజాతం యక్షగానంగా రచించి తగిన ప్రయోక్తల కోసం అన్వేషిస్తూ 'కూచిపూడి' గ్రామానికొచ్చాడు. అక్కడ కొద్దిమంది విప్రయువకుల్ని వేషధారణకు అంగీకరించమని కోరాడు. ఆనాడు విప్రులు నాటకాలాడటం తప్పుగా భావించేవారు. యోగీంద్రుల మాట మన్నించి ఒప్పుకొన్నారు. ఆ యక్షగానాన్ని బోధించి సంప్రదాయానుగుణంగా నాట్యరీతులు నేర్పి వారిచేత 'భామాకలాపాన్ని' ప్రదర్శింపజేశాడు. అందువల్ల ఈ యక్షగానానికి భాగవతమని, ప్రదర్శించే వారిని భాగవతులని పేరు వచ్చింది. క్రమక్రమంగా ఈ కుటుంబం వారికి భాగవతులవారనే వంశనామం ఏర్పడింది. కాలికి గజ్జెకట్టి రచ్చకెక్కటానికి మొదలు పెట్టిన తర్వాత ఈ భాగవతులకు కళాప్రపంచంలో కూడా కుతూహలం పెరిగింది. కొత్త రచనలకోసం వెతికారు. ఆటవిక, జానపదుల నాట్యవిశేషాల్ని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వెలికితీసి వారి తాళాన్ని శాస్త్రీకరించి నాట్యప్రయోగంలోకి తెచ్చి ఇతర విప్ర కుటుంబాల వారికీ ఈ కళాప్రపంచంలో సావకాశం కలిగించి కృష్ణాతీరం నుంచి కావేరీ తుంగభద్రతీరాల వరకు బంగారు పల్లకీలో ఊరేగించారు.39

భామాకలాపం కూచిపూడి కళకు జీవం. ముఖ్యంగా శ్రీకృష్ణుడు సత్యభామల ప్రణయకలహం. వారు విడిపోవటం, సత్యభామ ఆ యెడబాటుకు తపించిపోవటం 'మాధవి' అనే చెలికత్తెతో రాయభారం పంపటం, శ్రీకృష్ణుడు ఇంట్లో లేడని తెలిసిన మన్మథుడు తన పరివారంతో వచ్చి సత్యభామను బాధపెట్టటం, మాధవి శ్రీకృష్ణునివద్దకు వెళ్ళి సత్యభామ ఇచ్చిన ఉత్తరం ఇవ్వటం శ్రీకృష్ణుణ్ణి రమ్మని ప్రార్థించటం, అతడు వచ్చేలోగా సత్యభామ మూర్ఛపోవటం, తేరుకోవటం, శ్రీకృష్ణుడు రావటం, అతనితో కొద్దిసేపు తగవులాడటం, చివరకు కలిసికోవటం ఈ కథనే 'సత్యభామాకలాపం' అంటారు.

గొల్లకలాపం

గొల్లభామకు బ్రాహ్మణునకు జరుగు వేదాంత విషయమైన తర్కం. పిండోత్పత్తి జననం, మానవజీవిత పరమావధి, జన్మవలన బ్రాహ్మణులు కారని తక్కువజాతి వారైనా గొల్లలైనా సత్కర్మలు ఆచరించుటవల్లా బ్రహ్మజ్ఞాను లగుదురని తెల్పియజేసే విషయం చర్చించబడుతుంది.40

(ఈ) పురాతన మూలాలు

పురాణాలను ఒక దేశ చరిత్రలోని వివిధ దశలకు ప్రతీకాత్మకమైన కల్పనలుగా చెప్పవచ్చు. పురాణంలో నృత్యప్రతీకలుగా ప్రధానంగా ఇద్దరు చెప్పబడ్డారు. వారు శివుడు - శ్రీకృష్ణుడు. శివుడు దక్షిణమని, శ్రీకృష్ణుడు ఉత్తరమని అంటారు. ప్రధానంగా నృత్యప్రతీకలుగా మిగిలి ఉన్నాయి. ఈ రెండి మధ్య తేడాలివి.

శివుడు < ప్రణయం - శృంగారం
ప్రళయ - సంహారకారుడు - వీరం - రౌద్రం - భీభత్సం

శ్రీకృష్ణుడు < ప్రణయం - శృంగారం
వైష్ణవతత్వం - మోహిని (శివుడి ప్రణయ నృత్యం)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శివుని తాండవం విశ్వగతికి ప్రతీకాత్మకమైన కల్పన. నటరాజ విగ్రహాన్ని చూస్తే విగ్రహానికి నాలుగు చేతులు, ఒక కాలు పైకెత్తబడి ఉంటుంది. భూమిపై మోపిన కాలికింద ఒక రాక్షస స్వరూపముంటుంది. ఒక చేతిలో ఢమరుక ముంటుంది. రెండవ దానిలో అగ్ని ఉంటుంది. మిగిలిన రెండు చేతులు అభయవరద ముద్రల్లో ఉంటాయి. కుడిచేతిలోని 'ఢమరు' సృష్టికాధారమైన నాదాన్ని ఉత్పత్తిచేసే వాద్యం. సృష్టికి ఆధారం నాదమని సూచిస్తుంది. నిశ్చలంగా చైతన్యరహితంగా ఉన్న సృష్టిలో 'ఢమరుకం' మ్రోగగానే అందులో నుండి ఉత్పత్తి అయ్యే నాదంలో నుండి శబ్దాలు పుడుతున్నాయి 41 అవి లయ విన్యాసం కల్గినవి. వాటివల్ల అనేక కదలికలు పుడుతాయి.

స్తబ్ధంగా వున్న జడ ప్రకృతిలో చైతన్యం పుడుతోంది. స్వరాలు కూడా అలా పుడుతున్నప్పటికీ ఈ స్వరాలే వివిధ రాగాలుగా రూపొందుతాయి. వివిధ రసాలు భావాను భూతులకు కారణాలవుతాయి. అక్షరాలు అక్షరాల కూర్పు, మాటలు, మాటల కూర్పు, వాక్యాలు, వ్యాలవల్ల ఒకరి భావాలు మరొకరికి తెలుసుకొనే అవకాశం కల్గుతోంది. కనుక స్వరం నాదాత్మకం అని సూచిస్తోంది ఢమరుకం. ఎడమచేతిలో వున్న అగ్ని అనంతమైన ఈ ప్రపంచాన్ని అంత మొనరించే శక్తి. కాలిక్రింద రాక్షసరూపం ప్రపంచాభివృద్ధిని నిరోధించే శక్తుల్ని రూపుమార్చుటను తెలియచేస్తుంది. నేరుగా భూమిపైనుండి పైకెత్తబడిన పాదం ఈ ప్రపంచబంధాల నుండి జీవుణ్ణి వేరు పరచడాన్నీ అభయ వరదహస్తాలు జీవుడు మోక్షం పొందటాన్నీ సూచిస్తాయి.

శివుడు

శివుని ప్రమథగణాల్లో నిత్యసంబంధమున్నవారు ముగ్గురు 'నంది - భృంగి - తండు'. తండు ప్రచారంలోకి తెచ్చిందే తాండవం.[42]

శివుడు పులితోలును అందంగా అలంకరించుకొని తలపై చంద్రరేఖను ధరించి నృత్యం చేసేవాడట. ఇతనికి ముగ్గురు భార్యలు 'సతీదేవి - పార్వతి - గంగాదేవి' మొదటి భార్య దక్షప్రజాపతి కుమార్తె. ఈమెకు శివుడంటే ప్రేమ తండ్రిచేసే యజ్ఞానికి పిలవకుండానే భర్తనడిగి వెళ్ళింది. అందరిలోనూ అవమానాలపాలై భర్త నిందను భరించలేక అక్కడే చితిని పేర్చుకొని చనిపోయింది. శివునికి తెలిసి కోపంతో అక్కడికొచ్చి తన శక్తివల్ల జడలో కేశాలను లాగి క్రింద

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వేశాడు. వీరభద్రుడు పుట్టాడు. యజ్ఞాన్ని ధ్వంసం చేశాడు. ప్రక్కనున్న సతీదేవి నెత్తుకొని ఆవేశంతో, ఆవేదనతో కోపంతో ఒళ్ళు తెలియక ఆడాడట. భూమి దద్దరిల్లింది. దిక్కులు పిక్కటిల్లాయి. నదులు సముద్రాలు పొంగాయి. కొండలు పర్వతాలు వణికాయి. ఇదే శివుని 'ప్రళయతాండవ' మైంది. దీన్ని శివుడు ప్రత్యేకంగా ఆడలేదు. ఆ సమయంలో శివుడు ప్రదర్శించిన కాళ్ళు చేతులయొక్క కదలికలే తాండవమైంది [43] వీరభద్రుడు యుద్ధంచేసి శత్రు సంహారం చేయటం మాత్రం ప్రసిద్ధమైంది. ఇతని అంగవిన్యాసాలన్నీ నాట్యమయ్యాయి. అదే 'వీరనాట్యం'.[44] వీరభద్రుని పేర జరిగే ఉత్సవాల్లో వీరముష్టివారు ఈ నాట్యాన్ని ప్రదర్శిస్తారు. ఇది పురుషులు మాత్రం చేసే ఏకపాత్ర తాండవం. దీన్నే నేడు ప్రేరణ లేక పేరిణీ తాండవమనే విశిష్ట సంప్రదాయంగా శ్రీ నటరాజ రామకృష్ణగారు రూపొందించారు. దీన్ని ప్రత్యేకంగా "వీరులు, మహేశులు, పశుపతులు, మైలారుదేవులు" అనే నాలుగు తెగలవారు శివునికి ప్రేరణగా ప్రదర్శించేవారు. ఇది వీరరస ప్రధానమైంది. నృత్తనృత్యాలు రెంటినీ ప్రదర్శిస్తారు.[45]

పైన తెల్పిన 'తాండవం' ఆటవిక నృత్యాల్లో కన్పిస్తుంది. చర్మవాద్యాలు మ్రోగిస్తూ వారు రౌద్రంగా వేసే అడుగులు, కేకలు, అరుపులు, పులులతో పోరాటం సల్పుతున్నపుడు రౌద్రకారంగా ఉండటం, ఇక జానపదుల్లో కొన్ని మతాచారా వీధుల్లో తాండవానికి మూలాలున్నాయి. బలిపీఠం దగ్గర బలిజంతువును పట్టుకొని యాట కొడవలితో నరికే సమయంలో 'కో బలీ' అంటూ వేసే 'కేక' అడుగులు రౌద్రంగా ఉంటాయి. బలిజంతువు గట్టిగా అరవటం, జంతువును నరికిన తర్వాత బీభత్సం, ఇంకా మోహరం పండుగ సమయంలో పూనకం తెప్పించే సమయంలో మంగళవాద్యాలు (మేళాలు) తప్పెటగతులు, 'ముల్లాసాబు' (పూజారి) 'జావసొండీం మౌలాలి' అంటూ గట్టిగా పలుకుతూ వేసే అడుగులు. అగ్నిగుండంలో నడవటం, ఒగ్గుకథలో డమరుకం (ఒగ్గు) వాయిస్తూ కథకుడు కథానుగుణంగా వేసే అడుగులే తాండవంగా పేరు ప్రచారంలోకి వచ్చింది. రౌద్రంగా ఆటవిక, జానపద నృత్యాల్లో భంగిమలు అనేకం రౌద్రాకారపు భంగిమలే నేడు అనేక ప్రళయతాండవాలుగా శాస్త్రీయరీతుల్లో రకరకాల పేర్లతో ప్రదర్శింపబడుతోంది. కాపున ప్రచారంలో ఉన్న మతపరమైన నర్తనానికి మరో నాగరికత ముఖం కల్పించడం ఈనాడు జరిగింది. అదే శివతాండవం, పేరిణి మొ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పార్వతి

సతీదేవి మరణంతో శివుడు వియోగంతో ఉండగా బ్రహ్మ - సరస్వతి, విష్ణువు - లక్ష్మీదేవి ఊరడించారు. కానీ శివుడు స్త్రీలను చూడకూడదని ఏ అరణ్యంలోనో అడవుల్లోనో తపస్సు చేసుకొంటూ స్త్రీ సంచారంలేని ప్రదేశంలో ఉండాలని నిశ్చయించుకొన్నాడు. హిమాలయాల్లో ఒక ప్రశాంతమైన ప్రాంతాన్ని ఎన్నుకొని తపస్సు చేసుకొంటూ ఉండిపోయాడు. సతీదేవి హిమాలయ ప్రాంతాన్ని పాలించే హిమరాజు మేనకాదేవికి పుత్రికగా పుట్టి 'పార్వతి' అయ్యింది. ఆమె శివునిపై అనన్య భక్తితో ఆయన్ని కొలిచింది.

మన్మథభంగం

తారకాసురుడనే రాక్షసుడు బ్రహ్మవల్ల చావు లేకుండా వరం పొందాడు. తర్వాత అందర్నీ బాధ పెడుతుండగా తరుణోపాయాన్ని విష్ణువునడిగి దేవతలు తెలుసుకొన్నారు. చివరికి శివునికి పుట్టిన కుమారుడే ఆ రాక్షసుణ్ణి చంపగలడని తెలుసుకొన్నారు. దేవతలంతా మన్మథున్ని పిలిచి విషయం తెలిపారు. వెంటనే మన్మథుడు శివుడు తపస్సుచేసే ప్రాంతానికొచ్చి అదునుచూసి తన బాణాన్ని వదిలాడు. శివునికి తపోభంగమై ప్రేమ పుట్టింది. శివుడు ఆశ్చర్యచకితుడై తాను సన్యాసిగా జీవించాలనుకొంటే ప్రేమ పుట్టిందని కనులు తెరచాడు. ఎదురుగా మన్మథుడు కన్పించాడు. తపోభంగానికి కారకుడని తెలుసుకొని కోపంతో మనస్సు భగ్గున మండింది. నేత్రాలనుంచి నిప్పులు వర్షించాయి. ఆ చూపులకి తట్టుకోలేక ఆ క్రోధాగ్నిలో మన్మథుడు బూడిదయ్యాడు. ఆ ప్రదేశమంతా దద్దరిల్లింది.

దగ్దద్ - దగ్దద్థం - ధాం కిటకిట - దిగ్దిదిగ్ది ధీం ధీం కిటకిట తకథళాంగ్ ధళ - ధళ ధళ ళ్లాంగ్.[46]

ఇంకా శివుడు కోపం పట్టలేక ఎగిరిగంతులు వేశాడు. అందరూ అదిరిపోయి భయపడ్డారు. శివుని కోపం ఎంతకీ చల్లారక భస్మమైన బూడిద శరీరం నిండా పూసుకొన్నాడట. మరికొంత సమయానికి ఆ కోపం తగ్గింది. అంటే శివుని మరొక రౌద్రతాండవమైంది. ఇలా శివుడు రెండుమార్లు నృత్యాన్ని రౌద్రంగా ప్రదర్శించాడు. తర్వాత శివుడు పార్వతిని పెళ్లి చేసుకొన్నాడు. వారికి కుమారస్వామి పుట్టి తారకాసురున్ని చంపాడని కథ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శివుడు చేసిన తాండవాలు ఏడు. వీటిని సప్తతాండవాలని పిలుస్తారు. 'ఆనంద తాండవం - సంధ్యాతాండవం - కలికితాండవం - ఉమా తాండవం - విజయ తాండవం - ఊర్ధ్వ తాండవం - సంహార తాండవం' ఇంకా శుద్ధ - దేశి - పేరిణి - ప్రేంఖణ - దండిక - కుండలి - కలశ అనే తాండవాలున్నావనీ నటరాజ రామకృష్ణగారు తెలిపారు.[47]

సంధ్యాసమయంలో బ్రహ్మ తాళం వేస్తుండగా, విష్ణువు మృదంగల వాయిస్తుండగా, ఇంద్రుడు మురళిని ఊదగా, శివుడు ఆడాడట. అందుకే అది సంధ్యా తాండవమైంది. పార్వతికి నృత్యమంటే మక్కువ. అందువల్ల ఇద్దరు కలిసి ఆడారట.

ఊర్ధ్వతాండవం శివపార్వతులు కలిసి ఆడారట. పార్వతి నృత్యంలో శివునికంటె అందెవేసిన చేయి. ఇది శివపార్వతుల ద్వంద్వనర్తనం. శివతత్వాన్ని, పార్వతీతత్వాన్ని ఎరుకపరచే విన్యాసాలు ఇందులో వుంటాయి. లాస్యతాండవ పద్ధతికి చెందిన విన్యాసాలతో కూర్చబడ్డ ఈ నృత్యంలో శృంగారం, వీరం ప్రదర్శింపబడతాయి. దీంట్లో స్త్రీల శృంగార పద్ధతి, పురుష శృంగార రీతి చూడతగ్గవి ఇలా చేస్తుండగా పార్వతి నృత్యంలో అధిగమించి శివున్ని మించి నోగా అపుడు నృత్యంలో పార్వతికే ప్రథమస్థానం లభించాలట. అలాంటి సమయంలో శివుడు ఒక భంగిమను ప్రదర్శించాడట. ఈ భంగిమను స్త్రీలు ప్రదర్శించటానికి వీలువేనిది. ఒక కాలును చేతిని శిరస్సు పైభాగంలో పెట్టుకోవటం. ఒంటి కాలుమీద భంగిమను చూపెట్టటం అపుడు పార్వతి సిగ్గుతో చూపించక శివునికీ ప్రథమ స్థానం ఇచ్చిందట.[48] ఈ తాండవాన్ని ఈనాటికీ అనేక మంది పగటి వేషగాళ్ళు చేస్తున్నారు. ఆ భంగిమను వివరణ అంతగా ప్రదర్శించ లేకున్నారు. ఈ తాండవంలో శివపార్వతులకు సంబంధించిన అనేక పౌరాణిక గాథల వర్ణనలో వుంటాయి. ప్రదర్శనా సందర్భాన్ని అనుసరించి శృంగార, వీర, భయానక ఇత్యాది భావలకు సంబంధించిన గేయాల్ని ఎన్నుకొని నృత్యం చేస్తారు.[49]

అర్ధనారీశ్వర నృత్యం

త్రిపురాసురుడు స్త్రీ చేతిలోను, పురుషుని చేతిలోనూ చావకుండా వరం పొందాడు. శివుడు అతన్ని చంపటానికి స్త్రీ పురుష శక్తుల్ని రెండింటిని తనలో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చేర్చి అతనితో యుద్ధంచేసి సంహరించాడు. త్రిశూలాన్ని కపాలాన్ని కుడిచేత ధరించి దానితో త్రిపురాసురున్ని పొడిచి వెంటనే వామహస్తంతో త్రిశూలాన్ని ధరించి మరలా పొడిచి సంహరించాడు. ఈ అర్ధనారీశ్వరునిలో[50] దక్షిణభాగం శివుడు, వామభాగం అంబ. దక్షిణ భాగంలో భంగిమను పట్టినపుడు శివుడు వీరరౌద్ర భావాలను ప్రదర్శిస్తాడు. అలాగే వామభాగంలో భంగిమ పుట్టినపుడు కూడా వీరరౌద్ర భావాలను ప్రదర్శించాలి అయితే మొదటిది తాండవం, రెండవది స్త్రీ, వీరం మొదటిది. పురుష ప్రకృతి రెండవది. స్త్రీ ప్రకృతి. ఈ రెండింటిలో సౌందర్యాన్ని నృత్యకళాకారులు కళ్ళకు కట్టినట్లు ప్రదర్శించాలి నృత్యం చేయాలి- శివతాండవాలన్నింటిలో ఇది చాలా విశిష్టమైన అంశం. ఈ తాండవాలన్నీ సృష్టి ఆరంభం. అభివృద్ధి. అంతాన్ని సూచించు నృత్తాలే. సప్తతాండవాలకు ఇతివృత్తాలు.[51]

గంగాదేవి

శివుని మూడవ భార్య గంగాదేవి. చిన్న భార్య. శివునికి ప్రీతిపాత్రురాలైన భార్య. అందుచే తలమీదకెక్కి కూచుంది. నృత్యంలో శివుని అలంకరణలో గంగాదేవి పాత్ర ప్రసిద్ధమైంది. ఇతని శిష్యులైన 'తండు-భృంగి' ద్వారా ప్రపంచంలో శివుని నృత్యాలు ప్రచారమయ్యాయి. అట్లే పార్వతి నృత్యాన్ని సాధనచేసి అదే పద్ధతిలో తన శిష్యురాలైన ఉషకు నేర్పి ప్రచారం చేసింది. ఉష బాణాసురుడనే రాక్షసుని కూతురు ఈమె శ్రీకృష్ణుని మనుమడైన అనిరుద్ధుణ్ణి పెండ్లాడింది. బాణాసురుడు శివున్ని మెప్పించి ఎప్పుడూ నిన్నే చూడాలి నీవు నా కోటలో వుండాలని కోరగా అదే విధంగా శివుడు ఒప్పుకోవటం మూలాన పార్వతి కూడా వచ్చి అతని కుమార్తె అయిన ఉషకు నృత్యం నేర్పించింది. అలా శివపార్వతుల ద్వారా నంది, తండు, భృంగి మొ॥ వారి ద్వారా నృత్యానికి ప్రచారం లభించింది.

శ్రీకృష్ణుడు

శివునితోపాటు విష్ణువుకూడా ఒక నృత్యమూల ప్రతీకగానే పౌరాణిక వాఙ్మయంలో కనిపిస్తున్నాడు. విష్ణువు ఎత్తిన ద్వాపరావతారమే శ్రీకృష్ణుడు. దేవకి వసుదేవుల కుమారుడని ఇతిహాసం. శ్రీకృష్ణుని లీలలు, అతిమానుషాలు, అత్యద్భుతాలు. వీటిలో నృత్యమూలాలైన లీలలూ వున్నాయి. శ్రీకృష్ణుడు నర్త

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కుడు, గాయకుడు, శృంగారరసమూర్తి. నారాయణతీర్థులు తమ కృష్ణలీలా తరంగిణిలో శ్రీకృష్ణుడంటే మధురమూర్తి అని చెప్పాడు. (మధురం మధురం అధరం మధురం కళయ యశోదేవహలం) కృష్ణలీలా తరంగిణి అంతా శ్రీకృష్ణ నాట్యకళా విలాసమే.

కృష్ణ నృత్యంలో జానపదాంశాలు

'తాండవం'లాగే కృష్ణుడు రాసలీల, బృంద నృత్యం, అది ఒక గొల్లపల్లె. గొల్లలకు సంగీతమంటే ఎంతో ప్రీతి. శ్రీకృష్ణుడు పిల్లనగ్రోవిని వూదుతుండగా పనిపాటలు మానుకొని గొల్లపడుతులందరూ అతనిచుట్టూ చేరి నృత్యమాడేవారు. దీన్నే 'రాసక్రీడ' అంటారు. స్త్రీలే కాకుండా పశుపక్ష్యాదులు, గోవులు అన్నీ మైమరచి పోయేవి. అలాంటిది వేణుగానమహిమ.[52] గొల్లభామలు రేయిపగలు ఆడుతూపాడుతూ వుండగా వారి భర్తలకు కోపం వచ్చింది. శ్రీకృష్ణుడు మురళి నూదగా వెంటనే గొల్లభామలు ఇండ్లనుంచీ పరుగెత్తటం జరిగేది. అపుడు ఆ మురళి కారణమనుకొని అందరూ కోపంతో గొడ్డళ్ళను తీసుకొని వెదురుచెట్లను నరికి తగులబెట్టారు. కానీ వేణుగానం వస్తూనే వుంది. ఆ లీల శ్రీకృష్ణునిలో వుంది. అమాయకులైన గొల్లవారికి తెలీదు.

బాల్యంలో శ్రీకృష్ణుడు గొల్లపల్లెలో పసిబాలకులతో కలిసి ఆటలు ఆడే వాడు. పశువుల కాపరిగా వుండేవాడు. కాళింది మడుగులో విషసర్పం గర్వాన్ని అణచటానికి ఆ మడుగులోకి దూకాడు. పామును పట్టుకొన్నాడు. దాని పడగపై నిలబడి శ్రీకృష్ణుడు నృత్యం చేశాడు. ఇదే కృష్ణ నృత్యానికి మూలమైంది.[53]

శ్రీకృష్ణుని మేనమామ కంసుడు. కంసునికి శ్రీకృష్ణునివల్లా మరణముం దని తెలుసు. కృష్ణుడు రేపల్లెలో పెరుగుతున్నాడు. విషయాన్ని తెల్సుకొని కంసుడు ఎన్నో కుయుక్తుల్ని చేశాడు. కానీ అన్నింటిలోనూ కృష్ణుడే నెగ్గాడు. ఒకసారి కృష్ణుణ్ణి కంసుడు మధురకు ఆహ్వానించాడు. రేపల్లెలో అందరూ భయ భ్రాంతులైనారు. కానీ కృష్ణుడు సంతోషంతో వెళ్లాడు. అపుడు కంసుడు మదపు టేనుగును కృష్ణుని మీదకు పంపించాడు. కృష్ణుడు తెలివితో తొండం మీద కెగబ్రాకి దంతాన్ని పూడబెరికి, ఆ దంతంతోనే చంపాడు. అపుడు ప్రతి కదలిక చక్కని నాట్యమైంది. అందుకే అదొక నాట్యమైంది. అదే ఏనుగు పేరిట "కువలయా పీడనర్తనం" అని పిలుస్తున్నారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కృష్ణుని నృత్యాల్లో "రాసక్రీడ" ప్రధానం. రాధాకృష్ణుల ప్రణయకలహం. దీంట్లో కృష్ణుని అన్యకాంతాసక్తివల్ల రాధకు బాధ, కోపం కల్గుతాయి. అందువల్ల కృష్ణున్ని నిరాకరిస్తుంది. తనను మన్నించవలసిందిగా కృష్ణుడు వేడుకొంటాడు. అలా బ్రతిమలాడి చివరకు రాధను ప్రసన్నం చేసుకొంటాడు. ఇది అనేక రకాలు. 'నిత్యరాస నృత్యం, దివారాసనృత్యం, నటరాసానృత్యం, అష్టగోపీ, అష్టశ్యామరాస నృత్యం.'

నిత్యరాస నృత్యం ఎపుడైనా చేయవచ్చు. దివారాస నృత్యం పగటివేళ మాత్రమే చేయాలి. నటరాసానృత్యం ఎనిమిది మంది గోపికలు శ్రీకృష్ణునితో నృత్యం చేయటం, అష్ట గోపీ, అష్టశ్యామ నృత్యంలో వసంతకాలంలో ప్రదర్శిస్తారు. దీని పేరు సూచించే విధంగా ఇందులో ఎనిమిదిమంది గోపికలు ఎనిమిది మంది కృష్ణులు పాల్గొంటారు. ఈ నృత్యాన్ని ఇలా విభజించుకోవచ్చు. శ్రీకృష్ణుడు ప్రవేశం, రాధ ప్రవేశం, రాధాకృష్ణులు కలిసి నృత్యం, రాధ కానీ కృష్ణుడుకానీ కలిసి నృత్యం చెయటానికి నిరాకరించినపుడు సంభవించే సంవాదం ఆ తర్వాత బ్రతిమలాడటం, రాధాకృష్ణుల కలయిక గోపికలతో వారు ఆనందంగా నృత్యం చేయ్యటం ప్రార్థన, రాధ, గోపికలు, కృష్ణుని యెడ శాశ్వత భక్తి, ప్రమాణం చెయ్యటం.

మోహినీ భస్మాసుర నృత్యం (శివవిష్ణు సంబంధం)

విష్ణువు భస్మాసురుణ్ణి చంపటానికి స్త్రీగా మారాడు. భస్మాసురుడు శివభక్తుడు. శివుణ్ణి మెప్పించి, నేను ఎవరినెత్తిమీద చేయిపెడితే వారు భస్మమైపోవాలి. అని వరం కోరాడు. శివుడిచ్చాడు. వెంటనే శివునిమీద ప్రయోగం చేయాలని అతనిమీది కెళ్ళాడు శివుడు భయపడ్డాడు. అపాయాన్ని తెలుసుకొన్న విష్ణువు అందమైన స్త్రీలాగా మారాడు. ఆ రూపమే 'మోహిని'. అడవిలో భస్మాసురుణ్ణి చూసింది. ఆమెను వలచాడు. భస్మాసురుడు నన్ను పెండ్లి చేసుకోమని బ్రతిమలాడాడు. వద్దని కులికింది ఆడింది పాడింది ఏడ్చింది. చివరకు పెళ్ళికి ఒప్పుకొని మోహిని ఒక నియమం పెట్టింది. నేను గొప్ప నర్తకిని నేను ఆడినట్లు ఆడాలి అనింది. సరే నన్నాడు ఇద్దరూ నృత్యం మొదలుపెట్టారు. ఆమె భంగిమ చూపించి నిలిచింది. అట్లాగే అతడు ఆడాడు. అలా ఆడిఆడి ఆమె వ్యామోహంలో పడిపోయాడు. చివరికి ఆమె తన చేతిని తలమీద ఉంచుకోగా వెంటనే భస్మాసు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రుడు తన చేతిని తన తలమీద పుంచుకొన్నాడు. వెంటనే భస్మమైపోయాడు. ఇదే మోహినీ భస్మాసుర నృత్యంగా నిలిచి పోయింది.

రంభ - మేనక - తిలోత్తమ - ఊర్వశి

స్వర్గ నర్తకీమణులైన 'రంభ - మేనక - తిలోత్తమ - ఊర్వశి' ప్రముఖులు భరతవిద్యకు ముఖ్యమైన నృత్త, నృత్య, అభినయాలలో వీరు విశేషమైన కృషి చేశారట. రంభకు సంబంధించిన నృత్యం పాటల్లోని వర్ణనలు ఆయా దేవతల భంగిమల్ని ప్రదర్శిస్తూ ఆయా పాటల అర్థాన్ని తెలియజేస్తూ నృత్యం చేయటం. మేనక నృత్యం తాళలయల విన్యాసాల ద్వారా హస్తపాద కదలికల ద్వారా నృత్తం ప్రదర్శింప చేయటం. అంతేగాక పాముగారడీలవంటి అనేక ఇతర విన్యాసాలు కూడా నృత్తంలో ప్రదర్శింపబడుతూ మొగ్గవాలటం, ఒక కాలు నెత్తి శిరస్సుకు తగిలించి ఆడటం, కుండలపై నాట్యం చేయ్యటం తలపై చెంబు పెట్టుకొని పళ్లెంపై నిలబడి ఆడటం, మొగ్గవాలి నొసటితో బిళ్ళ తీయటం. కంటి రెప్పలతో సూదులు తీయటం, ఇలాంటివన్నీ చేసేదట. ఇవన్నీ ఈనాడు మనం "దొమ్మరాట"లో చూడవచ్చు. తిలోత్తమ ఎలాంటి నృత్యంలో పేరు గడించిందో తెలీదు. ఊర్వశి విషయం. పూర్వం నరనారాయణులు బదరికా వనంలో తపస్సు చేస్తుండగా ఇంద్రుడు ఓర్వలేక తపోభంగం కొఱకై రంభను పంపాడట. ఆమె శరీర అవయవాల విన్యాసాలతో నృత్యం చేసింది. దాన్ని నారాయణుడు గ్రహించి వెంటనే తన ఊరువులోనుండి ఒక అందమైన స్త్రీని సృష్టించాడు. రంభకన్నా అందగత్తె. రంభ ఆమెను చూసి తల నేలకేసింది. ఇంద్రుడొచ్చి వేడుకొన్నాడు. నారాయణుడు క్షమించాడు. ఊరువులో పుట్టింది కనుక 'ఊర్వశి' అయ్యింది. ఆమెను ఇంద్రునికే కానుకగా పంపించాడు. ఇంద్రుని వెంట ఇంద్రలోకాని కెళ్ళింది. ఊర్వశి సంతానమే తెలుగుదేశంలోని నర్తకీమణులు [దేవదాసీలు].

అర్జునుడు

పాండవ మధ్యముడు అర్జునుడు. శ్రీకృష్ణుని బావమరది. ఊర్వశి శాపం వల్ల స్త్రీ రూపం కల్గింది. నాట్యాచార్యుడుగా ఉత్తరకు నాట్యం నేర్పించటంలో ఆ శాపాన్ని వరంగా మార్చుకొన్నాడు. అంతేగాక అర్జునుడు గజ్జెకట్టి నాట్యమాడి రసికుల్ని మెప్పించాడు. అనేక ప్రదేశాలు తిరిగి నృత్యాన్ని ప్రచారం చేశాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

హస్తినాపుర, మణిపురం, ఓఢ్రదేశం, మళయాళదేశం తిరిగి రాచకన్యల ముందు నృత్యం చేశాడట. వారు సమ్మోహితులై నృత్యాన్ని నేర్చుకొన్నారు అర్జునుడు నాట్యాచార్యుడయ్యాడు.

(ఉ) నాట్యశాస్త్రం చెప్పిన మూలాలు

ఇంతవరకు పురాణ ప్రతీకలుగా చర్చించిన 'శివ - పార్వతి - కృష్ణా'ది తత్వాలకు వాచ్యమా అన్నట్లు నాట్యశాస్త్రం కూడా 'నృత్త - నృత్య - నాట్య' త్రయాన్ని ప్రతిపాదించింది.

నృత్తం

నృత్ అనే ధాతువునుండి నృత్తం, నర్తనం, నర్తకి, నర్తకుడనే పదాలు పుట్టాయి.

గీతవాద్యాది మిలితం లయమాత్ర సమాశ్రయం
అంగవిక్షేపణం నృత్తం భవే దభినయోజ్ఝితమ్[4]

పాట వాద్యాలు మొదలగువానితో కలిసి లయను మాత్రం ఆశ్రయించి, అభినయం లేక అంగముల నాడించుట నృత్యం.

కరణ అంగహార సంపన్నమైంది నృత్తం. ఇది అర్థాల్ని బోధించదు. కేవలం అవయవ విన్యాసాలతో కూడి వుంటుంది. ఇది మొదటిది.

నృత్త ప్రశంస

.... భామనోఽపి
సదాశివాద్యాకృతి భేదయోగే
యత్కౌతుకం కారణ మాహు రాప్తాః
నృత్తం న తత్ కస్యభవేత్సుఖాయ[5]

నిరాకారస్య రూపుడైన శివుడు సాకారుడు కావటానికి నృత్తంలోని కుతూహలమే కారణమని పెద్దలు చెబుతారు. అలాంటి నృత్తం ఎవరికి సుఖం కలిగించదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నృత్తసమయం

యాగోద్వాహ మహాభిషేక నగరీ వేశ్మ ప్రవేశోధక
క్రీడాసు ప్రియసంగమ వ్రత మహాదానాత్మ జోత్మత్రిషు
యాత్రా పర్వపరీక్షణోత్సవ జయానంద ప్రతిష్ఠేహిత
ప్రాప్తిష్వభ్యుదయాయ నృత్తముచితం స్యాద్దేవ పూజాదిషు[66]

యజ్ఞం, పెండ్లి, పట్టాభిషేకం, నగరప్రవేశం, జలక్రీడ, ప్రియాసంగమం, వ్రతం, మహాదానం, పుత్రజననం, యాత్ర, పండుగ, పరీక్షణం, ఉత్సవం, విజయానందం దేవాలయ ప్రతిష్ఠ ఇష్టార్థసిద్ధి, దేవపూజ మొ॥ సందర్భాల్లో అభ్యుదయం కోసం నృత్తల ఉచితమైంది.

"గాత్ర విక్షేపణార్థత్వాత్ నృత్తే బహుళ మాంగికమ్
వివిధేన విలాసేన క్షేపో విక్షేప ఇష్యతే [57]

శరీరాన్ని విక్షేపించదమే దాని ప్రయోజనం కాబట్టి నృత్తంలో ఆంగికాభినయం ఎక్కువగా వుంటుంది. వివిధాలైన అందచందాలతో అవయవ చలనం చెయ్యటమే విక్షేపణం.

'అస్యాం దార్యే మృడానీశః యతఃసంధ్యాసునృత్యతా
మయాపీదం స్మృతం నృత్తం ఇత్యుక్తం చంద్రమౌలినా[58]'

సంధ్యాకాలంలో నృత్యం చేసేటప్పుడు నాకీ నృత్తం కూడా స్మృతికి వచ్చిందని చంద్రమౌళి (ఈశ్వరుడు) చెప్పాడు కాబట్టి ఆయనే నృత్తం సంప్రదాయానికి తొలి ప్రవర్తకుడు అని నాగరకులు విశ్వసిస్తారు.

ఆంగికాభినయమే ప్రధానమైన నృత్తంలో ఎన్నోరకాల అంగ విక్షేపనలున్నాయి. వాటిని చూద్దాం. ఇక్కడ కేవలం హస్తవిక్షేపణలు మాత్ర చర్చింపబడతాయి.

నృత్త హస్తాలు

చతురస్రాది భేదాలచే నృత్తహస్తాలు ముప్పదీ రకాలు - చతురస్రాలు ఉత్ప్రవృత్తాలు - తులముఖలు - స్వస్తికాలు - విప్రకీర్ణాలు-కటకాముఖాలు - ఆవిద్ధవక్రాలు సూచీముఖాలు - రేచితాలు - అర్ధరేతాలు -ఉత్తానవంచితాలు - పల్లవాలు -

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నితంబాలు - కేశబంధాలు - లతలు - కరిహస్తాలు - పక్షవంచితకాలు - పక్షద్యోతకాలు - గరుడపక్షాలు - దండపక్షాలు - ఊర్ధ్వమండలులు - పార్శ్వమండలాలు - ఉరో మండలులు - ఉర్షఃపార్శ్వార్థ మండలాలు - ముష్టికస్వస్తికాలు నలినీ పద్మకోశాలు - అలపల్లవాలు - ఉల్బణాలు - లలితాలు - వలతాలు[59].

హస్త విక్షేపణం

పదార్థాభినయమే హస్తవిక్షేపణం. హస్తం వ్యక్త ప్రపంచ ప్రతీక, సాకార రూపం, హస్తంద్వారా నిరాకారత సస్వరూపం. సాకారమైన 'భవనం'గా పరిణమించి ఎలా వికీర్ణమైందో చెప్పటం కోసం హస్తవిక్షేపణం చెప్పబడింది.

నృత్త ప్రయోగం

"యత్తు సదృశ్యతే కించిద్దంపత్యోర్మద నాశ్రయం
నృత్తం తత్రప్రయోక్తవ్యం ప్రహర్షార్థి గుణోద్భవం
యత్ర సన్నిహితేకాంతో ఋతుకాలాభి దర్శనం
గీతకార్థాభి సంబంధం నృత్తం తత్రాపి చేష్యతే."

అఖండమైన కావ్యం దంపతులైన స్త్రీపురుషుల కామ సంశ్రయమైన అర్థాన్ని వాచ్యంగా ఆశ్రయించి వుంటుంది. అప్పుడు మదాశ్రయ నృత్తప్రయోగమావశ్యకం. అట్లే దంపతుల ఆస్థాన బంధగుణం ప్రవర్ష ప్రయోజనంగా ఉన్నప్పుడు నృత్తం ప్రయోగించాలి. ఇది అర్థం దంపతులు దూతీవచనం ఆకర్షించు అంశంలో ప్రహర్షగుణారంభాలు అనుసరించి నృత్తం ప్రయోగించాలి. కామావస్థల్లో నృత్త ప్రయోజనముంది ఈ విధానాలు చూడగా నాయికలందలి వాసవసజ్జిక అభిసారికలకు సంబంధించిన నృత్తం భాసిస్తుంది. అట్లే స్వాధీన భర్తృక విషయంలో కూడ నృత్తముంది కాంతుడు సన్నిహితుడై ఉన్నపుడు వసంతాది ఋతువుల అభిమర్శనాన్ని చంద్రోదయాది కాలంలో అవమర్శనమనే నృత్తముంటుంది. వసంత శోభావలోకనంలో చంద్రోదయ సమయం శోభ భావనంలో నృత్తముంటుంది. అలాంటి నృత్తం గీతకార్థాలకు సంబంధించే వుంటుంది. ఇట్లే ఔచిత్యాపేక్షమైన నృత్తమే శోభాజనకం అని "నాట్యవేదం" తెలుపుతోంది.

నృత్తంలో తాండవం - లాస్యం అనే రెండు భేదాలున్నాయి. వీనిలో తాండవం ఉద్ధతంగా, లాస్యం సుకుమారంగా వుంటుంది. తాండవం పురుష

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రయోజ్యమై లాస్యం స్త్రీ ప్రయోజ్యమై వుంటుంది. తాండవమనే పదం నృత్తానికి కేవలం పర్యాయపదంగా మాత్రమే వాడబడింది. లాస్యమనే పదం లేదు. ఆ అర్థానికి సుకుమార ప్రయోగం అనే పదం కలదు. ఒక్కొక్కప్పుడు స్త్రీ పురుషులుభయులు ఉద్ధత, సుకుమార నృత్తాల్ని కూడా చేస్తారు.



శివపార్వతులు తాండవానికి, లాస్యానికి వరుసగా పౌరాణిక రూపకల్పనలని పూర్వం చెప్పటం ఇందుకే.

నృత్యం

'నృత్' అనే ధాతువుకి 'క్యప్' ప్రత్యయం చేరినపుడు 'నృత్యం' అనే పదం ఏర్పడుతుంది. భరతముని నృత్యానికి ప్రవర్తకుడు 'రసభావాది వ్యంజనాది యుక్తమైంది' నృత్యం భావాల నాశ్రయించింది. పదార్థాలభినయించే స్వరూపం కలిగింది.

నృత్తంలోని అంగ విన్యాసాన్ని నాట్యంలోని అభినయాన్ని కలిపితే నృత్యమవుతుందని భరతుడు తెలిపాడు. ఈ కలయికతో నృత్యం పుట్టింది. మొదటిగా నృత్తం పుట్టింది తరువాతిది నాట్యం ఈ రెండింటి సమ్మేళనమే 'నృత్యం'.

లాస్య విధానంలో నృత్యస్వరూపం మనకు కొంత తెలుస్తున్నా భరతుడు దాన్ని నృత్యమనే పేరుతో పిలవలేదు. 15వ శతాబ్దివాడైన విప్రదాసుడు తన 'సంగీతచంద్రం'లో నాట్యం నృత్యానికి పర్యాయపదంగా తెలిపాడు. క్రీ.శ. 4వ శతాబ్దివాడైన అమరసింహుడే తాండవ, నటన, నాట్య, లాస్యనృత్య, నర్తనాలు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పర్యాయ పదాలని తెలిపాడు క్రీ.శ. 4వ శతాబ్ది నాటికే నృత్యం ప్రచారంలో వుంది.[60] నృత్యానికి శాస్త్రముఖం కల్పించి నామకరణం చేసినవాడు భరతుడైనా దీన్ని పెంపొందించి దానినుండి ఉపరూపకాలను సృష్టించింది కోహలుడు. ఎందుకంటే నృత్తం నుండి నృత్యం, నృత్యంనుండి నాట్యం పుట్టాయనే వాదాలు సమంజసాలు కావు.[61]

నాట్యశాస్త్రంలో నృత్యమనే పదం మనకు కనిపించదు. నాట్యశబ్దానికి 'నృత్యం' పర్యాయపదంగా వాడబడుతోంది. భరతనాట్యంలో నాట్యపదానికి నృత్యం అని అర్థం. శివుడు తన నృత్తానికి నాట్యమండలి అభినయాలను జోడిస్తే గీతాలు, అర్దవంతాలు కాగలవని భావించినాడట. శివుని ఆదేశం ప్రకారం తండుమహర్షి వృత్తాన్ని భరత మునికి బోధించాడట. భరతుడా నృత్తాన్ని పూర్వరంగ విధులలో ప్రయోగించగా ఇలా రెండింటి కలయికతో ఒక క్రొత్త కళ సృష్టింపబడింది. అదే నృత్యం. అందువల్ల కేవలం అంగ విక్షేపాత్మకమైన నృత్తం అర్థ ప్రదర్శసాధనమైన అభినయంతో కలిసి నృత్యకళగా రూపొందిందన్నమాట,

నాట్యం

'నట్' అనే ధాతువునుండి నాట్యం, నటనం, నటి, నటుడు అనే పదాలు ఉత్పన్నాలైనాయి.

స్పందనార్థతయాధాతోః నటేస్సాత్త్విక పూరితమ్
రసాశ్రయంచ తత్ జ్ఞేయం వాక్యార్థాభినయాత్మకమ్[62]

నటధాతువుకి స్పదించుట, అంతరంగాలను కంపింపచేయటం అని అర్థం కనుక నాట్యం సాత్త్విక భావాలతోనిండి, రసాశ్రయమై, వ్యాక్యార్థాన్ని అభినయించేదిగా ఉంటుందని గుర్తించాలి.

జనంలో, మొదటి బయలాటలూ, తరువాత ఒక రంగస్థలాన్ని నిర్దిష్ట స్థలంలో నిర్మించుకొని అందులో ఆట చూపడమూ, గుర్తించిన నాగరకులు తమాషాగా ఒక కథ కల్పించుకోవడం జరిగింది ఆ కథ ఇది - బ్రహ్మదేవతల కోరిక ననుసరించి నాటకం వ్రాసి ఇచ్చాడు. వస్తువు దేవాసుర యుద్ధం, దేవతలకు విజయం చేకూరటం. దీన్ని రంగస్థలం సహాయం లేకుండా 'బయల్లో' ఆడారు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నాటకంలో ఓటమిని చూసిన రాక్షసులు కోపంతో విజృంభించి నాటకాన్ని ధ్వంసం చేశారు. రాక్షసుల బారినుండి తమ ప్రదర్శనను కాపాడాలని బ్రహ్మను మళ్ళీ వేడుకోగా సుభద్రమైన నాటకశాల నిర్మించి ఇచ్చాడు బ్రహ్మ. అప్పటినుంచి నాటకాలు నిర్విఘ్నంగా సాగాయి.[63]

నాట్యశాస్త్ర రచనకు ముందే వేలాది సంవత్సరాల నుంచి పరిణమిస్తూ వస్తున్న జానపదుల రూపకాల ప్రదర్శన తీరును గురించి ఈ కథ చెబుతోందని వూహించవచ్చు.

బ్రహ్మ నిర్మితమైన నాట్యవేదం యొక్క ఆరంభాన్ని గూర్చి భరతముని ఆత్రేయాది మునీశ్వరులకు ఇలా చెప్పాడు -

'స్వాయంభువ మన్వంతరం మొదలు వైవస్వత మన్వంతరం వరకు ఏడు మన్వంతరాలు. ప్రతి మన్వంతరంలో కృతయుగం సమాప్తమై త్రేతా యుగం ప్రారంభమయ్యే కాలంలో ప్రజలు కామలోభాలకు, ఈర్ష్యాక్రోధాలకు వశులై స్వధర్మాన్ని వీడి సుఖదుఃఖ సమ్మిశ్రితమైన జీవితాలను గడుపుతుండగా "నాట్యం" పుడుతోంది.

పూర్వం ఒక త్రేతాయుగారంభంలో అలాంటి పరిస్థితి సంభవించింది. అపుడు జంబూద్వీపంలో దేవతలు, గంధర్వులు, యక్షులు, రక్షోగణాలు, మహోరగులు ఆక్రమించుకొని వుండగా లోకపాలకులు ధర్మప్రతిష్ఠాపనా పరులై ప్రజల్ని స్వధర్మ నిరతుల్ని చేయటానికి ప్రయత్నిస్తున్నారు. దీన్ని చూసి మహేంద్రాది దేవతలంతా పితామహుని దగ్గర ఇలా ప్రార్థించారు.

"గ్రామ్యధర్మ ప్రవృత్తేతు కామలోభవశం గతే
ఈర్ష్యా క్రోధాది సమ్మూఢే లోకే సుఖదుఃఖితే
మహేంద్ర ప్రముఖైర్దే వైః ఉక్తః కిలపితామహః
క్రీడనీయక మిచ్ఛామో దృశ్యం శ్రవంచయద్భవేత్"[64]

దృశ్యం (చూడతగ్గది) శ్రవ్యం (వినతగ్గది) అయిన క్రీడనీయక వినోద వస్తువును మేము కోరుతున్నాం. శూద్ర జాతులకి వేద్యంపై అధికారం లేదు. కావున సార్వవర్ణికమైన ఇంకో వేదాన్ని సృజించు అని కోరగా దేవతల మొర విని బ్రహ్మ వారిని వెనక్కి పంపి సమాధిగతుడై వేద సారాన్ని స్మరించాడు,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ధర్మ ప్రతిపాదకమూ, చతుర్విధపురుషార్థ సాధకము, యశస్కరమూ, ఉపదేశహితమూ, సమ్యక్ జ్ఞాన ప్రదమూ, ముందు తరాలవారిని సత్కర్మ మార్గమూ, ప్రదర్శకమూ సర్వ శాస్త్రాల సంపన్నమూ, సర్వశిల్ప ప్రవర్తకమూ ఇతిహాస సహితమూ అయిన 'నాట్యం' అనే పంచమవేదాన్ని నిర్మించాలని సంకల్పించగా అది 'నాట్యవేదం' అయింది. బ్రహ్మ ఋగ్వేదం నుంచి పాఠ్యాన్నీ, సామ్యవేదం నుంచి గీతాన్ని, యజుర్వేదం నుంచి అభినయాన్ని, అదర్వణ వేదం నుంచి రసాన్ని గ్రహించాడు.65

ఇలా బ్రహ్మ వేదోపవేదాలకు సంబధించినట్లుగా లలితాత్మకమైన నాట్యవేదాన్ని సృష్టించి భరత మహర్షికి ఇచ్చాడని, తర్వాత అతని పుత్రులైన నూర్గురకు భరతుడు తెల్పినాడు. భరతుడు నాట్యమూలాన్ని సూచించే ప్రతీక. "భావ రాగ తాళ తత్త్వ మూర్తేకృతీభరతస్య" 'నృత్త, నృత్య, నాట్య' పదాల్ని పోల్చి వాటి భేదాలను నిర్వచించినవాడు నందికేశ్వరుడు.

"నాట్యం తన్నాటకంబైన పూజ్యం పూర్వకథాయుతమ్
భావాభినయ హీనంతు నృత్త మిత్వభిధీయతే
రసభావవ్యం జనాదియుక్తం నృత్యమితీర్యతే"

పూర్వకథాయుతమై పూజనీయమైన నాటకమే నాట్యం. భావాభినయహీనమైంది నృత్తం. రసభావవ్యంజనాది యుక్తమైంది నృత్యం.

నృత్యప్రయోజనం

స్త్రీపురుషుల పరస్పర విషయమైన భావం లాస్యం. దానికొరకైనది లేదా దానినితగింది అను అర్థంకలది లాస్యం. అది కామోల్లాసానికి హేతువులైన మృదువైన అంగవిక్షేపం కలది. దేవికి శివు డుపదేశించింది కాబట్టి ప్రాయికంగా దీన్ని స్త్రీలే ప్రయోగిస్తారు.66

పరిణామదృష్టితో నృత్త - నృత్య - నాట్యాలు

నృత్తం

నాట్యశాస్త్రం చెప్పిన 'నృత్తం' అన్న అంశం గిరిజనుల్లోని ఆంగికాభినయశీలాన్ని గురించి సూచిస్తోంది. అరణ్య జీవిత విధానంలో పూజా కార్య

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

క్రమంలో నృత్తసంప్రదాయం కనిపిస్తోంది. శివుడు అరణ్యకులదైవం, శక్తి వంతుడు గిరిజనుల ఆరాధ్యదైవం.

నృత్త్యం

నృత్యం ఆదిమజాతులవారు జానపదులుగా మారినదశలో పుట్టింది. అందుకే ఆటపాటలు జానపదుల్లో అభినయాత్మకంగా రసవ్యంజకాలుగా ఉన్నాయి. ఈ కాలానికి 'శివుడు-శక్తి' పురాదేవతలయ్యారు. (Mythaical Gods) నృత్తంలో లా గాకుండా పదాభినయ ప్రాధాన్యం పెరుగుతూ వచ్చింది. కూచిపూడి నృత్య రీతిలో భరతనాట్యంకన్నా అదనంగా కనిపించే ఈ పదాభినయశీలం జానపద జీవితంనుంచీ పుట్టింది,

నాట్యం

ఈ జానపద నృత్యానికే తత్త్వవివేచనకూడా తోడైతే నాట్యమైంది. ఇక్కడ నాట్యమంటే పదాభినయంకాకుండా రసవంతమైన వాక్యాభియమని అర్థం. అంటే సుఖదుఃఖమయమైన మానవజీవితంలోని రసమయ సందర్భాలను అభినయించడమన్నమాట. దీన్నే నాటకమంటాం. అంటే నృత్తంలో నటుడు, రచయిత - ప్రేక్షకుడు ఒకడే. నృత్యంలో రచయిత నటుడూ ఒకడే. నాట్యంలో నటుడు ప్రేక్షకుడు వేరు అవుతున్నారు. ఇలా 'నాట్యం' పుట్టేసరికి ఒక శాస్త్రం పుట్టింది. నృత్త, నృత్యాలకు ఆవిధమైన శాస్త్రాలు లేవు. 'నృత్తరత్నావళి' అన్న శాస్త్రం ఆవిర్భవించటం 'తాండవ - లాస్య - నృత్త - నృత్య' భేదాలను గురించిన స్పష్టమైన అవగాహనకోసమే.

పాదసూచికలు

1. అభినవదర్పణం, ప్రారంభశ్లోకం, నటరాజరామకృష్ణగారి అనువాదం.
2. దేహం - అవయవం - భాగం.
3. సి. ఆర్. ఆచార్య, కూచిపూడి ఆరాధనా నృత్యములు, పుట - 30-31.
4. నిత్యసాధన చంద్రిక - పుట - 1.
5. తాళ్ళపాక అన్నమాచార్యులు, శృంగారసంకీర్తనలు, పుట - 79.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

6. శ్రీకృష్ణదేవరాయలు, ఆముక్తమాల్యద, గ్రీష్మము - పుట - 81.
7. రామరాజభూషణుడు, వసుచరిత్ర, చతుర్థాశ్వాసము - 17వ పద్యం.
8. శ్రీ విశ్వనాథ సత్యనారాయణ, కిన్నెరసాని పాటలు.
9. కంభంపాటి సత్యనారాయణ, ఆంధ్రులచరిత్ర - సంస్కృతి - పుట - 2.
10. ,, ,, ,, - పుట - 4.
11. ,, ,, ,, - పుట - 38
12. The History of Dance-Mary Clark and Clement Crisp - P. 1, 2.
13. క్రీ. శ 3వ శతాబ్దం.
14. తతములు = వీణలు మొ॥ ఘనములు = కంచుతాళాలు, అనర్ధములు = మద్దెలలు, (చర్మవాద్యాలు), సుషిరము = పిల్లనగ్రోవి.
15. క్రీ. శ. 8,9 శతాబ్దాలు.
16. క్రీ. శ. 11, 13 శతాబ్దాలు.
17. కార్పస్ ఆఫ్ ఇన్స్క్రిప్షన్ నెంబరు - 37.
18. ,, ,, ,, - 36.
19. ,, ,, ,, - 1.
20. Epi Ind : Vol, VI - 38
21. శకవర్షం 1183
22. నన్నయ ఆంధ్ర మహాభారతం - ఆదిపర్వం - అష్టమాశ్వాసం 173, 174 పద్యాలు.
23. నన్నయ ఆంధ్ర మహాభారతం - ఆదిపర్వం - అష్టమాశ్వాసం - 175వ పద్యం.
24. నన్నెచోడుడు, కుమార సంభవం, అష్టమాశ్వాసం - 180వ పద్యం.
25. తిక్కన, ఆంధ్ర మహాభారతం, విరాటపర్వం - ప్రథమాశ్వాసం 228వ పద్యం.
26. తిక్కన, ఆంధ్ర మహాభారతం, విరాటపర్వం - ప్రథమాశ్వాసం 240వ పద్యం.
27. తిక్కన, ఆంధ్ర మహాభారతం, విరాటపర్వం - ప్రథమాశ్వాసం 241వ పద్యం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

28. ఈ నర్తకలన్నింటినీ జానపదుల ఆటపాటల్లో పరిశీలించవచ్చు.
29. మానవ పరిణామ సంబంధమూలాల్లో ఈ విషయల ప్రస్తావించబడింది.
30. చూ. బసవపురాణం, ప్రథమాశ్వాసం - పుట. 50.
31. పలనాటి వీరచరిత్ర - పుట. 18-19.
32. శ్రీనాధుడు, కాశీఖండం - 1-56.
33. కాటయవేముని శాకుంతల వ్యాఖ్యాన ప్రారంభం.
34. డా॥ సి. నారాయణరెడ్డి కర్పూర వసంతరాయలు కావ్యం.
35. దేవస్థానంవారి ఎపిగ్రాఫికల్ రిపోర్టు.
36. క్రీ.శ. 1509-1530.
37. క్రీ.శ. 1509-1530.
38. సి. ఆర్. ఆచార్య, కూచిపూడి ఆరాధనా నృత్యాలు, పుట-10.
39. ఇటీవల ప్రభుత్వంవారు కూడా కుటుంబ నియంత్రణ ప్రచారసాధనంగా వీరిని వాడుకుంటున్నారు.
40. గొల్లకలాపం కర్త భాగవతుల రామయ్య.
41. వీటినే మాహేశ్వర సూత్రాలని అంటారు. 'అయివుణ్' మొ॥
42. తండు - తండ శబ్ద విచారం అవసరం. తండ గ్రూప్ (సుగాలీ తండా) మౌలికంగా ఒకప్పటి శివతాండవం కూడా సామూహిక నృత్యం అయి వుండవచ్చు. ఆటవికుల నృత్యంలాగా, నటరాజ రామకృష్ణగారు 'శివ తాండవం' అనే పేరులో తండు ప్రసక్తి వుందని తెలిపారు. శివతాండవాన్ని 'పుట్టపర్తి'వారు నృత్త నృత్యాన్ని లాస్య తాండవాన్ని ఇలా తెలిపారు.

    నృత్యంబు వెలయించి నృత్తంబు ఝుళిపించి
    నృత్త నృత్యములు శబలితముగా జూపించి
    లాస్యతాండవ భేద రచనగతులు మీటి
    వశులై సర్వదిక్పాలకులు దరిచేర (పుట. 24)

43. ఆంగికమూలాల్లో చర్చించడం జరిగింది.
44. చూ. ఉరుముల నృత్యం.
45. తెలంగాణా ప్రాంతంలో ఆ వీరుల శిల్పాలున్నాయి 'వీరగల్లు' అంటారు.
46. చూ. తప్పెటగతులు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

47. పేరిణి శివతాండవం.
48. ఈ భంగిమ చిత్రం చూడు. పేరిణి శివతాండవం, నటరాజ రామకృష్ణ, ఊర్ధ్వతాండవం.
49. ఈ తాండవాన్ని నటరాజ రామకృష్ణగారు తమ శిష్యులతోపాటుగా ఈనాటికీ ఆంధ్రదేశమంతట ప్రచారం చేస్తున్నారు.
50. చూ. పగటివేషాలు.
51. చూ. వివరాలకు, నటరాజ రామకృష్ణ, నృత్యకళ - పుట. 17-18.
52. వేణుగాన మహత్మ్యాన్ని 'పోతన' భాగవతంలో తెలిపారు.
53. ఈనాడు కాళియ మర్దనమనే 'నృత్యం' వాడుకలో వుంది.
54. జాయపసేనాని, నృత్తరత్నావళి, పుట. 16-17 ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమి
55. ,, ,, పుట. 2-3 ,,
56. ,, ,, పుట. 8-9 ,,
57. ,, ,, పుట. 16-17 ,,
58. ,, ,, పుట. 16-17 ,,
59. నాట్యశాస్త్రం పుట. 312-315
60. ,, పుట. 20-51
61. ,, పుట. 20
62. జాయపసేనాని, నృత్తరత్నావళి - పుట. 10-11
63. చూ. బయిలాట.
64. జమ్మల మాడక మాధవశర్మ, నాట్యవేదం - పుట 4
65. జగ్రా హపాఠ్య ఋగ్వేదాత్సా మభ్యోగతమేవ చ
యజుర్వేదా దభ్యయాన్రసా నాథర్వణా దపి
వేదోపకాదైస్సం బంధో నాట్యవేదో మహత్మనా
ఏవం భాగవతా సృష్టో బ్రహ్మణా సర్వవేదసు
(నాట్యవేదం - పుట. 7)
66. జాయపసేనాని, నృత్త రత్నావళి - పుట 18-19

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రెండవ అధ్యాయం

ఆటవిక జాతుల్లో నృత్యాలు

ప్రపంచవ్యాప్తంగా ఆదిమ సంస్కృతి పోలికలు కలిగే ఉంటుంది. ఆటవిక, జానపద, నాగరక దశలు అన్ని జాతుల ప్రదేశాల మనుష్యులకు సంభవిచేఉంటాయి. ఆటవిక జాతుల్లో ఆదిమసంస్కృతి ఛాయలు ఈనాటికీ కన్పిస్తాయి. అనారక ద్రావిడ భాషలుగా చెప్పబడేవి. నీలగిరి కొండల్లో కోతజాతి, తొదజాతి, కురుంబ జాతులున్నాయి. 1) గోండులను 'కోయతూర్ జాతి' అంటారు. గోండులు ఆదిలాబాద్ జిల్లాలో వున్నారు. 2) కొండ లేక కూబ, కొండ - దొరలు, కొండ కాపులు - ఓజలు - పాండవ రైతులు అనే ఆటవికజాతులు విశాఖపట్టణం, శ్రీకాకుళం జిల్లాలో వున్నారు. వీరిజాతిని 'కూబిజ్' అంటారు. 3) 'కూఇంగ' జాతినే కూయి, కోండులు, ఖోండులు, కంధులు అని వ్యవహరిస్తారు. విశాఖపట్టణంలో నివసిస్తున్నారు. 4) కంధ్ జాతి అరకుసాలూరు ప్రాంతంలో (విశాఖపట్టణంజిల్లా) పాలకొండ ప్రాంతంలో వున్నారు. వీరు 'కువి' భాషను మాట్లాడతారు. 5) కోలార్‌జాతి ఆదిలాబాద్ జిల్లాలో ఉన్నారు. కోలామీభాష మాట్లాడుతారు. గదబ జాతి శ్రీకాకుళం జిల్లాలో సాలూరు ప్రాంతంలో నివసిస్తున్నారు. ఇంకా కోయ, చెంచులు, యానాదులు, సవరజాతి.

చరిత్ర పరిణామాలలో పరిసరాలలోని నాగరికజాతుల ప్రభావాన్ని అక్కడక్కడ పొందినప్పటికీ ఆటవికసంస్కృతి మారుమూలల్లోనైనా ప్రాచీనతను ప్రతిబింబిస్తూ మిగిలేవుంది. అందుకే జానపద నృత్యాలకు మూలాలను ఆటవిక నృత్యాలలో చూడగల్గుతున్నాం.

(అ) ఆటవిక నృత్యమూలాలు

ప్రపంచంలో ఆదిమజాతుల్ని పరిశీలిస్తే వారి జీవితమంతా నృత్యమయంగానే కనిపిస్తుంది. ప్రతి చిన్న పనికి పెద్ద పనికి వారు నృత్యాన్నే ఉత్తమ అభివ్యక్తి సాధనంగా గ్రహిస్తారు. ఈ విషయం పరిశోధకులంతా అంగీకరించిన విషయమే. ఆటవిక నృత్యానికి కొన్ని సాధారణ ధర్మాలున్నాయి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1. ఆచారతంత్రంతో ముడిపడి ఉండటం.
2. సాముహిక నృత్యంగా ఉండటం.
3. తమ వృత్తి అయిన వేటను అభినయాత్మకంగా ప్రదర్శించటం.
4. ప్రాకృతిక ప్రేరణలకు ఈ నృత్యం ఆంగిక ప్రతిక్రియగా ఉండటం.
5. కేవలం ఆనందం కోసం కాకుండా ఈ నృత్యం ఆటవిక జీవితంలో ఒక భాగంగా ఉండటం.

(అ) ఆంధ్రదేశంలో ఆటవికుల ప్రాక్చరిత్ర

సవరలు :

వీరు శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాల అడవి ప్రాంతంలో నివసిస్తూ 'సవర భాష'నే మాట్లాడుతున్నారు. పండగ దినాల్లో బృందనృత్యాలు చేస్తారు. వీటిలో పాల్గొనే యువతీయువకులు అలంకరణ కోసం చాలా తాపత్రయపడతారు. యువతులను ఆకర్షించడానికి యువకులు ప్రయత్నిస్తూ ఉంటారు. అందుకోసం తలపాగాలలో పక్షుల ఈకల్ని కన్నుల్ని తురాయిల్లాగా అమర్చుకొంటారు. వీరు నృత్యం చేస్తున్నపుడు ఆ తురాయిలు అటుయిటూ వూగిసలాడుతూ, యెంతో రమణీయంగా కనబడతాయి. వారి జుట్టుముడి తలపై నిటారుగా నిలబడటానికి కాడవంటి ఒక కర్రముక్కనుగాని, ఇత్తడి ముక్కనుగాని తలపాగాలో అమర్చుకొంటారు.[1]

గోండులు :

వీరికి రాజ్‌గోండులని మరోపేరు. ఆదిలాబాద్ జిల్లాలోని కొండ ప్రాంతాలలో నివసిస్తూ, 'గోండి' భాషను మాట్లాడుతారు. వీరు నాలుగు తెగలు[2] విందులు, వేడుకలప్పుడు 'కింగ్రి' (మూడు తీగలుండే వాద్యం)ని వాయిస్తూ, పాటలు పాడే వారిని 'ప్రధాన్' లంటారు. గోండుల జీవిత విధానం పురాణ పురుషుల ఆదేశాలు తమ పూర్వ పురుషుల ఆచరణలమీద ఆధారపడి వుంటుంది.

ఇవన్నీ పాటలు పదాలలో నిక్షిప్తమై వుంటాయి. ఇవి వట్టి గీతాలు కావు. వివిధ సంప్రదాయాల్ని సూచిస్తూ తమ సహచరులతోనూ, దేవతలతోనూ, గోండుల సంబంధాలను శాసిస్తాయి.[3]

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సిరిమూట్ సిరిమూట్	—	చుట్టుముట్టు చుట్టుముట్టు
సిరిమూట్ తిరిసి	—	చుట్టుముట్టు తిరిగి
సిరిమూట్ తిరిసి	—	చుట్టుముట్టు తిరిగి
గంగమ్మ పొంగంతరా	—	గంగమ్మ పారుతుందిరా
పీడంగాలిక్ గుట్టాంగ్	—	ఒహో పొడవైన గుట్టలో
మంతారోయ్	—	ఉన్నాయోయ్
టేకువనం మస్తమత	—	టేకువనం మస్తుగున్నది
వెదురువనం మస్తుమంత	—	వెదురువనం మస్తుగున్నది
వందే జత్తాల్ మంతా	—	ఇంకేమున్నది
పొదుమదిస్ వకనే	—	సూర్యుడు కనబడని
కేడమంతరా	—	ఆద వున్నదిరా
కెడత కోయరాజుల్	—	అడవిలో కోయరాజులు
బహన్ మంతేరో	—	ఎట్టున్నదోయ్
కోయరాజులో	—	కోయరాజులు
రాజల్ కోయతురో	—	రాజులు కోయలు
బహన్ మంతేరిత్తివే	—	ఎట్లున్నరంటే
సోకున మంతేరు	—	దర్పంగా వున్నారు[4]

ఖోండులు :

వీరి నివాసం ఆంధ్రప్రదేశ్‌లోకి రాదు. ఒరిస్సాలోని గంజాం జిల్లా. కొద్ది మంది మాత్రం దానినానుకొని వున్న శ్రీకాకుళం జిల్లాలో వుంటున్నారు. వీరు 'కుయి, కంది లేక ఖోండ్' భాషలను మాట్లాడుతారు. స్త్రీలు మోకాళ్ళ దిగే లంగా కట్టుకొని రొమ్ములకు ఆచ్ఛాదన వుండదు. మెడలో వేసుకొనే పూసల దండలు తప్ప- పురుషులు మొలకు మూతకపంచె దాని చివరలు ముందువెనకా తోకల్లా వ్రేలాడేటట్టు కట్టుకుంటారు. పొడుగ్గా జుట్టు పెంచి ముడివేస్తారు. దాంట్లో ఒక దువ్వెన, పొగ త్రాగేందుకు చిలుము గొట్టంవంటి చిన్న అవసర వస్తువులు పెట్టుకొంటారు. తలకో గుడ్డ, నెమలి ఈకలో మరో అందమైన రంగు ఈకతో గ్రుచ్చుతారు విలువిద్యలో నేర్పరులు.[5]

ఏప్రిల్ నెలలో ప్రారంభమయ్యే వేటకాలం పెళ్ళిళ్ళ ఋతువు. చాలా గ్రామాల్లో పెళ్లియీడు యువకులకు, యువతులకు వేరేవేరే శాలలుంటాయి. వారు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆ శాలల్లో రాత్రుళ్ళు పడుకొంటారు. వాటిని "ధంగడా" అంటారు. యువకులు రాత్రి సమయంలో జట్లుగా పొరుగూరికెళ్ళి అక్కడుండే పడుచులతో పాటలు పాడుతూ నృత్యాలు చేస్తూ రాత్రి గడిపి వస్తారు. ఈ నృత్యగానాలతో కలిగిన పరిచయాలు క్రమంగా వివాహాలకు దారి తీస్తాయి. తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు తమ సంతానాన్ని ఈ విధంగా పరిచయాలు పెంచుకోడానికి ప్రోత్సహిస్తారు.[6]

కోయ :

కోయలు గోదావరి కిరువైపులా, ఇంద్రావతీ సంగమ ప్రాంతం నుంచి ఖమ్మంమెట్టువరకు ఉత్తరాన బస్తరు, విశాఖ జిల్లాలో మలకనగరి వరకు వ్యాపించి యున్నారు. 'కోయభాష'నే మాట్లాడుతారు. తెలుగు కూడా మాట్లాడు తారు. పోడు వ్యవసాయం ప్రధానవృత్తి. కొండమ్మ, బైరమ్మ మొ॥ కొండ దేవతల్ని కొలుస్తారు. పంట వచ్చినపుడు కోయలు విందు చేస్తారు. ఆ విందులో అందరూ నృత్యాలలో పాల్గొంటారు. జొన్నకోతకి, ఇప్పకోతకి, మామిడికోతకి ఇటాగే సంవత్సరంలో అనేక విందులో పుత్సవాలూ జరుగుతాయి. సంవత్స రానికో మారు 'చైత్రోత్సవం' చేస్తారు. ఇది పెద్ద కోలాహలంగా జరుపుతారు. బాగా త్రాగి నృత్యాలతోనే నెలంతా గడిపేస్తారు. యువతీయువకులు వేర్వేరు పంక్తులుగా నిలబడి నృత్యాలు చేస్తారు. వీరి నృత్యం బాగా ప్రాచుర్యం అయ్యింది. ఊరిలోని స్త్రీ పురుషులు పిల్లలనుంచి వృద్ధులవరకూ పాల్గొంటారు. మగవాళ్ళు తలలమీద దున్నకొమ్ములు అమర్చుకొంటారు. ఆడపిల్లలు ఒకరి భుజాలమీద ఒకరు చేతులు వేసుకొని వలయకారంగా నిలబడి డప్పుల లయకు అనుగుణంగా నృత్యం చేస్తారు.[7]

చెంచులు, యానాదులు :

మహబూబ్‌నగర్ జిల్లాలో వున్నారు. వీరిని చెంచుయానాదులనీ, యానాది చెంచులని అంటారు. మెకంజీ వ్రాత ప్రతులలో యానాది చెంచులనీ ఇతర బ్రిటిష్ అధికారులు చెంచుయానాదులన్నారు. నివాసం నల్లమల. ఇద్దరి పూర్వులు ఒక్కరే. ఋతువునిబట్టి ఆహారం వెతుక్కుంటూ మకాములు మారుస్తారు. జంతు బలులు, నరబలులు లేవు. తమ భాషను మంచి తెలుగునే మాట్లాడుతున్నారని కంభంపాటి సత్యనారాయణగారు తెలియజేశారు.[8]

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వీరు గుహల్లోనూ, చెట్ల క్రింద నివసిస్తారు. చెట్ల ఆకులు కట్టుకొని చర్మంతో కుట్టిన టోపి పెట్టుకొంటారని విల్లుతో వేటాడుతారనే 'ఫెరిస్టా' అనే చరిత్రకారుడు వర్ణించాడు.

చెంచులకు, యానాదులకు ప్రత్యేకమైన పాటలంటూలేవు. తత్కాలీన సమస్యలమీద నోటికి వచ్చినట్టు అప్పటికప్పుడు పాట కట్టేస్తారు. నృత్యాలూ అంతే దప్పు చప్పుడునిపట్టి ఎవరికి తోచినట్టు వారు గంతులెయ్యటమే. సంవత్స రానికో మారు ఇప్పపువ్వు సారాయి ఋతువులో బాగా తాగి ఒళ్ళెరగని ఆనం దంతో నృత్యాలు చేస్తారు. నెమలి నృత్యం, నల్లకోతి నృత్యంతో వారు వేటాడే విధానాన్ని ప్రదర్శిస్తారు.

వేట, ఆహార సేకరణ తెలియజేసే నృత్యాలు స్త్రీ పురుషులు కలిసి ఒక ప్పుడు చేసేవారు. ఇప్పుడులేవు. వట్టి కుప్పిగంతులు మాత్రమే. కోతలు పూర్తి అయ్యాక తీరికగా వున్నరైతులు కోరి వారిచేత హరిశ్చంద్ర, నలుడు, రాముడు-సీత, నరసింహ-చెంచులక్ష్మి వంటి కథలు చెప్పిస్తుంటారు. ఇవి పాట-పదం నృత్యం అన్నింటితోను సాగేవి.[9]

కొండరెడ్లు

వీరు ఒకప్పటి పాల్వంచ సంస్థాన మండలంలోనూ తూర్పు గోదావరి వన్య ప్రాంతంలోనూ నివసిస్తున్నారు.[10] సాధారణంగా పండగలలో పెద్దల పెట్టి డాలను సంవత్సరంలో ప్రత్యేక ఋతువులో జరుగుతుంటాయి. ఫిబ్రవరి, మార్చి నెలల్లో 'మామిడి పండుగ' చేస్తారు. ఈ పండుగలో భూదేవత ముత్యాలమ్మ, కొండదేవతను ప్రస్తుతిస్తూ పాడుతూ నృత్యంచేస్తారు. ఆ దేవతను ఆహ్వానిస్తారు.

'ఓ గోగుల పూడి ముత్యాలమ్మ
నీ కొలువు చేస్తున్నాము తల్లీ
కొండలు, కొండదేవతలు రావాలితల్లీ
భూమిలో వుండే నేల తల్లి
నువ్వు దయ చేయ్యాలి
తేరంకొండ చిన్నమ్మ నువ్వు తప్పక రావాలి
గురుపత్రి కొండాట మరాజీ నువ్వు రావాలి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రాజు కొండరాజు కూతురా నువ్వురావాలమ్మ
పండికొండ కన్నతురాజూ
నువ్వు తప్పక రావాలి కోవెల కొండకన్నమరాజా
నువు తప్పక రావాలి.[11]

(ఇ) ఆటవిక భాష - అభినయం

అతి ప్రాథమిక దశలో భాష ఎలా వుండేదో తెల్సుకోవాలంటే తగిన సాధనాలు లేవు. భాషకు జంతువుల శరీరాలకులాగా శిలాముద్రలు దొరకవు. ఈనాటి ఆటవిక సమాజాలనుబట్టి కూడా వూహించటం కష్టం. ఎందుకంటే నాగరిక విషయంలో ఎంత వెనుకబడి వున్నా భాషా విషయంలో వెనకబడ్డ సమాజాలు లేవు. అంతేగాక ఒక్కోసారి కొన్ని ఆటవిక భాషల్లో నాగరక భాషల కన్నా క్లిష్టమైన వ్యాకరణాంశాల్ని పరిశోధకులు గమనించారు. ఈ భాష పుట్టుక గూర్చి రకరకాల అభిప్రాయాలున్నాయి. ఇది ధ్వన్యనుకరణ శబ్దాలనుంచీ పుట్టిందనీ పూర్వం నమ్మేవారు. కానీ ప్రతి భాషలోనూ ఇలాంటి శబ్దాలు చాల కొద్ది. భాష అంటే కేవలం మాటలు కాదు. మాటల అన్వయం. దాన్నే వ్యాకరణం అంటారు. మానవ పరిణామక్రమంలో మెదడు పరిణామంలో, నిర్మాణంలో పెరగటంవల్ల భాష ఏర్పడి వుంటుందని అందరూ ఒప్పుకొన్నారు. ఆ ఏర్పడే పరిస్థితినిబట్టి హఠాత్సంభవవాదులు, క్రమ పరిణామవాదులూ, రెండు రకాల వాళ్ళున్నారు. వీటి నిజానిజాలు నిర్ణయించటం కష్టమని కంభంపాటి సత్యనారాయణ తెలిపారు.[12]

ఆటవికునికి భాష ఉంది కానీ అది పరిమిత శబ్దజాలంతోకూడి ఉంటుంది. అంతేకాని సుసంపన్నమైన నాగరికుని భాష వంటిదికాదు. ఏ భావాన్ని బోధించాలన్నా ఆటవికులు కేవల అభినయాత్మకమైన శబ్దసంకేతాల్ని వాడతారు. ఆ సంకేతాలు శబ్దార్థ విభాగంలేని కేవల స్పందన రూపాలుగా కూడా ఉంటాయి. ఈ దశలో శబ్దసంకేతం అభినయం వేర్వేరుగా ఉండవు. ఈ దశలోనే మానవ భాష మూలాలు సూచింపబడుతున్నాయని ఇటీవలి పరిశోధకులు అంటున్నారు.[13]

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

(ఈ) ప్రకృతితో సన్నిహిత సంబంధం

ఆటవికులు ప్రకృతి ఒడిలో పుట్టి పెరిగారు. రకరకాల పిట్టల కూతలు, నడకలు, హొయలు, వినివిని, చూసిచూసి వారిలో అవి జీర్ణించిపోయి అనేక నృత్యమూలాలుగా పరిణమించి ఉంటాయనే ఊహించవచ్చు. చెట్టకొమ్మల్లో కూర్చొని గండుకోయిల తియ్యగా పాడుతుండగా విన్నారు.[14] రంగురంగుల ఈకలతో తన శరీరాన్ని అలంకరించుకొని పురివిప్పి ఆడే నెమలి నృత్యభంగిమలను తాను లీనం చేసుకొన్నాడు. నెమలి నృత్యానికి ఉరుములే తాళాలని, మెరుపులే కరదీపికలని ఇంకా నెమళ్ళ సంగమంలో నృత్యాన్ని దర్శించాడు.[15] జలజల పారే సెలయేటి గలగలలు, ఫెళఫెళమంటూ మ్రోగే మేఘగర్జనలు విని వివిధ తాళగతుల్ని గుంపునాలను ఆటవికుడు సంగ్రహించాడు.

(ఉ) ఆటవిక జీవితం - నృత్యం

ఆటవికుల జీవితం మల్లెలపాన్పు కాదు. నిరంతరం ప్రకృతిపెట్టే భయాన్ని ఎదుర్కొంటూ పోరాడటం, వారు ఆహారం కోసం అరణ్యాల్లో వేటాడటానికి వెళ్లినపుడు పులులు, సింహాలవంటి క్రూరజంతువుల్ని ఎదుర్కోవాల్సి రావటం, వాటితో పోరాడటం, ఒక్కొక్కసారి ప్రాణాలు పోగొట్టుకోటం జరుగుతూ వుంటుంది. ఈ వేటలోనే ఆటవిక నృత్యం పుట్టింది.

కుటుంబమనే వ్యవస్థ ఏర్పడిన తర్వాత ఆటవికమైన, మౌలిక నృత్య విధానంలో మార్పులు కన్పిస్తాయి. ఆటవిక నృత్యాలు సంతాన కల్గినపుడు, బారసాల, వధూవరులు వకరినొకరు ఎన్నుకొనేటపుడు, ప్రణయం, అంత్యక్రియలు వరినాటే సమయం, పొలం దున్నే సమయం పంటలు పండినపుడు కోతలు, అతిథులొచ్చినపుడు, సాగనంపుట, ఇలా వీరి జీవితమంతా వివిధ నృత్యాలతో కూడుకొని నృత్యనాటికలాగా గడిచిపోతుంది.

(ఊ) ఆటవిక నృత్య సంప్రదాయానుస్యూతి

ఈ నాటికీ జానపద నృత్య కళలో మిగిలిన ఆటవికాంశాలుగా క్రింది వాటిని గుర్తించవచ్చు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నృత్యతత్వం : సామూహికంగా నృత్యం చెయ్యటం, ఇలాంటి నృత్యాన్ని అధికంగా మతపరంగా చెయ్యటం జానపద నృత్యరీతుల్లో ఏవో కొన్ని తప్పా అత్యధికంగా జీవితంలో భాగంగానే ఉండటం ఈ విషయం.

నృత్యస్వరూపం : అని యత రాగాలు, తాళాలు., నృత్య ప్రదర్శన ఎక్కువగా బయలులో ఉండటం.

పై విషయాలు మూడవ అధ్యాయంలో పరిశీలించడం జరిగింది.

పాదసూచికలు

1. జి. వి. రామమూర్తి - సవరలు - పుట. 2
2. చార్‌దేవ = నలుగురు అన్నదమ్ముల తెగ
   పాంచ్‌దేవ = ఐదుగురు అన్నదమ్ములు
   షాదేవ = ఆరుగురు అన్నదమ్ములు
   సాత్‌దేవ ఏడుగురు అన్నదమ్ములు
3. కంభంపాటి సత్యనారాయణ, ఆంధ్రుల చరిత్ర సంస్కృతి (భాగం - 1) పుట. 67-68
4. గిరిజన సాహిత్యం-ఒక పరిశీలన-సృజన-అక్టోబర్ - 1983
5. కంభంపాటి సత్యనారాయణ, ఆంధ్రుల చరిత్ర సంస్కృతి (భాగం - 1) పుట. 61-62
6. ,, ,, - పుట. 65
7. ,, ,, - పుట. 47-49
8. ,, ,, - పుట. 39
9. ,, ,, - పుట. 41-46
10. భద్రాచలం - నూగూరు చోడవరం - ఎల్లవరం పోలవరం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

11. గిరిజన సాహిత్య - ఒక పరిశీలన సృజన-అక్టోబర్ -1983

12. ఆంధ్రుల చరిత్ర సంస్కృతి (భాగం-1) పుట-11,12

13. బ్రహ్మానంద, శిశువాక్కు-భారతి, 1984

14. చూ. మూడవ అధ్యాయం, కోలాట నృత్యం, ముంగారికోపు 'గండు కోయిల కూసెనన్న నా గుండెజల్లు జల్లుర మానె కొమ్మ'

15. చూ. మూడవ అధ్యాయం ఉరుములు, కుంచెల నృత్యం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మూడవ అధ్యాయం

జానపద నృత్యభేధాలు

సామూహిక నృత్యాలు

గిరిజనుల్లో సామూహిక నృత్యాలే అధికం. అలాగే జానపద నృత్యాల్లో కూడా ఆ పరిణామాన్ని ప్రతిఫలించే సామూహిక నృత్యాలనే మొదట చర్చిస్తున్నాను.

ఆసాది నృత్యం :

ఆసాది మాదిగల్లో ఒక తెగ. వీరి వంశంలో ఒకరికి అబ్బుతుంది. ముగ్గురు వ్యక్తులు పాల్గొంటారు. పురుషులు మాత్రమే ఉగాది పండుగ పర్వదినాన తప్పకుండా చేస్తారు. ఆసాదివారు పండగదినం గోనకోటం, చిగిచర్ల వంశస్థులకు అవసరమౌతారు, వీరు పెద్దమ్మ దేవతకు తాము ప్రీతిపాత్రులుగా చెప్పుకొంటారు. ఈ దేవతకు 'కల్లు' నైవేద్యంగా పెడతారు. కల్లు ఈతచెట్టు నుంచీ తీసే రసం. చెట్టు మొదట్లో గీసే గీత స్త్రీ మర్మాంగంలాగా గీస్తారు. పెద్దమ్మస్వామి గుడి దగ్గర నైవేద్యంగా పెట్టిన కల్లును ఆసాదులకు పూజారి (కుమ్మరి వంశస్థులు) పోస్తూ ఎలా ఉంది అంటాడు. అపుడు ఆసాదివారు అమ్మగారి " "[2] లో 'సాదు'లాగా వుంది అని అంటారు.[3] ఆసాదివారు పెద్దమ్మ దేవతను పొలిపాటల్లో బండబూతులతో తిడతారు. అలాంటి పాటలన్నీ వారి నోటనే వినాలి.

శిష్ట సమాజం వీరిని హీనజాతిగా పరిగణించినా అగ్రకులాల్లో లేని ఆచార సంప్రదాయాలు వీరికున్నాయి. ఈ విషయం గేయాల్లోనూ, నృత్యంలోనూ తెలుస్తుంది.

ఆసాది వారికి ఆయగాళ్ళగా ప్రచారం వుంది. రైతుల ఇళ్ళ దగ్గర, పంటల కాలంలో 'కళ్ళం'లో ధాన్యాన్ని నృత్య ప్రదర్శన జరిపి ఇప్పించుకొం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

టారు. వీరు మేలుకొలుపు పాటలు, కథా గేయాలు, వీర, భక్తి, శృంగార భావాలుగా చెబుతారు. ముఖ్యంగా ఈ క్రింది కథలు చెబుతారు.

1. పెద్దమ్మస్వామి కథ
2. మల్లమ్మ కథ
3. గౌరమ్మ కథ
4. అంకాళమ్మ కథ
5. నల్లలమ్మ కథ
6. మారెమ్మ
7. వీరతిమ్మమ్మ కథ
8. చల్లాపురమ్మ కథ

ఆసాదివారు మోకాలివరకు పంచె కడతారు. ఎర్రటి గుడ్డను నడుముకు, నల్లని కోటును ధరిస్తారు. నుదుట బండారు, తలకు రుమాలు, రుమాలుపై వేప మండలు చెక్కుతారు. కాళ్ళకు గజ్జెలు కడతారు. వీరు వాడే వాద్యం జవికిని లేక జమిడిక.4 ఎడమ భుజంపై పొట్టమీద వుండేలా తగిలించుకొంటారు. ఎడమ చేత్తో పట్టుకొని కుడిచేత్తో వాద్యాన్ని వాయిస్తారు.

ఆసాదివారు ముగ్గురుంటారు. ముగ్గురి దగ్గరా వాద్యాలుంటాయి. వాద్యం గుండ్రాకారంగా కంచు లేదా చెక్కతో తయారు చేసుకొని ఒక పక్క చర్మంతో కప్పుతారు. చర్మం మధ్యలో లోపల భాగంలో నరాన్ని కడతారు. నరానికి చివర ఎడమచేత్తో పట్టుకోటానికి వీలుగా పిడిని అమర్చుతారు. కుడిచేత్తో వాద్యంలోపల లయాత్మకంగా ధ్వనులు పుట్టిస్తారు. ఎడమచేత్తో పట్టుకొనే పిడిని అప్పుడప్పుడు అటూ ఇటూ తిప్పుతారు.5 మొదటగా కొన్ని గతుల్ని వాయిస్తారు. అవి ఒకే లయలో వుంటాయి. ముగ్గురి దగ్గర అవే ధ్వనులు వస్తాయి. పాట పాడేముందు, కథ చెప్పేముందు మధ్యలో నిలిపి తర్వాత మొదలుపెట్టేటపుడు వాద్యం నుంచి పుట్టే ధ్వనులు ఇలా వుంటాయి.

యిరజుజ్
డురడుజ్
డురడుడుజ్

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇలా ముగ్గురి దగ్గరా వాద్యాలు మ్రోగుతుండగా కథ చెప్పేటప్పుడు, పాటలు పాడేటప్పుడు మాత్రం ప్రధాన గాయకుడు వాద్యాన్ని వాయించడు. వంత పాటగాళ్ళు మాత్రమే వాయిస్తుంటారు. ప్రధాన గాయకుడు కొన్ని అడుగులు వేస్తాడు. గుండ్రాకారంగా తిరగటం, రెండు కాళ్ళను నేలపై కొట్టటం లాంటివి. అలాంటి సమయంలో వంత పాటగాళ్ళ వాద్యపు ధ్వనులిలా వుంటాయి.

యిరడ జుముకు
జుము జుముకు
జుమ్ జుముకు
జుమ్ జుమ్ జుమ్

ప్రధాన గాయకుడు పాట పాడుతుండగా వంత పాటగాళ్ళు అదే పాటను వంత పాడతారు. ప్రధాన గాయకుడు చేసే అభినయాన్ని అభినయిస్తారు. లేదా ఒక్కొక్కప్పుడు వాద్యాల్ని మాత్రమే వాయిస్తారు. ప్రధాన గాయకుడు వలయాకారంగా తిరుగుతూ, వెనక్కి ముందుకి కాళ్ళను మార్చుకొంటూ వంగుతూ లేస్తూ, చేతుల నూపుతూ నృత్యం చేస్తాడు. ఇత చేస్తున్నా వాద్యం మ్రోగుతూనే వుంటుంది. ఒక్కొక్కసారి ప్రధాన గాయకుడు చేతిని గాలిలో వూపుతూ మరోసారి చూపుడువ్రేలిని చెవిలో వుంచుకొని, ఇంకో చేతిని పైకెత్తి రాగాలాపన చేస్తుండగా, కాళ్ళను నేలపై కొడుతుండగా వంత పాటగాళ్ళు అలాగే చేస్తారు. మరోసారి అరచేతిని చెవి దగ్గర మూసుకొని ఇంకో చేయిని పైకెత్తినవుడు వాద్యం మ్రోగదు. అలాంటి సమయంలో బిరబిరా అడుగులు వేస్తూ గుండ్రాకారంగా తిరుగుతాడు. వంత పాటగాళ్ళు వాద్యాల్ని మ్రోగిస్తూ గుండ్రాకారంగా తిరుగుతుంటారు. ఇలా యీ నృత్యం మనోజ్ఞంగా ఉంటుంది. వారి అభినయం ఒక్కొక్క చోట వెంట్రుకలు గగుర్పొడిచేలా భయానకంగా ఉంటుంది. ఈ నృత్యం జానపదులకు ఉల్లాసం కల్గిస్తుంది. ఈ నృత్యాన్ని చేయిస్తూ గ్రామాన్ని కాపాడమని పెద్దమ్మస్వామిని జానపదులంతా వేడుకొంటారు.

ఆసాదులు మొట్టమొదట మేలుకొలుపు పాట పాడతారు. పెద్దమ్మస్వామి గుడి దగ్గర పూజ చేయించి, కల్లు బాగా తాగి ఆడి పాడుతారు. మొదటిగా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వాద్యాన్ని కొద్దిసేపు వాయించి, ఒక లయాత్మకంగా మ్రోగిన తర్వాత ప్రధాన గాయకుడు రెండు చేతులెత్తి మొక్కుతూ ఇలా పాడతాడు.

"మేలుకొనవమ్మ తల్లి మేలుకొనవమ్మ
కాపులు వచ్చేరు పూజలు చేసేరు
మేలుకొనవమ్మ తల్లి మేలుకొనవమ్మ
నీ మాయెవ్వరు కానలేరుగా
మేలుకొనవమ్మ
నిజారూపుం తల్లినే మేలుకొనవమ్మ"

పై పాటలో మొదటిగా 'మేలుకొనవమ్మ' అని పాడేటపుడు ఒక్కొక్క కాలిని నేలపై కొడుతూ, రెండవసారి మేలుకొనవమ్మ' అంటూ ఇంకో కాలిని నేలపై కొడుతూ గుండ్రాకారంగా తిరుగుతారు. తర్వాత వంత పాటగాళ్ళు పాడిన తర్వాత 'కాపులు వచ్చెరు' అని పాడుతూ ఒక్కొక్క కాలి మెడిమల సహాయంతో నేలపై నడుస్తూ, బిరబిరా ముందుకి వెనక్కి నడుస్తుంటారు. 'పూజలు చేసెరు' అంటూ గుడి దగ్గరిగా వెళ్ళి మొక్కుతారు. అపుడు వంత పాటగాళ్ళు కూడా మొక్కుతారు. 'నీ మాయెవ్వరు కానలేరుగా' అంటూ కను రెప్పల్ని విప్పి చూస్తూ (కండ్లప్పగించి) చేతుల నూపుతూ గిర్రున గిర్రున తిరుగుతాడు. 'నిజారూపుల తల్లివె' అంటూ పెద్దమ్మస్వామిని చూపిస్తూ వంగుతూ రెండు చేతుల్ని అలా అలా వూపుతాడు. 'మేలుకొనవే' అంటూ వాయిద్యాన్ని గట్టిగా మ్రోయిస్తూ గుండ్రాకారంగా ముగ్గురూ తిరుగుతారు. కాళ్ళ గజ్జెల నాదంతో శ్రుతి కలుపుతూ 'మేలుకొనవమ్మ తల్లి మేలుకొనవమ్మ' అంటూ బిరబిరా పాడుతారు. అలా మేలుకొలుపు పాట అయిపోగానే అందరూ ఒక్కసారిగా వాద్యాన్ని లయాత్మకంగా వాయించి నిలిపి వేస్తారు.

నృత్యం మార్పుతో మరో మేలుకొలుపు పాట. ప్రధాన గాయకుడు ఒక్కొక్క పాదాన్ని పాడుతుండగా వంత పాటగాళ్ళు అదే పాదాన్ని పాడుతూ, ప్రధాన గాయకుని భంగిమలనే అనుకరిస్తారు. మొదట వాద్యాన్ని మ్రోగించి గేయాన్ని నిదానంగా పాడుతూ ఒక్కొక్క కాలిని ముందుకు చాపి మెడిమపై కొద్దిసేపు నిలబెట్టి తర్వాత వెనక్కి తీసుకొని, చేతిని చాపి మరలా ఇంకో కాలిని మెడిమపై నిలబెట్టి పాట పాడుతూ ఉంటాడు. వంత పాటగాళ్ళు అదే అభి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నయాన్ని చేస్తూ పాట పాడుతారు. ఒక్కొక్కసారి గుండ్రాకారంగా తిరుగుతూ ఎగిరెగిరి గంతులు వేస్తూ, బిరబిరా అడుగులు వేస్తారు. వాయిద్యాలు మ్రోగిస్తూ వంత పాటగాళ్ళు అటూ ఇటూ తిరుగుతూ చేతులు పైకెత్తి రాగాలాపన చేస్తారు. ఆ రాగాలాపన వినసొంపుగా వుంటుంది.

పై భంగిమలన్ని వారి ఇష్టం వచ్చినపుడు చూపిస్తారు. అంతేగానీ ఒక దాని తర్వాత ఒకటి అనే నియమం లేదు. వారు ఏ భంగిమ చూపించినా పాటకు అనుగుణంగానే వుంటుంది.

మేలుకొనవే రామ తల్లి మేలుకొనవే ఆదిజావనీ
అక్కడాన అన్నిరుచులు నంది పరస జపము చేత్తురు
పూలుతెత్తురు సీకు పూజ చేత్తురు
కన్ని జరకలు కారు కోల్లు కలిసి మెలిసి మేపులాదెను
పదకలందేటి వకయాలలమ్మ ఆరగించేటి వకయాలలమ్మ
చీరకట్టి దేగవన్నెల రవిక తొడిగి
వేగ వన్నెల మెరుప్ మెరిసి మన సరివారి జగమందు
యీసురుడు పెట్టిన యీబూది
లింగాలు పెట్టినాను జంగాలుపల్లిలో
సింగార మాయెను యీబూది.

గ్రామాల్లో పసిపిల్లలకు 'తట్టు'6 పోస్తుంది. అలాంటి వ్యాధితో కళ్ళు పోవటం, చనిపోవటం కూడా సంభవిస్తుంది. అలాంటి సమయంలో ఎలా బాధ పడుతారో ఆ వ్యాధి ఎలా వుంటుందో పాటలో అభినయాత్మకంగా తెలియ జేస్తారు. ఆసాదులు పాట పాడేటపుడు వ్యాధితో బాధ పడుతున్నట్టుగా కళ్ళలో నీరు పెడుతూ నిధానంగా అడుగులు వేస్తూ వాద్యాన్ని వాయిస్తుండగా పుట్టే ధ్వనులు ఇలా పుంటాయి.

యిరడ జుముకు
జుము జుముకు
జుము జుముకు
జుమ్ జుముకు జుముకు
ఝమ్ జుమ్ జుమ్

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రధాన గాయకడు పాట పాడుతుండగా వంత పాటగాళ్ళు ఒకే చోట నిలబడి వంత పాడుతారు. వాద్యాన్ని సదానంగా వాయిస్తూ వుంటారు. ఇదే పాటలో అమ్మవారు రాజుల్ని ఎలా చెండాడిందో, రాయదుర్గం, బనగానిపల్లె మూడిండ్లలో ఎలా వసంతమాడిందో ఆమె వరం ఏదో తెలియజేసే ఘట్టాల్లో వాద్యాలు భీతి గొల్పేలా వాయిస్తారు. అపుడు ధ్వను లిలా వుంటాయి.

జుమ్ జుమ్ జుముకు
జుముకు జుముకు
జుమ్ జుమ్

భంగిమలు వీరావేశంతో గంతులు వేయటం, గుండ్రాకారంగా ప్రధాన గాయకుడు మాత్రం తిరగటం దేవత ఎపుడెపుడు ఎలా తిరుగుతుందో పాటలోనే తెలియజేస్తారు.

అదికాదు అనేందమమ్మ అన్ని రూపుల తల్లివమ్మ
అన్ని రూపుల తల్లివమ్మ నీవు దేశారూపుల తల్లివి
దేశారూపుల తల్లివి నీవు దేవతురాలవు నీవె
దేవతురాలవు నీవె నీలవరనాలి నీవె
నీలవరనాలి నీవె నిబ్బర గిన్నెవు నీవె
నిబ్బర గిన్నెవు నీవేను నేరదబ్బల మారిలి నీవేను
అద్దము లేచిన నిద్దర పొద్దున యిల్లు చేరి సోదించేవు
సినసిన బాలలు పట్టేవమ్మ పెదపెద బొబ్బలు పెట్టేవు
కలికాయలాల కుండల పోసి కడుపులో మంటలు పెట్టేవు
చెట్ల పాలు నువు తాగేవు సోలిసోలి నువు ఆడేవు
ఏదమ్మ నీ వరము ఏదమ్మ నీ మూలము
మూర్తిగల్ల పెద్దమ్మకు ముందర పూజలు నీకు
ముందర పూజలు నీకు గక్కున పూజలు నీకు
నాటక మనోర్రింటొకి పోయి నాటి మల్లెలు తెచ్చేవు
కూటకమనోర్రింటాకి పోయి గుర్దసాలు తెచ్చేవు
యింటనకూకోనమ్మ పంచన కూకోని పలికేవు
యీదుకు వచ్చిన నల్లపోతులు యీసరించిన తల్లివి నీవు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పోనరించిన రాజులు పట్టి పొట్టలు చించిన తల్లివి నీవు
కావరించిన రాజులు పట్టి కండలు చించిన తల్లివి నీవు
రాచరావ రాయదుర్గం దావాన బనగానపల్లావె
బనగానపల్లె కాలు వానికి ఆసరై నువు వచ్చేవు
బనగానిపల్లె మూడు యిండ్లనే బండారి వసంతమాడేవు
ఏదమ్మ నీ వరము ఏదమ్మ నీ సత్తిము
మూర్తిగల్ల పెద్దమ్మకు గక్కున నవకందమిచ్చేము
గక్కున నవకంద మిచ్చేము గౌనుకాసితే కాసేవు.

పై పాటలన్నీ మేలుకొలుపు పాటలుగా పెద్దమ్మస్వామి గుడి దగ్గర పాడేవి. గ్రామస్థుల గుమిగూడటానికి ఆపాటలు పాడతారు. ఇలా పాట మొదలయ్యేటప్పటికి ఊర్లోని అమ్మలక్కలు ఒక్కొక్కరే వస్తారు. గ్రామస్థులంతా వచ్చిన తర్వాత వారంతా నేలపై కూర్చొని వుండగా వారి మధ్యలో ముగ్గురు నిలబడి కథ మొదలు పెడతారు. ఈ కథను గ్రామస్థులే ఏర్పాటుచేస్తారు. లేదా గ్రామస్థులంతా కలిసి మాట్లాడుకొని (జాతర) దేవర చేయాలని అనుకొంటారు. ఈ జాతర చేస్తే వర్షాలు బాగా వస్తాయని పశువులకు, మనుషులకు రోగాలు రావని వారి నమ్మకం. అలాంటి సమయంలో తప్పకుండా కథ చెప్తారు. ఈ జాతర చేయాలంటే ఎనుపోతును బలి ఇవ్వాలి. ఈ పోతును గ్రామస్థులంతా రెండు మూడేళ్ళు ముందుగా వదలుతారు. ఇది ఏ పొలంలోకి వెళ్ళి అయిన మేయవచ్చు. బాగా బలుస్తుంది. దీన్ని దేవర సమయంలో ఆపాదులు చిందులు వేస్తుండగా నరుకుతారు. నరికిన వెంటనే కుడికాలును మోకాలివరకు కోసి నరికిన తలకు నోటిలోపెట్టి పెద్దమ్మస్వామి కెదురుగా పెడ్తారు. దీనికి సంబంధించిన కథ ఇలా వుంది.

శూద్రకులానికి చెందిన వాడొకడు పురాణాలను బాగా వంట బట్టించుకొని బ్రాహ్మణుడిగా చెలామణి అయ్యాడు బ్రాహ్మణ స్త్రీని పరిణయమాడాడు. వారికి సంతానం కలిగింది. ఉగాది పండగొచ్చింది. పండగదినం ఓలిగలు (పోలీలు) చేశారు. భార్య వడ్డించింది. ఆ శూద్రబాపడు వాటిని 'ఎనుపోతు నాలికల్లాగా' ఉన్నాయన్నాడు. వెంటనే ఆ స్త్రీ భర్త విషయాన్ని పసికట్టింది. భర్తను ఎనుపోతు కమ్మని శపించింది. వెంటనే అతడు ఎనుపోతుగా మారాడు. ఆమెను తరుముకొని పోయింది[7] ఆమె పరుగెత్తి పుట్టలో దాక్కొంది. ఎను

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పోతు పుట్టను కాళ్ళతో దువ్వింది. తలతో కుమ్మింది. అపుడా స్త్రీ ఎనుపోతు తలను నరికించి రక్తాన్ని నుదుట అలంకరించుకొంటానని శపథం చేసింది. ఆమెకు పుట్టిన సంతానాన్ని కూడా గొర్రెలు, కోళ్ళులాగా అయిపోమ్మని శపించింది. ఆమె శక్తిస్వరూపిణి. శక్తికి రకరకాల పేర్లతో బలిజంతువును నైవేద్యంగా నరుకుతారు.[8] ప్రతి పల్లెలో కూడా తలను యాట కొడవలితో నరికిన తర్వాత కుడికాలును కోసి నోట్లో పెట్టి అమ్మవారికి రక్తపుబొట్టు పెట్టి ఎదురుగా ఉంచుతారు. ఆ తలను వరమడుగుతారు. నిండుకడవ నీటిని నరికిన తలమీద పోసి రెండు చెవులను సాగదీసి తన మనస్సులోని కోర్కెల్ని తెలిపితే అవి జరిగితే తలముక్కులు ఎగరేస్తుంది. జరగకపోతే తల ఊరకనే వుంటుంది. ఇలాంటి దృశ్యాల్ని ఇప్పటికీ పల్లెలో చూడవచ్చు.[9] పోతును నరికే సమయంలో ఇతర గ్రామస్థుల్ని దగ్గర ఉంచరు.[10] ఇలాంటి శక్తి స్వరూపిణి కథను ఆసాది వారు మూడురోజులు లేదా తొమ్మిది రోజులు చెప్తారు.

ఆసాదుల గేయాల్లో 'పల్లవి' రకరకాలుగా వుంది. మొదట గేయాన్ని ఎత్తుగడ ఎత్తుకొనేటపుడు 'పల్లవి'ని నిదానంగా పాడుతారు తర్వాత గేయంలోని రెండు పాదాలు పాడిన తర్వాత పల్లవిని ఎత్తుకొనేటపుడు బిరబిరా పాడతారు. అలా రెండుసార్లు అదే పల్లవిని పాడి గేయంలో రెండుపాదాల తర్వాత వుండే పాదాల్ని పాడుతారు. ప్రతి రెండు పాదాల తర్వాత పల్లవి పాడే గేయం-

మల్లెల మల్లాలే యెనుపోతురా మల్లె తెవులు
కొరమల్లె తెవులు యెనుపోతు కాల్లు యెనికొన్న
సెవులు సన్నాలమ్మ యిది సెట్టి వారిపోతు ॥మల్లె॥
బిగువులు సన్నాలమ్మ యిది బీమిరెడ్డి వారిది
అడుగు సన్నాలమ్మ యిది అలివిగాలి పోతు ॥మల్లె॥
పోతునైన పుట్టేతపుడు పోతుకు రాసిన బెమ్మరాతనే
మూడు తిరనము తెచ్చి అమ్మకు తెచ్చిందెనుపోతు
పెద్దమ్మకు తెచ్చిందెనుపోతు ॥మల్లె॥

మరో గేయంలో పల్లవిని ప్రతిపాదం పాడిన వెంటనే పాడుతారు. ఈ పల్లవితో అభినయానికి నృత్య భంగిమకు, వాద్యాన్ని వాయించడానికి ఒక వూపు, తూగు వస్తుంది. పల్లవి ఎత్తుకొనేటపుడు శరీరాన్ని అలా వంచుతూ, కుడిచేతిని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పై కెత్తుతూ రాగాలాపన చేస్తారు పాటలో వీరభావాన్ని చూపించే భంగిమలున్న పుడు వాద్యాన్ని బిరబిరా మోగిస్తారు పల్లవిని గట్టిగా (తారాస్థాయిలో) ఎత్తు కొంటారు. అలాంటి వీరభావం ఓవరలో పాడతారు

ఆది లచ్చిమిదేవీ సల్లాపురమ్మా
అపరంజి కుందనమె బంగారి బొమ్మ ॥ఆ॥
సినసిన్న తలుపులు తీసి కల్లేసెన దెవరమ్మ ॥ఆది॥
అమ్మ నీ సొమ్మెంత దోచిం దెవరమ్మ ॥ఆది॥
యాపమాని సెట్టుమీద నీ వుంటివమ్మ ॥ఆది॥
పగవారి దండులో నీ కత్తి మెరిసెనమ్మ ॥ఆది॥
పగవాని గుండెలు జలుజల్లు మనునమ్మా ॥ఆది॥

మరో గేయంలో 'పల్లవి'ని ప్రతిపాదాన్ని రెండుసార్లు పాడిన తర్వాత పాడుతారు. ఇలా పాడటంవల్ల గేయానికి ఒక తూగువస్తుంది. అలా ప్రతిసారి పల్లవిని ఎత్తుకొనే సమయంలో శరీరమంతా అలాఅలా లయాత్మకంగా వూపు తారు. మోకాళ్ళను కొద్దిగా వంచి రెండు చేతుల్ని చాపి పల్లవిని పాడుతారు. వంత పాటగాళ్ళు నిదానంగా వాద్యాన్ని వాయిస్తారు ఇలాంటి సమయంలో పల్లవికి వాద్యపు ధ్వనులకు దగ్గర సంబంధముంటుంది.

గేయమంతటా అడుగులు ఒకే రకంగా వుంటాయి. ప్రధాన గాయకుడు మునివ్రేళ్ళపైన నిలబడి రెండు కాళ్ళను ఒకదాని మీద నొకటి పెనవేసుకోవటం రెండుసార్లు ఎగిరిన తర్వాత వాద్యాన్ని నిలిపి నిలిపి వాయించటం పల్లవికి ప్రాధాన్యం వుంటుంది.

'యెండి కన్నుల యాప చీరలు
యెందుకమ్మ మాయమ్మ
పంది కన్నుల పట్టుచీరలు
అందమైన నీలవేని ॥పంది - యెంది॥

రెండు కొండల నట్టనడుమ
వచ్చిరెనక చూడరమ్మ ॥రెండు - యెంది॥
పరశురెనికి చూడరమ్మ
అందముగ పెద్దమ్మవమ్మ ॥పరశు - యెంది॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ నృత్య కళారూపానికి ప్రేక్షకుల ప్రతిక్రియ ఎలా వుంటుందో చూడటం అవసరం. శిష్ట సంగీత నృత్యంలో లేని ఆకర్షణ, ఉద్రేకజనకశక్తి ఈ కళారూపంలో వుంది. నృత్య భంగిమలు చూస్తున్న పల్లీయులు ఆ దేవతను గూర్చి చెబుతున్న సమయంలో రెండు చేతుల్ని ఎత్తి మొక్కటం, ఇంకా వాద్యపు ధ్వనులద్వారా 'సరాలు జివ్వుమంటుండగా ఏ ప్రేక్షకుడు నడిరాతిరి అయినప్పటికి నిద్దుర జోలికి పోడు. అందరూ ఆసాదుల వూపునే వింటూ, ఇంకా కొద్దిమంది ఎగిరిగంతులు వేసేవాళ్ళు. ఈలలు వేస్తారు అమ్మవారు సోకిన విధానాన్ని చెబుతున్న సందర్భంలో భయపడే పిల్లలకు పెద్దమ్మస్వామి దగ్గరుండే బండారు తెచ్చి నుదుట పెట్టటం కూడా మనం చూడవచ్చు ఇలా జనుల 'జీవ నాడి' ఆసాదివారి నృత్యకళలో కనిపిస్తుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కళాకారులు :

8312

ఆసాది చిన్నవీరప్ప	— 55 సం॥లు		కూలి
ఆసాది నాగన్న	— 28	,,	కూలి
ఆసాది పక్కీరప్ప	— 30	,,	కూలి

కథను చెప్పేరోజు అయ్యే ఖర్చులు ఇనాములు ఇస్తేవాలు కళను ఆధిర యించటం ముఖ్యంగా వుంది. కల్లు సారాయి బాగా తాపించాలి. డబ్బు ప్రధానం కాదు. మనస్ఫూర్తిగా ఇచ్చిన కానుకలు స్వీకరిస్తారు. అపుడు వారి ఆనందానికి అవధులు దవు

చిరునామా :

జానపద యువకళాకారుల సంఘం

రిజిష్టర్డ్ 245/88
సుబ్బరావుపేట పోస్ట్, ధర్మవరం మండలం,
అనంతపురం జిల్లా

ఆసాది నాగన్న బృందంతో రచయిత

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

2. ఉరుముల నృత్యం

ఉరుము అనేది వాద్యం. ఈ వాద్యాన్ని వాయించేవారు 'ఉరుమలోల్లు' మాలతెగలో ఎక్కువగా ఈ మండలంలో ఉన్నారు. ఇద్దరు మొదలు ఎంతమందైనా కలిసి చేసే నృత్యమిది. సుమారు ఐదారు మంది నృత్యం చేస్తారు. వీరు ప్రతి మంగళవారం రోజు గంగమ్మ దేవత దగ్గర మేలుకొలుపు పాటలు, అమ్మవారి కథాగేయాలు పాడుతారు. ఉరుము కొడుతూ, పాడుతూ పూజారికి పూనకం తెప్పిస్తారు. వీరు నృత్యం ఏకాదశి పండుగ[11]నాడు తప్పకుండా చేస్తారు, లేదా గంగమ్మ, కాటమయ్య, బొమ్మయ్య, వీరనారాయణస్వామి, వీరతిమ్మమ్మ, చల్లా పరమ్మ గుళ్లదగ్గర పూజ జరిగే రోజుల్లో చేస్తారు. వీరు కులవృత్తిగా ఈ ఉరుమును వాయిస్తారు. వంశంలో ఎవరికో ఒకరికి అబ్బుతుంది.

ఉరుమలోల్లు తలకు రుమాలు చుట్టుకొంటారు. బండారు, కుంకుమ నామాలు బొట్టు పెట్టుకొంటారు. మెడలో కాసులదండ వేసుకొంటారు. ఎర్రని శాలువాను వేసుకొని, నిలువు అంగీ లేదా మామూలుగా అపారం (half-aram షర్టు) పంచె కట్టుకొంటారు. కాశీపట్టీలను ధరిస్తారు. ఉరుమును పొట్టపై ఉండేలాగా కుడిపక్క భుజానికి యడమప్రక్క నడుముకు తాటి సహాయంలో వ్రేలాడదీసుకొంటారు. అలా వేసుకోటానికి కారణం తాడు భుజాన్ని రాసుకోకుండా ఉండటం కోసం. ఉరుముల్ని 'కదురుపుల్లల'తో వాయిస్తారు.

ఈ వాద్యాన్ని జానపదుడు ఆకాశంలో పుట్టే శబ్దానికనుగుణంగా తయారు చేసుకొన్నాడు. వర్షాకాలంలో ఉరిమేద 'ఉరుము' అంటారు. దీనికి ఈ వాద్యానికి దగ్గరిగానే సంబంధముంది. వాయిద్యాన్ని వాయించేటపుడు గుండెలు అదరిపోతాయి. ఆకాశంలో వురిమే వురుము శబ్దాన్ని వింటూనే గుండెలదరి భయపడతారు. అలాంటి సమయంలో ప్రతి జానపదుని నోట

"అర్జునా అర్జునా పల్గుణా
అర్జునా మొండిగోడకింద
ముండమోపులున్నారు బత్రం అర్జునా" అనే మాటలు బయలు

పడతాయి.

అర్జునున్ని అలా అనడానిక్కారణం ఇలా చెప్తారు. అర్జునుడు ఇంద్రుని కుమారుడు. ఇంద్రుని ఆజ్ఞప్రకారమే వర్షాలు కురవటం, ఉరుములు మెరుపులు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రావటం ఉంటుందని నమ్మకం. అలాంటి సమయంలో అర్జునుడు రథాన్ని బిర బిరా తోలుతుండగా చక్రాల అదుర్లు అలా (ఉరుములా) వస్తాయట. రథచక్రాని కుండే 'కడసిల్ల' జారి భూమిపై పడితే దాన్ని పిడుగు అంటారు. పిడుగుపడితే చనిపోవటం, పంటలు నాశనం కావటం జరుగుతుంది. అలాంటి ఉరుమును జానపదుడు వాయిస్తూ రకరకాల ధ్వనులు పుట్టిస్తారు

ఉరుము నిర్మాణం

కంచుతో గుండ్రాకారంగా తయారుచేసి కుడిఎడమల మేక చర్మాన్ని బాగా శుద్ధిచేసి అమర్చుకొంటారు. చర్మాన్ని కంచుడ్రమ్ముకు బిర్రుగా అమర్చుతారు. కంచుపై అలంకారంకోసం గడ్డనుగాని రకరకాల కొయ్యపూసల గుర్ణ గాని అందంగా వేస్తారు. ఎడమపక్క చర్మానికి నల్లని చారను మధ్యలో గుర్తుగా పెడ్తారు. రెండు కదురు పుల్లలను తీసుకొని ఎడమప్రక్క 'బూర్ బూర్ బూర్' మనే శబ్దాన్ని కుడిప్రక్కన "డబు డబు డబు డబు" అనే శబ్దాల్ని పుట్టిస్తారు. ఇవి పాటకనుగుణంగా కొడతారు. మేలుకొలుపు పాటల్లో మాత్రం కుడిచేతిపుల్లను వాయిస్తూ ఉంటారు. నృత్యంలో మాత్రం రెండుప్రక్కలా వాయిస్తారు

మొదటిగా ఉరుమును ఇలా వాయిస్తారు.

బూర్ బూర్ భూర్ బూర్
డబు డబు డబు డబు
యిరదడ్డబూర్ బురడ్డ్
డబు డుబు డబుడుబు

తర్వాత రెండు చేతులెత్తి (పుల్లలతోసహా) నమస్కారంచేసి 'పరాకు పరాకు' అనే వచనాన్ని పాడుతారు. తర్వాత మేలుకొలుపు పాటల్లో మాత్రం కుడిచేతిలోని పుల్లతో కొడతారు. అపుడు ఇలా మ్రోగుతుంది.

'డప్ డప్ డప్
డప్ డప్ డప్
డప్ డప్ డప్'

అలా వాయించిన తర్వాత అందరూ కలిసి గుండ్రాకారంగా వుంటూ రెండు కాళ్లను పెనవేసుకొంటూ, శరీరమంతా వూపుతూ ఎగరతూ నృత్యం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చేస్తారు. అలాంటి సమయంలో ఏ పాట పాడరు నృత్యం గుండ్రాకారంగా ఒక్కొక్కరికి పోటీగా ఉరుమును వాయిస్తూ ఒక్కొక్క ధ్వనికి ఒక్కొక్క ఎగురు ఎగురుతూ అందరూ గుండ్రాకారంగా తిరుగుతారు. ఇంకా సరిసంఖ్యలో ఎదురెదురుగా అటు ఇటూ ఎగురుతు తిరుగుతూ వుంటారు. తలను అలా ఇలా త్రిప్పుతూ మధ్య మధ్యలో "అహ అహ హ హ హ

ఓహో హో హో హో హో"

అనే మాటలంటూ వుంటారు. ఇలాంటి సమయంలో ఉరుమునుంచి పుట్టే ధ్వనులిలా వుంటాయి.

"యిరదడ్డ బూర్ బూడగ్డ్
యిరదడ్డ బూర్ బూ డడ్
యిరడడ్డ
యిరదడ్డ బూర్ బూదడ్డ
యిరద బూరు బూదడ్
యిరదడ్డ బూర్బూదడ్డ
యిరదడ్
యిరదడ్"

ఈ శబ్దాలన్నీ అందరూ ఒకే వరుసలో లయాత్మకంగా వాయిస్తూ నృత్యం చేస్తారు. అందరూ ఒకర్ని చూసుకొని ఇంకొకరు అలాగే అడుగులు వెయ్యటం గుండ్రాకారంగా తిరగటం చేస్తారు. వాద్యాన్ని అందరూ ఒకేసారి నిలపటం - తర్వాత కొట్టటం - విసపొంపుగా ఉంటుంది. అలాంటి సమయంలో ఎడమచేతిలో కదురుపుల్ల చాలా బిరబిరా త్రిప్పుతారు. చేతిని బిరబిరా త్రిప్పుచు 'బూర్ బూర్'మనే శబ్దాన్ని పుట్టించడంతో మోచేతిని వూపటంతో తలను త్రిప్పటంతో నడుముపై వున్న వాయిద్యం ఊగడంతో శరీరమంత ఒంపుసొంపులుగా ఎగరటంతో వారి నృత్య కౌశలం ఆశ్చర్యాన్ని కల్గిస్తుంది.

ఉరుము కొడుతుండగా కుంచెల నృత్యం చేస్తారు. దీన్నే 'కుంకాలాట' అని అంటారు. కుంచెల్ని నెమలీకలతో తయారుచేసుకొంటారు. 'పరక (చీపురు) కడతారు. ఈ కుంచెల్ని రెండు చేతులతో తలమీద ఉంచుకొని నలుగురు వరుసగా నిలబడతారు. వీరు బావిలో మునిగి వస్తారు. ఉరుములు కొడుతుండగా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వారు కళ్ళు మూసుకొని ఉంటారు. ఉరుముల్లోల్లు వారిని పూనకం తెపి ంచటానికి గాను వాయించే గతులిలా ఉంటాయి

"డబు డబు డబూ
డబు డుబు డబు
డడ్డబూరు బూరు డడ్
యిరడడ్డ బూరబూడడ్
యిరడడ్డబూరు బూడడ్
డబు డబు డబు డబు
డబు డబు డబు డడ్"

ఈ గతులద్వారా కుంచెలు పట్టుకొన్న వారికి నరాలు జివ్వుమంటాయి. శరీరంలోని ప్రతి అవయవమూ (జోము పట్టి, తిమ్మిరి) గతుల గనుగుణంగా అడుగులు వేస్తారు. అలాంటి సమయంలో ఉరుములోల్లు వారికి పూనకం తెప్పించ టానికిగానూ పాడే మేలుకొలుపుపాట ఇలా వుంది. ఈ పాట ప్రతి గుడి దగ్గర పాడతారు. అలాంటి సమయ లో కొద్దిసేపు ఉరుమును వాయించి కుడిచేతితో మాత్రం ప్రతి రెండు చరణాలకొకసారి వాద్యాన్ని వాయిస్తారు అలాంటి సమ యంలో పుట్టే గతులిలా వుంటాయి.

"డబుడుబ్ డబ్
డబు డుబ్ డబ్
డబు డుబ్ డబ్"

"మేలూకొనవే వో మేలుకొనవే
అమ్మ నీవు పుట్టక ముందే నాడూ
యిగమూలేడూ జగములేడు ॥మే॥

అమ్మ మచ్చు మాయల వో గంగినీవూ
పీనిగీలు తినేవు పిశాచివో ॥మే॥

సామి గంగలేని వో తానమేలేదు
గంగలేని వో జలకమ్మే లేదు ॥మే॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సామీ నీవు పుట్టకముందే నా డూ
నరుడు లేడు వో నారాయనుడే లేడు ॥మే॥

యిష్ణుడు వో యీసురుడు లేడు
ముప్పది కోట్ల వో మునులే లేరూ ॥మే॥

డెబ్బది కోట్ల వో దేవతలేలేరు
అమ్మ పాపజాతి నలవీర గంగ వూ ॥మే॥

దావలిడ నేవో ఆదిశక్తి దావలిడలే ॥మే॥

పై గేయంలో రాగాలాపనె చాలా ముఖ్యం. వాటిలో 'ఓ' అని పదం ఒక గతిలో రాగాలాపన చేస్తారు. (మేలుకొనవే వో) ముందేనాడూ ఇలాంటిచోట్ల శరీరమంతా వూపుతూ, రాగాలాపనతో ఉరుము గతికి చాలా దగ్గర సంబంధంతో వుంటుంది. పాట అంతా రాగంతోనే కూడుకొని ఉంటుంది. గుక్కతిరిగేదంకా గట్టిగా రాగం తీయటం ఈ గాయకుల ప్రత్యేకత. పాటలన్నీ ఒక్కొక్కరే పాడతారు. కుడిచేతిలోని పుల్లను కొట్టేటపుడు కలుపుకొంటారు. అలా ఈ పాటలో 'ఓ' అనే అక్షరం ఒక వూపులో అనటవల్లా పాటకు, వాద్యానికీ వినాటానికి సొంపుగా వుంటుంది.

పాట అవగానే కుంచెలు పట్టుకొన్న వారంతా వూగటం, ఒక్కొక్క అడుగు వెనక్కి ముందుకీ వేయటం చేస్తుండగా, చుట్టూ వుండే జనం ఇద్దరు లేదా ముగ్గురు బండారును, కుంకాన్ని వారిపై చల్లుతుంటారు. వారి కళ్ల నీలు' క్కొని సోదీనం (12) లేకుండా ఉంటుంది. వాద్యం ఎలా మ్రోగితే అలా అడుగులు వేస్తారు. కాళ్ళను పెనవేసుకొనటం ఒకరికొకరు తగలటం ఇష్టం వచ్చినట్టు తిరుగుతూ అడుగులు వేయటం, ఆశ్చర్యంతో కూడుకొని వుంటుంది. ఈనాట్యం వీరావేశంతో కూడుకొంటుంది. వీర నాట్యం వలె వుంటుంది. వాద్యపుగతులు ఇలా వుంటాయి. ఒక్కొక్క గతికి కుంచెలు ధరించిన వారంతా ఒకేరకంగా అడుగువేస్తారు. కాళ్ళను పెనవేసుకోటం ఎక్కువగా చేస్తారు.

"యిరదద్ద బూర్ బూ దద్ద
యిరదద్ద బూర్ బూ
యిరదద్ద

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యిరదద్ద, బూర్ బూ దడ్
యిరదద్ద, బూర్ బూ దడ్
యిరదద్ద, బూర్ బూ దడ్
యిరదద్ద,
యిరదడ్,
యిరదడ్"

అలా గతులకనుగుణంగా నృత్యం చేసి చేసి వాలిపోతుండగా నిమ్మపండు కోసి వారి నోటిలో పిండుతారు. ఆ నిమ్మపండును నోటికి కరిపించుకొని అలాగే ఎగురుతుంటారు. ఒక్కొక్కసారి ఉరుములు మధ్యలో, కుంచెలు చుట్టూర చేరుతారు. లేదా ఉరుము కుంచెలు అన్నీ ఒకే వరుసలో వారిలో కలిసి అడుగులు వేస్తారు. కుంచెలు పట్టుకొన్న వారిమీద కుంకుమ చల్లటంతో శరీరమంతా తడి గుడ్డలమీద కుంకుమ, బండారు చల్లడంతో రంగురంగులుగా తయారై అందరూ రక్తసిక్తులైన యుద్ధవీరుల్లాగా కన్పిస్తారు. ఈ భంగిమల్లో కొన్ని అద్భుతంగా, రౌద్రంగా అగుపిస్తూ ఉంటాయి. కంటిగ్రుడ్లను పెద్దవి చేస్తూ 'భ్రమ' అభినయిస్తారు. ఉరుములోళ్లు గట్టిగా 'ఏయ్, ఓహోహో' అంటూ భయాత్మకంగా అరుస్తారు.

ఆదొక వీరనృత్యం పేరణితో చాలా పోలికలున్నాయి.

ఉదా :- తత్తైతా
దిత్తై దిత్తైత్తై
త్తై తరికిటత్తై
తత్తై దిత్తై
ఝత్తై తిరికిట త్తై
త్తై తరికిట త్తై
తకిటకిత
త్తై
త్తై త్తై
తరికిటత్తై
థకిట తకిట్ట

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తై
తై తరికిటతై
తై తరికిటతై
తై (పేరిణి శివతాండవం - పుట 51 నటరాజ రామకృష్ణ)

డబు డుబు
యిరదడ్డ యిరదడ్డ
యిరదడ్డ బూర్ బూదడ్
డబు డబు
దడ్డ యిరదడ్డ బూ
యిరదడ్డ బూర్ బూదడ్
డబు డుబు దడ్డ
దడ్డ
యిరదడ్డ
డబు దడ్డ
డబు డుబు డడ్డ
దడ్డ
డబు దడ్డ
దడ్డ
డడు దడ్డ
యిరదడ్డ బూర్ బూదడ్డ

ఉరుమును కొద్దిసేపు వాయించి కుడచేతిలోని పుల్లతో మాత్రం వాయిస్తూ పాడే 'పరాకు' పాట ఇలా వుంది. ఈ పాటలో తన వూపిరి శక్తి వున్నంతవరకు గుక్కతిప్పుకొనేంతవరకు పాడతాడు. అపుడు కుడిచేతిలోని పుల్లను వాయిస్తాడు. లేదా అలాగే పాట పాడుతుంటాడు. పిల్లను వాయిస్తాడనంగా 'ఓ అహ హ హో అలాంటి సమయంలో ప్రతిసారి ఇలాంటి ధ్వనులుంటాయి.

డబ్ డప్ డప్
డప్ డప్ డప్
డప్ డప్ డప్
డప్ డప్ డప్
డప్ డప్ డపు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మధ్యలో ఎపుడైనా ఎడమచేతిలోని పుల్లను పాటపాడుతుండగా 'బూర్, బూర్' అనే శబ్దాల్ని పుట్టిస్తుంటాడు. అలా పాడే 'పరాకు' ఇలావుంది.

"పరాకు పరాకు యచ్చరికి[13] పరాకు
మనవాలకించు మందన పుడితివమ్మ
మాయకారి గంగ
దొడ్డన పుడితివమ్మ దొన కొండగంగ
తేనె కుండాలవంటి తెప్పల్ల స్వరోజులు
నూనెకుండాలవంటి నురుగుల్ల గంగలో అహ అహ అహా

ఆడ తప్పనివాడు ఆరుగురు రాజులు
అక్కురావుడు దేవమ్మ రాజు పుట్టిందేది
వేరు పనసలో రాజు పెరిగిందేది
నాలగెరిడిలో, యాయి రాజు యుద్ధము చేసిందేది
వారాది మండపము, రాజుయేలిందేది
బంగార్ల ఖానుకోట, అక్కలకుతమ్మడవో హ హ హ

ఆకాశ పురుషుడు, గంగలకు తమ్ముడు
గనుడుపోతలయ్య, ఈశురునికుమారుడు
ఈ లోకానికి రచ్చకుడు, పరమేసుని
కుమారుడు వల్లుజడల పోతలన్న

ఆస్రుకడుపున నీవులోక రాచ్చసుల బైరి
తన వక్కపేరు సెపితే కాటిలో భూతాలు
గడగడ వనకాల సూరచంద్రాదులు గతులు
తప్పవాల సుక్కలు జల జల రాలాలా వో హ హ హ హ

గంగలేని తానంబులేదు
గంగలేని జలకమ్ము లేదు
గంగలేని పుతకమ్ము లేదు
గంగలేని సందిలేదు

Forwarded Free of Cost And With the Compliments of the Department of Education, Government of India, New Delhi

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నీవులేని తలములేదమ్మ
పన్నెండు అర్థాలు గలవు
జాగిరితి నలవీరగంగవో హ హో

తిపర బయంకారివి తిరులోక సంహారివి
శిరసూల మొకచేత బడితివి
ఢక్కవకచేత ఢమరుకమొకచేత
కత్తులొకచేత కటారువకచేత
నిమ్మపండొకచేత నిలువుటద్దము మొకచేతనో

పూర్లోటి శక్తులను పురకసాగిత్తివి
పొలిమేర శక్తులను కండల చెండాడితివి
యీపున వీరతాడు సలవచీర కట్టినావు
సలవరవికె తొడిగినావు
యీపపరక వకచేత పట్టుకొని
యీదు వీదుల యిప్పరాపిస్తివో

ఏడు కులాల బండ్లు మీద కొలువుతీరొస్తివి
పట్టిపినిగీలు తినేగంగ
పచ్చిపినిగీలు తినేగంగ
మచ్చు మాయలగంగ వో మాయకారి గంగ
యిస్ను రూపు యీశురుని రూపు
బ్రహ్మ రూపు నీవులేని తలములేదో

కట్టకడ దర్బారికాడ కాసేది నీపాలకులు
మోసేది నీ బరువు, కట్టేది నీ వస్త్రము
తినేది నీ వన్నము నేనువాడిన మాట అబద్ధమని
ఎంగిలి గడ్డమని యెగ్గుపెట్టకుండా
వకవేల తలసేము వకవేల మరిసేము
కండకావరముచేత మనవాలకించు మా దండమొప్పో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పెద్దలకిచ్చినవరము చిన్నలకి తప్పనంటివి
చిన్నలకిచ్చిన మాట శిశుబాలలకు తప్పవంటివి
శిశుబాలకిచ్చిన మాట కసికందులకు తప్పనంటివి
మనవాలకించు మా మదంరమెప్పో,

పైపాటన పాడుతున్నసమయంలో అపుడు అపుడు అడుగు ముందుకేయటం పొట్టపైనుండే వాద్యాన్ని అలా ముందుకు నూకటం మనిషి వంగటం, ఎడమచేతి చూపిటి్రవేలిని చెవిలో పెట్టుకోవటం, ఒక్కొక్కసారి రెండు చేతుల్ని చెవులదగ్గర వుంచుకోవటం, మొక్కటం చేస్తారు. కుడిచేతిని చాపటం, ఎడమకాలిని మెడిమపై నిలబెట్టుకోవటం తర్వాత యదాస్థానంలో వుంచటం. ఒకపాట చూద్దాం ఇందులో కూడా పల్లవి పాడే తీరు చాలా రమణీయంగా వుంటుంది. 'నేనే వస్తారా' అనే పల్లవి ఎన్నోసార్లు పునరుక్తి అవుతుంది.

"నేనే వస్తారా నేనే వస్తారా బీరన్నా నేనే వస్తారా కన్నతండ్రి
నల్లగొర్ల నేను మందాయిలోన నమ్మకాలు నేను చెబుతాను
నేనే వస్తారా బీరన్నా నీకు నేనే వస్తారా "నేనే"

జల్లడీలు ఏటి గడ్డ వీర బుచ్చమ్మ గడ్డలోన
సిల్లోల్ల సినగుడ్డావో వడ్డాయి దొరలు
పిరమల్ల వాడు జంగమన్న వెయిగన్నల కుంచికోపనొస్తా
నల్లమేకల నాగన్నకు 'వురుము'లేని దినమునాడు
వురుముతాను నేనే వస్తారా నేనే వస్తారా "నేనే"

సిన్నంబెస్త బాపనపల్లి గొల్లోల్ల వాల్లి సిన్నదీర
నాకు నాకు పోరాట కుమారుడు "నేనే"

పుత్తరాది కంట వస్తాడా వురమల బుచ్చన్న
కంచిరాము కోవున కోపన్నె వస్తా
కంచరనేని నాదునింక కలకల పలుక్క
కీటు మూగలకు మాటలిస్తానంటా
సంతులేని బాలలకు సంతునే చెపుతాను "నేనే"

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సిన్న దొర బెస్తబాపనపల్లి పచ్చిమేకలనాగన్న
'పాంకావడి' కోపనొస్తా నేనే వస్తారా
'వురుమం' వడి సుబ్బన్నింటికే దాసనపల్లి వంకలోన
తాటిమాని తొంగ్ర మానిలలో నేనే వస్తారా "నేనే"

యొందకల తాటిమాని వంక కలకల శిలమాలై
శేయి చెప్పె 'సుద్దులు' పగులు కన్ననే చెపుతానన్న
నడిగడ్డరా దేశములోన సిన్నది గొగ్గిట్లింగాయి పల్లి
చిత్తారి రావలగొల్లు "నేనే"

మట మట మధ్యాన్నము సిగరాయి ఏట్లకాలువ
రాకపోతే నాడి నారమేరంటారో
రత్నకమ్మిటి రాగసింహనము త్రిమంతసాగ్రమాని
పట్టాడు టెంకాయ నాకు నేనే వస్తారా "నేనే"

దరిని మింద నేను వలపనే భూమి యంద పండేదిలేదు
నాకు శెలవు నారాయణమ్మ మామ మచ్చిలునలవీరన్న
కలసినన్ను ఏప్పిసెప్ప నాకు శెలవు నారాయనమ్మ "నేనే"

కదిరి రమ్మని కమ్మరసన్న సాగిరమ్మ జాబులువెనోరో
నాకు శెలవు నారాయనమ్మో
ముచ్చెనాగుం తలా పోసి మనసిచ్చినావో
అట్లువై నాకు బోసినాది నాకు శెలవు నారాయనమ్మో
కన్నకొడుకా వాదినారాయనమ్మ ఏమి చేతురా
పాపిమీుంద సల్లజడల గంగ వేమిచేతు
నూరెండ్ల తలోల్ల మేరనురేసి చేతుల్లో వాళ్ల
నగరు గబ్బు లేపినాది ఈటిన నోరుల చేత
కన్నవెట్టినాది పాపివారంత సల్లుజడల ముంద
నాకు శెలవు నారాయనమ్మ "నేనే"

మరో గేయంలో కొన్ని చరణాలను పాడి పల్లవినిఎత్తుకోవటంలో నృత్య భంగిమలున్నాయి. వురుము ఒకరే కొడుతుండగా మొదటిగా రెండు ప్రక్కల

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వాయిస్తూ గుండ్రాకారంగా తిరుగుతారు. గేయంలోని అర్థాని కనుగుణంగా చేతుల్ని వూపుతూ, శరీరంలోని అవయవాలను వాటికనుగుణ గా తిప్పుచూ ప్రతి చరణానికి చేతులను, కాళ్లను ప్రక్కకు జరపటం వుంటుంది. అలాంటి పాట వాద్యాన్ని 'డబుడుబు డుబు' అంటూ మ్రోగిస్తూ కుడిప్రక్క మాత్రమే వాయిస్తుండగా పాట పాడతాడు. అపుడు వాయించే ధ్వనులు

"డబు డుబు డబ్
డబు డుబు డబ్
డబు డుబు డబ్
డబు డుబు డబ్
డబ్ డబ్ డబ్"

"వో సెండాడు మాదన్న సెండాడు
వోరీ శెండాడు మాదన్న నా కొడుకా శెండాడు
సామి కూటికి వేదవల్లోన కులానికి పేదోల్లనో "చెండా"

సిరినల్లో "వాడతారాగిలికల్లో" వాడుతారా
వురివల్ల ఆడుతూ సెండాడు తానో
కులము 'బాయి'కులము వురివల్లడడుచెండు "చెండా"

సన్నగజ్జెల పట్నము జరంగా
ఇప్పడివ్వుడు లేసిరారా కమ్మరలమేకన్న
వరే తూరపాన బొగ్గూలు చింతమానుండి
రామన్న లేపేను రెండు సమ్మెట్లు తీసికోర
కమ్మర దేవ దేవన్న "చెండా"

నా వక్క కొడుకు వంట సన్నగెజ్జెల మాదన్న
ముగితైన సెండు కావల్ల
అద్దాడు ముత్యాలు అడుగేరి పంచూ "చెండా"

ముంతాడు ముత్యాలు నేమి ముగిసినేమో బెండుచేయా
నా వక్క కొడుకు కస్తూరి గంగయ్యా యింటిలో వున్నదైవమూ
కమ్మరాజుల బాబు లివరంగ రాయ "చెండా"

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అచ్చముర్ధంగ జాబుల మరంగ చెండు వస్తాదిరా
సన్నగజ్జెల వట్టనొవము బల్లాలి వస్తుందమ్మ
కమ్మరము దేవన్న జాబుఽమదేనన్నా "చెండా"

యీటికి పన్నేండామద కస్తూరి రంగయ్య
వుండాడు యిల్లలపి దేవుడు తుమర తుమ్మెద
పులుతో వట్టవాక పాలాకురములగు సామినై
పరంజోతినై "చెండా"

మరో పాట

పామాడకరిసెనిన్ను పామాడ కరిసెనిన్ను
పలమాసి మాదన్న జోమాడ జోగెతండ్రి
ముప్పది మూడు కోట్ల దేవతలను ముప్పదిమూడు కోట్ల దేవతలను
మెప్పించి నిన్ను యిప్పించు కొంటిగదర కొడుకా ॥పా॥

పాలులేని సంతులకు పాలులేని సంతులకు
పాలసత్రాలు కట్టించింటి కదర కొడుకా ॥పా॥

అన్నము లేనివారికి అన్నము లేనివారికి
అన్నసత్రాలు పెట్టించింటి కదర కొడుకా ॥పా॥

గుట్ట గుట్ట సేనిలోన గుట్ట గుట్ల చేనిలోన
యర్ర సిగుర మానికింద కాలిపోయిన మిన్నాగు
కాటేమె వందినాది పామాడ కరిసె నిన్ను
పామైన కాటుకందినపుడు పామైన కాటుకంది నపుడు
నీవెంత దుక్కాది పోతివో కొడకా పామాడ

పాట అయిపోగానే రెండు ప్రక్కల వురుమును వాయిస్తూ గుండ్రాకారంగా తిరుగుతాడు. కాళ్లను పెనవేసు కోవటం బిరబిలా ఎగరటం చేస్తాడు. 'దడ్డబూర్ బూదర్ద్' అనే గతిలో వురుము వాయిస్తూంటాడు.

చివరిగా వురుమలోల్లు ఆనవాయితీగా మంగళం పాటపాడి గంగమ్మ తల్లికి భక్తితో నమస్కారంచేసి నృత్యాన్ని పూర్తిచేస్తారు. ప్రతిసారి మంగళం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పాటతోనే తమ నృత్యాన్ని ఆపుతారు. గేయంలో అనేకమంది దేవతల్ని వేడుకొండారు చరణాలు అన్ని పాడే సమయంలో, పల్లవిని ఎత్తుకొనే సమయంలో ఒకరకమైన లయలో పాడటం ఉంటుంది. ఈ పల్లవిని ఎత్తుకొనే సమయానికి ముందుగా ఒక్కొక్క దేవత పేరు రావటం అపుడు రెండు చేతులెత్తి మొక్కటం, పల్లవిని ఎత్తుకోవటం, వురుము కుడిప్రక్కన వాయించటం వుంటుంది అపుడు పుట్టేగతులు

డబు డుబు డడ్
డబు డుబు డడ్డ
డబు డుబు డడ్డ
డబు డుబు డడ్డ
డబు డుబు డడ్

ఇలాంటి గతులు పల్లవి అయిపోతూనే ప్రతిసారి వాయిస్తారు.

జయ జయ మంగలం నిత్య శివమంగంలం
జయజయ మంగళం నిత్య శుభమంగళం "జ"

బోలు బోలు మట్టెలు బోలు బోలు మట్టెలు
బొమ్మంచు సీరలు బొగ్గు వరమగర సీకారతి "జ"

నీలిచీరలు కడితివి నీలిరవికలు తొడిగితివి
నిలువెల్ల బంగారు సొమ్ములు నీవుపెట్టి
తనుకు తనుకున మెరిసేటి తనుకుపాపిటి బొట్టు
తగునమ్మ సుబారావుపేట గంగమ్మకూ "జ"

ఆరుగురు రాజులు ఆరుగురు రాణులు
ఆకసిన్న రాములమ్మ సీకారతీ "జ"

తెల్లటి సీరలు తెల్లటి సీరలు
తెలవల్ల బంగారు సొమ్ము పెట్టి
తనుకు తనుకున మెరిసేటి తనుకుపాపిటి బొట్టు
తగునమ్మ పెదకోట్ల చౌడమ్మకూ "జ"

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వజ్రకొక్కక్క జల్లోన వజ్రకాంతి లింగాలు
వకొక్కక్క జల్లోన బద్రకాంతి లింగాలు
వకొక్కక్క జల్లోన సూర్యకాంతి లింగాలు
జడజడా సూస్తేను నవకోటి లింగాలు
తగునమ్మ ముస్తూరి నలకాటి మయ్యకు ॥జ॥

అర్జునుడు బీముడు నకులుడు ధర్మరాజు
సహదేవుడు సాయక పద్నాలుగేండ్లు
తపుసుండిన కొండ అటువంటి కొండలే
తగునమ్మ చిల్లారి నలకాటిమయ్యకు ॥జ॥

దట్టిమీదొంకిటి దాకేల పిండాము
దస్తుకుడు దామలోరి పోతలయ్య
మైసూరి మందాన మిడిమాలదేవత
నసనకోట ముత్యాలమ్మ నీకారతీ ॥జ॥

భూమికి ద్దొడ్డది భూలోక శక్తి
బుక్కచార్ల నల్లాలమ్మ నీకారతీ ॥జ॥

వల్లకాట తీసుకొని కిన్నెర్ల మీటుకొంటూ
వగలకాడు కదిరి నరసిమ్మ నీకారతీ ॥జ॥

యేడుకొండలవాడు యెయ్యంక టేసుడు
తిగవతిరపతి ఏ లేటి గోవిందరాజులు
అలివేలిమంగపతి బీబీ నాంచారికి ॥జ॥

యీరాది యీరునికి యీరనారాయణసామికి
కట్టిన కలగొల్లు సిన్నది రామాపురము
సిత్తారికలగొట్ల తగునమ్మ పసిబాల నారన్నకు ॥జ॥

మడులు మోపిరి కొండ మట్లోన వెలకొన్న
మగుడుపల్లి బయన్న నీకారతీ ॥జ॥

తాతాలనాటి దైవమంట తాటిచెర్ల పెద్దయ్య
చంద్రగుత్తాలమ్మ మేటకోర్ల పెద్దమ్మ
భూమికి దొడ్డదీ భూలోకశక్తి నీకారతీ ॥జ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అక్కలకు తమ్ముడు గంగలకు తమ్ముడు
గనుడు పోతలయ్య నీకారతీ ॥జ॥

యిష్టు యీశ్వరునికి రాసినా బెమ్మకు
ముగ్గురై కై మూర్తులకు మూల విరాట్టువంట
ఆదిశక్తి గంగ నీకారతీ ॥జ॥

ఉరుము వాయించే సమయంలో చుట్టూఉన్న వారు గుడ్లప్పగించి చూస్తుండగా నరాలు జివ్వుమంటుండగా గుండెలదరిపోతూ ఉంటాయి. కాబట్టి వాద్యానికి దగ్గరగా వుండరు. కుంబెలు నృత్యంవేస్తున్న సమయంలో కుంకం, బండారు శ్రోతలపై పడుతుండగా కళ్లను పులుముకొంటూ ఆతురతతో వారి అడుగుల్ని చూస్తుంటారు. పూనకం వచ్చిన వెంటనే కేకలు, అరుపులు, శ్రోతలు చేస్తారు. గుంపులో ఒకరివెనుక ఒకరు త్రోసుకొంటూ ఆశ్చర్యంతో తలపైకెత్తి నిక్కి నిక్కి నృత్యాన్ని చూస్తుంటారు. నిజంగా దేవత పూనకం వచ్చిందన్నంత భ్రమ పుడుతుంది. గేయాలు పాడుతున్నపుడు వురుము కొడుతున్నపుడు మనసులో పాటపాడటం, 'దబుడుబు' అంటూ మోకాలిపై తొడలపై చూపివ్రేలితో వాటికను గుణంగా వేస్తుంటారు. మంగళంపాటలో ఒక్కొక్క దేవత పేరు చెపుతునే రెండు చేతులెత్తి మ్రొక్కుతుంటారు. అయిపోగానే బండారు నుదుట పెట్టుకొని దండం పెట్టుకొని ఇండ్లకు వెళతారు.

కళాకారులు

ఉరమల నారాయణ	- 46	సం॥లు	కూలి
ఉరమల నారాయణస్వామి	- 32	,,	కూలి
ఉరమల నాగన్న	- 28	,,	కూలి
ఉరమల చంద్రప్ప	- 45	,,	కూలి
ఉరమల ఆంజనేయులు	- 35	,,	కూలి

కళను ప్రచారం చేయటం, దేవతల దగ్గర కొలువు చేయటం

ధర్మవరం - సుబ్బరావుపేట - ముస్టూరు - గూగూడు - మేడాపురం - రేగాటిపల్లి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చిరునామా :

జానపద యువకళాకారుల సంఘం

రిజిష్టర్ 245/88

సుబ్బారావుపేట పోస్ట్, ధర్మవరం మండలం,

అనంతపురం జిల్లా

3. కీలుగుఱ్ఱం

జానపద కథల్లో 'కీలుగుఱ్ఱం' ముఖ్యం. రాజకుమారుడు ఏడేడు సముద్రాలు దాటటానికి కీలుగుఱ్ఱాన్ని వాడుకొంటాడు. జానపద వినోదాల్లో కీలుగుఱ్ఱం ఇప్పటికీ ఉంది. దీన్ని తయారు చేసుకొని జానపదులు నృత్యం చేస్తారు. వెదురు బద్దలు, కాయితాలు రుబ్బి దాంట్లో మెంతులు కలిపి 'తలను' తయారుచేస్తారు. గుఱ్ఱం లాగా చేసి కాళ్లకు కొయ్యలు కడతారు. రంగురంగుల గుడ్డలు గుఱ్ఱంపై వేస్తారు. గుఱ్ఱాన్ని తోలేవారు కిరీటాలు, భుజకీర్తులు, హారాలు, కడియాలు అన్ని రంగు కాయితాలతో తయారుచేసుకొంటారు. ముఖానికి రంగు పూసుకొంటారు. స్త్రీ పురుషులు అవసరం. ఒకరు రాజులాగా (పురుషుడు) ఇంకొకరు రాణి (స్త్రీ) లాగా అలంకరణ చేసుకొని తప్పెటకు అనుగుణంగా గుఱ్ఱాలను వారిమధ్య భాగంలో వుంటూ త్రిప్పుతూ నిలబడి తోలుతున్నట్టుగా అభినయిస్తూ నృత్యం చేస్తారు. తప్పెటలో ఇలాంటి గతుల్నివాయిస్తారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జెగ్‌నకన్
జెగ్‌నకన్
జెగ్‌నకన్
జెగ్‌నకన్
జెగ్ జెగ్ జెగ్‌నకన్
జెగ్ జెగ్ జెగ్‌నకన్
జెగ్
నకన్
జెగ్‌నకన్
జెగ్
జెగ్ జెగ్
జెగ్ నకన్
జెగ్ జెగ్
జెగ్ నకన్
జెగ్ నకన్
జెగ్ నకన్
జెగ్‌నకన్

ఇలాంటి సమయంలో స్త్రీ పురుషులు దగ్గరి దగ్గరిగా అడుగులు వేస్తూ రెండు గుఱ్ఱాలు అనుకొన్నట్లుగా, ప్రేమించుకొన్నట్లుగా ఇద్దరు చేతులు పట్టుకొని ఆడటం, ఇంకోచేతిని గాలిలో ఊపటం ఉంటుంది. చూడముచ్చటగా సాగే ఈ నృత్యం పిల్లల్ని బాగా ఆకట్టుకొంటుంది.

కీలుగుఱ్ఱంగాక అసలు గుఱ్ఱాలపై పురుషుడు కూర్చొని గుఱ్ఱం కాళ్లకు గజ్జెలు కట్టికళ్లెం చేతపట్టుకొని అడుగులు వేయిస్తారు. ఇదిపెళ్లి ఊరేగింపుల్లో ఈ వాస్తవ గుఱ్ఱాల నృత్యం తప్పెట గతుల కనుగుణంగాను. సన్నాయిమేళాల కనుగుణంగా ఉంటుంది.

4. కోలాటం

కోలలతో ఆడటాన్ని 'కోలన్న అంటారు. కోలాటాన్ని అన్ని తెగలవారు కలసి మెలసి ఆడతారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కోలటగాళ్ళు ఒక్కొక్క వుద్ది (జత)గా విడిపోయి వలయాకారంగా తిరుగుతూ కోలాటమేస్తారు. వీరికి గురువుంటాడు. ఇతన్ని 'అయ్యవారు' అని పిలుస్తారు[14] కోలన్నేయలేదా కోలన్నేస్తామా అనే వ్యవహారం ఉంది కోలంతో ఆడే కోలాటాన్ని పురుషులు మాత్రమే వేస్తారు స్త్రీలు కూర్చొని చేతులతో కోలటమేస్తారు. కోలాటాన్ని నేర్పించటం నేర్చుకోవటం ఒకేసారి జరుగుతుంది. అంటే గురువుశిష్యులతో పాటు ప్రయోగాత్మకంగా తాను కూడా విద్యను ఒక్కొక్కసారి ప్రదర్శిస్తాడు. మొదట ఉత్సాహమున్న వ్యక్తుల్ని ఒకచోట చేర్చి 'సెలకట్టి'[15] వేయటం నేర్పుతాడు. కోలాటం ప్రారంభంలో గురువు మధ్యలో తాళాలు 'తా-తకిట' గతిలో కొడుతుండగా వుద్దులు అతని చుట్టూ నిలబడి వుంటాయి. అపుడు లోవుద్ది వెలుద్ది కాళ్ల కట్టెలపై 'టక టక టుక్' మంటూ కొడుతుంటారు వెలుపల భాగంలో కోలన్నేసేవాణ్ణి వెలుద్దికాడు (ప్రదక్షిణ మార్గం) లోపలి భాగంలో కోలన్నేసేవాణ్ణిలోవుద్దికాడు (అప్రదక్షిణ మార్గం) అని పిలుస్తారు. వీరంతా తాళంచేత పట్టుకొని వుండే గురువు కాళ్లకు మొక్కి లోవుద్ది కాళ్లందరు వెలుద్ధి కాళ్ల కట్టెలపై 'తాల్చుతూ' వుంటారు[16] దీనిలోని రకాలను కోపులంటారు. ఈ మండలంలో వేసే కోపులు ఇలా వున్నాయి.

1. తాలుపుకట్టి
2. నెలకట్టి
3. నిండునిత్తారి
4. పరమానంద చిటుకులు
5. యెలుద్ది సిత్తారి (బిత్తిరి సిత్తారి)
6. శివకోపు
7. బాలనారికోపు
8. ముంగారికోపు
9. తూగుడుకోపు
10. రెడ్డివారికోపు

వాద్యాలు ముఖ్యంగా కంచుతోను, ఇనుముతో చేసిన తాళాలు వాడుతారు. గురువు వీటిని కొట్టుతూ వుంటాడు. ముఖ్యంగా (తా-తకిట -తకతక -తాతకిటత -తకిట తకిట) అనే గతుల్లో వాయిస్తారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కోలాటగాళ్లు మురెడు పొడవు గల్గినకర్రల్ని నున్నగా జివురు కొని తయారుచేసుకొంటారు. రెండుచేతుల్లో వాటిని పట్టుకొంటారు. కాళ్ళకు గజ్జెలు కట్టుకొంటారు. నిక్కరు, బనీను ధరిస్తారు. తలకు పేటా చుట్టుకొంటారు. కొప్పుండే పురుషులు పూలను ముడుచుకొంటారు గిరజాలజుట్టు వుండేవారు కోలాటమేస్తున్నపుడు చూడముచ్చటగా కనిపిస్తారు. ఒకప్పుడు పురుషులు గిరజాలు పెంచేవారు. ఇటీవల తలకురిబ్బను కట్టుకొని గోసిపంచెకట్టి గజ్జెకట్టి నడుముకు యర్రటి శాలువ గట్టిగా కడతారు.

కోలాటగాళ్లు తాళానికనుగుణంగా, కట్టెలనాదం చేస్తారు. వాటికనుగుణంగా అడుములు వేస్తారు. అడుగులు మామూలుగా కాని మునివ్రేళ్లను నేలపై కొట్టటంతో గజ్జెలు నినదిస్తాయి. తర్వాత ఒక్కొక్క కాలినిజానెడు పొడవు పైకెత్తటం వుంటుంది. అవి ఒక్కొక్క కోపులో ఒక్కొక్కరకంగా అడుగులుంటాయి అయా కోపుల్లో అడుగుల్ని వివరించటం జరుగుతుంది. మొదటిగా గురువు తాళం బిరబిర మ్రోగిస్తారు. అందరూ గుమికూడటానికి కోలాటగాళ్లు రావటానికి తాళం కొడతాడు అపుడు ధ్వనులిలా వుంటాయి.

"త - త - కిట
త - త - కిట
త - కిట
త - కిట
కిట కిట
కిట కిట"

ప్రతికోపును ఎత్తుకోనే సమయుంలో తాళాలు 'తా-తా-కిట' అనేగతిలో కొడుతూ నిదానంగా ఇల పాడతాడు.

1. "తయ్యకు తద్దిమిత దిరద
   తయ్యకు తద్దిమిత -
2. తయ్య దిరదతయ్య
   తయ్యకు తద్దిమిత

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

3 రాజ రాజ రాజపానన్నాత
సామి పానన్నాత -

ప్రతికోపును తెగ్గొట్టే సమయంలో అంటే నిలిపివేసే సమయంలో బిరబిరా 'తయ్యకు తద్దిమిత' అని అంటాడు. అలాంటి సమయంలోలో వృద్ధి వెలుద్ది నాలుగు కట్టెల్ని ఒకేసారి కొడతారు.[17] 'ట్లక్' మనే శబ్దం పుడుతుంది.

1. తాలుపు కట్టి

త - త - కిట

త - త - కిట అనే వరుసలో తాల్చుతూ (తాళాలు కొడుతుండగా, కట్టెలు కొడుతూ) వేసే కోపు తాలుపుకట్టి అంటారు. ఇది ప్రార్థనతో మొదలవుతుంది. తమ తమ కట్టెలతో చిటికె వేసుకొని ఎదురు బదురుగా చిటికె అందించటం వుంటుంది. ప్రతి చిటిక్కూ నేలపై కాలినీ మునివ్రేళ్ల సహాయంతో కొట్టటం వుంటుంది. లోవృద్ధి వెనక్కి ముందుకి, ముందుకీ వెనక్కి ఒక్కొక్కసారి చిటికె వేసుకొని, చిటికి అందించి గుండ్రా కారంగా తిరుగుతాడు. ఇలాగే వెలుద్దికాడు. కోపులో కట్టెల గతులిలా ఉంటాయి.

"టక్ - టక్ - టుక్
టక్ - టక్ - టుక్
టక్ - టక్ - టుక్

తాళం అంచుల్ని రెండుసార్లు తాకించినపుడు 'టక్ టక్' మనే కట్టెల శబ్దాల కలుస్తాయి. తాళాలు రెండు మూలగా కొట్టినపుడు 'టుక్' మనే శబ్దాలు కట్టెతో వస్తాయి. అపుడు వెలద్దిలోవృద్ధి కట్టెల నాదం చేస్తారు. ఈ కోపును గణేశ్వర ప్రార్థనతో మొదలుపెడతారు. అలాంటి పాట

1. శివశివ మూరితివి గననాత[18]
నువు శివుని కుమారుడవయ్య గననాత
యిద్ది సీదె బుద్దిసీదె గననాత "శివ"

సదువుసీదె సాముసీదె గననాత
సారస్వతి నీకు దండము గననాత "శివ"

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బాపనివారు నిన్ను గొలవ గననాత
బెమ్మదేవుడందురయ్యా గననాత "శివ"

కోమటి వారు నిన్ను గొల్వగననాత
కోటిలాభమందురయ్యా గననాత "శివ"

కాపు వారు నిన్ను గొలవ గననాత
కాడిమేడి వందురుసామి గననాత "శివ"

వడ్డివారు మిమ్ము గొలవ గననాత
బలె దొడ్డదేవుడందురు సామి గననాత "శివ"

యేనిగి పుట్టే యేనిగ రూపు గననాత
నక్కవాలసిమ్మము సామి గననాత "శివ"

2. ఇంకో ప్రార్థనా గేయం

శరను శ్రీ వయకుంటనాయక శరను శ్రీ పురుసోత్తమ
రంగశరను శ్రీ పురుసోత్తమ శరను శ్రీ వరగరుడవాహన
సామి శరని యంకట నాయక అయ్యరోగన నాయక
శరను శరనారే శరను శరనారే "శరను"

ఏడు ఏడుము నిన్ను కొలుతును యంకటాసిరివల్లబా
తిరుపతి యంకటాసిరి వల్లబా శరను శరనారే "శరను"

ఆదిఏదము నిన్నుకొలిసితే అకల శ్రీగననాయక
అయ్యరోగన నాయక శరను శరనారే "శరను"

మంచి మల్లెలు మొగిలిలేకులు తెల్లగిన్నిరి సర్మలు
అన్ని తెత్తురు మిమ్ము గొలుతరు
అకలశ్రీగననాయక అయ్యరోగన నాయక
శరను శరనారే శరనుశరనారే "శరను"

తాలుపు కట్టిలో గతిభేదమున్న గేయాలున్నాయి. గేయంలో వూతపద ముంది. గతి మార్పును ఇవి సూచిస్తాయి. ఈ పదాలవల్ల నృత్యంలో ఒక వూపు కూడా వస్తుంది. నృత్య కళలో అందమంత ఈ ఊత పదంలో వుంటుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"యెన్నిలాయిలో" అనే ఊతపదంవల్లా ఈ గేయానికొక తూగు వస్తోంది చూడండి. తాళం, కట్టెల గతులు ముందు గేయం మాదిరిగానే వుంటాయి.

తల్లి యినవే మాదమమ్మ యెన్నిలాయిలో
తల్లి పుక్కిలివారి వమళమమ్మ ,,
వారే వుద్దురు బాలలమ్మ ,,
పెద్దవాడురా పెద్దమల్లుడు ,,
సిన్నవాడురా సిన్నమల్లుడు ,,
పెద్దవాని పేరు సెపితే ,,
కొంగలే కో లన్నలేసు ,,
చిన్నవాని పేరు సెపితే ,,
జింకలే డీటీలు పట్టు ,,
యఱ్ఱమాల పందులాకు ,,
పందియాట పాతమమ్మ ,,
వద్దు వద్దుర పెద్దమల్లుడు ,,
మీ మేనమామ కొండ్లవోవయ్య ,,
తాతల తండ్రులు సంపినాడు ,,
వద్దన్న పాతమమ్మ ,,
పొమ్మన్నా పాతమమ్మ ,,
వచ్చేటి మేనమామను ,,
ఎదురెక్కి పోతారు ,,
గుఱ్ఱమింద మేనమామను ,,
గుద్ది గుద్ది సంపుతారు ,,
కిందికేసి సంపుతారు ,,

తాలుపుకట్టిలో పాడే పాటలు అనేకం వున్నాయి. రాగాలాపనతో కూడుకొన్నవి. ఈ పాట జానపదుల శృంగారానికి నిదర్శనం. ఒక చిన్నది. ఆమె నెల్లూర బోగముసాని, సక్కగా వుంది. ఆమె దాచుకొనే వారుంటే దాగివస్తుందట. జానపదుని వూహారమణీయతకు నిదర్శనం ఈ పాట. తాళం గతులిలా వుంటాయి,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

త - త - కిట
త - త - కిట
తతకిట తతకిట
తతకిట తతకిట

కోలాట కట్టెల గతులిలా వుంటాయి.

'టక టక టక్
టక టక టక్'

"నేను సిన్న దాన్నిరా నెల్లూరి బోగం సాన్నిరా
అతియసక్కని దాన్నిరా పాగొండ పాలెందాన్నిరా "నే"

అంతనయితి యింతనయితి సంతలో గెజనిమ్మనయితి
దాముకుండెవారు వుంటే దట్టికొమ్మనదాగివత్తు "నే"

కట్లు గొట్టేది కలియకొండ కట్లు అమ్మేదురవకొండ
రానుపోను బగదికొండ రచ్చలేపే ముండబండ "నే"

కొండమేరనకుండబెట్టి కుమ్మరదాన్ని వంగబెట్టి

పై పాటలో 'నేనుసిన్నదాన్నిరా' అనే పదాన్ని నిదానంగా (నేను/సిన్నా దాన్ని 'రా' నెల్లూరి/బోగము/సాన్ని 'రా'/అతియసక్కని/దాన్నిరా / పాగొండ/ పాలెం/దాన్ని 'రా'/) పాడుతూ'రా' అనే అక్షరాన్ని ఊనికతో సాగతీస్తారు. ఇట్టే నెల్లూరి బోగంసాన్నిరా అతియ సక్కని దాన్నిరా - పాగొండ పాలెం దాన్నిరా- 'రా' అనే అక్షరాన్ని కోలాటగాళ్లు వంత పాడే సమయంలో శరీరమంతా వూపుతూ కాలివేళ్లను నేలపై కొడతారు. ప్రతి గేయంలోనూ పాదాలు కోలాటగాళ్లు వంత పాడతారు. వంతపాడే సమయంలో గురువు తాళాలు గట్టిగా కొడుతూ కొద్దిగా మార్పుచేస్తాడు. అపుడుగతులిలా వుంటాయి.

తతకిట
తతకిట
తకిట
తకిట

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మరో పాటలో 'పల్లవిలో పాటకి ప్రాణం ఎలా దాగివుందో స్పష్టం అవుతుంది. ఈ పల్లవితో కోపుకొక వూపు కోలాటగాళ్ళకు అలసట గురువుకు విరామం దొరుకుతుంది. కోలాటగాళ్లు పల్లవిని నిదానంగా పాడుతారు. అపుడు గురువు తాళాలు 'తతకిట - తతకిట' అనే వరుసలో కొడతాడు. కోలాటగాళ్ళు పల్లవిని పాడే సమయంలో సంతోషంతో కర్రల్ని గట్టిగా చిటికెలు వేసుకొంటూ పాడుతారు. అపుడు చిటికెలు

టక టక టుక్
టక టక టుక్
టక టక టుక్

"వురుకో పూరకొండర కొడక వుసురు దానికి యెదగ యాముండ తగిలిచ్చె కొడకా" అనేది పల్లవి. 'వురుకో' అని అందరు పాడి కొంత విరామమిచ్చి 'పూరకొండర కొడకా' అనే రాగలాపన చేసి 'వుసురుదానికి యెదగ' విరామమిచ్చి 'యాముండతగిలిచ్చె కొడకా' అని రాగలాపన చేస్తారు. 'వురుకో' అనే మాట కోలాట గాళ్లందరు ఒక్కసారిగా గట్టిగా అనటంతో కోపుకు అందం వస్తుంది.

రోగాన్ని అంటించుకొని వచ్చిన కుమారుణ్ణి ఓదారుస్తూ రోగాన్ని తగిలిచ్చిన స్త్రీని 'ముండ' అని అంటూ కొడుకును ఒకతల్లి ఓదార్చుతోంది పాపం. జానపదులకు ఇది సాధారణమైన 'అనుభవం'. కాని ఇది చాల ఆసక్తితో ఈ పాటలోని అందాన్ని ఆస్వాదిస్తారు

పాగొండ[19] మెరియాలు పాగొండ మెరియాలు
పాతచింతపండు యన్నాల్లుపై పత్రమమ్మ "వురుకో[20]"

సరిసారి మొగవాళ్లు సరిసారి మొగవాళ్లు
కోలన్న లేత్తాండే పోయికాడ మంచమొంచమ్మా "వురుకో"

మంచము బైబైవో మంచాము బైబైవో
గంతాలు వుతకైవో నే బోతగుంతలోకమ్మా "పూరుకో"

యాపమానింటిది యాపమానింటిటి
యెదిరింటి పడసాలిది సత్తెప్ప కూతూరు
వున్నిసీరా కట్టుకొని వున్నిసీరా కట్టుకోని
వగలొగలుపడతాంటె వగనాడు పోయ్యింటి నమ్మ "పూరుకో"

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

2. సెలకట్టి

జానపదుల అన్నిరకాల పాటల్లోనూ రామాయణం చోటుచేసుకొంది. ఈ కోలాట పాటలోని రామాయణం చూడండి ఈ పాటలో ప్రతిచరణాన్ని గురువు పాడే సమయంలో సగం పాడిన వెంటనే తాళాన్ని బిరబిరా కొడతాడు - అపుడు 'తకిట తకిట తకిట తకిట' అనే గతులుంటాయి. ఇదే కోపులో 'సెలకట్టి' కోపును తెగ్గొడతాడు. అపుడు నృత్యగతిలో మార్పు వస్తుంది. తాలుపు కట్టి పాటను సగంపాడిన వెంటనె 'ఓసెలగట్టి' అని అ టూనే అందరూ బిరబిరా కట్టెనాదం చేస్తారు. అపుడు టక-టక టక్ అనే వరుసలో వుంటాయి. సెలకట్టిలో పాట పాడిన తర్వాత గురువు 'తయ్యకు తద్దిమిత' అని అంటూనే అందరూ 'ట్లుక్' అనే శబ్దం వచ్చేలాగా కుప్పటికట్టిని వెంటనే గురువు తాలువు కట్టి పాటలోని పల్లవిని ఎత్తుకొంటాడు. అపుడు మరలా 'టక టక టక్' అనే కట్టెల శబ్దాలు 'త-తా -తకిట' తాళం గతులుంటాయి.

బూపుత్రి యెటుబోయెరా లచ్చనా
వోం మీ వదన యేమాయెరా "భూ"

యెన్నెలకుదీటైన యెన్నెలకు దీటైన
యెలది బంగరి జాన "భూ"

నీడలకుదీటైన నీడలకుదీటైన
నిడియ కుచ్చుల సీత "భూ"

గురువు 'వో సెలకట్టి' అంటూ తాళాన్ని

'త -కిట
త -కిట
త -కిట
త -కిట

అనే వరుసలో కొడుతాడు కోలాటగాళ్లు తమ తమ కట్టెలపై ఒక్కో చిటుకు వేసుకొంటూ ఎదురు బదురుగా కుడి ఎడమ చేతుల్లోని కట్టెలతో చిటికెలు వేస్తారు అంటే మొదటిగ తమ తమ కట్టెలపై 'టక' మనేది ఎదురుగా కుడిచేతి కట్టెలులోవుద్ది వెబుద్ధి 'టక మనే' శబ్దం తర్వాత ఎవరెవరి కట్టెలపై 'టక' మనే

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శబ్దం తర్వాత ఏడమచేతి కట్టె తో లోవుద్దీ వెలద్దీ 'టక' మన శబ్దంచేస్తారు. ఇలా ఒక్కొక్కసారి వెనక్కి ముందుకీ బిరబిరా అది శరీరమంత వూపుతూ, ఒక్కొక్క కాలని నేలమీద నుంచి వీలున్నంత పైకెత్తుతూ ఎగురుతూ గుండ్రా కారంగా తిరుగతూ ఉంటారు. అపుడు కట్టెల శబ్దాలు ఇలా వుంటాయి.

'టక్ టక్
టక్ టక్
టక్ టక్'

అలాంటి సమయంలో గురువు కొన్ని మాటలు గతి ప్రధానంగా అంటాడు.

దింతక్ తగతగ
రాటికి రేకులు
నీటికి పొడుసు
నిద్ద రాకునీవే మఱిగేవు
సీరారావిక సినిగిన మాడ
పై నొక టెంకము
పల్లిరి పూలు
అచ్చు బెల్లము
పచ్చికొవిఱనీ
పండక్కు పది దినములు
యిమ్మంటివి గాని
అంతకునీ సొమ్మెక్కవద్దు
దిందతగ దింద
దిగి దిగి దింద
జిగి జిగి దింద
జిగి జిగి దింద
తగుదింత
తగుదింతక్
దింతక్
తగుదింత

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రామరామని మేలుపురామునీ
రాముని చేతికి సై చెల్లాము
వారిచేతికి వారి కంకనము
అంటే వివరించినగాని అంగతుదూవు గజాపు రాముని
బుజాన చేసెద నిజమంతప్పక
రేకుల సన్నము రగుపతిరాగవ
రాజుదగ్గరి రాజు పరాక
దింతత్ తగతగ దిరద
తయ్యకు తద్దిమిత"

అని తర్వాత తాలుపు కట్టిలోని వల్లవిని ఎత్తుకొంటాడు.

భూపుత్రి మెటుపాయెర లచ్చనా
వారి మీ వదిన ఏమాయెరా "భూ"
పన్నశాలిలోన పనతీని మనమిడిసి
పరులపాలాయరా తమ్ముడలచ్చన "భూ"

వెంటనే 'వోసెలగట్టి' అని తాళం మార్పు చేస్తాడు. అపుడు 'తకతక' వరుసలో తాళాలు టక టక మనే కట్టెలనాదాలు వుంటాయి. ఇది మండోదరితల

రావన బీమ్మనా రావనా వివేశునా
రాతిరొక్క కలను గంటినోరావనా
వద్దు వద్దు రావనా బుద్ధిశాలి రావనా
బుద్దులుంటే భూములేలెమూ రావనా "రావనా"
సీత మనకు తోడబుట్టు శ్రీరాములు బావమరది
వారి సీత వారికిచ్చి వారికి దండాముపెట్టి
మానలంక యేలు కొందమో రావనా "రా"
మూరాడు మూతివాడు బారాడు తోకవాడు
బారితీర మానలంకకూ రావనా "రా"
యెండితిరమాని వాడు యెయ్యిబార్ల తోకవాడు
యెగిసి వచ్చె మానలంకకొ రావనా "రా"

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కాలిలోటి కంచిమెట్టి కంచుమించు లాయిపాయె
కాని పాని కలనుగంటినో రావనా "రా"

అర్తి కోని నల్లపూస ఆది తెగినాంబాడె
అన్నికారి కాలమంటి వో రావనా "రా"

సేతులోటి నల్లగాజు సెదరి రొండొప్పులాయె
సేటు మారి కలను గంటినో రావనా "రా"

తర్వాత వెంటనే 'తయ్యకు తద్దిమిత' అంటాడు తాలుపు కట్టికోని పల్లవిని ఎత్తుకొంటాడు.

భూపుత్రి యెటుపాయెరా లచ్చునా
వోం మీ వదిన యేమాయెరా "భూ"

చిత్రకూటడివిలో సీతాను మనమిడిసి
చింతలై తోచెర తముడ లచ్చునా "భూ"

మాయా మృగమేలా వచ్చేనూ
మాయమై పాయెనాలచ్చునా "భూ"

పల్లవిని కోలాటగాళ్లు పాడి వెంటనే 'తయ్యకు తద్దిమిత' అని అంటాడు. అందరు 'కుప్పటికట్టి' ఎవరి స్థానాల్లో వారు నిలబడుతారు. కొద్దిసేపు విరామమిచ్చి తాళం 'త-త-కిట' అనే గతిలో కొడతాడు. కోలాటగాళ్లంతా కట్టెల్ని "టకటక -టక్" మంటూ తాల్చుతూ వుంటారు. తర్వాత వేసే కోపు పేరుసెప్పి మొదలు పెడతాడు.

3. విందు సత్తారి

ఎత్తుగడ : దిరదతయ్యకు తద్దిమితా
తయ్యకు తద్దిమితా
తందనాన తందని
తనంద నాయుడు
తందనాన తందానితాన"

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తాళంగతులు : త-కిట
త-కిట
త-కిట

కట్టెల చిటుకులు : టక్ - టక్
టక్ - టక్
టక్ - టక్

ఈ కోపులో వెలుద్దికిలో వుద్దికి సమానావకాశం ఉంటుంది. అండే వెలుద్ది లోవుద్ది బయటికి తిరిగే అవకాశముంది. 'తాళం' వంత బిరబిరా కొడతాడు చిటుకులు అంత బిరబిరా వేసుకొంటూ మగ్గురికి మాత్రం పై వరసల్లో చిటుకులు అందిస్తూ లోపలికి వెళ్ళినపుడు బయటికి వచ్చినపుడు లోవుద్ది వెలుద్ది ఒక్కొక్కరిని దాటవేస్తూ చిటుకులు వేసుకొంటూ గుండ్రాకారంగా తిరుగుతారు శరీరాన్ని అలా ఇలా త్రిప్పుతారు. కాళ్లకు ఒకదానికొకటి జరపటం ఉంటుంది. ముగ్గురికి ఎదురెదురుగా చిటికెలు అందుకొనే సమయంలో శరీరాన్ని ఊపుతారు. లయాత్మకంగా లోపలికి బయటికి తిరుగుతారు. గేయంలో కోలాటగాళ్లు 'పల్లవి' ని మాత్రమే పాడుతుండగా గురువు గేయమంతా పాడతాడు.

చిన్నోడ నెలసిన్నోడ తై తందాన తానందానాన

చినపల్లి పెదపల్లి నడమనాగలాపురము
పక్కనా పాముదొర్తి పైన బీములకుంట
సాకసదనై పల్లి సొగసైన కొత్తకోట "చిన్నోడ"

సొగసైన కొత్తకోటకదురు కలవుండేది
కలికి దుర్గంరా పాల్లూరి గొల్లపల్లి పాత ఒర్లోపల్లి
ముచ్చటికి మూడిండ్లు ముస్టోళ్లమందర "చిన్నోడ"

ముచ్చటికి మూడిండ్లు ముస్టోళ్ల మందర
అదిగో సాసవకుంట చిలకముక్కలపల్లి
యగవ రెడ్డోరిపల్లి బట్లఖయలుండేది బాయోల్లపల్లిరా "చిన్నోడ"

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బట్టబయలుండేది బాయోల్లపల్లిగా యిసకిసకదిన్నెలు
యినకడన్నెలపల్లి తాటిమేకలపల్లి తావునాదేరా "చిన్నోడ"

తాటిమేకలపల్లి తావునాదేరా ఒడుగు బాపనపల్లి
తెగిన రామనేపల్లి తుంట్లముండ్లుండేది కంచిగాని పల్లిరా "చిన్నోడ"

తుంట్ల ముండ్లుండేది కంచి కనగానిపల్లిరా అదిగో బోరంపల్లి
అద్దోం ముదిగల్లు పేరైన మలిపల్లి పేటనాదేరా "చిన్నోడ"

పేరైన మలిమల్లి పేటునాదేరా పులతంరెడ్డిపల్లి
నడమ కారుపల్లి పొగరగిలినట్లుంది పాతమద్దినేపల్లి "చిన్నోడ"

మల్లిపూసినట్లుంది మన కొండాపురము
కంచి కొండాపురము అది నాగసంద్రాం కల్యాన దుర్గాము "చిన్నోడ"

అందాలరాకట్ల అంచనే కౌకుంట్ల
పేరైన పురవకొండ పేట నాదేరా "చిన్నోడ"

పేరైన పురవకొండ పేట నాదేరా తలుపూరు
బూదేడు అనిరెండు పాళాలు
సనపరంగంపేట బలిసందుకొంపరా "చిన్నోడ"

గొరిదింట్ల ముట్టాల గొరిసి బోయలకొంప
దొంగలకు మునియిల్లు ఆ తోపుదొర్తిరా "చిన్నోడ"

పండేది పైపల్లి పడక బత్తలపల్లి
తావునిడిమామిడి తలముసెట్టిపల్లి
సెలికత్తులుండేవి సెంద్రాసు పల్లిరా
కాపురముండేది కమ్మోరి పల్లిరా "చిన్నోడ"

పంటి కొండామాది వోవలంపల్లి
సినమొగలాయి పల్లి పెదమొగలాయిపల్లి
అందనంగ వుండేది అద్దొమేడాపురము "చిన్నోడ"

మల్లిపూలమ్మేది మాది ధర్మారము
కాయిలు పిందెలు కడవంతగుమ్మడి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పగవారి యిండ్లకు తీగట్లపాయర
యెత్తైన చెప్పులు కొంగైన రుమాల
కోరచెప్పులకల్ల వద్దికతో వగనాడు
వలపొందురాదా "ఓనోన్నద"

4. పరమానంద చిటుకులు

ఎత్తుగడ : తయ్యకు తద్దిమితా దిరద
తయ్యకు తద్దిమిత
తందనాన తందని
తనందనాయుడు
తందనాన తందని తాన

తాళం గతులు : త-కిట
త-కిట
త-కిట
త-కిట
త-కిట
త-కిట
తకిట

కట్టెల చిటుకులు : టక్-టక్
టక్-టక్
టక్-టక్
టక్-టక్
టక్-టక్
టక్-టక్
ట్లుక్-టక్-టక్
ట్లుక్-టక్-టక్
ట్లుక్-టక్-టక్
ట్లుక్

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కోపుకో చిటుకులు చాలా ప్రాధాన్యం. వెలద్ది వెలుపలి భాగంలో లోవుద్ది లోపలి భాగంలోనే ముగ్గురికి ఒక్కసారి చిటుకులు అందుకొన్న వెంటనే లోవుద్దులు తిరిగి లోపలి భాగంలోనే వంగుతారు అపుడు ముందుగ అందుకొన్నవారికే చిటుకులు అందుకొని, వంగిన లోవుద్దులు లేసి తిరిగి వెలుద్ది కానికి కుప్పటికట్టి చిటుకులు అందుకొంటారు. ఇలా ప్రతిసారి కుప్పటికట్టి కొట్టిన వెంటనే ఒక్కొ వుద్దిని దాటవేసి అవే చిటుకులు అవే భంగిమలు చూపిస్తారు వెలుద్దికాళ్ల చాలా జాగ్రత్తగా అడుగులు వేస్తు బిరబిరా కుప్పటికట్టికి ఎగిరి దూకుతూ చిటికెలు వేస్తారు. మూడుసారు లోవుద్ది వెలుద్ది కుప్పటికట్టి కొట్టే సమయంలో గజ్జెల నాదం గింగరుమంటూ వుంటుంది కోలాటగాళ్ళ ఎగిరే గంతులు చూడముచ్చటగా వుంది. మధ్యలో ఎవుడైన ఎవరైన చిటుకులు తప్పిపోతే కుప్పటికట్టి కొచ్చి కలుసుకోవటం తటస్థపడుతూంటుంది. ఎత్తుగడను గురువు పాడిన తర్వాత పాడి గేయంలో పల్లవిని మాత్రమే కోలాటగాళ్లు పాడతారు మిగిలే గేయమంతా గురువే పాడతాడు.

రామరామ రామా రాగవ రామరామ రామా భైరి ||రామ||

గద్దవాలు సింతోమినాయుడు
గండుపిల్లి నారప్పనాయుడు
యీటికి మున్నూటిరవై ఆమడు
పిన్నేటి గద్దన ||రామ||

అరనరమైన సిద్దర పొద్దున
మరనమైన కలకన్నాడమ్మా
జలజారి బండలెక్కెనె
జలకమాడె బయ్యప్పనాయుడు ||రామ||

బీనపూవల సెడ్డీపల్లడము
బిగువుగానవే తొడగినాడురా
కాసిమిందనే కాసిపోసెనే
రేసమంతనే మూడివేసెనే ||రామ||

రేసిమంతనే మూడిమిందనే
అనుమంతుని ముడివేసె

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అనుమంతుని మడి మిందనే
తమలపాకునే ముడివేసెరా ॥రామ॥

వంటిరేకుల రుమాల
సుంగులు విడిపి కట్టినాడురా
వుల్లిపూవల పచ్చారమూ
వల్లి బట్టలేతీసినాడురా ॥రామ॥

కుడిచేత కుచ్చుల్లడేగనే
యడమచేత నేగంద్రగొడ్లి నేపట్టనే
యీపన యిల్లంబాకు నంటీగ
పట్టి కుచ్చున బల్లెం పట్టెనే ॥రామ॥
యిల్లువాకిలి యల్లక తలికె
యిల్లనాలి గల్లతుమ్మినే
తలావాకిలి యల్లక తలికె
తల్లితండ్రి తుమ్మినారురా ॥రామా॥
బయిలెల్లెబయప్ప నాయుడు
బాపన ముండాలడ్డమాయిరే
వూరువాకిలి యల్లక తలికె
వూరిపిల్లిలే అడ్డమాయెరా ॥రామ॥
దునోన్నండీన సెనిలోన
దుప్పలు రెండుడ్డమాయెర
కనికి రాల్ల మొరుముకాడ
కాకులు రెండు కొలువై పలికారా ॥రామ॥
గొప్పరాల్ల గుట్టమీద
గొక్కలురెండు అడ్డమాయెర
నల్లమల నేరంగ తిరిగెర
నాయమైన మొగాడు దొరకలా ॥రామ॥
బాడగంటునేసాటు చేసెరా
భొల్లుకొండకు మోటు పెట్టెరా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆరవై ఆరు సలుగులతోను
ముప్పైమూడు గున్నలతోను ॥రామ॥

పెద్దేనిగాల మరసి
నిద్దర పోతుందన్నా
దాటలనంతనే చవలపందిరా
మూరడంతనే తోక పందిరా ॥రామ॥

కొడవండ్లట్ల కోతపందిరా
రోకండ్లట్ల రోమంపందిరా
పంది తట్టు బయప్ప చూసెనూ
చిన్న చిన్న రాల్లుయేసెరా ॥రామ॥

చిన్న చిన్న జగడము చేసెరా
పెద్ద పెద్ద రాల్లుయేసెరా
పెద్ద పెద్ద జగడము చేసెరా
చౌకుచౌకు నసప్పరించెర
సప్తలోకము తల్లిటించెర ॥రామ॥

గూబ గూబన సప్పటించెర
గుబ్బలోకమే సప్పటించెర
పుల్లి గడ్డ తినేటి బడవా
మురికి నీల్లు తాగే తుత్రా ॥రామ॥

గడ్డ వాలపట్నమంత
గుడ్డలించి పారేసిన బడవా
పందిరాజు కింద పాయెర
బయప్పనాయుడు మిందపాయెరా ॥రామ॥

బాపన ముండల సాపిని తగిలి
బల్లిపుకట్టి యిరిగిపాయెరా
పారిపొయ్యి బయప్పనాయుడు
పద్నాది మానెక్కి నాడుగా ॥రామ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పూరి పుల్ల కొరికి నాదిర
కొరసగినమే సూసినాదిగా
ముందేసి యిందు చెక్కెర
బారదేసి నేచెక్కడీసెరా ।రామ॥

మూడు బారెల పచ్చారి మాను
ఒక్క బారెడె నిలిపి నాదిగా
యదబాదొద్దుర నాయుడ నీవు
జడబాదొద్దుర బయుడ నీవు ॥రామ॥

మానిదిగర బయుడా నీవు
మాలికి రారా బయుడా నీవు
యవ్వరన్న నిన్ను పంపిరి బయుడ
నీవై నీవొస్తెరా బయుడా ॥రామ॥

గద్దవాలి సింతోమినాయుడు
గండుబల్లి నారాప్పనాయుడు
వార్తై వారు పంపితే వత్తి
నాకై నేను రాలేదు పంది ।రామ॥

అదవరోమము పీకినాదిరా
నెత్తికెత్త పంపెనాదిరా ॥రామ॥

'తయ్యకు తద్దిమిత' అని గురువు కోపును తగ్గిస్తాడు. అపుడందరూ కుప్పటికట్టి కొట్టి నిలబడతారు.

5. యెలుడ్డి సిత్తారి (బిత్తిరి సిత్తారి)

ఎత్తుగడ తయ్యకు
దిరదతయ్యకు
తయ్యకు
తద్దిమిథా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తాళంగతులు :	త-కిట
	త-కిట
	త-కిట
	త-కిట
	త-కిట
	త-కిట
	తకిట
	తకిట
	తకిట
చిటుకులు	టక-ట్లక్
	టక్ - ట్లక్
	టక్ - ట్లక్
	టక్ - ట్లక్
	టక్ - ట్లక్
	టక్ - ట్లక్
	ట్లక్ - టక్
	ట్లక్ - టక్
	ట్లక్ - టక్

ఈ కోపులో అడుగులు గుండ్రంగ శరీరమంత వృద్ధులు తిరుగుతుపోవాలి కప్పు గుండ్రున తిరుగుతాయి. కానీలోవుద్ది లోపలి భాగంలోనూ, వెలుద్ది వెలుపలి భాగంలోను అలా గుండ్రాకారంగా తిరుగుతూ, కోపు మొదటిగా ఎత్తు గడలో చిటుకు అందించిన వ్యక్తులు మాత్రమే యదాస్థానాని కొచ్చి కుప్పటికట్టి కొట్టాలి మగ్గుటికి పై వరుసల్లో చిటుకులందుకొంటూ వుంటారు. వెలుద్ది కాదు, చాలా మెలకువతో పరుగెత్తుతూ తిరుగుతూ, కాళ్ళను పాదాల సహాయంతో ఒక్కొక్క భంగిమను చిటికెల కనుగుణంగా వేసుకొంటూ వెళ్ళాలి. వెలుద్దికి చాలా కష్టంగా వుంటుంది ఈ కోపు అందుకే 'వెలుద్ది సిత్తారి' అనే పేరు సమంజసంగ వుంటుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మానంది బుగ్గలే మానంది బుగ్గలే
మరుపుల్ల కాలువ రాకలేపొంగిరా నందిలోన
తెల్లటాకులే పండెరా నందిలోన

అన్నాలుండేదిరా నందిలోన

సెరువు జానాలుండేది రానందిలోన "మానంది"

వోసినసిన్న గుండ్లాకు సినపెద్ద రవలాకు
సిరిబలుకుతుందిరా నందిలోన
సరితోడు బలుకుతుందిరా నందిలోన "అన్నాలు"

పెద్ద పెద్ద గుండ్లాకు పెదపెద్ద గుండాకు
చేరితరమలాకు పేకాడిలింతురా నందలోన
నేనెట్లు తాలి తురా నందిలోన "అన్నాలు"

"తయ్యకు తద్ది మిత"

6. శివికోపు

ఎత్తుగడ : తయ్యా
దిరదతయ్య
తయ్యకుతద్దిమితా
సువ్వి సువ్వి యేటికంగ
సువ్వి కాస్తూరిరంగ సువ్వికా
మాపిరామ సువ్విలాలి 'ధీతత్'

అనిన వెంటనే అందరు గుండ్రాకారంగా వెలుద్దిశోపుద్ది నేలపై ఒక్కసారిగా కూర్చుంటారు. గేయంలో పల్లవినే మరలా నిదానంగా పాడుతుంటారు.

తాళాల గతులు : త - కిట్
త - కిట్
త - కిట్
త - కిట్
త - కిథ్

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తకిట
తా-కిట
తాంకిట
తాంకిట
తా-కిట
తాంకిట
దీతత్

చిటుకులు : టక-టక్
టక్-టక్
టక్-టక్
టక్-టక్
టక్-టక్
దీతత్
టకా-టక్
టకా-టక్
టకా-టక్
టకా-టక్
టకా-టక్
టకా-టక్
దీతత్

గేయంలో రెండు పల్లవులున్నాయి. వాటిలో 'ధీతత్' ఏయ్ అనే మాటల వల్ల నృత్యగతి, చరణాలు పాడటంలో మార్పును తెస్తాయి. ఈ మాటలు ఈ కోపుకు ప్రాణం. మొదటిగా అందరూ నేలపై కూర్చొని లేదా ఎత్తు గడతో మొదలుపెడితే ముగ్గురిచుట్టూరాలోవుద్ది వెలద్ది లోపలికి బయటికి తిరుగుతూ మొదటిగా చిటుకు వేసిన వృద్ధి దగ్గరకేవచ్చి కుప్పటికట్టి కొట్టినేలపై కూర్చుంటారు. అపుడు నిదానంగా గేయం అదే పాదాన్నిపాడి గేయంలో రెండో చరణాన్ని పాడుతారు. తర్వాత గురువు 'ధీతత్' అని అదే చరణాన్ని బిరబిరా పాడుతాడు కోలాటగాళ్లు లోపలికి బయటికి ఒక్కొక్కరికి ఒక్కొక్క చిటుకు ముగ్గురికి పై వరుసలోనివి అందుకొంటూ ఎగురుతూ యథాప్రకారంగా ముందుగా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కుప్పటి కట్టికొట్టిన వృద్ధి కాకుండా అదే వృద్ధికి ప్రక్కన కుప్పటికట్టి కొట్టి కూర్చుంటారు. కూర్చొనే సమయంలో గురువు 'ధీతత్' అనేస్తాడు. అలా ప్రతి చరణాన్ని కూర్చొన్నపుడు నిదానంగా నృత్యం చేస్తున్నపుడు బిరబిరా పాడటం కోపులో ప్రధానం. రెండు పల్లవులున్నాయి అవి.

1. సువ్వి సువ్వియేటిరంగ సువ్వికాస్తూరి రంగ
సువ్వికా మాపిరామ సువ్విలాలీ

2 నీతోడు నీయబ్బతోడు లేదుగదర లక్ష్మి
లేకుంటే పీడ పాయలేచిపోరచెన్నుగా

గేయానికనుగుణంగా నృత్యగాళ్లపై పల్లవులు పాడుతుండగా, గురువు మిగిలిన గేయమంతా పాడతాడు.

సువ్వి సువ్వి యేటిరంగ సువ్వికాస్తూ రిరంగ
సువ్వికా మాపిరామ సువ్విలాపీ "సువ్వి"
ధీతత్

గొప్పయేడు కొండ్లనడుమ గొర్రిబెదరి పులిని మింగె
సెప్పవచ్చిన ముసలిదాన్ని శాప మింగెనే "సువ్వి"
ధీతత్

బల్లి బల్లి సరసమాడి బండిగోలు వకటి మింగి
రోసమొచ్చి పందికొక్కు రోలు మింగినే "సువ్వి"
ధీతత్

రెక్క ముక్కలేని పచ్చి రేయింబవులు తవుసు బట్టి
వక్క సెరువు నీల్లన్ని వకటె మింగెను "సువ్వి"
ధీతత్

కాల్లు సేతుల్లేనివాడు కడవ ముంత సేతబట్టి
వక్క బాయినీల్లన్ని వగడె మోసెను
ధీతత్

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అవురా సిన్నారిగా మల్లిపూలసొగసుగా
పువ్వాలంగీటి కాడ కూసోర సెన్నుగా
పువ్వలాకు వక్కరూక యిచ్చిపోర సెన్నుగా
నీతోడు నీయబ్బతోడు లేదుగదరలచ్చి
లేకుంటె పీడపాయలేసి పోర సెన్నుగా

ఎయ్ ధీతత్

అనంతపురము సంతాలో ఆకాలంగీటికాడ కూసోర సెన్నుగా
ఆకలాకు వక్కరూక యిచ్చిపోర సెన్నుగా "నీతోడు"

ఏయ్

కొచ్చెరువు సంతలో కోకాలంగీటికాడ కూసోర సెన్నుగా
కోకలాకు వక్కరూక యిచ్చిపోర సెన్నుగా "నీతోడు"

ఏయ్

రాయదుర్గము సంతలో రాగూలంగీటికాడ కూసోర సెన్నుగా
రాగులాకు వక్కరూక యిచ్చిపోర సెన్నుగా "నీతోడు"

ఏయ్

కల్యాన దుర్గము సంతలో కమ్మలంగీటి కాడ కూసోర సెన్నుగా
కమ్మలాకు వక్కరూక యిచ్చిపోర సెన్నుగా "నీతోడు"

ఏయ్

వురవకొండ సంతాలో వులవాలంగీటి కాడకూసోర సెన్నుగా
వులవలాకు వక్కరూక యిచ్చి పోర సెన్నుగా "నీతోడు"

ఏయ్

కదిరీ సంతలో దవనామంగీటికాడ కూసోర సెన్నుగా
దవనమూకు వక్క రూక యిచ్చిపోర సెన్నుగా "నీతోడు"

ఏయ్

తయ్యకు తద్ధిమిత

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

7. బాలనారి కోప్పు (ఈడిగనారి కోపు)

ఎత్తుగడ : తయ్యి
దిరదతయ్యి
తయ్యకు తద్దిమితా
బాలబాల బాలనయ్య
బాలసంజీవరామ
యల్లనూరి సెలీయరార
సామి సంజీవ
దీదత్

తాళాల గతులు : తా-కిట
తా-కిట
తా-కిట
తా-కిట
తా-కిట
తా-కిట
దీతత్

తకిట
తకిట
తకిట
తకిట
తకిట
తకిట

చిటుకులు : టకా-టక
టకా-టక
టకా-టక
టకా-టక
టకా-టక్
టకా-టక్
ధీథత్

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

టక్‌టక్
టక్‌టక్
టక్‌టక్
టక్‌టక్
టక్‌టక్
టక్‌టక్

ఈ కోపులో 'ధీతత్' అనే మాటవల్లా నృత్యగతికి మారిపోతుంది. అంతకు ముందుగ వేస్తున్న అంచును 'దీతత్' అనే మాటవల్లా మారుస్తారు. అపుడు అడుగులు బిరాబిరా సాగిపోతాయి. ఎత్తుగడలోవుద్ది వెలుద్ది తమ తమ కట్టెలపై చిటుకు వేసుకొంటూ ఎదురుగా ముగ్గురికి అందుకొంటూ మారేవుద్దికాడ నేలపై నాలుగు కట్టెలు కొడతారు (ట్లుక్) అపుడు గుండ్రాకారంగ అందరూ వంగుతారు. ఇదొక భంగిమ. తర్వాత వారిచే వెనక్కు అందుకొంటూలోవుద్ది వెలుపలికి వెలుద్ది లోపలికివెళ్లి ముందు మాదిరిగా చిటికెలు వేసుకొని బయటికి వస్తున్నపుడు ముగ్గూరిలో ఒక్కర్ని దాటవేస్తూ వస్తారు. అలా ప్రతిసారి దాటవేస్తూ గుండ్రాకారంగా తిరుగుతారు. ధీతత్ అనే గురువు గేయం సగం అయిన తర్వాత లేదా గేయం అయిపోయేలోగా రెండు మూడు సార్లు అంటారు నేలపై కాలితో కొట్టటం మాత్రం ఉంటుంది.

బాలబాలనయ్య ముద్దు బాలసంజీవరాయ
యల్లనూరి సెలియరారా సామి సంజీవ "బాల"

వత్తనంటె వయిపుకాడు వాగిటాన రచ్చబండ
మచ్చరంపుసిన్న వాడు మరదికాయిలి "బాల"

దీతత్

బాలబాలనయ్య ముద్దు బాలసంజీవరాయ
యల్లనూరి చలియరారా సామి సంజీవ
వత్తనంటె వయిపుకాదు వాగిటాన రచ్చబండ
మచ్చరంపు సిన్నవాడు మరిది కాయిలి "బాల"

వోయక్కాటి దానవే యక్కాటి దానవే
సక్కాని కోమలి నీవక్కదాని వరుశిలో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వో వో వో బామురో సెంచితా నీవక్క
దానివడవిలో వో వో వో
మల్లు మల్లంగి వనము
ముందిరక్క ముత్తివనమురో చెంచితా
ముందిరక్క ముత్తివనములో చెంచితా "యక్క"

అరికాల్లు కిరిగినాయి ఆర్నూట మల్లు
ముంజేతికిరిగినాయి మున్నూట మల్లు

8. ముంగారి కోపు

ఎత్తుగడ : తయ్యకు
దిరదతయ్యకు
తయ్యకుతద్దిమిత
ముంగారివానలే ముంగారివానలే

తాళం గతులు : త-త-తక్
త-త-తక్
త-త-తక్

చిటుకులు : టక్-టక్-ట్లుక్
టక్-టక్-ట్లుక్
టక్-టక్-ట్లుక్
టక్-టక్-ట్లుక్
టక్-టక్-ట్లుక్
టక్-టక్-ట్లుక్
టక్-టక్-ట్లుక్
టక్-టక్-ట్లుక్

ఎత్తుగడ పాడి గేయాన్ని ఎత్తుకొన్నవెంటనే తమ తమ కట్టెంపై 'టక్ టక్' మనే చిటికెలు వేసుకొని లోవుద్ది వెలుద్ది 'ట్లుక్' మనే కుప్పుటి కట్టి మరలా వ్యక్తికి అదే విధంగా కొట్టి, తర్వాత నేలపై ఎదురెదురుగా కట్టెల్ని గీస్తూ చిటికె

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లేస్తారు. (ట్లక్) తర్వాత వారికే (ష గ్గ కి) అందుకొంటూ వెలుద్ది లోపలికి, లోవుద్ది బయటికి మారుతూ వస్తారు. అలా ప్రతి చిటికెకు నేలపై మునికాళ్లను వేళ్లను కొట్టటం గజ్జెలు నినదించటం వుంటుంది కోపు, గేయం నిదానంగా వుంటుంది. లోపలికి లోవుద్ది వెళ్లినపుడు వుద్దిని మార్చుకోవటం, బయటికి వెలుద్ది వచ్చినపుడు వుద్దిని మార్చుకొంటూ గుండ్రాకారంగా తిరుగుతారు నేలపై లో వుద్ది వెలుద్ది కాళ్లు నడుములు వంచి చిటికె వేసేటపుడు భంగిమ చాల అందంగా వుంటుంది. అలాగే లోపలికి బయటికి మారే సమయంలో కోలాట కట్టెలన్నీ తలలమీద కుప్పటికట్టికొట్టే భంగిమ మన హృదయాన్ని అలరిస్తుంది.

ముంగారి వానలే ముంగారి వానలే
మురిపించి కురవంగ లంగించికురవంగ
మునియాకు లిగురేసేనమ్మ సైసై
నాగమ్మ లిగులేసెకొమ్మ
గండుకోయిలి కూసెనమ్మనా
గుండె జల్లుజల్లుర మానెకొమ్మ "ముంగారి"

బానాడకురిసెర జాన నా సామి
వరద రాజుల కోనలోన
మల్లుకొని కురిసెర వాన నాసామి
మల్లియేసుని కోనలోన "ముంగారి"

తల్లిలేనివారు తండ్రిలేనివారు
తరలి వచ్చి కొండలెక్కేటి
కాలమొచ్చెర గంపమాల
యిన్నివారికి పున్నెమన్న యంకటరమన
వన్నెగల్లది గంపమాల "ముంగారి"

దూడలా కోసరము దూడలా కోసరము
దుపర మానెక్కేటి కానవచ్చెర గంపమాల
వీరన్న కానవచ్చెర గంప మాల
యిన్ని వారికి పున్నె యంకటరమన
వన్నెగల్లది గంపమాల "ముంగారి"

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆవలా కోసరము ఆవలా కోసరము
ఆందిపుమానెక్కితి కానవచ్చెరగంపమాల
వోరన్న కాన వచ్చెర గంపమాల
యిన్ని వారికి పున్నెమన్న యంకటరమన
వన్నెగల్లది గంపమాల "ముంగారి"

నందికొండన పుట్టినంది కొండన పెరిగి
చిన్న దొగిశిలమోరన్న వోరన్న
భూమికి దొడ్డది బుక్కపట్నంచెర్వు
కట్రాల్లు కదిలచ్చె పెన్నదానికి దొడ్డది
దర్మారం చెర్వుదండి మరవలు పారెనన్న
వోరన్న దండి మరవలు పారెనన్న "ముంగారి"

సిన్నూరి వారంత సిన్నూరివారంత
సిరినల మొదలుకొని వద్లబండెక్కుచొని
వారంతపాతమని నోటితాల వేసిరన్న
రొమ్ముతప్పిటి కొట్టిరన్న "ముంగారి"

కట్టమిందోటి కట్టమిందోటి
కదయమ్మ యా సామి కడకోపు సెవిచ్చెను
యింటింట దీపాలు యింటింట దీపాలు
యినపదీటికట్లు యింగచూడర మనవూరు
బంగారి పల్లకిలో బయిలెల్లె గంగమ్మ
సింగారమే సుబ్బరాంపేట "ముంగారి"

"తయ్యకు తద్దిమిత"

ఇంకా అయిదు చిటుకులు పూలచెండ్లకోపు, రెడ్డివారికోపు వుద్దీ తిరుగుడు కోపు, జడకోపు, బజారు కోపు మొదలైనవి ఉన్నాయి వాటికనుగుణంగా వుండే పాటలు దొరకలేదు. కొన్ని అడుగంటిపోయాయి కనీసం. నలభైరకాల కోపులున్నాయని ఈ మండలంలోని కోలాట గురువుల నమ్మకంగా చెబుతున్నారు.

కోలాటం చూడటానికి పల్లీయులంతా ఆసక్తితో వస్తారు. అడుగులు బాగా వేసేవారికి పూలుతెచ్చిమెడలో వేయటం, ఈలలువేస్తూ చప్పట్లు కొడుతూఉంటారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చూడటానికి వచ్చిన వారిలో ముసలిస్త్రీలు కూడా అడుగులుడుగులు వేస్తారు. బాగా తాగినవారు గుంపులో కోలాట పాటలతో ప్రతికలుపుతూ ఉంటారు. కేరింతలు కొడుతూ జనమంతా నేలపై కూర్చొని, నిలబడి కోలాటాన్ని చూస్తుంటారు ఆలనాటి నందగోకులం మళ్లీ అవతరించిందా అన్నట్టుగా కోలాటం 'శ్రీకృష్ణుని లీలలు' తలపిస్తాయి.

కోలాటం జానపద విలువలు

1. కోలన్న(కర్ర) లైంగిక ప్రతీక. దీనిలో చాల తిట్లు, బూతులు ఉంటాయి.
2. కర్రల ఓటుకులు 'X' ఇలా ఉంటాయి. ఆటకు సహజమైన లక్షణం, విమర్శ, గతులు 'X' స్పర్ధ ఇందులో ప్రాముఖ్యం.

కోలాట బృందం - సుబ్బరావుపేట

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కళాకారులు

బోయ నరసింహులు - 40 సం లు - ఇటికెలు వేయటం

బోయ ఆదినారాయణ - 30 సం.లు - కూలి

బోయ వీరన్న - 28 సం లు - కట్టెలమ్మటం

హరిజన పుల్లన్న - 30 సం.లు - కూలి - తప్పెటకొట్టటం

హరిజన నాగన్న - 35 సం.లు - చెప్పులుకుట్టటం - కూలి

హరిజన నాగప్ప - 36 సం లు - కూలి

హరిజన బుడ్డప్ప - 28 సం.లు - కూలి

తలారి ఈరప్ప - 38 సం లు - కూలి

తలారి గంగప్ప - 35 సం లు - కూలి

తలారి నాగులప్ప - 30 సం.లు - కూలి

గొర్ల నరసింహారెడ్డి - 35 సం లు - కూలి

గొట్లూరి నారపరెడ్డి - 35 సం.లు - వ్యవసాయం

సూరం శివారెడ్డి - 35 సం. లు - వ్యవసాయం

చిగిచర్ల పెద్దిరెడ్డి - 50 సం.లు - వ్యవసాయం

చిగిచర్ల నారాయణరెడ్డి - 38 సం లు - వ్యవసాయం

చిగిచర్ల ఆదినారాయణరెడ్డి - 35 సం.లు - వ్యవసాయం

చిగిచర్ల కృష్ణారెడ్డి - 31 సం లు - (ప్రస్తుత వ్యాసకర్త)

జూటూరు నారాయణరెడ్డి - 31 సం.లు - వ్యవసాయం

గంగిరెడ్డిగారి నాగిరెడ్డి - 35 సం లు - వ్యవసాయం

గొట్లూరి శంకర నారాయణరెడ్డి - 40 సం లు - వ్యవసాయం

గొట్లూరి నారాయణరెడ్డి - 45 సం.లు - వ్యవసాయం

గొట్లూరి గంగిరెడ్డి - 35 సం లు - వ్యవసాయం

(సుబ్బరావుపేట - కోలాటబృందం)

గురువులు

తలారి నరసింహులు - 37 సం.లు - కూలి

తలారి లక్షుమన్న - 42 సం.లు గొర్రెల కాపరి

హరిజన నాగన్న - 50 సం.లు - కూలి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కోలాట గుంపులున్న గ్రామాలు :

సుబ్బరావుపేట - చిన్నూరిబత్తలపల్లి - వేల్పుమడుగు - తంబాపురం - తాడిమర్రి - బత్తలపల్లి - ధర్మవరం - దర్శినమల - యర్రగుంటపల్లి - చిన్నకోట్ల పెద్దకోట్ల - రేగాటిపల్లె - తిప్పేపల్లి - నేలకోట.

చిరునామా :

జానపద యువకళాకారుల సంఘం

రిజిస్టర్డ్ 245/88

సుబ్బారావుపేట పోస్ట్, ధర్మవరం మండలం,

అనంతపురం జిల్లా

5. గౌరవయ్యల నృత్యం

గౌరవయ్యలు కురువ(బ) వంశస్థులు. ఈ వంశంలో పెద్ద కుమారుడు లేదా చిన్నకుమారుడు తప్పనిసరిగా గౌరవయ్య కావాలి. అని వారే స్వయంగా తెలియచేస్తారు శ్రీశైల మల్లికార్జునిపై అనేక భక్తి పాటలు పాడతారు. కర్నూలు జిల్లా, అనంతపురం జిల్లాలో గౌరవయ్యలు తయారవుతున్నారు గౌరవయ్యను తయారు చేయాలంటే గురువు లేదా 'గణాచారి' అవసరం గురువులు కర్నూలు జిల్లా ఆలూరులో 'గట్టమల్లయ్య' కొండలో ఉన్నారు. గణాచారులు అనంతపురం జిల్లా కాట్నేకాలవలో ఉన్నారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ జిల్లాల్లో వుండే కురువ వంశస్థులు గొరవయ్యలు కావాలంటే పిల్లవాన్ని గట్టు మల్లయ్య కొండలో మల్లేసుని గుడిదగ్గరకి తీసుకు వెళతారు. అక్కడ కోనేటిలో స్నానము చేయించి నల్ల 'కంబడి' పరచి. జాడిపోసి[21] కూర్చోబెడతారు పిల్లవాని మేనమామ పాలతో ప్రమాణం చేయిస్తారు. అపుడు అక్కడుండే గురువు (కులపెద్ద) గవ్వలతో కూడిన దండను 'ముద్రాదానం' చేస్తాడు. ముద్రాదానాన్ని పిల్లవాని మెడలో కడతాడు. గురువు పాదాలకు సమస్కరించి కానుక సమర్పించుకొంటారు. పిల్లవానికి గురువు చెప్పేమాటలు

"మన కుల వృత్తికి ద్రోహం చేయకూడదు
ఇతరులను మోసం చెయ్యొద్దు
అబద్ధం చెప్పొద్దు" అని పిల్లవాని నోటివెంబడి పలికిస్తాడు.

ఇలా ప్రమాణం చేయించిన పిల్లవాడు ఆ వంశంలో కోటీశ్వరుడైనప్పటికి "సంక్రాంతి" పండగనాడు మాత్రం గొరవయ్యలాగా అలంకరించుకొని ఐదు ఇండ్లు అడుక్కొని రావాలి ఇది వంశపారంపర్యంగా జగగాల్సిన నియమం. మెడలో గవ్వల దండను ధరించి. నల్లకమ్మిడి (కంబళి) శరీరమంతా కప్పుకొని, (కుట్టించుకొని) కుడిచేతిలో డమరుకాన్ని పట్టుకొని, యడమచేతిలో పిల్లంగోయ్యి (పిల్లనగ్రోవి) పట్టుకొని, కాళ్లకు గజ్జెలు కట్టుకొని, తలకు కిరీటంలాగా ఎలుగుబంటి చర్మాని ధరించి, నుదుట బండారు పెట్టి, నడుముకు జింక చర్మంతో చేసిన బండారు తిత్తి (బాగ్)ని కట్టుకొని ప్రతి ఇంటి దగ్గరకు వస్తూ పోతూ అడుక్కొంటూ ఇంటిలోని పిల్లలకు పెద్దలకు బండారు బొట్టుపెడ్తూ డమరుకాన్ని వాయిస్తూ పిల్లనగ్రోవి నూదుతూ ఇలా పాడుతారు

శివా మల్లేశ్వరా
బండారుదయ్యా
కాపాడప్పా
పిల్లలును పెద్దలను దీవించు
గాదెద్దులు కలిగి
గూటావులు కలిగి
కోటి సంపదలు కలిగి
కనక పాత్రగలికి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మల్లేషునట్లు మగబిడ్డుగలిగి
మల్లికార్జున నీపాద పద్మాలకు
నమస్తే

గౌరవయ్యలంతా 'దసరా' పండగనాడు ఆలూరులోని మల్లేశ్వరసామి సన్నిధిలో వివిధ పద్ధతులలో పాటలు పాడుతూ నాట్యం చేస్తారు అంతేగాక వారి శరీరం నుంచి కొంత రక్తాన్ని తీసి 'దాం వోసి' దేవునికి నైవేద్యం చేస్తారు. వీరి నాట్యపద్ధతి కూడా చాల వింతగా వుంటుంది. చివరిగా కుక్కల మాదిరిగా[22] అరుస్తూ కొట్టుకొంటూ తర్వాత కుక్కలలాగా నాలుకతోపాలు తాగుతారు. దీనికి నిదర్శనంగా గొంవయ్యలు చిన్నపిల్లల్ని చూస్తే తిప్పుకొని' పోతారు[23] వారి చెవులు కొరుకుతారు. అందుకోసం గౌరవయ్యల్ని చూస్తే చిన్నపిల్లలు భయపడతారు. ఢమరుకం శబ్దాల్ని వింటూనే పిల్లలు జడుసుకోవటం కూడా ఉంటుంది.

గౌరవయ్యలు నృత్యం చేస్తున్నపుడు పాటలు పాడరు. పాట పాడేసమయంలో ఢమరుకాన్ని ఒకప్రక్క మాత్రమే నాలుగు వ్రేళ్లతో వాయిస్తారు. ఇళ్లదగ్గర కొచ్చి అడుక్కొనే సమయంలోనూ, నృత్యం చేసే సమయంలోనూ ఢమరుకాన్ని వాయిస్తారు పిల్లనగ్రోవిని లయాత్మకంగా ఊదుతారు. ఢమరుకం నుంచి పుట్టేధ్వనులిలా ఉంటాయి

"డడ బుడ్డ బుడ్
యిరడ డడబుడ్డ
బుడ బుడ్డ బుడ్
బుడ బుడ్డ బుడ్
బుడ బుడ్డ బుడ్"

"బుడ బుడ్డ బుడ్
బుడ బుడ్డ బుడ్
బుడ బుడ్డ బుడ్"

గౌరవయ్యల నృత్యం ఒకరు మొదలు ఎంతమందైనా చేస్తారు. సరిసంఖ్యలో పాల్గొంటారు. ఇళ్లిల్లా తిరిగే సమయంలో ఒకరు మాత్రమే నృత్యం చేస్తారు. ఇళ్ల ముంగిట ఢమరుకాన్ని వాయిస్తూ పిల్లనగ్రోవిని ఊదుతు గుండ్రాకారంగా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తిరగటం, ఒక్కొక్క కాలితో నేలపై కొట్టటం తల త్రిప్పటం, పిల్లల్ని భయ పెట్టటానికి దమరుకాన్ని ఉన్నట్టుండి 'బుద బుద్ద', మనే శబ్దాన్ని పుట్టిస్తూ పరుగెత్తటం నడుమును వయ్యారంగా ఆడించటం చేస్తాడు.

సరిసంఖ్యలో పాల్గొని నృత్యం చేసే సమయంలో ఒక్కొక్క వరుసగా అందరూ నిలబడి దమరుకాన్ని ఒక్కసారిగా బుదబుద్దబుద్ అనే గదిలో వాయి స్తుండగా అందరు మొదటిగా గుండ్రాకారంగా తిరిగి వరుసలో నిలబడతారు. తర్వాత ఒక్కొక్క వరుసలోని వారు ఎదురుబదురుగా పోటీగా అడుగులు వేస్తూ కూర్చొని లేవటం, కూర్చొని తిరగటం ఒక్కొక్క అడుగు వేసుకొంటూ వరుసలోని వారు ఇంకో వరుసలోకి మారుతారు. అలా మారిన తర్వాత ఇంకో జత అలాగే చేస్తూమారుతారు. ఇలా ఎంతమంది వుంటే అందరు ఒకటవ వరుసలోని వారంత రెండవ వరసలోకి, రెండవ వరసలోని వారంతా ఒకటవ వరసలోనికి మారుతారు. ఇంత చేస్తున్న దమరుకం, పిల్లనగ్రోవి వాయిస్తూనే ఉంటారు. తర్వాత అందరు గుండ్రాకారంగా తిరుగుతూ ఒక్కొక్క కాలిని నేలపై కొడుతూ మార్చుకొంటూ ఉంటారు. దమరుకం 'బుద బుద్ద బుద్' అనే గతిలోనే వాయిస్తూ నృత్యం చేస్తుటూరు.

తర్వాత ఒకరు పాట పాడుతుండగా మిగిలిన వారు అందరూ దమరుకాన్ని ఒకప్రక్క మాత్రమే నాలుగు వ్రేళ్ల సహాయంలో వాయిస్తూ వంతపాడతారు. ఆపుడుపుట్టే ధ్వనులిలా ఉంటాయి.

తక తక్క తక
తక తక్క తక
తక తక్క తక

ఒకరు పాట పాడుతుండగా మిగిలిన వారంత పాటకు వంత పాడుతారు. అలా అన్ని గొంతులు కలపటం ఒక్కొక్క కాలిని కొద్దిమంది నేలపై కొడుతుం టారు. అపుడు గజ్జెలు నినదిస్తూ వుంటాయి

అలాంటి పాట

శివుడు నీవయ్య శ్రీశైలమల్లయ్య
కానగరావయ్యా శివయ్య

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సిక్కు జడలవాడు శివనీలకంటుడు
పైనింద యీబూది మహాశివుని
మెడలోన రుద్రాచ్చలు దేవాదిదేవా "శివుడు"

సన్నాకమ్మడితెచ్చి సరిమదత వేయించి
గుండుమల్లెలు పోసి దేవాదిదేవా
గుండుమల్లెంపైన శివుని కొప్పిరిపెట్టి
పాలుబెల్లం పోసెనే మహాశివుని
మనసార తనుకొలిసెను దేవాదిదేవా
వారమారమునాడు సోమవారమునాడు
నానందమయ్యేడు శివుడు వానందమయ్యేడు "శివుడు"

డమరుకాన్ని కొద్ది మార్పు చేస్తూ పాడే పాట మల్లేసుని వేట వర్ణనకు సంబంధించింది. వేటలో పరుగెత్తటం సహజం. అలాగే పాటలోనూ, వాద్యం వాయించే సమయంలోను బిరబిరా పాడటం, వాయించటం ఉంది. పాటంతా బిరబిరా పాడుతారు. పల్లవిని అందరూ కలిసి పాడుతారు డమరుకం నుంచి వుట్టే ధ్వనులిలా ఉంటాయి.

"తక తక తక్
తక తక టక్
తక తక్ తక్
తక్ తక్ తక్"

యాట వెళ్లిన చూడరే మల్లేసుడు
యాట వెళ్లిన చూడరే మల్లేసుడు
స్వామి యాట ఎళ్లిన చూడు కాడు కాపురమందు
పాటిలేని గట్టసామి మల్లేసురుడు ॥యాట॥

సామి మెరుపుచందన కాయ మెరుపు చందనకాయ
మెదనిండా తెల్పూలు మందుగంగవపాలు
ముడిసి పుట్టనబోస క్రుమ్మలు దాగిన గురసీల జంగాము
కన్నె జింకను బట్టి కొంత యీబూదిని బట్టి
తనలోన బల్కిన శివసీలకంటూడు ॥యాట॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సామి మేలు బండలనాదమేటి వసంతూరు
జార్య బండేశ్వరుల బంగారు గొలుసులు
పైరేన 'ఒగ్గాలు' పెద్ద గంగుళమ్మ
సేరితుప్పెదవేళె సెలియ లిద్దరు గూడి
సేవసేవకులంత సెసేరు నీసేవ
వాలూక జగమెల్ల యేలేటి సామి ॥యాట॥

చూడరమ్మ వందనిండ్లు చూడగమ్మ
చురటీలు జిమిటీలు చూడుగవెలుగాయె
గగనకి ముట్టంగ కదిలార నీ పరష
కదను కర్నూలు వరకు, ఏ వంక చూసినా
వెలలేక నీపరష ॥యాట॥

శివరాత్రినాడు 'మల్లయ్యకొండ' కు ఎలా గొరవయ్యలంతా పోతూ పాట లెలాపాడుతారో తెలిపేది ఈ పాట శివరాత్రికి పోతూ పోతూ మధ్యలో వచ్చే గ్రామాలవారికి తెలియచేయాలనే సత్సంకల్పంతో పాటలో ఆ మల్లయ్య కొండను, దేవాలయాన్ని గూర్చి తెలియజేయటం కష్టాలు కడతేర్చే దేవుడు, కోనేరు లోతు పాతులు తెలీవంటూ కోనేరు ప్రస్తావనచేయుటం మల్లయ ఒంటిస్తంభము మాలలో నివసిస్తున్నాడని అందరికి పాట రూపంలో తెలియచేస్తూ కొండకెళతారు. ఈ పాటలో 'పల్లవి' ఎత్తుకొనే సమయంలో చివరిగా రెండు పాదాలు పల్లవిలాగ ఆలపించటంతో పాటకొక తూగు పూపు వస్తుంది. ఢమరుకం 'తక తక తక' గతిలో కొడుతుంటారు.

శివరాత్రి

శివకొండకనిపోదాము రారమ్మ
మల్లయ్య కొండస్వామినే చూతాము
శివాపుగమికి పరమటంట
శిద్దులేలే మల్లయ్య కొండ
సిన్నగనే పోదాము రారమ్మ
ఆపరవతాలకు మెల్లగనే పోదామ్మ "శివ"

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శివ మల్లిపూవల కోనలోన
మల్లికార్జునుడున్నడంట
యిష్టముతో పూజించేవారికి
కష్టములు యెడబాసె దేవుడు
సిన్నగనే బోదాము రారమ్మ
ఆ పరవతాలకు మెల్లగనే పోదాము రారమ్మ "శివ"

కొండపైన దేవళంబు
కొండదిగవన మందిరంబు
మందిరంబులో వెలిగేటి
మల్లికార్జునుడున్నడంట
సిన్నగనే పోదాము రారమ్మ
లోతైన కోనేరంట
గాతమెవరికి తెలియదంట
అందుకోన స్నానంబుచేసి
నిందయోచ్చంబు కలిగె కొండ
సిన్నగనే పోదాము రారమ్మ
ఆ పరవతాలకు మెల్లగానే బోదాము రారమ్మ "శివ"

గల్లుగల్లున లేసెగదవమ్మ
ఆ పరమశివుడు యెన్ని మాయలుగల్లవాడమ్మ
సుట్టుతిరిగె కొండలవిగో
నట్టనడుమన దేవళంబు
ఒంటిస్తంబము మాలలోన
ఒక్కడే మల్లయ్య నిలిసె "శివ"

రెండు మూడు చరణాలు అయిన తర్వాత చివరిలోపల్లని ఉంటుంది. గేయానికనుగుణంగా ఆ పల్లని అందాన్నిస్తోంది. ఢమరుకం వాయించేటపుడు నాలుగు వ్రేళ్లతో గట్టిగా కొడుతుండగా 'బుడ బుడ్డ' మనే శబ్దం వస్తుంది. మల్ల య్యకు నిద్రలేపుమని తెలిపే పాట గేయానికొక తూగునిస్తోంది, గేయాన్ని ఒకరు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పాడుతుండగా మిగిలిన వారంతా వంతపాడుతారు. పల్లవి కొన్ని చరణాలు పాడిన తర్వాత మొదలవుతుంది. అలాంటి గేయం

కురువత్తె మైలారులింగ జడజడాలింగాలు
పాములే వరనంబు పార్వతీ మల్లయ్య
మల్లయ్యను లేపురమ్మ
మల్లయ్య పూజారి మైలారు లింగన్న
సద్గురునిలేపురమ్మ
పరమట దేశాన పాలుకావళ్లొచ్చె
పంచనే దిగినాయి మల్లయ్యను లేపురమ్మ
మల్లయ్య పూజరి మైలారు లింగన్న
సద్గురుని లేపురమ్మ

దక్షణమ్ము దేశాన టెంకాయ ఓంబూలు
ఒప్పగనే పంచుకొలువు చేరున్నాయి
మల్లయ్యను లేపురమ్మ సద్గురుని లేపురమ్మ
జీనిగుల కుంటకు జిమకులొచ్చినాయి
వేట మార్గముతోన మల్లయ్యను లేపురమ్మ
కానగలగుంటాకు కముజులొచ్చిన్నాయి
వేట మార్గముతోన మల్లయ్యను లేపురమ్మ
మల్లయ్య పూజారి మైలారు లింగన్న
సద్గురుని లేపురమ్మ

డమరుకాన్ని బిరబిరా వాయిస్తూ నేలమీదపాడే వ్యక్తి కుడికాలిని కొడుతుండగా మిగిలిన వారంతా అతనికి వంతకలుపుతారు. పల్లవిని ఎత్తుకొనే సమయంలో చివరి పాదాన్ని రెండుసార్లు పాడుతారు. అలాంటి సమయంలో కుడికాలును లయాత్మకంగా నేలపైకొట్టటంతో గేయానికొక ఊపు వస్తుంది. డమరుకం 'బుడ బుడ్డ బుడ్' మనే గతిలో వాయిస్తుంటారు. శివుడు కాటిలో వుండే భూతాలను 'సిందాము' తొక్కించినాడని ప్రతి సోమవారం నాడు జంగమయినాడు కాబట్టి పూజిస్తున్నారని తెలిపే గేయం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మనయింటి మల్లయ్య మనయింటి మల్లయ్య
వేటలాడేబోగ తిరబాయె గోరువంటి మందు
ఆకోని వస్తేను పల్లుబోయంగ
మాపిటికి మందాకు రావయ్య
మందాకు పెద్దోడు బోయడు మాకెన్న
కనకొన్న కాముదేవుడమ్మ
నేనే మానలేదు శివుకు తానాల ఆలిగినాడు ॥మన॥

క్రాటిలో కూర్చొని వేడిభూతములన్ని
నాటకము లాటించినాడు
దేవుడు సిందాము తొక్కించినాడు ॥మన॥

కారు వారము నాడు సోమవారమునాడు
మరియె జంగామయినాడు శివుడు మల్లయ్య
వేదాముంగటాను శూలం చేతాబట్టి
యెదుట శంకపూదినాడు ॥మన॥

చివరిగా మంగళం పాటలాంటిది గొరువయ్యలు పాడతారు ఎవరైనా వీరిని శుభకార్యాలకు, ఇంటిలో అరిష్టాలు రాకుండా ఉండాలనే కోరికతో బండారిచ్చి పిలిపిస్తారు. గొరవయ్యలొచ్చి ఇంటిలో శివున్ని పూజించి కొలిచి, ఇంటియజమానులతో కొలిపించిన తర్వాత వారికి ఇంటి యజమాని ఇనాములిస్తారు. దానికి బదులుగా 'జింక' చర్మంతో చేయబడిన తిత్తికోని బండారును వారికి ఇస్తూ పాడుతారు. ప్రతి నృత్యం సందర్భంలోనూ ఈ పాటతో నిలుపుదల చేస్తారు. ఢమరుకం నిదానంగా 'బుడ-బుడ-బుడ్' గతిలో కొడుతుండగా మిగిలినవారంతా గట్టిగా పాడుతారు. తర్వాత అందరూ గుండ్రాకారంగా తిరుగుతూ పిల్లనగ్రోవి నూదుతూ నృత్యాన్ని నిలుపుదల చేస్తారు.

శివ బండారు బండారు తలలో మల్లయ్య
యిబూది బండారు తలలో
శ్రీశైల మల్లయ్య యిబూది
శివమానండిశ్వరుని యిబూది "బండారు"

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గట్టుమల్లయ్యసామి బండారు
మాగంగు మాళమ్మదేవి బండారు "బండారు"

మైలారు లింగయ్య బండారు
మాగంటి ఈశరుని బండారు "బండారు"

తిరపతి తిమ్మమ్మ బండారు
శివసామి గోవిందురాజుని బండారు "బండారు"

సువ్వెక్కలాడెనె బండారు
సామి కల్యాన మాడెనె బండారు
వై బోగమాడెనె బండారు "బండారు"

గొరువయ్యల నృత్యాన్ని చూస్తున్నపుడు పిల్లలు భయపడుతుంటారు. కానీ పెద్దలు ఎత్తుకొని ఒడిలో కూర్చొ పెట్టుకొంటారు. కాబట్టి అనుకొని కళ్లనుగట్టిగా మూసుకొంటు అపుడపుడు చూస్తుంటారు. అందరి గుండెలు గభేలుమనేలాగా ధ్వను లుంటాయి. పెద్దగొరవయ్యలు అపుడపుడే తయారైన చిన్న గొరవయ్యలు నృత్యం చేస్తుండగా అందరూ చూస్తూ నవ్వుతుంటారు. పాటలు పాడుతున్న సందర్భంలో చిన్నపిల్లలు బాగా వింటూ చప్పట్లు కొట్టటం పెద్దలు వార్ని చూసి నవ్వటం ఉంటుంది. గొరవయ్యలు ఇంటి దగ్గరకొచ్చి ఆడుకొంటున్న సమయంలో దాన్యాన్ని పెడితే, వారు బండారు పెట్టి పోతుంటారు.

క ళా కా రు లు

గొరవరామాంజనేయులు - 35 సం.లు - వేషం వేసుకొని ఇల్లిల్లూ తిరగటం. పల్లెల్ని తిరగటం.

గొరవ కాటమయ్య - 40 సం.లు ,,

గొరవ చినకాటమయ్య - 40 సం.లు ,,

కళను ప్రదర్శించటానికి ఏ ప్రాంతమైన బయలుదేరటం, పొట్టకూటి కోసం సంచారం చేయటం.

చిరునామా :

1. గొరవ రామాంజనేయులు (గొరవయ్య)

చెరువు కట్టకింద కొట్టాలు
టెలివిజన్ కేంద్రం వెనకభాగం
పాతూరు - అనంతపురం జిల్లా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

2. జానపద యువకళాకారుల సంఘం

రిజిస్టర్డ్ 245/88

సుబ్బారావుపేట పోస్ట్, ధర్మవరం మండలం,

అనంతపురం జిల్లా

6. పండరి భజన

పండరిపురంలోని పాండురంగన్ని వేడుకొంటూ చేసే నృత్యం పండరి భజన. భక్తితో కూడుకొని వుంటుంది. జానపదులు భగవంతుని అనేక రకాలుగా పూజిస్తారు. పల్లెలోని రామాలయంతో రామదాసు కీర్తనలు, త్యాగరాజు కీర్తనలు కూర్చొని చేతులతో చప్పట్లు లయగా కొడుతూ భజన చేయటం వుంది. ఇంకా

'హరేరామ హరేరామ రామ రాను హరే హరే
హరే కృష్ణ హరే కృష్ణ కృష్ణ కృష్ణ హరే హరే'

అనే పల్లవివి ఆలపిస్తూ వేడుకొంటారు. ఇలా భగవంతున్ని భజన చేయటంలో అనేక రకాలుగా కనిపిస్తున్నాయి[24]

పండరి భజనలో అన్ని తెగలవారు పాల్గొంటారు వీరికి గురువు వుంటాడు. ఇతడు పల్లెలు తిరగుతూ పండరి భజనను నేర్పిస్తూ పొట్టపోసుకొంటాడు పాండురంగని నిరంతరం స్మరిస్తూ వుంటాడు.

గురువు కాషాయవస్త్రాల్ని ధరించి మెడలో రుద్రాక్షమాలను ధరించి గోచి పంచె కట్టి తాళాలు చేతపట్టుకొని కాళ్లకు గజ్జెలు కట్టుకొని నడుముకు గుడ్డకట్టుకొని వుంటాడు నుదుట బండారు బొట్టుపెట్టుకొంటారు.

ఈ నృత్యంలో చిన్నపిల్లలే ఎక్కువ పాల్గొంటారు. పిల్లలకు కాషాయ గుడ్డనునడుముకు కట్టించి పసుపుపచ్చని జెండాను మూరెడు పొడవు కట్టెకు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కట్టించి కుడిచేతిలో పట్టిస్తారు. కాళ్లకు గజ్జెలు కట్టించి బాలబాలికలు సుమారు ఇరవై మంది దాకా పాల్గొంటారు. గురువు మధ్యలో వుంటూ ఒక్కొక్క భంగిమ చూపిస్తుండగా చుట్టూపిల్లలు వృత్తాకారంలో నిలబడి అవే భంగిమలు చేస్తారు. ఉదాహరణకు చేతిని నడుముపైవు దేటట్లు గురువుచూపిస్తే వెంటనే పిల్లలంతా ఆ విధంగా చేస్తారు. ఇలాంటివన్నీ ఎక్కువగా గురువే చూపిస్తాడు.

నేర్పే పద్ధతి:

వల్లెలో బాలబాలికల్ని ప్రోగుచేసుకొని రాత్రి సమయల్లో ఆరుబయట వెన్నెల్లో రెండు మూడు నెలలు నేర్పిస్తాడు. ఒక్కొక్కరి దగ్గర కొంత డబ్బును వసూలు చేసుకొంటారు. పాటలు బాగా నేర్పించిన తర్వాత నృత్యశిక్షణ పూర్తి అయిన తర్వాత 'పండగ' దినం నృత్యాన్ని ఏర్పాటు చేస్తాడు. అభంశుభం తెలియని బాలబాలికలకు గురువు ఎంతో కష్టపడి నేర్పించిన ఆ నృత్యాని తిలకించటానికి తల్లి తండ్రులతో ఎంతో సంబరంతో చేరతారు. పిల్లల్ని ఇంటిదగ్గరే బాగ ముస్తాబుచేసి పంపిస్తారు. పిల్లలు వస్తూ తల్లిదండ్రుల కాళ్లకు మొక్కి వస్తారు. ఇది నృత్య శిక్షణలో నేర్చుకొన్న భంగిమ తర్వాత గురువు కాళ్లకు మొక్కి చుట్టూరా పిల్లలంతా నిలబడతారు.

పండరి భజనలో ఉపయోగించే వాద్యాలలో కంచుతో చేసిన తాళాలు, (ఇనుముతో చేసినవి) ఇటీవల హార్మోనియం, తబలా కూడా వాడుతున్నారు.

గురువు మొదటిగా తాళాన్ని కొద్దిసేపు కొడతాడు. అంతలోపుగ పిల్లలంతా జెండాను చేతపట్టుకొని గురువు చుట్టూ నిలబడతారు. తాళం గతులు ఇలా ఉంటాయి.

త-తక
త - తక
తకతక
తకిట
తా - కిట
తకిట
తకిట
తకిట్ "

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తర్వాత పిల్లలంతా గురువు దగ్గరికెళ్లి వరుసగా తాంబూలమిచ్చి కాళ్లకు మొక్కి అదే స్థానాల్లో నిలబడతారు పిల్లల తల్లిదండ్రులకు గురువుకు (కొత్త) బట్టలు పెడతారు. గురువు పిల్లల్ని గుండ్రాకారంగా ఎవరెవర్ని ఎలా నిలబెట్టాలో చూసి కన్నుసైగలతో సరిచేస్తాడు. మొదటిగా కుడిచేతిలో జండాను పట్టుకొని నడుముపై ఎడమ చేతిని వుంచుకొనేలా నిలబెడతాడు. గురువు మొదటిగా మనసులో తనకు నృత్యాన్ని నేర్పించిన గురువు పేరుని స్మరించుకొని తాళాలు కొడతాడు.

నృత్యం మొదలు పెట్టేముందుగా గ్రామంలోని అన్నిదేవతల పేర్లను చెప్తాడు. అపుడు పిల్లలంతా 'జై 'అంటారు జై అనిచెప్పే సమయంలో కుడిచేతిలోని జెండాను పైకెత్తి ఎడమకాలిని నేలపైకొడతారు. శరీరమంతా అలా వూగుతుంది. ఇది మొదటి భంగిమ. మొట్టమొదటిగా గురువు 'శ్రీ మద్ రమారమ గోవిందా హరీ" అని గట్టిగా పిల్లలంతా శృతి కలువుతారు. తాళం బిరబిరా 'తక తక' గతిలో కొడతాడు.

తర్వాత కొందరి దేవుళ్ల పేర్లు చెపుతుండాగా పిల్లలు 'జై' అని అంటూ వుంటారు. గురువు మధ్యలో అటూ ఇటూ తిరుగుతూ పిల్లల్ని కళ్ళ సైగలతో నృత్యం చేపిస్తూ ఉంటాడు.

శ్రీ పండరి పాండురంగసామికి -జై
శ్రీ కదిరి నరసిమ్మసామికి -జై
శ్రీ కసాపురం ఆంజనేయసామికి -జై
శ్రీ గండివాంజనేయస్వామికి -జై
శ్రీ గంగాభవాని పాదారవిందములకు -జై
శ్రీ తిరపతి వెంకటేశ్వరస్వామికి -జై
శ్రీ భక్తతుకారాముకు -జై
శ్రీ పండరిభక్త పాదధూళికి -జై

పై మాటల్లో "జై" అక్షరాన్ని బాలబాలికలు లయాత్మకంగా అంటారు. ఆలాంటి సమయంలో కుడికాలును మునివేళ్ల సహాయంతో నేలపై కొడుతూ జెండాను పైకెత్తి నడుముపై ఎడమ చేతినుంచి వయ్యారంగా శరీరాన్ని కదిలిస్తారు. గురువు తాళాన్ని బిరబిరా వాయిస్తాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

త - త - కిట

త తకిట

తా - కిట

తకిట

తర్వాత భజన ప్రారంభమవుతుంది. తాళం "తా-తకిట" అనే గతిలో కొడుతుండగా, గురువు ఒక్కొక్క భంగిమ చూపిస్తాడు, మధ్యలో నడుములు వంచి కుడికాలును ఒకసారి, ఎడమ కాలునొకసారి నేంపై కొట్టటం దాని కనుగుణంగా పిల్లలు భంగిమను తెల్సుకొని మసలుకొంటారు. గనేశ్వర ప్రార్థనతో భజన మొదలుపెడతారు గేయంలోని ప్రతిచరణాన్ని గురువు పాడుతుండగా పిల్లలు వంతపాడతారు. చేతిలోని జె డాను ఒక్కొక్కసారి కదలిస్తూ, నడుంమీద చేతిని వయ్యారంగా త్రిప్పుతూ, నడుంమీదనే వుంచుకొంటారు. కాళ్లను పైకెత్తి 'మెడిమ'లు అందరూ ఒక్కసారి నేలమీద కొడతారు. కాలిగజ్జెలు గల్లుమంటాయి. నడుము కదలించి వంచుతారు. తర్వాత ఒక్కొక్క కాలును నేలమీద కొడతారు.

శరణు శరణు శరణు యిగ్నేశ్వర శరణు
శరణు శరణు శరణు చేసేదమయ్యా
శివుని ముద్దుల తనయ గనమూగ నీపూజ
గడిపె యిగ్నేశ్వర మారేడు నేరేడు
మల్లెపుష్పాముతో చాలాగా
నీపూజ సలిపేము విగ్నేశ్వర "శరణు"

గందము కింతవె కర్పూర ఆరతులు
గనమూగ టెంకాయలేరా గనమైన కుడుముతె
గనమూగ నీపూజ గడిపేము విగ్నేశ్వరా "శరణు"

గేయం పాడిన వెంటనే నృత్యాన్ని నిలపడానికి ముందుగా కొన్ని లయాత్మకమైన మాటలుంటాయి. అపుడు నృత్యం చిరచిరా సాగుతుంది. తాళం 'తకిట తకిట' గతిలో కొడుతూ గురువు కొన్ని మాటలు అంటుండగా పిల్లలు ఆ మాటలకు సమాధానంగా మాటలంటారు-

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గురువు	పిల్లలు
విట్టల్ విట్టల్	జై జై విట్టల్
పాండురంగ విట్టల్	పండరినాథ విట్టల్
గోవిందమ్	భజగోవిందమ్
ఆనందమ్	బ్రహ్మానందమ్

పై విధంగా అనే సమయంలో నృత్యం నడుంమీద చేతిని, జెండా పట్టుకొన్న చేతిని అలాగే వుంచి ఒక్కొక్క కాలిని వెనక్కి ముందుకి జరుపుతూ నేలపై కొడుతూ గుండ్రాకారంగా తిరుగుతారు. నృత్యాన్ని నిలపడానికి "హరి-హరి-హరి" అని గురువు అంటాడు.

మొదటి సారిగా 'హరి' అన్నపుడు కుడికాలు వేళ్లను ఎడమకాలుకు దాటవేసి నేలమీద కొండతారు. (కత్తెరలాగా) రెండవసారి 'హరి' అన్నపుడు కాలిని యదాస్థానానికి తెచ్చుకొని నేలమీద కొడతారు. మూడవసారి 'హరి' అన్నపుడు నేలమీద కొడుతూ నిశ్చలంగా నిలబడతారు. ఈ అడుగులన్నీ గురువు 'హరి-హరి-హరి' అని బిరబిరా అంటూనే పిల్లలు పై అడుగులు వేసి నృత్యం నిలుపుదల చేస్తారు. ఇలా ప్రతిగేయాంపూర్తి కాగానే 'హరి-హరి-హరి' - అనే మాటలు అయిపోగానే ఎవరిస్థానాల్లో వారు నిశ్శబ్దంగా నిలబడతారు. వెంటనే గురువు తాళాన్ని 'తా-తకిట' అనే గతిలో కొడుతూ మరోగేయాన్ని ఎత్తుకొంటూ భంగిమ చూపిస్తాడు. గేయంలోని అర్థానికనుగుణంగా నృత్యం ఉంటుంది. గోపికలాగా ఈక్రింది గేయంలో పిల్లలంతా అభినయిస్తారు. ఒకరిని శ్రీకృష్ణునిగా అలంకరించి మధ్యలో నిలబెడతారు.

ఒక్కొక్క గేయంలో సగంపాడిన వెంటనే 'చలో-అహ' అనే మాటల వల్లా గేయాన్ని బిరబిరా పాడటం, 'పల్లవి' ని ఎత్తుకోవటం ఉంటుంది. ఇలాంటి సమయంలో నెత్తిమీద నీటితో నింపిన సీసానుగాని గ్లాసు (లోటా) కానీ వుంచుకొని అడుగులువేస్తారు. అపుడు జెండానుపయోగించరు. రెండుచేతుల్ని అలా చాపి నెత్తిమీదనున్న సీసా పడిపోకుండా అడుగులు వేస్తూ కూర్చొంటూ, పైకిలేస్తూ నిదానంగా గుండ్రాకారంగ తిరుగుతారు. తాళం మార్పుతో (తకిట తకిట) బిరబిరా ఆడుతూ పల్లవిని మాత్రమే పిల్లలు పాడుతూ ఒక్కొక్క కాలిని నేలపై కొడుతూ గుండ్రాకారంగ తిరుగుతారు. పిల్లలంతా ఒకేసారి కింద కూర్చొని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లేవటంతో పల్లవిని పాడుతారు. ఇదొక భంగిమ ఒక్కొక్క కాలిని ఒక్కొక్క సారి కోడుతూ మార్చుకొంటూ పోవటం ఈ పాటలో ప్రత్యేకత. పల్లవిని మాత్రము క్రింద కూర్చొని లేచే సమయంలో పాడుతారు. అపుడు 'ఆహ-చలో' అనే మాటలు కరెక్టుగా గురువు అంటాడు.

పురము చూడండీ పండిరి క్షేత్రము చూడండి ॥పు॥

మీరు పావనమైన చంద్రాభాగతీరము చూడండి
మీరు పురము నామదేవుని జ్ఞానదేవుని నమ్మి కొలవండి
మీరు ముందుగయా తుకారాముని అండచేరండి ॥పు॥

తల్లిదండ్రుల పూజలుచేసిన తండ్రిని చూడండి
మీరు సర్వ త్యాగియైన చొకయేళ్ళని చూడండి ॥పు॥

మీరు పరమ అత్తమామల సేవలు చేసిన తల్లిని చూడండి
మీరు సత్యమైన సక్కూబాయి దేవిని చూడండి
మీరు ధరనిలో ధర్మవరము గ్రామము చూడండి
అందమైన బాలభక్తుల భజన చూడండి ॥పు॥

ఒక్కొక్కసారి నృత్యంలో పిల్లలంతా గొలుసు ఆకారంలో ఒక్కొసారి మెడమీద చేతులు వేసుకుని గుండ్రాకారంగా నిలబడి ఒక్కొక్క కాలిని నేలమీద కొడతారు వెనక్కి ముందుకి రావటం ఉంటుంది తాళం 'తకిట-తా-తకిట' గతిలో గురువు కొడుతుంటాడు. ఒక్కొక్క చరణాన్ని పాడినవెంటనే తాళాన్ని వేగం పెంచుతాడు. అపుడు గొలుసు ఆకారాన్ని తీసివేసి జెండాలలో నేలమీద కోస్టే అడుగులు వెనక్కి ముందుకి వేసె అడుగుల వేగాన్ని తాళానికనుగుణంగా వేస్తారు. ఇలా ప్రతిచరణం పూర్తిఅవగానే నిదానంగా కొద్దిసేపు ఆడుతూ పాడుతారు.

భజనెల్లిపోతున్నదే రంగని
ధ్వజమెల్లి పోతున్నదే
భజనెల్లి పోతున్నది
బత్తూలతో గూడి బజనెల్లి పోతున్నది ॥భజ॥

బక్తాబృందాముతోటి బజనెల్లి పోతున్నది
బజనే గంభీరమయ్యె సరంగని భజనే ॥భజ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆనందమయ్య
రంగడే సుంగారుడయ్య
రంగని సూచన సాలువయ్య
సేవింప వలెగాని యెన్ని సెప్పిన తీరదయా ॥భజ॥

ఈ నృత్యంలో యశోద-గోపికలు - శ్రీకృష్ణుడు మనకు కన్పిస్తారు. పిల్లలందర్ని గుండ్రాకారంగా నిలబెట్టి వారిలో కొంతమందని యశోద-గోపికలు శ్రీకృష్ణునిలాగా అలంకరించి, వారి మధ్యలో నిలబడతారు గురువు పాటపాడు తుండగా పాటకనుగుణంగా ఆ పాత్రధారులు నృత్యంచేస్తారు. కిందిగేయంలో గోపాలకృష్ణున్ని గోపికలు ఎల బ్రతిమాలుతున్నారో చూడండి.

1. యశోదా శ్రీకృష్ణ గోపికల నృత్యం

గోపికలంతా చేతులచూపుతూ పయ్యారంగా అడుగులు వేసుకొంటూ, శ్రీకృష్ణుని దగ్గరకెళ్ళిరెండు చేతులెత్తి మొక్కుతూ పాటకనుగుణంగా అభినయి స్తారు. శ్రీకృష్ణుడు వారి మాటలు పట్టించుకోకుండా తిరుగుతూ ఉంటాడు అలాంటి పాట

గొల్లవారి నల్లసామిగా గోపాలకిట్న
యిల్లు యిల్లు తిరగ వాకుమా
వారుపోతే దారికడ్డము పోకుమా
గోపాలకిట్న యిల్లు యిల్లు తిరగమాకుమా
తల్లితండ్రి నీవేనని నమ్మియున్న వారము
యిడిచి పెట్టి పోవాకుమా
గోపాలకిట్నయిల్లు యిల్లు తిరగవాకుమా
జగమంత యేలినావు గోపాలబాలుడవు
గోవులమేపుచుండు మా గోపాలకిట్న
యిల్లు యిల్లు తిరగవాకుమా"

"బత్తూల పాలిదేవుడా పండారిలోన
దేవుడవై వెలసినావురా
విట్టాలరాయుడని విరోచదేవుడవని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యేనుగానలోలుడాని వన్నెకెక్కిన దేవుడాని,
వక్కపాపని గాచివావురా బత్తూలపాలి
బాందవుడవై వెలసినావురా
గోకూల వాసుడైన గోవిందారాయుడా
రంగరంగ నిన్నే నిమ్మితి
యేనాటికైన రంగ నీ పాదమేగతి
సారసాంక నిన్ను సన్నుతింపక వశముకాదు
సమయమిదే కాపాడరావయ్య శ్రీ పాండురంగ

పండరి భజనలో 'కృష్ణలీలలు' చాల ముఖ్యం (యశోద - గోపికలు శ్రీకృష్ణుడు) శ్రీకృష్ణుడు చీరలు దొంగలించటం, గోపికలు బంగపోవటం ఇద్దరి మధ్య సంవాదం. ఈ సంవాదం గోపికలోకసారి పాడుతూ శ్రీకృష్ణుని దగ్గరిగా వెళ్ళుతుండగా అతడు పరుగెత్తుతు గుండ్రాకారంగా వుండే పిల్లల చూట్టూ తిరుగుతాడు. మరలా గురువు ప్రతిపాదాన్ని పాడినవెంటనే వేషదారులుగా ఉండే బాలబాలికలు వంతపాడుతూ అభినయిస్తారు. తర్వాత యశోద పాత్రధారి దగ్గరికి గోపికలంతా వెళ్ళి కృష్ణుని చిలిపి చేష్టలు తెలియచేయటం ఆమె శ్రీకృష్ణున్ని చెవి పట్టుకొని వేలిని చూపిస్తు భయపెట్టటం ఈ భంగిమలన్నీ గురువు పాడిన పాట కనుగుణంగా పాత్రధారులు అభినయిస్తూ వుంటారు. ఈ నృత్యభంగిమ అందర్ని ఆకట్టుకొంటుంది.

గల్లుగల్లున రా గల్లుగల్లునరా గంతులిడరా నందకుమారా
జగదేకమోహన గోపకిచోర
మన్నేల తింటివోయి మా సిన్ని కన్నయ్య
నిన్నేమినందునో మా మంచి కృస్నయ్య
పొరుగిండ్లకేల పోతివిరా అల్లరివాడ
నెమ్మోము వాడిపోయెనిక ఇంటికీ రావా
నామాటలినవా మరినీ యాటమానవా
యిక లాలిసోసుకొందువురా బాలగోపాలా
యినరా యినరా జగదేహమోహన గోపకిసోరా

అలా వచ్చిన కృష్ణునికి యశోద ఎంతచెప్పినా వినలేదు. ఎక్కడో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

స్నానం చేస్తున్న గోపికల సీరల్ని దొంగలించి చెట్టెక్కాడు. పాపం గోపికలు అతనితో ఏమంటున్నారో తెలిపే గేయం-

గోపి : శ్రీలోల జాలియేల చేసెదమ గోపబాల
సీరలిచ్చి సెట్టుదిగవయ్యా గోపాలా
బాలసీరలిచ్చి చెట్టుదిగవయ్యా

కృ : శ్రీలోల జాలియేల చేసితివి గోపిబాల
సీరలివ్వను సెట్టుదిగనే వో బామలార
సీరలివ్వను సెట్టుదిగనూ

గో : కమ్మలిత్తాము కడియాలిత్తాము
కమ్మని పాలుపెరుగులిత్తాము
సీరలిచ్చి సెట్టుదిగవయ్యా గోపాలబాల

కృ : కమ్మలొద్దే కడియాలొద్దే
కమ్మనిపాలుపెరుగులొద్దే
సీరలివ్వనే సెట్టుదిగనే వో బామలారా

గో : అవులిత్తాము గోవులిత్తాము
అద్దాల మాడలిత్తాము
సీరలిచ్చి సెట్టుదిగవయ్యా
యశోద తనయా సీరలిచ్చి సెట్టుదిగవయ్య

కృ : అవులొద్దే గోవులొద్దే
అద్దాలమాడలొద్దే
సీరలివ్వను సెట్టుదిగను
వో బామలార సీరలివ్వనే చెట్టుదిగనే

య : యేరా గోపాలకిట్నా యింటిదగ్గారనుండి
యిటుయేల వచ్చినావురా తుంటారి కిట్నా
యిటు యేల వచ్చినావురా

కృ : అదియను నన్నుపిలిసె యిదియును ముద్దుపెట్టె
అదియునుకన్నుకొట్టె వో యశోదమ్మా
యిదియును రమ్మాని పిలిచెనే

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

య : ఔరా నా ముద్దుల కిట్నా రమ్మా గోపాలకిట్నా
వలపుల నించుచు చెలువముగించుచు
ఔరా తేనియలొలికెడు తియ్యని పలుకుల
మరువక ముద్దున నొసగు తనయా
ఔరా నా ముద్దులకిట్నా మౌక్తికాహారాలు
బొజ్జపై వెలయగ మురిపెములనించెడి
రాజగోపాలకిట్న ఔరా నా ముద్దులకిట్నా

గో : గొల్లవారి వాడలకు కిట్నమూరితి
నీకుఏమి పని యున్నదయ్య సిన్నిమాదవ

కృ : గొల్లవారి వాడలకే గొల్లబామ
గోవులకొరకు వచ్చినానె పల్లవాదరి

గో : కిట్నా కొత్తాకోడండ్లమయ్యా కిట్నమూరితి
మా యత్తమామనడుగవయ్యా సిన్నిమాదవా

కృ : బామా కొత్త కోడలివైతే గొల్లబామ
నేరొక్కమిత్త పాలుపొయ్యే పల్లవాదరి

గో : యిట్టిమాటలాడితేను కిట్నమూరితి
రోటకట్టివేచి కొట్టుతాము సిన్నిమాదవా

కృ : బామా యిట్టిమాటలాడకుండ గొల్లబామా
నాకు మనసునిలువదేమి చేతు పల్లవాదరి

గో : ఓ యశోదయేమి చేయుదుమే నీ దుడుకులాకు
ఓ యశోదయేమి చేయుదుమే నిన్న సందకాడ సిన్ని
జల్కంబులాడె యెన్నడొచ్చి యెత్తుకొని యెల్లెగదమ్మ
కన్నెరో యీ అన్యాయము యెన్నడూ మే మెరుగమ్మా
చిన్నెలన్ని చెప్పబోతే యెన్నెన్నో కలుగునమ్మా
ఓ యశోద మెల్లమెల్లగాను రేపల్లెలోన వచ్చినాడు
గొల్లపాల చల్లలన్ని కొల్లబెట్టినే
వల్లపాపములు మావారితోను చెప్పబోతే

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మల్లవాడు కౌగిలించి ముద్దుబెట్టి వెళ్లెనమ్మా
ఓ యశోద అర్ధరాతిరి వేలమ్మా మిద్దెలెక్కి వచ్చినాడు
దొడ్డిగోడకాడి కొచ్చి తొంగిచూచెనే
చిలుకతున్న పాలుయన్న వుట్టిమీదయెబెట్టి
నీతో చెప్పవలెనని మేము యాడికొచ్చినాము
ఓ యశోద యిట్లనైన కాపురమిట్లు చేస్తుమమ్మా
మేము పట్టిదండించుకొంటెంపాపమేమమ్మా
ఓ యశోదమ్మా నీవే తెల్పగదవమ్మా

య : కిట్నా కిట్నాష్టమి దినాన పుట్టిదుట్టుల సమ్మరింప
నిదుడుకు తనములకు మాను నినుబూసికి పట్టించేనా

కృ : అమ్మా ఆ బూసెట్లుండునమ్మా నేడమైనపుబొమ్మా
లేకపెద్ద గంగమ్మా వాని రూపెట్లుండునోయమ్మా
నాకు దాచిపెట్టక చెప్పావమ్మా

య : కిట్నా బల్ పొక్కినోటివాడు పండ్లు యిగిలించుకొన్నాడు
గోరులు పెంచినాడు నామాలు పెట్టినాడు
నల్లాని బూచివాడు నినుపట్టుకొనేవాడు
నిన్నిడిచిపెట్టిపోలేదు

కృ : అమ్మా ఆపన్న చెట్టుమీద మాగోసిక చీరలాను
నేనపకరించి తెచ్చాను నేనెవరిండ్లకు పోనమ్మా
నన్నుకొట్టవద్దు మాయమ్మ నన్ను తిట్టవద్దు మాయమ్మా

య : కిట్నా నీవెవరిండ్లకు పోకుంటే చల్లానిలాల పోసేను
సొమ్ములు పెట్టేను పువ్వాలు వాడిన కట్టేను
కొండకి నూలు చుట్టేను నిన్నుంచి తొట్లలోన
నీకు మంగల ఆరతునిచ్చేను

కృ : అమ్మా యిటు బంగారు బండినాకీయవే
బండినియ్యావే గుర్రంబునీయవె
యక్కేను తొక్కేను లక్ లక్ లక్ లక్ అమ్మయిటూ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బంగారు టోపీలు సొంపారు అంగీలు
దేరుండవై నుండ సై సై సై సై సై

గో : రేపల్లెవాడ రోజూన నీకు యేమి పనియున్నాదయ్యా కిట్నా
కిట్నా కిట్నా కిట్నా కిట్నారంగారంగా

కృ : మిమ్ములనే ప్రేమించినా నాపై కోపమీకె దుకే రావే
రావేరావే రావే రావే గొల్లబామరావే

గో : పాలుయన్న పెరుగునీకు రోజున మీకు తేలేమయ్యా
కిట్నా కిట్నాకిట్నా రంగా రంగా

కృ : పాలుయన్న పోయక బోత్తే బానలు పగులగొట్టుతానే
రావే రావే రావే రావే గొల్లబామ రావె

గో : యింటిదగ్గర పెద్దవారితో మాకు మాటవత్తాదయ్యా
కిట్నా కిట్నా కిట్నా రంగ రంగా

కృ : యింటిదగ్గర మూటలొత్తే యిప్పుదేరావే పోదామూ
రావే రావే రావే గొల్లబామ రావే

గొ : రానుపోరాగొల్లోడా రాతిరికి నల్లోడా
రానుపోను గొల్లోడా నన్ను ముట్టమాకురా
నామాలు గొల్లవాడ శబ్బాసు గొల్లోడా
చెయిసైగ చేసేవు రానుపోరా గొల్లోడా
నన్ను నీ వెరుగవు నిన్ను నేనెరుగను
కసిబూసి నన్ను పట్టితే కార్యము చెడిపోనురా
నిండు పున్నమినాడు పండువెన్నెలలోన
పరపూర తొట్టిలో పండియుండినవాడ

య : మన్న తినవాకురా తనయా నా మాట యినరా
బంగారుగిన్నెల్లోన పంచపచ్చపరమాన్నము
పెడితే తినవు మన్న తినవాకురా తనయ్యా
పాదరపేణ మైసూరపాకు పాలుకోవ
పరివేబిల్లల్ పచ్చిదాచ్చి పండునీకు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బాలకిట్న తెచ్చిపెడితె తినవేమిరా
చెప్పినమాట యినవేరా యిట్లనైతే రోలుకట్టి
వేతునిన్ను సిన్ని కిట్నా మన్ను తినమాకురా

చివరిగా మంగళం పాటతో నృత్యాన్ని నిలిపివేస్తారు. మంగళం పాటకు అడుగులు నిదానంగా ఉంటాయి. కుడిచేతిలోని జెండాను పైకెత్తుతూ ఎడమ చేతిని నడుములమీద నుంచుకొని వయ్యారంగా శరీరాన్ని కదిలిస్తూ అడుగు మార్చుకొంటూ గుండ్రాకారంగా తిరుగుతారు. తాళం 'తా-తకిట' గతిలో గురువు కొడుతు పాటపాడుతుండగా అందరు వంతపాడుతారు.

జయరాదపతి మంగలంరంగ రాదపతి మంగలం
బీరాగము బొర శృంగారగై కోర రంగా
అల్లారీ బాలుడవు నీవెకాక కిట్న
నల్లాని దేవుడవు నీవే కదా రంగ
యేల ఙులా జాగేలా గోపాలరంగ
గోపాలరంగ పాండురంగపండరీపురిరంగా మంగలం

ఈ నృత్యంలో హిందీతో కూడిన గేయాన్ని కొందరు పాండురంగ భక్తులు రచనచేశారు. అంతేగాక క్షేత్రాన్ని చూసి, తరించి భక్తి ఆవేశాలతో ఆ పండరి పాండురంగని పై అనేక గేయాలు రచన చేశారు[25]

నృత్యాన్ని చేస్తున్నపుడు బాలబాలికల వేషాలు చూస్తున్న ప్రేక్షకులు సంతోషంతో చూస్తుంటారు. నృత్యం చేస్తున్నపుడు చూస్తున్నవారు సంతోషాన్ని పట్టలేక పూలమాలలు వేస్తూ రూపాయి రెండురూపయల నోట్లు వారి జెండాలకు తగిలిస్తూంటారు. ఇంకా ఈలలు (ఉటీలు), కేకలు గంతులు వేస్తారు. కొద్ది మంది నృత్యం కూడా చేస్తుంటారు. ఇంకా కొద్ది మంది కళారాధకులు నృత్యాన్ని నేర్పించినగురువు మెడలో పూలమాలలు కూడా వేస్తారు. కొత్తబట్టలు గ్రామస్తులంతా కలిసి గుట్టిస్తారు. నృత్య ప్రదర్శన రోజు గురువుకిచ్చి సత్కరిస్తారు.

కళాకారులు

గురువులు :

ధర్మవరం వెంకట్రాముడు - వర్క్ షాప్ - వెల్డింగ్ చేయటం ఈయన

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పాండురంగస్వామిని దర్శించాడు. ఉచితంగా ధర్మవరం ప్రాంతం పల్లెల్లో భజన' నేర్పుతూ, ఆడుతూ, పాడుతూ ఆ దేవదేవున్ని తలుస్తూ జీవితాన్ని సాగిస్తున్నాడు.

చిరునామా :

ధర్మవరం వెంకట్రాముడు

శ్రీ లక్ష్మి వెల్డింగ్ వర్క్‌షాప్,

దుర్గమ్మ గుడి దగ్గర,

ధర్మవరం, అనంతపురం జిల్లా

7. బయిల్నాటకం

జానపదులు బయల్లో (వీధిలో) ఆడే ఆటను బయిల్నాటకం అంటారు. దీన్నే వీధినాటకం-బయిలాట - యక్షగానం అని అంటారు. చెంచు నాటకము అని మరో పేరుంది. జానపదులు ఎక్కువగా బయిల్నాటకం చెంచునాటకం అనే పేర్లతో పిలుస్తారు.

గరుడాచల మహత్మ్యములోని ఇతివృత్తాన్ని పాటల్ని తీసుకొని జానపదులు ఈ నాటకాన్ని ఆడతారు. ఇందులో నాటకం, నృత్యం రెండు కలిసి ఉంటాయి. తాళాలు, హార్మోనియం గజ్జెలు మాత్రమే వాడుతారు. ఈ నాటక నృత్యంలో వచ్చే పాత్రలు.

1. సిగి నాయకుడు
2. రంభ
3. ఊర్వశి
4. నరసింహ్మసామి
5. ఆదిలక్ష్మి
6. చెంచులక్ష్మి
7. ఎరుకలసాని (సింగి)
8. సింగడు
9. ద్వారాపాలకులు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జానపదులు తయారుచేసుకొన్న కిరీటాలు భుజకిరీటాలు ధరించి, పురుషులే స్త్రీ పాత్రలను ధరించి జడను తయారుచేసు కొంటారు. ఇలా అన్ని పాత్రలు ధరించిన తర్వాత సన్నివేశం అయిపోగానే పాత్రధారులు అభినయించే పాత్రలకు వారిచుట్టూరా వుంటూ వంతపాడుతూ ఉంటారు. అందరూ నిలబడి బయల్లోనే ఆడుతూ పాడుతూ ఉంటారు ప్రతి పాత్రధారి గుండ్రాకారంగ తిరగటం, చేతులను వయ్యారంగా త్రిప్పటం, కూర్చుని లేవటం వుంటుంది. నరసింహస్వామి పాత్రధారి ఠీవిగా రెండు చేతులను గాలిలో త్రిప్పుతూ, రౌద్రంగా అడుగులు వేస్తూ కళ్ళుపుగించి చూడటం అభినయిస్తారు నరసింహస్వామితో ఆదిలక్ష్మి చెంచులక్ష్మిల సంవాదం అతను ఏమితెలియని వానివలె ఉండటం చెంచులక్ష్మి విషయాన్ని ఎరుకలసాని (సింగి) ఆదిలక్ష్మికి చెప్పటం ముఖ్యమైన కథ ఇంకా సిగినాయకుని బిడ్డలుగా రంభ, ఉర్వశలు చిత్రీకరించారు. దీంట్లో సింగి, సింగడు సన్నివేశంలో పాడుకొనే రెండు గేయాల్ని పరిశీలించటం జరుగుతోంది.

సింగి, సింగని భార్య, ఇంటినుంచి వచ్చి సింగన్ని సింగి నిలదీసి ఇంటిని మేకల్ని, గాడిదలను ముసలిదాన్ని పిల్లలను వదలివచ్చావు అని అడగడం సింగడు వాటికి సమాధానంగా చమత్కారంతో చెప్పిన విషయాలు గమనించ దగ్గని. సింగి సింగడు ఈ చెంచునాటకంలో ప్రధానం. అంతేగాక ఈ నాటకానికి వూపిరి. అలాంటి వారి సంభాషణ లోని రెండు పాటలిలా వున్నాయి. తాళం 'తకతక' వరుసలో కొడుతుండగా పాట సింగి-సింగడు పాడుతుంటే మిలిగిన పాత్రధారులు చుట్టూ నిలబడి వంతపాడుతారు.

సింగి : మేకలన్ని యాడయిడిచి
యెప్పుడొ త్తెవిరా సింగా
నువ్వెప్పుడొత్తివిరా సింగా

సింగడు : మేకలన్ని కొండకుతోలి
కత్తెకొరకను కావలిపెట్టి
ఇప్పుడె వత్తినే సింగి
నే ఇప్పుడె వత్తినే సింగి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సింగి : గాడుదలన్ని యాడతోలి
ఎప్పుడొత్తివిరా సింగానువు
ఎప్పుడొత్తవిరా సింగా

సింగడు : గాడుదులన్ని గరక్కుతోలి
తొలిరాజునుకావలిపెట్టి
ఇప్పుడె వత్తిని సింగినే
ఇప్పుడె వత్తిని సింగి

సింగి : గుడిసెలన్ని యాడయిడిసి
ఎప్పుడొత్తివిరా సింగా నువు
ఎప్పుడొత్తివిరా సింగా

సింగడు : గుడిసెలాకు అగ్గిపెట్టి
యలకరాజును కావలిపెట్టి
ఇప్పుడె వత్తిని సింగినే
ఇప్పుడె వత్తిని సింగి

సింగి : ముసలిదాన్ని యాడయిడిసి
ఎప్పుడొత్తివిరా సింగా నువు
ఎప్పుడొత్తివిరా సింగా

సింగడు : ముసలిదాన్ని గుంతలో యేసి
గుంతనక్కను కావలిపెట్టి
ఇప్పుడె వత్తిని సింగినే
ఇప్పెడె వత్తిని సింగి

సింగి : పిల్లోల్లాను యాడయిడిసి
ఎప్పుడొత్తివిరా సింగానువ్వు
ఎప్పుడొత్తివిరా సింగా

సింగడు : పిల్లోల్లాను బాయిలో వేసి
గాండ్రదకప్పను గావలిపెట్టి
ఇప్పుడె వత్తిని సింగినే
ఇప్పుడె వత్తిని సింగి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సింగి : కొంగరెక్కలు యాకబెట్టి
ఎప్పుడొ త్తివిరా సింగా నువు
ఎప్పుడొ త్తివిరా సింగా

సింగడు : కొంగరెక్కను బాయిలోవేసి
గొంద్రకప్పను కావలిబెట్టి
ఇప్పుడె వత్తిని సింగినే
ఇప్పుడె వత్తిని సింగి

సింగడు : కట్టుకొన్న పట్టుచీర
ఎటువలనా వచ్చానే సింగి
ఎటువలనా వచ్చేనే

సింగి : పూరిలోటి అమ్మగారికి
అడిగినట్లా గెద్దిసెప్పి
తెచ్చుకొన్న పట్టుచీరాకు
వాదులాలరా సింగా
గుద్దులాడేరా

సింగడు : ముక్కులోటి ముక్కురాయి
యట్లవచ్చానే సింగి నీకు
యట్లవచ్చానే సింగి

సింగి : కమసలింటికి నేనేబోతి
వప్పుగానే గెద్దిసెప్పి
తెచ్చుకొన్న సొమ్ములాకె
వాదులాడేరా సింగా
గుద్దు లాడేరా

సింగడు : నడుములోటి గెజ్జిలడావు
యట్లవచ్చానే సింగి నీకు
యట్లవచ్చానే సింగి

సింగి : పూరిలోటి అమ్మగార్లకు
వప్పినట్లుగెద్ది నెప్పి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తెచ్చుకొన్న సొమ్ములాకు
వాదులా చేరా సింగా
గుద్దులా చేరా

ఇక నరసింహుని పాత్రకు సంబంధించిన ఒక విషయం ప్రచారంలో వుంది. తెల్లవార్లూ ఈ నాటక నృత్యాన్ని ప్రదర్శిస్తారు నరసింహుని పాత్రను ఇద్దరు వేయటం ఆచారం వీరిని 'సందకాడ నరసింహుడు, తెల్లవారు జామున నరసింహుడు' అని అంటారు. సందకాడ నరసింహుడు ప్రదర్శిస్తుండగ, అర్ధరాత్రి తర్వాత అలంకరణ చేసుకొన్న తెల్లవారుజామున నరసింహుడు ప్రక్కనే వున్న ఎరువు బండిపై నిదురపోయాడట. ఇంతలో నాటకనృత్యాన్ని చూస్తున్న (ఆ బండి) రైతు తొందరగా ఎరువును తన చేనులో వదలాలని బండి కట్టుకొని వెళ్ళి ఎరువును చేన్లో వదలాడు. అపుడు బండిలో వున్న తెల్లవారు జామున నరసింహుడు మేల్కొని 'నాకథ వచ్చిందనుకొని అలాగే లేచి "వచ్చె చెంచతాచూడారే రే భళీ వచ్చే చెంచీతా చూడారే" అంటూ పాడుతు ఆడుతున్నారట. బండి రైతు భయపడి నాటకం ఆడే వారిదగ్గరకు రావటం చెప్పటం జరిగిందట ఇంతలోపుగానే అతని కోసం వెతకివెతకి సందకాడ నరసింహునితోనే తెల్లవారేసరకు నాటకనృత్యాన్ని ప్రదర్శించారట. ఇది ఈనాటికి పెద్దలు అనుకొంటూ నవ్వుకొంటూ వుంటారు.

ఇలాంటి నాటకాలు పండగల్లోనూ జాతర సమయాల్లోనూ గ్రామస్థులు ఏర్పాటు చేస్తారు. వారికి అయ్యే ఖర్చులు భరిస్తే ఆడతారు.

కళాకారులు:

సిగినాయకుడు - మాల చంద్రప్ప - 55 సం.లు
రంభ - కుమ్మరి నారాయణ - 25 సం.లు
ఊర్వశి - చాకలి గంగన్న - 25 సం.లు
నరసింహస్వామి - కుమ్మరి నారాయణస్వామి - 45 సం.లు
ఆదిలక్ష్మి - హరిజన నాగన్న - 35 సం.లు
చెంచులక్ష్మి - మాలనాగప్ప - 50 సం.లు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఎరుకలసాని (సింగి) - కుమ్మరి నారాయణ - 38 సం.లు
సింగడు - కుమ్మరి నారాయణస్వామి - 25 సం.లు

చిరునామా :

జానపద యువకళాకారుల సంఘం

సుబ్బరావుపేట,
ధర్మవరం తాలూకా, అనంతపురం జిల్లా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

2. వ్యష్టి నృత్యాలు

1. జ్యోతి నృత్యం

తొగట వంశస్థులు (నేసేకులం) తలపైభక్తితో తయారు చేసిన 'జ్యోతిని' వెలిగించి చౌడమ్మదేవతను వర్ణించే పాటల కనుగుణంగా చేసే నృత్యం 'జ్యోతి నృత్యం' దీన్ని వల్లెల్లో "జ్యోతులు-బోనాలు" అని అంటారు ఈ నృత్యాన్ని ఏడాదికొకమారు మాత్రమే కులవృత్తి పరంగా చేస్తున్నారు. నేసేకులస్థులంతా ఏకమై, తృణమో పణమో వసూలు చేసి 'నృత్యాన్ని' చేస్తారు.

ఈ నృత్యానికి కంచుతో చేసిన తాళాలు చేతుల చప్పట్లు ఉంటాయి. వీటి కనుగుణంగా పాటకనుగుణంగా పాటననుసరించి తాళగతిని మార్పుచేస్తూ వుంటారు పాటలన్నీ చౌడమ్మపైన, శివునిపై ఉంటాయి.

1. జ్యోతిని తయారుచేసే విధానం

ఉరిబయట ఆవుపేడతో అలికి ఒకరు స్నానంచేసి 'ఒక్కపొద్దు' వుండి జ్యోతిని తయారు చేస్తారు. గోదుమపిండిని ముద్దలాగా కలిపి మధ్యలో కొత్తగుడ్డ నుంచి (మైనపువత్తిలాగా) జ్యోతిని తయారుచేస్తారు. క్రింద భాగాన వెడల్పుగా నెత్తిపై నుంచుకోవటానికి వీలుగా చేస్తారు. పైభాగంలో వత్తికి నెయ్యిపోయటానికి వీలుగా తయారుచేస్తారు. వత్తిని వెలిగిస్తారు. రతి[26] పోసిన తర్వాత జ్యోతిని దానిపై వుంచి పూజచేస్తారు. తర్వాత జ్యోతిని వంశపారం పర్యంగ నెత్తినెత్తు కొనే వారు మొదటిగా బావిలో మునిగి లేదా కడవలతో నెత్తిన నీళ్ళుపోసిన తర్వాత జ్యోతినెత్తుకొంటారు. తర్వాత ఎవరైనా ఎత్తుకోవచ్చు. కాళ్ళకు గజ్జెలు కట్టుకొని, యర్రటిగుడ్డను నడుముకు అడ్డగుడ్డలాగ కట్టుకొంటారు. వుత్తపయ్యి తో (ఒట్టి శరీరం) వుంటారు. మెడలో కొన్ని హారాలు వేస్తారు నుదుట బండారు బొట్టు పెట్టుకొంటారు. అలా జ్యోతిని ఎత్తుకొని వుండగా ఆ జ్యోతి చుట్టూ గుండ్రాకారంగా జనమంతా నిలబడతారు. వీరిలో కొద్దిమంది తాళాలు పట్టుకొని ఉంటారు. అందరూ గుండ్రాకారంగా తిరుగుతూ పాటలుపాడుతారు ఒకరుపాట

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పాడుతుండగా మిగిలిన వారంతా వంతపాడతారు. జ్యోతినెత్తుకొన్న వ్యక్తి పాటకనుగుణంగా అడుగులు వేస్తుంటారు. జ్యోతులు రెండులేదా మూడు కూడ ఉంటాయి. అల నడిబజార్లో జ్యోతి నృత్యం చేస్తువస్తుండగా ఆ జ్యోతికి బలి ఇస్తూ ఉంటారు.

జ్యోతిని తలపై నుంచుకొని రెండు చేతులు పదలిపెట్టి గిర్రున తిరగటం, ఒక చేతిని నడుంపై నుంచి ఇంకోచేతిని గాలిలో ూపుతూ గిర్రున తిరగటం, నేలపై కూర్చొని లేవటం-పాటలోని వస్తువునాధారంగా చేతులనూపటం జ్యోతినెత్తి కొన్నవారు చేసే భంగిమలు.

తాళాలు పాటకనుగుణంగా కొడుతుంటారు. అలాగే చప్పట్లు కూడ కొడ్తారు. మొదటిగా తాళాన్ని ఇలావాయిస్తారు.

తక తక తక
తక తక తక
తక తక తక

తర్వాత పాట ఎత్తుకొంటూనే గతిని మార్చి పాటకనుగుణమైన గతిని ఎన్నుకొంటూ ఇలా వాయిస్తాడు.

తక తక తక్
తక తక తక్
తక తక తక్

పై తాళగతికనుగుణంగా తాళాలు లేనివారంతా రెండుచేతుల్ని మూడు సార్లు చప్పట్లు కొడుతూ ఒక్కొక్క అడుగుముందుకి వెనక్కివేస్తూ గుండ్రకారంగా తిరుగుతారు.

మొదటిగా విఘ్నేశ్వరుని ప్రార్థనతో నృత్యం మొదలవుతుంది. జ్యోతి నెత్తుకొనే వ్యక్తి తలస్నానంచేసి వస్తాడు. తలపై జ్యోతినెత్తుకొన దాన్ని పట్టు కోకుండా రెండు చేతులను చాపి గాలిలో అలాఅలా త్రిప్పుతూ కాళ్ళను మునివేళ్ళ పై నిలిపి నేలపైకొడుతూ గుండ్రాకారంగ తిరుగుతూ వుంటాడు. అపుడు గిర్రున తిరగటం. చూడముచ్చటగా వుంటుంది నేలపై పొర్లుతూ వుండటం చూడగగ్గది. జ్యోతి అలాంటి సమయంలో క్రింద పడితే ఆ ఏడు పంటలు బాగా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పండవని జానపదులు భయపడతారు. అందుకు మరో జ్యోతిని తయారుచేసుకొని నృత్యంచేస్తూ చౌడమ్మ గుడిదగ్గరకు వస్తారు.

విఘ్నేశ్వరుని ప్రార్థనా గేయంతో నృత్యం ప్రారంభమవుతాయి.

తాళగతులు :- తక తక తక్
తక తక తక్
తక తక కక్

ఒకరు జ్యోతిని ఎత్తుకొని నట్టనడుమ నిలబడి పాటకనుగుణంగా చుట్టూ గుండ్రాకారంగా నిలబడి వున్నవారంతా అడుగులు మారుస్తూ తిరుగుతారు. పాట ఇలా మొదలవుతుంది.

పార్వతీ పుత్రుడు పరమేశ్వరుని సూడ
ఎలుక వాహన మెక్కి వేశ్నేతనవేడ్క
అమరంగ బెనకయ్యను ఆత్మలో తలచేరు
సంతోషమున కల్లుసకల జనులకును
హర హర మిమ్ము దలకు వారుని పుత్రుండు
సకల విద్యల గురువు స్వామి గననాత
నేలి విద్యల గురువు గననాత "హర హర"

విష్ణుబ్రహ్మదేవుదేశ్వరుడు మొదలుకొని
మదిలోన బెనకయ్యను మదిలోనదలచేరు
సర్వనలములలోను సాధించె త్రిపురాలు
కైలాస వాసుడై కార్యనవెలసే "హర హర"

వేదశాస్త్రములందు ఎంచేర బెనకయ్యను
మోదముతో సిద్ధులేౖమొక్కి కొలువంగ
సంగీత సాహిత్య సకలవిద్యల కెల్ల
రవికోటి తేజుడే రాజు బెనకయ్య "హర హర"

ఎన్నకల దేవతలు బెనకయ్యను దలచేరు
వ్యాస వాల్మీకులే బెనకయ్యను దలచేరు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భక్తితో బెకకయ్యను భావంటుననుతలచ
కలిగె వైభాగ్యములు కంకారమెల్ల
సప్త మహాఋషులకే స్వామిగననాత "హర హర"
కురుచనీ పాదములు గుజ్జు రూపము బొజ్జ
ఏకదంతముకోడ ఏనుగురూపు
కావించె గుజ్జు ఋ సర్వయ్యములోనా
గౌరమ్మనీ కొడుకు కరుణతో నిలిచె "హర హర"[27]

ఇ-కొపాటలో చౌడమ్మ కదిలే దృశ్యాన్ని కళ్ళకు కట్టినట్లు పాట బిరబిరా సాగుతుంది. నృత్యం అడుగులు బిరాబిరా వేయటం గుండ్రాకారంగా తిరగటం జ్యోతినెత్తికొన్న వ్యక్తి గిరున తిరుగుతూ అడుగు బిబిర వేస్తూకళ్ళప్పగించి చౌడమ్మలాగా కనిపిస్తాడు. తాళం ఇలా వాయిస్తూ పాటపాడుతారు.

తక తక్
తక తక్
తక తక్

కదిలెను చౌడమయ్యత తోడను గాంబీర్యనాదములాతో
గొడుగులు పడిగెలుగో రాళంఖాలు యింతటసిద్ధులు యిరుజడలు
రంతులునే మగరాడుచౌడమ రానువు కదలిను. రమ్యముతో
ఎప్పుడు మనకు యిచ్చిన వరములు యేకొదువాలేదు
తప్పక కొలువండి దారునిలోపుల దైవంబనలే చౌడమ్మ
నులరైవం బనరే చౌడమ్మ "ఎప్పుడు మనకు"
బాకులు మొలనా బల్లెపునీటెలు మూకలుగూడుకయేకముగా
మేటికదుపుల మెగాల కెల్లసోపట బెట్టిరిసోద్యముగ
పరమేశుని కట్లానడుమ పట్టిరి కొట్టిరి బలిమితిమెగాల
చొచ్చిరి పీరులుచౌడమ నగరికి తెలివితో కొలువండి ప్రజలారా
పంచను జ్యోతులు పరంజ్యోతులై బాగుగదురు వసుమల్లయ్యకు
ఎక్కువైనచో పీరాజాజులు యిచ్చెద వలయ్యపీరులకూ
స్వామీ యేలినగుర్రము సరువయ స్వామిదేవర సాలీలును
సీమాతాగట ప్రజలందరు గూడి శివాలక్ష్మిని కొలువండి మహలక్ష్మిని
కొలవండి[28]

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇంకోగేయంలో పల్లవితో నృత్యాసికొక తూగు వూపు వస్తుంది. జ్యోతి నెత్తుకొన్న వ్యక్తి ప్రతిసారి పల్లవినెత్తుకొనే సమయంలో రెండు చేతుల్ని చాపి ఒక్కొక్క-కాలినే నేలపై నిలుపుతూ, లేదా చేతుల్ని పైననేస్తూ ఉంటాడు. పాట లోని అర్థానికనుగుణంగా అభినయంచేస్తాడు. చట్టూరా వున్నవారంతా గుండ్రా కారంగానే తిరుగుతూ అడుగులు మార్చుకొంటారు. గేయంలో పల్లవి రెండు రకాలుగా వుంటుంది. గేయం మధ్యలో రెండోపల్లవి మొదలవుతుంది అప్పటి నుంచి నృత్యం వేగాన్ని పుంజుకొంటుంది. మొదటిగా తాళం 'తా-తకిట' అనే గతిలోనూ తర్వాత 'తకతక' తగితోనూ వాయిస్తారు.

గజ చర్మముపై గప్పినాడురా, బ్రహ్మనుగొట్టి కపాలమే బట్టినాడురా
నిజముగ జగములు తిరిగినాడురా మహనుభావుడు
అజాజి భిక్షముఅడిగినాడురా యితడే మాపాలిటదేవుడు
మా కోడివల్లె నెలకొన్న మలయ్యదేవుడు "గజ"

నల్లని జడలో పాయని సతిగలిగి
భల్లాన భూపతి యిల్లాయి తానడిగినాడుర
చెల్లమదేవిక భావముతా తెలిసి మహనుభావుడు
చేతులు బాలుడైన వాడురా "యిదె మా పాలిట"

బలితనయుని మదినిలచినాడురా
బహుకాలమెల్ల బంటై వాకిట నిలిచినాడురా
భక్తులపాలిట దైవమానర
మహనుభావుడు పాపములన్ని ద్రుంచినారురా "యితడే"

సకలముతానై తెలిపినాడురా
సరిలేని మహిషనందుని మదిలో నిలిచినాడురా
గతినీవేయని అనుదినములు గొలువ
మహనుభావుడు అనేక సంపదలిచ్చినాడురా "యితడే"

అతులిత మహిమలుగల్గువాడురా
కనరాని పొడుగై ఆది మంతయులేనివాడురా
ఆనందాగులు నెమ్మదిగా యేలువాడురా
మహనుభావుడు మదితోగురువయ నేలినాడురా "యితడే"[29]

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇంకో గేయంలో 'తానతాన తందన' అనే ఊకపదంతో గేయానికొక ప్రత్యేకత. గేయంలో శివుని వర్ణన తెలుపుతుంది నృత్యంలో కూడా ఆ వర్ణాని కనుగుణంగా చేతులతో చూపిస్తాడు రెండు కాళ్ళను ఒక్కసారి ఎగురుతూ గంతులు వేయటం, బిరబిరా కూర్చొనిలేవటం గమనించతగ్గది.

తాళం గతులు

తక తకిట

తక తకిట

తక తకిట

పల్లవి లేకుండా వూతపంతో పాడే గేయం

పావుకోళ్లు తొడిగి త్రిశూలంబట్టి బుఱ్ఱచేతాబట్టి తిరిగెనమ్మా వాడు
పాయకున్న మమ్మేలిన కోడిపల్లె దేశాములో బిక్షమడిగనమ్మా వాడు
'తాన తాన తందన'

పూసేన బూడిద పులితోలు కసటాము వాసాన తోడూ తవచ్చెనమ్మా వాడు
వేషధారి మమ్మేలిన కోడిపల్లె దేశాములో బిక్షామడిగనమ్మా వాడు
'తాన తాన తందాన'

లాలానతోడుత లక్ష్మయ్య మల్లాడు, రమ్మాని వరములు యిచ్చెనమ్మా వాడు
కొమ్మాని ప్రజలాకు కోడిపల్లెలలో అప్పారి సాపారికొన్నాదమ్మా వాడు
'తాన తాన తందాన'

పల్లిజడల మీదనున్న పామునుంగువల్లె పూలాదండవేసెనెమ్మా వాడు
పల్లాటమాడేరు వైరూనిబట్టూక, పదిలాముగాపదిలకొన్నదమ్మా వాడు
'తాన తాన తందాన'

పట్టుచీరాగట్టి కాళలోసుకొని పట్టేడువంకీలు పదిలాముగ
కట్టాడితనమున పట్టాడి రీకుకదిట్టాడి కోడిపల్లె మల్లడమ్మా వాడు
'తాన తాన తందన'[30]

చౌడమ్మగుడి దగ్గరకు జ్యోతి సమీపిస్తుండగా కొన్ని చరణాలు నెమ్మదిగా కొన్ని చరణాలు బిరబిరా పాడుతారు. గేయంలోని అర్థాని కనుగుణంగా బిగ్గరగా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పాడటం నేలపై అడుగులు గేయ పాదానికనుగుణంగా వేయటం, జ్యోతి గిర్రున తిరుగుతూ ఎగిరి గంతులేయటం ఈ పాటలో ముఖ్యం. కొన్ని చరణాలకు నృత్య గతిలో మార్పులు రావటం. పల్లవి గేయంలో మొదలవుతుంది. ప్రతిసారి పల్లవిని ఎత్తుకొనే సమయంలో తాళం 'తా-తకిట' అని కొడుతూ పల్లవి నెత్తుకొంటూరు.

తాళగతులు :

తకిట తకిట
తకిట తకిట
తకిటతక తక
తక తక తక
తా తకిట
తా తకిట

ముందూగ ముగురు మూర్తులగన్న ముదితా
ఓయమ్మా అమ్మయ్య ముదితా ఓయమ్మా
నీవు యేకాండముగాను యెల్లలోకములాకు
యెఱుకచెప్పితివమ్మా అమ్మయ్య యెరుకసెప్పితివమ్మ
ఆకాశవీధిన త్రిపురాలు మూడు అమరకూర్చితివమ్మా
నీవురాకాసినూకాల చీకాగు పరచీన
శివుని పుత్రివమ్మా అమ్మయ్య శివుని పుత్రివమ్మా
శ్రీకారంబుగ లోకములేలీన సృష్టికర్తవమ్మా
అమ్మయ్య సృష్టికర్తవమ్మా
నీవు పానుగళ్ళు యందు పరగనాటించిన బాలాఓయమ్మా
అమ్మయ్య బాలా ఓయమ్మా "శ్రీకారంబుగ"

చక్కాగళంకారు చెమటాన్కట్టురాత పుట్టితివమ్మా
అమ్మయ్య రాతబుట్టితివమ్మా
నీవు సకల వేదములాకు సరచూన నురురాసరుసుకుంటివమ్మా
అమ్మయ్య సరసుకుంటివమ్మా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రక్తబీజునిగొట్టి రక్త మారగించి రణముగెల్చివమ్మా
అమ్మయ్య రణము గెల్చితివమ్మా
నీవు గద్దారి (రైతర్గ) రాక్షసులయిద్దరిని ఖడచూల్చిగద్దె నిల్పితి
వమ్మా అమ్మయ్య గద్దెనిల్పితివమ్మా "శ్రీకారంబుగ"

వేడుకతోన యేడేడు భువనాలు యెరుకచెప్పితివమ్మా
అమ్మయ్య యెరుకచెప్పితివమ్మా
నీవు భవుని పాపనుబాసి బహుదేశములు తిరిగి
బిక్షమెత్తితివమ్మా అమ్మయ్య బిక్షమెత్తితివమ్మా
అమ్మయ్య కమ్మలిచ్చితివమ్మా
నీవుతొాగటవీరుల పాలితోడు నీడెనట్టితోయజాక్షివమ్మా
అమ్మయ్యతోయజాక్షివమ్మా "శ్రీకారంబున"

ద్వాపరమున లేగ మామయ్య కృష్ణునితోడబుట్టితివమ్మ
అమ్మయ్య తోడబుట్టితివమ్మా
అమ్మయ్య పరగబుట్టితివమ్మా
గండకత్తెర యందుగమకించి విక్రమార్కుగా సితివమ్మా
అమ్మయ్య విక్రమార్కుగా సితివమ్మా
నీవు పాంచాలరాజుకు పరగజన్మించిన బాలాఓయమ్మ
అమ్మాయ్య బాలా ఓయమ్మా "శ్రీకారంబుగ"

భూమిలో పులయుండు పుష్పాండమునికి పుత్రులిచ్చితివమ్మా
అమ్మయ్య పుత్రులిచ్చితివమ్మా
నీవు అసురులబాధకు అమరులు వేడిన అభయమిచ్చితివమ్మ
అమ్మయ్య అభయమిచ్చితివమ్మా
ధరలోనగుల్లింబు గురువయ్యనేలిన దైవమూర్తివమ్మా
అమ్మయ్య దైవమూర్తివయ్యా
మమ్మ కరుణించి కృపజూడు పెదకోట్ల
చౌడు మాయమ్మ అమ్మయ్యా చౌడుమాయమ్మ "శ్రీకారంబుగ"[31]

ఇంకో గేయంలో రాక్షసులు దేవతలు మందరగిరిని, కవ్వంగా ఆదిశేషుని త్రాడిగా చేసుకొని చిలకటం శివున్ని వేడుకోవటం మొదలగు సన్నివేశాలు తెలిపేది

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పాటలోని అడుగులు మోకాలిని బిరాబిరా పైకెత్తుతూ నేఁపై పాదాన్ని కొట్టటం చేతుల్ని రెండింటిని మజ్జిగలాగ చిలుకుతూ అభినయాన్ని చూపించటం జ్యోతి నెత్తుకొన్నవారు శివునిలాగా ఎగిరిగంతులేస్తూ అడుగులు బిరబిరగా కొడుతూ గుండ్రాకారంగా తిరుగుతారు రెండు చేతుల్ని చూపుతూ ఉంటారు. తాళంగతులు

తక తకిట తక
తక తకిట తక
తక తకిట తక

పని బూని దేవతలు పాలసముద్రముదరువ
పరగవేడుకతోన పయనమయ్యేరు
మందరాగిరితెచ్చి మరికవ్వముగజేసి
ఆదిశేషుని తాను వాసిగా సరితాడు
వలనొప్పకూర్మమై జన్మించి
ఆదారమైనిలిచె అకిలలోకములాకు
వినరయ్యాజనులారా యీపున్య కతలు
సజ్జనులు పాడేరు చౌదమ్మ కతలు "వినరయ్య"

దేవతలు రాచ్చసులు డీకొని దరువంగ
బుగబుగా పొగలెగిసె భూమండలమునిండె
కులకూటము బుట్టె కదిలె బ్రహ్మాండంబు
పారిపోయిరి సురులు పరమేశ్వరుని కడకు
హరుడుకోపాగించి అంటె ఆనందంబు
కాలకూటావిషము కంఠనానిలుపంగ
కరకంఠుడనగ నీవు వెలసినావయ్య "వినరయ్య"

దనయాంతరంబున దనమంత్రియై బుట్టె
ఐరావతముబుట్టెఅకిలలోకములాకు
ఐరావతముబుట్టె అశ్వరధములు బుట్టె
తామరాకమలములు తరువాత బుట్టె "వినరయ్య"

అరటి పూవలుబుట్టె అండజామునిబుట్టె
గనుడు పున్యాత్ముడై యోగరాహనమెక్కి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బ్రహ్మదంతముచేత కానికామండలము
కస్తూరినామంబుపై పల్లె పీబూది
పల్లజడాలతోన "వినరయ్య"

ముగురు త్రిపురాలు పంపించినారు
సంతులేదని ముని చౌడకునువరమడిగి
శేషభియ్యముల్ని చెలగి వేడుకతోన
మున్నూటరువది వీరందరికోరి
మోదముతో చౌడమను మ్రొక్కి కొలువంగ "వినరయ్య"

వీరులు కొలువంగ వేడుకా చౌడమ్మ
త్రిపురపురము గెలిచి తిరిగి వచ్చె
అండజాముని బిడ్డ అమరంగదీసుకొని
ప్రేమతో వీరులకు పెండ్లిండ్లుజేసె
తొరముగముని బిడ్డ తొగటకులములోన
మునిసంపతై నిలిచె మూడులోకములాకు "వినరయ్య"

వీరులా పుట్టువడి విన్నవారలకెల్ల
పుణ్యములు నిద్దించు పుత్రసంతానంబు
కలుగునో బాగ్యములు తామెరలు తామెరలు దరలోన
పరగపటవు పెదకోట్లచౌడమ్మ వినరయ్యా[32]

జ్యోతి నృత్యం చేసుకొంటూ, పాటలు పాడుకొంటూ నడిబజార్లో వెళుతుండగా భక్తులు ఆమెకు బలులిస్తూ వుంటారు. ఆ చౌడమ్మ దేవతను రక్తపు బొట్టుతో అలంకరిస్తారు. బలులిస్తున్నపుడు బలిజంతువును (గొర్రె పొట్టేలు - మేకపోతు) భుజంపై నెత్తుకొని మెడను వెనకి వంచి ఒక్కరే కత్తితో కోస్తారు. బలిజంతువు కెవ్వుమని కేకనేయటం మాత్రమే వినిపిస్తుంది. తర్వాత ఆ రక్తమంతా నేలపై పడుతుంది. జ్యోతి ఆ రక్తపు మరకలపై వెలుతూ వుంటుంది. చివరి సారిగా మంగళం పాటపాడుతారు పాట నిధానంగా పాడుతూ జ్యోతినెత్తు కొన్నవారు నిదానంగ వూగతూ అడుగువేస్తారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తాళం : తా-తకిట
తా-తకిట
తా-తకిట

2. మంగళంపాట

అగ్గువాలా జాలుకమ్మలు నిగ్గూనా పూజల్లేచేయక
అగ్గూనా గంధాము తీసిరి అలసిరి జయజయమంగాళం
మంగాళం మంగాళం సోభం మంగాళం నందారికిని
మంగాళం నేటికి చౌడమ్మకు జయ జయమంగాళము
జగదంబకు జయజయమంగళం మంగాళం
సోబం మంగాళం నందారికేసి
దే.నాచంద్రదమూలే బ్రోన దేవరాకు తెరలేగట్టి
దేవరాకు ఆరగింపులు చేసిరి జయజయమంగాళం "మంగళ"

బొజ్జంగి పల్లాకి భట్టుక ఆభరణాలే శృంగారించి
బొజ్జంగి పువ్వుల్ల పూజలు జేసిరి జయజయమంగాళం
అఖిలాలోక సేనులెల్ల ఆరగింపులివ్వంగా
అక్కమ్మా ముద్దమ్మా కూడిరి జయ జయ మంగళం
మంగళం మంగాళం సోభం మంగాళం నందారికిని[33]

జ్యోతి నృత్యాన్ని చూస్తున్న శ్రోతలు రెండు చేతులెత్తి మ్రొక్కటం, భక్తితో ఇంటి దగ్గర వెళ్ళేటపుడు టెంకాయలు కొట్టటం, బలిజంతువును ఇవ్వటం చేస్తారు. కొద్దిమంది స్త్రీ పురుషులు కలిసి ఆడటం అక్కడక్కడ గుంపులో చేస్తారు. ఇంకా కొద్దిమంది బాగ తాగి ఊగుతూ తూగుతూ ఆడుతూ పాడుతుంటారు. చౌడమ్మను గట్టిగా పిలుస్తూ అరుస్తుంటారు. గుంపులో ఎక్కువగా రెండు చేతులెత్తి మ్రొక్కటం కనిపిస్తుంది.

జ్యోతినృత్యాన్ని చేసే గ్రామాలు

1. ధర్మవరం చేసే (సాలె)కులంవారు
2. రేగాటిపల్లి ,,
3. పెద్ద కోట్ల ,,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

2 నామాలసింగని నృత్యం

ఉగాది పండగ, పీర్ల పండగ (మొహర్రం) ఉరుసు, తిరనాలలో నామాల సింగని నృత్యం చేస్తారు ముఖానికి నల్లటి బొట్టు, ఎర్రటి రంగు మచ్చల్లాగా, అలంకరణచేసి, నుదుట నామాలు పెడ్తారు నలుకను పెద్దదిగా మామూలు నాలుకకు అమర్చుకొంటారు తలమీద రుమాలు కట్టి వేపమండల్ని చెక్కుతారు రెండు చేతులను పెనవేస్తూ గొలుసుతో కడతారు రెండు చేతుల్లోనూ పిడిబాకులుంటాయి. నడుముకు దట్టి గుడ్డ కడతారు యర్రటి నల్లడం తొడుక్కొంటారు. కాళ్ళకు గజ్జెలు కడ్తారు ఇలాంటి అలంకరణచేసిన తర్వాత రెండు చేతులకు భుజాలకు నూలు పగ్గాంతో ఇరుప్రక్కలా కట్టుకొంటారు. తర్వాత తప్పెటగతులకు అనుగుణంగా నామాల సింగడు అడుగులువేస్తాడు. పగ్గాలు పట్టుకొన్నవాళ్ళు అతనికనుగుణంగా అడుగువేస్తూ తిరుగుతూ ఉంటారు

నామాల సింగడు ముఖ్యంగా రెండు చేతుల్ని పైకెత్తుతూ కత్తుల్ని తిప్పుతూ ఒక్కొక్క కాలిని వెనక్కి ముందుకు నేలపై కొడతాడు. మీసాలు మెలేస్తూ ఉంటాడు నాలుక యర్రగా వేలాడుతూ ఘండగా సోంకం[34] వచ్చినట్లు వుంటాడు అపుడపుడు నేలపై కూర్చోవటం, ఒక్కొక్క కాలిని వెనక్కి చాపుతూ అడుగులు వేస్తాడు. ఈ అడుగులే బస్కీలు అంటారు. తప్పెట గతులిలా వుంటాయి.

మొదటిగా

జెగ్ నకన్
జెగ్ నకన్
జెగ్ నకన్

నామాల సింగడు రెండు కాళ్ళను రెండు చేతుల్ని ఒక్కసారిగా కదిలిస్తూ గుంపు మధ్యలో మస్తూ వుంటాడు వెంటనే ఒక్కసారిగా తప్పెట గతిమారుస్తాడు. ఆగతులిలా ఉంటాయి.

జెగ్‌జెగ్ జెగ్ నకన్
జెగ్‌జెగ్ జెగ్ నకన్
జెగ్‌జెగ్ జెగ్ నకన్

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అలా గుంపులోని స్త్రీ పురుషులు చూస్తుండగా నామాలసింగడు వస్తుండగా తప్పెట్లు వెనక్కి వెనక్కి సర్దుకొంటూ గతులు మార్చుచేసుకొంటూ పోతారు. మూడులేదా ఐదు తప్పెట్లు కొడుతూ ఉంటారు. అడుగులు బిరబిరా వేసేటపుడు తప్పెట గతిమార్చేస్తాడు. అలాంటి గతులిలా ఉంటాయి.

జెగ్ నకన్ జెగ్
జెగ్ నకన్ జగ్
జెగ్ నకన్ జెగ్

తప్పెట గతిమార్పుచేసేటపుడు నామాల సింగడు కొద్దిసేపు విరామం తీసుకొంటాడు. అపుడు ముఖానికి గుడ్డనడ్డంగా కప్పుతారు. అతనికి బొరుగులుపై బాగాన చల్లుతారు. యర్రటి నీళ్ళు దిగదీస్తూపోతూ వుంటారు ఇవన్నీ చేయటం నామాల సింగని నృత్యగానికి ఎటువంటి ఆటంకాలు రాకుండా వుండాలని చేస్తారట. ఇలా గుంపు అందరికీ నృత్యాన్ని చూపించి ఇంటికి వెళ్తాడు ఈ చరిత్ర ఈ ప్రాంతంలో ఇలా ప్రచారంలో ఉంది.

నామాలసింగడు అనే పేరుగల్గిన వ్యక్తి ఈ ప్రాంతంలో దారి దోపిడి చేసేవాడట సంతకెళ్ళి సరుకులు తీసుకొని వస్తున్న స్త్రీ పురుషులు బలవంతంగా బట్టలు ఊడబెరికించి కోలాటం వేయించాడట. దీనికి చూట్టూ గ్రామస్థులంతా ఏకమై అతన్ని బట్టి బంధించి గ్రామంలో తాళ్ళతోకట్టి పట్టుకొని వచ్చారట. అపుడు నాలుక బయటికి కొచ్చి వూగుతూ కాళ్ళు అలా అలా నేలపై ఈడుస్తూ వచ్చాడట. తర్వాత గ్రామంలోకి వచ్చిన తర్వాత చంపేశారట. దీనికి నిదర్శనం ఈ నామాల సింగని నృత్యం. ఈనాటికీ ఈ ప్రాంతంలో మెహరం పండుగనాడు తప్పనిసరిగా చేస్తున్నారు. పాటలుండవు తప్పెటగతులు, అడుగులు మాత్రమే.

కళాకారులు:

గొట్లూరి ఓబిరెడ్డి - సుబ్బరావుపేట - 60 సం.లు
దాకలి కొండన్న - సుబ్బారావుపేట - 22 సం.లు
హరిజనగంగప్ప - లిప్పేపల్లి - 25 సం.లు
బోయ ఆదినారాయణ - అప్పరాచ్చెరువు - 30 సం.లు
హరిజన నాగన్న - వేల్పుమడుగు - 40 సం.లు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రతిపల్లెలోనూ ఈ నృత్యాన్ని పీర్ల పండగ (మొహరం) నాడు తప్పని సరిగా ఎవరో ఒకరు చేస్తున్నారు

3. యామయ్యస్వామి నృత్యం

యోగివేమన శిష్యులమంటూ ఒకప్పుడు కాషాయవస్త్రాల్ని ధరించి గుఱ్ఱం పై వస్తుండగా గుఱ్ఱం ముందు పొట్టేలు వచ్చేది. ప్రతి గ్రామాన్ని సందర్శిస్తూ వెళ్ళేవారు. ప్రతి గ్రామంలోనూ బియ్యం బేడలు భోజనం ఏర్పాటు చేసేవాళ్ళు యామయ్యస్వామిగా కాషాయ వస్త్రాలు ధరించిన వ్యక్తి గుఱ్ఱంపై బిరాబిరా వచ్చే వారు. పొట్టేలు పరుగెత్తుతు వచ్చేది. గ్రామస్థులంతా భక్తితో చూసేవారు. గుఱ్ఱం అడుగులు వేసేది. గ్రామకూడలిలో గుఱ్ఱాన్ని సకిలింపచేస్తూ ముందరి కాళ్ళను పైకి ఎత్తేలా కళ్ళాన్ని గట్టిగా లాగుతూ, యామయస్వామి చేసేవాడు. గుండ్రా కారంగా గుఱ్ఱాన్ని త్రిప్పుతూండేవాడు. కానీ ఇటీవలకాలంలో యామయ్య సాములు రావటం మానేశారు.

ఈ కళాకారులు ఎపుడో ఒకసారి వచ్చేవారు కానీ ఇటీవల కాలంలో ఎపుడు రాలేదు.

4. లంకిణీ నృత్యం

రామాయణంలోని లంకిణీస్త్రీ పాత్రను జానపదులు ఈనాటికి పురుషుడు అలంకరణ చేసుకొని పండగల్లో ఆడుతున్నాడు. అన్ని అవయవాలు కృత్రిమం గా తయారు చేసుకొని తన శరీరానికి అమర్చు కొంటాడు. శరీరాన్ని లావుగా చేస్తాడు. తర్వాత నోటిలో ఇనుపకడ్డీకి ఇరువైపులా గుడ్డకట్టి కిరసనాయిలుతో తడుపుతాడు రెండుచేతుల్లో కూడా అలాంటివే పట్టుకొంటాడు. గుండ్రాకారంగా తిరుగుతూ, రెండు చేతుల్ని ఆడిస్తూ తప్పెటగతుల కనుగుణంగా చేసే నృత్యం లంకిణీ నృత్యం.

స్త్రీ పాత్రను పురుషుడు అలంకరణ చేసుకోంటాడు. పాతగంపల్ని పాత గుడ్డల్ని ప్రోగుచేసి చాటను ముఖంలాగా తయారుచేసి ముక్కు కళ్ళు తయారు చేస్తారు. తప్పెటగతులు ఇలా వుంటాయి.

జెగ్ నకన్
ఝగ్ నకన్

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జెగ్ నకన్
జెగ్ నకన
జెగ్ నకన

పై గతులే నృత్యం అయిపోయేంత వరకు వాయిస్తారు ఒక తప్పెట మాత్రమే ఉపయోగిస్తారు. గుంపులోనివారంతా నేలపై కూర్చొని చూస్తుంటారు. చిన్నపిల్లలు లంకిణిని చూస్తూ జడుసుకొంటారు భయపడతారు

కళాకారులు

సూరంశివారెడ్డి - 68 సం లు - సుబ్బరావుపేట

ప్రతిపల్లెలోనూ ఉగాదిపండగ, మోహరం పర్వదినాల్లో ఎవరో ఒకరు వేస్తూనే ఉంటారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

౩. బొమ్మలాటలు

1. తాటాకు బొమ్మలాట

తాటిచెట్టు ఆకును సరికి పట్టలు చీల్చుకొని ఆడ మగ బొమ్మల్ని తయారు చేస్తారు. చిన్న చిన్న బొమ్మల్నికూడా తయారుచేసి పెద్ద బొమ్మల దగ్గర ఉంచుతారు. గుడ్డపేలికల్ని ఆ బొమ్మలకు కడుతారు. బొమ్మలు జానెడు పొడవు కల్గి ఉంటాయి. ఆకారము అంతగా కనిపించదు ఆ బొమ్మలదగ్గర చిన్న పెంకుల్లో మట్టినిపోసి అన్నం పప్పుఅనుకొంటూ చిన్నపిల్లలు మొండిగోడలకింద ఇప్పటికీ ఆడుకొంటున్నారు.

2. చెక్క బొమ్మలాట :

జానపదులు చెక్కతో స్త్రీపురుషుల బొమ్మల్ని తయారుచేసుకొంటారు చూడటానికి ఎంతో అందంగా వుంటాయి. చిన్నపిల్లలు ఆ బొమ్మల్ని సంకలో ఎత్తుకొంటూ ముద్దాడుతారు అన్ని బొమ్మల్ని ఒకచోట పెట్టి ఇంటిలో అమ్మ నడిగి బియ్యం బెల్లం అడిగి తీసుకొని వచ్చి ఆ బొమ్మల దగ్గర ఇద్దరు ముగ్గురు పిల్లలు కూర్చొని తింటారు. ఆ బొమ్మలకు పెండ్లిచేయటం, ఒకచోట కూర్చో పెట్టటం, పెండ్లి తతంగమంతా ఆ పిల్లలు ఆ బొమ్మలకు చేస్తారు. బొమ్మల్ని ఇంటికి తీసుకొనిపోతారు.

ఈ బొమ్మలాటల్లో కొంతమంది పిల్లలు పెండ్లి చేసే సమయములో ముందు గా పెండ్లికుమారుని బొమ్మ పక్షం, పెండ్లికుమార్తెబొమ్మ పక్షంవారు ఇలా పాడు కొంటూ పెండ్లికి ఒప్పందం చేసుకొంటారు.

చిన్నీ మీరేంటివారు చిన్నక్కా మీరేంటివారు
దాదీ మీరేంటివారు దాదిరిమొగ్గల్లే
చిన్నీ మేం బాపనివారము చిన్నక్కా మేంబాపనివారం
దాదీ మేంబాపనివారం దాదిరి మొగ్గల్లే
చిన్ని మా జంజాలేవి చిన్నక్కా మీ జంజాలేవి
దాదీ మీ జంజాలేవి దాదిరి మొగ్గల్లే "చిన్ని"

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చిన్నీ మేం కాపువారం చిన్నక్కా మేం కాపువారం
దాదీ మేం కాపువారం దాదిరి మొగ్గల్లే
చిన్నీ మీ జడిగాలేవి చిన్నక్కా మీ జడిగాలేవి
దాదీ మీ జడిగాలేవి దాదిరి మొగ్గల్లే

పై గేయాన్ని పాడుతున్నపుడు చేతులూపుతూ, ప్రశ్నార్థంగా ఒక్కొక్క చేయిని పిడికిలి పట్టుకొని అడగటం చూపిస్తారు.

పై బొమ్మల్ని తయారుచేసుకొని ఈ నాటికి పల్లెల్లో జానపదులు వినోదిస్తూ ఉన్నారు.

3. తోలుబొమ్మలాట

1. తోలుబొమ్మల తయారుచేసే విధానం

తోలు (చర్మం) తో తయారుచేసిన రకరకాల బొమ్మలను తెరపై ఆడించే ఆట 'తోలబొమ్మలాట' ఇది ప్రాచీన చరిత్ర. మేక చర్మాన్ని తీసుకొని వేడినీళ్ళలో శుద్ధిచేసి నేలపై ఆరబెడతారు. తర్వాత ఎండిన చర్మంపై కావాల్సిన బొమ్మ ఆకారాన్ని గీసుకొంటారు. రంగుల్ని వేస్తారు. ఇలా తయారుచేయటానికుపయోగించే పరికరాలను 'పోగర గుండు పోగర-దబ్బపోగర-కత్తెర-చెక్కా-సూది' అంటారు. తయారైన బొమ్మకు మధ్యలో వెదురు దబ్బను అమర్చుతారు. దీని సహాయంతో తెరపై ఆడిస్తారు. బొమ్మలు రామాయణంలోని పాత్రలు, మహాభారతంలోని పాత్రలు హాస్యానికి కేతిగాడు-జుట్టు పోలిగాడు సడుగుల్లే నోడు-పిల్లేబి త్తింగాడు బంగారక్క అనే బొమ్మల్ని తయారు చేస్తారు. వినాయకుని బొమ్మ సరస్వతి బొమ్మల్ని ప్రార్థనలలో ఉపయోగిస్తారు.

అన్ని బొమ్మలను వెదురుతో తయారుచేసిన పెట్టెల్లో భద్రపరుస్తారు. గుడ్డలతో కప్పుతారు. ఆటకు కావాల్సిన బొమ్మల్ని సామాగ్రినంతా 'రథం బండి' లో సవారి అమర్చుకొని పెట్టుకొంటారు. వీరి సంసారమంతా బండిలోనే ఉంటుంది. వీరు 'మరాఠి' భాషను మాట్లాడతారు. తోలుబొమ్మలాటనే 'బావాలా సమరివి' అని మరాఠీ భాషలో అంటారు. స్త్రీ పురుషులు ఎనిమిది మంది ఆట ఆడించటానికి అవసరమౌతారు. గ్రామ గ్రామాలు తిరుగుతు ఆటను ప్రచారం చేస్తుంటారు. జీవనం సాగిస్తూంటారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

2. రంగస్థల నిర్మాణం

గ్రామంలో గ్రామపెద్దల దయాదాక్షిణ్యాలపై ఆటను ఆడటానికి మొదలు పెడతారు. రైతుల ఇళ్ళ దగ్గరకెళ్ళి నాలుగు గుంజల్ని తెస్తారు. నాలుగుగుంజల్ని పాతి రంగస్థలాన్ని ఏర్పాటు చేస్తారు. గ్రామస్థులందరికి వీలుగా ఉండేచోట కడతారు. చాకలి ఇంటికెళ్ళి తెల్లటి పంచెను తెచ్చి తెరకడతారు. తెరలోపలి భాగంలో వెడల్పు చెక్కల్ని కింద వేసుకొంటారు మొదటిగా విఘ్నేశ్వరుని బొమ్మ సరస్వతి బొమ్మను తెరపైకడతారు. బొమ్మల్ని తుమ్మముల్లులతో చెక్కుతారు. అందరూ గ్రామస్థులంతా గుమికూడిన తర్వాత ఆటను మొదలు పెడతారు. లోపలి భాగంలో సమురు దీపాలను పెడతారు. ఈ దీపాలతో బొమ్మలు చూడటానికి బాగుంటాయనే ఉద్దేశ్యంతోనూ, బొమ్మలనాడించేవారు, చూసేవారికి కనిపించకుండా ఉండటానికిగానూ ఉపయోగిస్తారు.

తెరలోపలి భాగంలో వాడే వాయిద్యాలు 'హార్మోనియం మద్దెల - గజ్జెలు - తొక్కుడుచెక్క - తాళాలు - తప్పెట' - హార్మోనియంతో శృతి మాత్రమే వాయిస్తారు.

మద్దెలను ఒకరే కూర్చొని పాటలకనుగుణంగా వాయిస్తారు. మూరెడు పొడవుకల్గిన చెక్కను కాలితో తొక్కుతూ 'టక టక టక' మనే శబ్దాన్ని ఎపుడు తొక్కుతుంటారు. 'తక తక' వరుసలో తాళాలు కొడుతుంటారు, తప్పెటతో 'నగారా' మ్రోత మాత్రమే వాయిస్తారు. తోలుబొమ్మలాటవారు తప్పెటను వాయించటం గమనించాల్సిన విషయం. తప్పెటను బంగారక్క అనేబొమ్మ ప్రవేశించే సమయంలో వాయిస్తారు[35] తొక్కుడు చెక్కతొక్కే వారు కాలికి గజ్జెలు కట్టుకోవటంవల్లా ఘలుఘల్లు మనే శబ్దంతోపాటుగా టక్‌టక్ మనే శబ్దం కలిసివస్తుంది. హార్మోనియం శ్రుతికలుస్తుంది.

తెరలో ఆడించే వారంతా వుండగా చూడటానికి వచ్చిన గ్రామస్థులంతా నేలపైన, మంచాలమీద, ఈతచాపలపైన కంబళిపైన కూర్చుంటారు.

వీరు ముఖ్యంగా ఆడే బొమ్మలాటలు రామాయణం, భారతాల సంబంధం కల్గినవి. అవి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

3. రామాయణం

1. లంకాదహనం
2. సతీసులోచన
3. మైరావణ చరిత్ర
4. లక్ష్మణమూర్ఛ
5. ఇంద్రజిత్తు యుద్ధం
6. పాతాళహోమం
7. అంగదరాయభారం

4. భారతం

1. ఉత్తర గోగ్రహణం
2. విరాట పర్వం

పై కథలన్నీ ఆదే సందర్భంలో రామాయణ భారత కథను చెపుతూ కేతిగాడు, బంగారక్కల సంభాషనల ద్వారా తెలియచేస్తూ ఆరోజు ఆడే కథా ఘట్టం రాగానే బొమ్మల్ని తెరపై ఆడిస్తూ మొదలు పెడతారు. ప్రతి కథను ఆడే ముందుగా భూదేవి ప్రార్థన చేస్తారు అపుడు శృతి కలువుతూ తాళాలు 'తక తక' వరుసఅలో కొడుతూ పురుషులు పాడుతుండగా స్త్రీలు వంతపాడుతారు. ఆలాంటి ప్రార్థన.

"భూమి ఆకాశయసార్ధనే
భూదే శక్తివినాశాయ
సూర్యకిరణ సమానయే
భాగే రత్క లలాంకారే
శ్రీభూమిదేవి ఆకాశాయ
నమస్తుతే నమోనమః"[36]

వెంటనే అన్ని వాద్యాలు ఒక్కసారి మ్రోగిస్తారు. అవుడు సరస్వతి, విగ్నేశ్వరుని బొమ్మలు తెరపై కదతారు. వాద్యాల గతులిలా ఉంటాయి.

5. తాళాలు:

తాళాల అంచుల్ని ఒకదానికొకటి తాకిస్తూ 'త' (రెండుసార్లు కొట్టి) ఒకసారి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రెండింటిని మూతగా కొడతారు అపుడు 'తక తక తక్' అనే శబ్దాలు పుడతాయి. బిరబిరా కొట్టే సమయంలో తాళపు అంచుల్ని మాత్రమే 'తక తక' శబ్దంతో కొండుతుంటారు.

6. మద్దెల:

రెండు ప్రక్కలా వుండే చర్మంపై జానెడు పొడవు కల్గిన పుల్లను ఇంకో ప్రక్క చేతివ్రేళ్ళకు తగిలించుకొన్న ఉంగరాలద్వారా తకధిం తకదిం తకతోం అనే గతుల్ని కొడతారు.

7. తొక్కుడుచెక్క:

రెండు కాళ్ళ సహాయంతో తొక్కుడు 'టక టక్' అనే శబ్దాల్ని పుట్టిస్తారు.

8. హార్మోనియం:

వుయ్ వుయ్ వుయ్ మనే శృతిని మాత్రమే వాయిస్తుంటారు.

9. తప్పెట:

జెగ్ జెగ్ జెగ్ జెగ్ అనే వరుసను కొడతాడు

భూదేవి ప్రార్థన అయిపోగానే స్త్రీలు క్రింది పాటను పాడుతారు.

కృపాకాయ శ్రీరామనారాయణ
నారాయణ వేదపారాయణ "కృ"
మనోరక్ష సంరక్ష నారాయణ
ఘనోద్ధామ శ్రీరామ యోగాగనా "కృ"

గణేశ్వరుని బొమ్మ తెరపైవుంచి ప్రార్థనచేస్తారు. ఈ ప్రార్థన ఒకరు పాడుతుండగా మిగిలిన వారంతా వంతపాడుతారు. తాళాలు తక తక తక్ వరుసలోనూ హార్మోనియం శ్రుతితోను, మద్దెల 'తకద్దిం' గతిలోనూ ప్రయోగు తుండగా అందరి గొంతులు కలిసిపోతాయి.

గననాత బ్రోవవయ్యా గననాత[37]
నిన్నునిరతము ప్రార్థి తుమయా గననాత

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆది విద్యలకెల్ల గననాత
వేద గురుడు సుతుడావయ్యా విగ్నేశ్వరా
యిద్దరూ తల్లలా కుమారుడావయ్యా విగ్నేశా
ముద్దు గౌరిగురుడ సుతుడవయ్య గననాత
నిన్ను బావమలర తలుతుమయ్య విగ్నేశ
బలపనూరి విగ్నేశ గననాత
నిన్నుబావమలర దలతుమయ్య విగ్నేశ

ఇంకా విగ్నేశ్వరుని గూర్చి కొన్ని స్తుతులు చేస్తారు అపుడు శృతి మాత్రం ఉంటుంది. ఒక్కొక్క మాట అయిపోగానే మద్దెల 'తకతోం' అంటూ వాయిస్తారు.

"విగ్నా విగ్నములకును
గన గనంబులకును
యిశాదిరాజులు యుండబడినట్టి
విగ్నేశ్వర వార్థసమాచారంబెట్టిదనినా" అనిరాగాలాపన చేస్తారు.

ఇంకొకరు ఇలా పాడుతారు.

సూర్య సూర్యాది మాదిత్య ద్వాదశాఖర
దినమొక్క పగటి కాలమున ప్రకాశింపు సున్నట్టి
విష్ణువేవుని కుడినేత్రముగ యుండబడినట్టి
ఆ సూర్యప్రకాశ తేజముతో సమానమైనట్టి వాడయ్యా విగ్నేశా
ఇంకొకరు ఇలా అంటారు.
మరీ యెటువంటి వాడయ్యా అంటే
హిమవత్ చంద్రమా యిందుకుముదబాంధవ
కుమదంబులకు బంధువుగలగినట్టి
పదహారవనాటి రోజు వెలుగుబడిన
అబాల చంద్రునితో సమానమైనట్టి
వాడయ్యా విగ్నేశ్వరుడు

మాట : ఇతని వర్ణాశ్రమసారముచెప్పటానికి చాల పొద్దుపోతుంది కనుక ఇతని తండ్రి ఎవరు? తల్లి ఎవరు? తెలుపవయ్యా బాగవతా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మాట : ఇతని తండ్రి ఎవరంటే యీశ్వర సర్వలోకాన్ని శంకర చంద్రశేఖర, లలాటంబున ధరించినట్టివాడు. విషమే అన్నంగా తిన్నట్టివాడు మూడు మొనల త్రిశూలం ధరించినట్టివాడు పాంశుడైన యీశుని కుమారుడు ఇతడు వినాయకుండయ్యా భాగవతా

మాట : ఇతని తల్లియెవరయ్యా భాగవతా

మాట:ఉమా, కాత్యాయనీ, గౌరీ-కాశీ-హైమవతీశ్వరీ, శివభవాని-రుద్రాణి-సర్వాణి సర్వమంగళం పార్వతీదేవి గంగకు ముద్దు సుతుడైన గనపతిని యక్కడ నాటకము లాడిన కోలాటాలు ఏసినా భజనలు చేసినా పురాణాలు పరశోధించినా ముందుగా ఇతన్ని నమస్కారముగావిస్తున్నారయ్యా

వినాయక :
విఘ్నరాజా
దయామాధురా
ఆప్యేకదంత
హేరంబ
లంభోదర
గజానన :

పై మాటలు ఒక్కొక్కదాన్ని పలుకుతుండగా మద్దెల మ్రోత ఉంటుంది. తర్వాత పాట ఒకరు పాడుతుండగా మిగిలిన వారు వంత పాడుతారు.

ముందుగనపతి నిన్ను ముదమొప్పదలచెదము
సదమాల గుణదీర గౌరీసుకుమార
నిటల నెపుది సుతుని నిగమగమునంది తని
తటితానిభగాత్ర కుండలా ధరుని

తర్వాత వినాయకుని బొమ్మను తెరపై ఒకపైపు చెక్కుతారు ఇంకో ప్రక్క నుంచీ సరస్వతీ బొమ్మను స్త్రీ ఆడిస్తూ తెరపైకి తెస్తుంది అన్ని వాయిద్యాలు కొద్దిసేపు మ్రోగిస్తారు. అపుడు "తయ్యకు దిరద తయ్యకు తకతోం" అంటూ స్త్రీ పాటపాడుతుండగా పురుషులు వంత పాడతారు. సరస్వతీ ప్రార్థనలో స్త్రీ రాగమెత్తి పాడుతుండగా పురుషులు పాటగతిలో మార్పుతెస్తూ పల్లవిని ఎత్తుకొనే

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సమయంలో తాళం 'తకతక' వరుసలోను మద్దెల 'తకతోం' అంటూ నిలపటం మామూలుగా అన్ని వాద్యాలు వాయించటం ఉంటుంది.

బ్రహ్మరానీవచ్చె సభకూడగ బ్రహ్మరానీ వచ్చె
బ్రహ్మరానీ వచ్చె యిమ్ముగసురాక్షి
సమ్ముతా మనవిద్యలెల్ల ప్రార్థింతుచు "బ్రహ్మ"
మీ విద్యలకెల్ల వానికిపుస్తకపాని వాణియై "బ్రహ్మ"
ధరనిష్టావైరి పురమున వెలసెన వరదుడు
శ్రీ వెంకటేశుని తలమీద "బ్రహ్మ"

మాట : అహ! నీవెవరివమ్మ! తల్లీ కనకవల్లీ

మాట : ఓహో! బాలకా! నేనెవరినా? 'బ్రహ్మాత్మ భూసుర శ్రేష్ఠ పరమేష్టి పితామహకి' ఆ బ్రహ్మదేవుని పట్టపురాణి నాపేరు భారతిదేవి అందురోరి బాలకా

మాట : నీవీ నాట్యమందిరానికి వచ్చిన కారణమేమితల్లీ!

సరస్వతి: ఈ రాత్రి ఆడుచున్నట్టి లంకాదహనం అను నాటకం ఇందులో బాలురు-బాలికలు జ్ఞానోపదేశముకలుగజేయుటకై మీరందరూ ప్రార్థింపగా నేను ప్రసన్నమైనానోయి బాలకా!

మాట : చాలా భాగ్యమైనది కానీ నీవెక్కడ పోతున్నావుతల్లీ

సరస్వతి: నేను బ్రహ్మపట్టణానికి పోతున్నాను బాలా!

పైమాటలుకు స్త్రీ సమాధానం చెపుతుండగా పురుషుడు అడుగుతుంటాడు ఒక్కొక్క మాట అయిపోగానే 'మద్దెల' రెండు చేతులతో ఒక్కసారి కొడుతుంటాడు. చివరిగా సరస్వతి బొమ్మను స్త్రీ ఆశీస్తుండగా అందరూ సరస్వతిని వేడుకొనే పాట-అన్నివాద్యాలు కలుస్తాయి.

పాలనాసేయవమ్మా శారదాదేవి
పాలనాసేయవమ్మ సేయవమ్మా "పాల"
పాలనాసేయవే జాలాముసేయక
ఫాలానమ్మితివమ్మ బాలాసరస్వతీ "పాల"

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అందరిలోనమ్మ ఆదరించుమమ్మా
బాలనమ్మితిమమ్మ బాలా సరస్వతీ "పాల"

వినాయకుని బొమ్మకుప్రక్కన సరస్వతీ బొమ్మను పెట్టి కొద్దిసేపు అన్ని వాద్యాలు వాస్తుండగా పురుషులలో ఒకరు పీఠిక చెప్తాడు. అపుడు హార్మోనియం మాత్రం శ్రుతి చేస్తుండగా చెప్పే మాటలు నిలిపిన వెంటనే మద్దెల మ్రోత మోగిస్తారు. అలాంటి పీఠిక-

ముందుగా భూదేవి ఆకాశ ప్రార్థనంబుగావించినాము, విఘ్నములకు నాయకుడైన వినాయకున్ని ప్రార్థనగావించినాము వాక్కులిచ్చినట్టి సరస్వతీదేవి ప్రార్థన చేసినాము, ఈ సభను గూర్చి ఇపుడు బ్రాహ్మణ, వైశ్య శూద్ర, మహ్మదీయ, బోయ, బెస్త, యగతాళి, సగతాళి యావన్మంది గురించి ఇంక సభ ప్రార్థన చేయవయ్యా భాగవతార్-

శ్లోకం : సభకల్పతరువందే
ఖేదోపళాభోప జీవితం
శాస్త్ర పురుష నమాయుక్తం
మూరబ్రల్యమ్ శోభతమ్
సభాజనంబులారా !

10. సభాప్రార్థన

సభా ప్రార్థనలో పల్లవికి ప్రాధాన్యం ఉంది. అందరూ కలిసి పల్లవిని ఎత్తుకొనే సమయంలో స్త్రీల గొంతు ప్రత్యేకంగా పాడుతూ రాగాలాపన చేస్తారు. అన్ని వాద్యాలు మ్రోగుతుంటాయి.

వందనంబు సభవారికి మా
వందనంబు సభవారికీ ॥వంద॥

మాయెందు తప్పులుదిద్దు వారికి మా
వందనంబు సభవారికీ ॥వంద॥

అందముగ గోవిందుని చరితము
నందముగ మీరందరూ భజించెదరు ॥వంద॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కవులా గ్రథాములకు శాస్త్రి పండితులు
వాగ్జనులకు బేపండితులకు ॥వంద॥

11. బంగారక్క ప్రవేశ ఘట్టం

తర్వాత కొద్దిసేపు వాద్యాల్ని మ్రోగించే పురుషులలో ఒకరు ఇలా అంటాడు

ఈ సభనుగూర్చి యావన్మందికి నమస్కారము. ఈ నాటకానికి ఎవరొస్తారయ్యా ముందుగా తూర్పునాటి చిన్నది- ఒకే పుట్టుబడి అయిన చిన్నది[38] బంగారక్క పేరుగలది- నున్నగా తలదువ్వుకొని- కొప్పునిండా సన్నమల్లెలు ముడుచుకొని, చీరవిడచి రవిక తొడుక్కొని, రవిక యిడిచి చీరకట్టుకొని, ఆభరణమైన నగలు పెట్టుకోని కండ్లకు కాటుక పెట్టుకోని పండ్లకు దాచ్చిని పూసుకొని, రెండు పిర్లసందున కుంకుమా బొట్టు పెట్టుకోని ఆ బంగారక్క అనే కాంతసాకే వాళ్ల ఆడబిడ్డ యట్లావస్తుందంటే అని బొమ్మను తెరపైకి తీస్తుండగా తప్పెట మాత్రమే

"జెగ్ జెగ్ జెగ్
జెగ్ జెగ్ జెగ్
జెగ్ జెగ్ జెగ్" అని వాయిస్తుండగా బంగారక్క బొమ్మను తెరపై ఆడిస్తుంటారు.

తర్వాత తప్పెటని తీసివేసి తొక్కుడు చెక్క హార్మోనియం మద్దెల వాయిస్తుండగా బంగారక్క వర్ణన అందాన్ని గూర్చి ఇలా సభకు పరిచయం చేస్తారు.

గజిబిజి గూడముగిజగానిగూడము
చింతపండద బోలుచెలియన కొప్పు
పాపెన గుగ్గిళ్లు పల్లేరుకాయలు
పనుకాకు డబ్బులే పనతీనీపండ్లు
సంత సొరకాయలు సరి కొలిమిలిత్తులే
సకియా సన్నులు అందురు బంగారందురూ
యిందు ముఖులు చక్కదనమునన్ను
సభకు రమ్మందురే తడుబడి బంగారక్క

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కొంతసేపు బొమ్మనాడించి, బంగారక్క పాటపాడుతుండగా మిగిలినవారు వంతపాడుతారు. శృంగారమంతా వలకబోసినట్లు కన్పించేది పాట

"తాలనేనమ్మ విరహము తాలనే విరహము
అమ్మనే తాలనేనమ్మ కొత్తగానాన మేనత్తడిబలమాయె
పడకింటిలోపుల సామన్నశయ్యపై
అడవికాచిన విదమలలాయె విరహము ॥అమ్మ॥
కొత్తగా నానమే వత్తాడి బలమాయె"

బంగారక్క : ఇంత జనంలో నా మొగుణ్ణి ఎలా పిలిచేది ! ఆరుమంది పిల్లలు పుట్టారు. నేనంతనేనే ఆయనంత ఆయనే లోలోపల చేసుకొన్నాం. సరే అరుస్తా ఓరిగందోడి రారా ! రెడ్లు పిలుస్తున్నారు ! ఈ వూరిసీల్లు తాగి వళ్లంతా దురద లోపలాదురద రారా !

అయిన వెంటనే తప్పెట 'జెగ్ జెగ్ జెగ్' అనే గతిలో వాయిస్తారు. వెంటనే తెరపైకి గందోడిగాడు జుట్టుపోలిగాడు- కేతిగాడు అనే బొమ్మలు ప్రవేశం చేస్తాయి.

బంగారక్క పాట

రారా గందోడిరాపోలేరస్వామి
కట్టువంటి కాళ్లసేతులు
మిటుపోక చక్కని చాలా
పిల్లు జుట్టు దువ్వుకోని
పొలిమేర దయ్యమువతె ॥రారా॥

తెల్లని తిరనాముదిద్ది
అల్లనల్లన జోగొట్టుదు
చిన్నగానూ తరువులిడుచు ॥రారా॥

అంటు గందోడిగాని బంగారక్క సంభాషణ జరుపుతారు. ఈ సంభాషణంతా వచ్చి బూతులతోను, శృంగారపరంగా సాగుతుంది. పురుషుని మర్మాంగం బొమ్మకు తయారుచేసి బంగారక్క బొమ్మకు బ్యాటరీ అంటూ చూపించటం జరిగిన తరువాత ఆ గ్రామంలోని పెద్దల్ని పేరుపేరున పొగిడి కాపుల్ని గూర్చి ఇలా పొగడుతారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'కాపులు కలిగి వుండేనే కాపురము సేయనేతురా
కాపతులకు బాపతులకు వేల్పులకు
కాపేర కన్ను' అన్నట్టుగా

అని కొద్దిసేపు వాద్యాలు ప్రమోగించి ఆరోజు ఆడబోయే 'ఆట' ను గూర్చి కథ మొదలుపెడతారు. లంకాదహనం, అదే సమయంలో ముందు కథఅంతా బంగారక్క గందోడిగాని సంభాషణలో చెప్పి ఆ కథకనుగుణంగా బొమ్మల్ని ప్రవేశపెడతారు. అప్పటినుంచి స్త్రీబొమ్మలు స్త్రీలు, పురుషుల బొమ్మలు పురుషులు, మాటలు పాటలు పద్యాలు చెపుతూ ఉంటారు. ఇలాంటి కథల్లో రావణ సీత సంవాదం ఇలా వుంది.

12. రావణుడు-సీత సంవాదం

రామాయణంలో 'లంకాదహనం' ఆట ఆడించే సమయంలో కథకనుగుణంగా సన్నివేశాను గుణంగా మన కళ్ళకు కట్టినట్లు చూపిస్తారు. అశోకవనంలో సీతను బంధించి, రావణుడు సీత దగ్గర కొచ్చి ఆమెతో మాట్లాడే విదానం

రావణుడు-పాట

పొందుగోరి వచ్చినానే మందగామన
సీత మందగామన పొందుగా మాట్లాడరావే ఇందువదనా
అందుకుంద వేళనన్ను పొందురాలేద సీత కూడరాదేమి
బహు సుందరాంగి కన్నులెత్తి సూడరాదే
లోలాచ్చివంటి కన్నెలోకమంతై
యీ వలయమంత వెతకిన వక్కాతె లేదె
ముచ్చకంటి రామచ్చున ముట్టులేర
వారొచ్చి లంక చేరలేరు

మాట : వలపులుకులుకుచున్నవి. సింగంబులు బుంగపలుకుచు, జిక్కావలెనె నసికంబులు లాడుచున్నవి. మన్మథాకారుల మదలింపుచున్నవి. నీ ప్రేమ భిక్షపెట్టి నన్ను కృతార్థుని చేయరాదేమె నాయట్టి వానికి భార్యగా వుండిన నిన్నిట్లు వుండనిత్తునా నేమరిసెప్పెద వినుము,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చినిగిన యీ మైలు సీరగట్టుగనేల
గనత కూలమ్ములు గట్టుకొనుము
వుపవాసములు డస్సి నొగికూసింపనేల
సరసాన్నపానములు చెవులగొనుము
కటినోర్వి సమయించికందికుందగనేల
మృదుళయ్యపై కనులార నిదురించు
అట్టవిపిచేరి ఒక పేద మానవుండు
వనిది బందించి చనుదెంచినను జయించి
నిన్నుగొని పోవునను మాట వగనీళ్ళమాట

మాట : సీతా గనకనక వస్తువాహనములచేత నీ చెలువందనాతో పడి తూగును. ఈ తలవని పలుకులు పలుకక నన్నుకలియుము. నిన్ను రతుల తేలించెద

సీత : పాపాత్మా నీవునా పతిడాగురించి
ఈపురిరంకలోన నన్ను చెరబట్టి
పటుహార రాక్షసబాకులు నన్ను
రనభీషనమొలైన నారాముబావముల పైబడి
లంకపై బారనిడరావ వా నీలావు
శ్రీరాములావు నీవె చూచెదగాన వేయేలచెప్పు
నిందతో దామునెదరించినను
కొండతో తూగుర మారుతునిచందు
మదహస్తితోదోమ మారొ్గనకంచు
దుదిటితో కాత్య మిందయైపగిది
శ్రీ కర్పూతో యేన కంచుతో జోగి
ధడతో విప్రుండు తనికలో వేర
వగలంక మేలచు వుచ్చెతపునీవు
సకలలోకమలెల్ల సామిరాగవుడు
నీ మాట మర్దించి నీరూపు మనచి
నన్నుతోడ్కొని పోదురు నమ్ము మింతకూ
ఏమిరా పాపాత్మ నిలువలేనను నీ మాటలాను
తగునా పాపాత్మ నోటికడ్డములేక

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఏటికినీ కొవ్వుమాటలాడెదెవేలరా
పాపాత్మ నీచా కొలతల వలె నీమదిలోన
నిన్నుచూచి పల్కెదవేల పాపాత్మా

సీత : ఓరి రావనా అసత్యపోసనా, నన్ను యీపురంబున తెచ్చునదే మహ గర్వంబని గర్వించినావా నీ పుత్ర మిత్రకళత్ర గాత్రయుతంబుగా నాశంబగు నీపని కదలక పొగడవా నన్ను తెచ్చినీవు బ్రతుకుదువాదృష్టా సకలలోకపాపిష్టా

13. జానపద విలువలు

1. మనిషి తోలుతో చేయబడ్డబొమ్మ (తోలు తిత్తి) మనిషికి ప్రతీక 'తోలు బొమ్మ'
2. భగవంతుడు 'సూత్రధారి' అతడు ఆడించినట్టుగామనం ఆడుతున్నాం భగవంతుని ప్రతీక బొమ్మలనాడించే సూత్రధారి (భాగవతార్)
3. తెర-మనిషికి-దైవానికి నడుమవున్న 'మాయకు' ప్రతీక.

14. కళాకారులు

నిమ్మలకుంట తోలుబొమ్మల బృందం

ధర్మవరం తాలూకా - అనంతపురం జిల్లా

పురుషులు - 40
స్త్రీలు - 20
పిల్లలు - 30
కుటుంబాలు - సుమారు పది
బొమ్మలాట బండ్లు - 3

వృత్తి: వ్యవసాయపుపనులు చేయటం - బొమ్మలు తయారుచేయటం. ఇటీవల ప్రభుత్వం వారిచే సొసైటీ ఏర్పాటు చేసుకొని బొమ్మలు తయారుచేసి అమ్మటం కుటుంబ నియంత్రణకు సంబంధించిన బొమ్మల్ని తయారుచేసి ప్రోగ్రాములు ఇవ్వటం.

ఒక్కొక్క తోలు బొమ్మలాటకు ఖర్చు సుమారుగా రెండు వందల నుంచీ మూడు వందల వరకు అడుగుతారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

4. జంతువులాటలు

1. ఎలుగుబంటి ఆట

ఎలుగుబంటిని అడవిలోనుంచి పట్టితెచ్చి దానికి కొన్ని భంగిమలు నేర్పించి పొట్టకడుపు కొంటారు. నమస్కారము చేసే భంగిమ, పొర్లు దండాలు (ఫల్టీలు) చేపిస్తారు. ఇల్లుల్లూ తిరుగుతూ ప్రతి ఇంటిదగ్గరా ఇలాంటి భంగిములు చేపిస్తారు. అ జంతువు వెంట్రుకలు చిన్న పిల్లలకు మొలత్రాటికి కడతారు. అలా కడితే భయపడరని జానపదుల నమ్మకం. ఇంకా చిన్న పిల్లలు భయపడకుండా ఎలుగుబంటిపై కూర్చోపెట్టి త్రిప్పుతారు. నోరు లేని జంతువు. ఇలాంటి భంగిమలు చేపిస్తూ పొట్టపోసుకొని జీవనం సాగిస్తున్నారు. చాటను ఎలుగుబంటి లాగా తయారుచేసుకొని కంబళిని శరీరపై కప్పుకొని పురుషుడు ఎలుగుబంటిలాగా వంగుతూ నడుస్తూ ఎలుగుబంటిని అనుకరిస్తూ పండగ సమయాల్లో వేషం వేస్తూ ఉంటారు.

2. కోతులాట

జానపదులు జంతువులకు విద్యలు నేర్పి వాటిద్వారాపొట్టపోసు కొంటారు. కోతిని అలంకరణచేసి దానికి నమస్కారముచేసే భంగిమ పొర్లుదండాలు చేసే అభినయం పశువుల కాపరికి ఎలావెళ్ళాలంటే ప్రక్కనుండే కట్టెను మెడపై పెట్టుకొని నడవటం, అన్ని ఒక్కొటికి నోటితో జానపదుడు చెప్తుంటే ఆ నోరులేని కోతి అన్నింటికి అభినయాత్మకంగా చూపెడుతుంది. చివరికి డబ్బు ఇస్తున్నపుడు అందరి దగ్గరకెళ్ళి తీసుకొనిరావటం చూడవచ్చు. కోతి చనిపోయినపుడు ఇంటింట దగ్గరకు ఎత్తుకొని వస్తూ (కుంకుమ, బండారు వేసుకొని) పైకం వసూలుచేసుకొని పూడ్చిపెట్టివస్తారు. ఇది ఈనాటికీ ఈ ప్రాంతంలో ఆచరణలో ఉంది.

3. గంగిరెద్దు లాట

జానపదులు పశుపక్షాదులకు సైతం, ఆటపాటల్ని నేర్పించి, వాటితో పొట్టగడుపుకోవటం వుంది. అందులో గంగిరెద్దులాట ఒకటి పశువులకు విద్యలు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నేర్పి వీటితో అనేక రకాలైన భంగిమల్ని చూపించి జానపదులు పొట్టగడుపు కొంటారు. పశువులు పుట్టినపుడు గోపురము దగ్గర 'నాలుక' లాగా పుట్టటం, తోక భాగంలో నాలుకలాగా పుట్టటం, ఒరిగేవట. అలాంటి పశువుల్ని దూడలప్పుడు రైతులు గంగిరెద్దులవాండ్లకు దానంగా ఇచ్చేవారు. ఆ చిన్న దూడకు విద్యలు నేర్పేవారు, ముఖ్యంగా తల ఆడించటం (వూపటం) ముందరి కాళ్ళు రెండు నేలపై మోకాలిపై వుంచటం. ఒక్కొక్క కాలిని ఒక్కొక్కసారి పైకి తీస్తూ మరలా అదే విధంగా వుంచటం దీన్నే 'పండరి భజన' అంటారు ఒక మనిషి రెండు తొడలపై ఎద్దు నాలుగు కాళ్ళను వుంచుకోవటం. ఎద్దు ఎగవూపిరి పట్టేలా నేర్పించటం.

ఈ భంగిమల్నిటినీ జానపదుడు వాయించే మేళానికి, డోలుకనుగుణంగా ఆ గంగిరెద్దులు చూపిస్తాయి. మేళంలో రాగాలాపనచేస్తారు ఆ రాగం అర్థమైనట్టుగా గంగిరెద్దు తలూపుతుంది[39] మేళంలో కళ్యాణి, మోహన్ శ్రీరాగాలు యెక్కువగా పాడుతారు. ఈ రాగాల కనుగుణంగా డోలు వాయిస్తారు.

మేళంలో వినిపించే శబ్దాలిలా వుంటాయి.

తూ - తు తు తూ
తూ
తు తు తూ త్ తూ
తు తు తూత్తూ
తు తు త్ తూత్

గరుడస్తంభంలో దీపం వెలిగించి (దానప్పలుపయోగించేది) గంటను కొడతారు. గణగణ మనే శబ్దం పుడుతుంది. డోలుగతులిలావుంటాయి.

తక తక
తకదింతకధిం
తక తకధిం
తకధిం
తకతోం

డోలు కుడి ఎడమల పైపున రెండు చేతులతో వాయిస్తారు అలావాయిస్తు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

న్నపుడు తలనూపటం ఆడించటం అనేకంగా జరిగిపోతూ వుంటుంది. మేళం వూదే వ్యక్తి మేళాన్ని నోటిలో వుంచుకొని పెదవులపై నిలిపి గాలినూదుతూ రెండు చేతు వేళ్ళను మేళానికుండే రంధ్రాలపై ఆడిస్తూ గుండ్రాకారంగా మేళాన్ని త్రిప్పటం, గుక్క తిప్పుకోవటం తలనూపటం వుంటాయి.

మొదటిగా గ్రామంలోని జనమంతా వచ్చి నేలపైకూర్చొన్న వెంటనే ఈ గరుడస్తంభం చుట్టూ గంగిరెద్దున్ని త్రిప్పుతారు. ఈ ఎద్దులకు రాముడు లక్ష్మణుడు-సీత అనిపేరుపెట్టి పిలుస్తారు. సీతకు ఆవును ఎన్నుకొంటారు.

లక్ష్మణున్ని పిలిపించి పందరి భజన అడుగులు వేయిస్తారు. ఆ ఎద్దు మేళం, డోలు గతుల కనుగుణంగా రెండు కాళ్ళను మోకాళ్ళపై నిలిపి ఒక్కొక్కసారి ఒక్కొక్క కాలిని పైకితీస్తూ ముడుచుకొంటూ వుంటుంది. కాళ్ళకు గజ్జెలు కట్టి ఉండటంవల్లా ఆ గజ్జెలసవ్వడే గంగిరెద్దు నృత్యానికి శ్రుతి. తర్వాత గ్రామస్థుల్ని పొగడటం రామున్ని (ఎద్దు) పిలవటం అది మేళంలోని రాగాన్ని వింటున్నట్లుగా తలవూపుతుంది. తర్వాత పిల్లల్ని వరుసగా కూర్చోపెట్టి రామునితో ఒక్కొక్కరి భుజంపై కాలుమోపుతూ వారిని తొక్కకుండా వెళుతుంది. అపుడు మేళం డోలు, వాయిస్తూవుంటారు. తర్వాత ఒకరు నేలపై రెండు కాళ్ళను ముడుచుకొని కూర్చొని ఎద్దును పిలిచి రెండుకాళ్ళను ఒకసారి, నాలుగుకాళ్ళను ఒకసారి తన కాళ్ళపై పెట్టుకొంటారు. నాలుగుకాళ్ళను పెట్టినపుడు ముందరి కాలిని దొమ్మలపై పెట్టుకొని మేళం పడతాడు. అపుడు ఎద్దుపైకి కిందికి వూగుతుంది. ఇలా ఇంత బరువుగల ఎద్దు జానపదునిపై ఎక్కినపుడు అతనికి ఏమిజరగదు అలా ఆనోరు లేని పశువు అలాంటి భంగిమ నేర్పించటంలో నేర్పరితనాన్ని వుపయోగిస్తారు.

చివరిగా సీతారాములపెళ్ళి జరిపిస్తారు రాముడు (ఎద్దు) పక్షాన ఒకరు సీత పక్షాన ఒకరు రంగంలో ప్రవేశిస్తారు మాములు పెళ్ళికి కావలసిన సామగ్రి నంతా అడిగి ఇప్పించుకొంటాడు. సీత రామున్ని నల్లనివాడు, దోనికడుపు అని అంటుందని సీత పక్షాన వుండే మనిషి చెప్తాడు. అపుడు అలిగి దూరంగా పారి పోతుంది మరలా సీత తండ్రిని రాముని తండ్రి గడ్డం పట్టుకొని ఇలా అడుగు తాడు

పిల్లనీ మామ
బిడ్డనీ మామ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పెళ్ళి చెయిమామ
పెళ్ళి చేయిమామ
పెళ్ళి చేయ్యిమామ

అని గడ్డం పట్టుకొని వంగి అడుగుతాడు. తర్వాత రెండు చేతులు దోసిలిపట్టు వక్కాకు ఇస్తానంటాడు. అతడు చేయిపడితే రెండు కాళ్ళను దోసిట్లో పెట్టడానికి ప్రయత్నిస్తాడు. అతడు తప్పుకొంటాడు. ఒరే సీతను నేనే లాక్కొళ్ళతాను నీవు తప్పుకో అని రాముని తండ్రి సీత (ఆవు) కుండే తాడును పట్టుకొని ఇలా అంటాడు.

"అమ్మా సీతమ్మ ఎప్పటికైనా అత్తవారిల్లే చేరాలి. పుట్టిల్లు పనికిరాదు. లక్షణంగ రామునితో పెల్లిచేసుకో -అని లేవగా ఆ ఆవు అతని వెంట పోటానికి లేస్తుండగా ఇంతలో సీత తండ్రి

"నువుపోతే నాకన్నంపెట్టేవారు లేరుతల్లో
నువుపోతే నేబాయిలోపడి చస్తాను తల్లో" అంటూ గట్టిగా ఏడుస్తాడు.

తర్వాత ఒప్పించుకొని రామున్ని పిలిపిస్తారు. పెళ్ళిచేయటానికి సీతమ్మ వస్తూవేరే వూరిదారి పడ్తాడు. ఏమయ్యా అనిఅడిగితే నేను ఇంకోవూర్లో నా కూతురిని స్తావని చెప్పాను అంటాడు. తర్వాత రామున్ని సీత పక్క పక్కలో పండుకొ నేలా చేస్తారు. జానపదులు కుంకుమ బండారు పెట్టి సీతారాముల పెళ్ళి ఆ గంగి రెద్దులకు చేస్తారు. మేళం డోలు మంగళ గాన విషయంగా వాయిస్తారు. మరుసటి రోజు ఇంటింటికిపెళ్ళి అడుక్కొంటారు. గంగిరెద్దులు కూడా ఇంటికింటికి వెల్తాయి. రామునికి, లక్ష్మణికి వేషాలు కొమ్ములకు గుడ్డలు చుట్టి రంగురంగులతో అలం కరిస్తారు.[40] పై భాగంపై కొన్నిగుడ్డలు సంచుల్లాగా కుట్టివేస్తారు. మొగతాడు గంటలు అన్ని కడ్తారు. సీత (ఆవు)కు నడుముపై చీరలు వేస్తారు. బండారు. బొట్టు పెడ్తారు.

4. పాము-ముంగిసాట

జానపదులు పొట్టగడుపుకొనేందుకు విషసర్పాల్ని కూడా పట్టితెచ్చి కొన్ని భంగిమలు నేర్పుతారు వాటిలో 'పాము' ముఖ్యము. రకరకాల పాములు పట్టి కోరలుపీకి బుట్టలో బంధించి తిండి పెడుతూ తాను తిండి తింటాడు. నడిబజార్లో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గ్రామస్థులందరూ కూడటానికి ముందుగా డోలును వాయిస్తాడు. అందరూ గుమిగూడతారు. వెంటనే అందరికీ నమస్కారము చేస్తూ రకరకాలు మాటలు అంటుండగా ఒక్కొక్క మాటకు డోలు ఒక్కసారి వాయిస్తాడు. ఆ మాటలు మామూలు మాటలైనా లయాత్మకంగా ఉంటాయి. నాగస్వరము, బుర్ర వాయిస్తూ పామును బయటికి రప్పించి పడగనువిప్పిస్తాడు బుస్సుమంటూ ఆ పాము పడగతో అలఅలా తలత్రిప్పుతూ ఊగుతుంది. తర్వాత ముంగిసను పామును వదలిపోట్లాట పెట్టిస్తాడు. రెండు పెనవేసుకొని పొర్లుదండాలు చేస్తాయి. తర్వాత రెంటింటిని బంధిస్తాడు. ఎన్నోమంత్రాలు వేసి చిన్న పిల్లవాన్ని నోరుకోసి రక్తాన్ని బయటికి మన కళ్ళ ఎదురుగా వచ్చేలా చేస్తాడు. గుమిగూడిన జానపదులు డబ్బులిస్తూ లేదా గింజలు పెడ్తే వెళ్ళిపోతారు. రకరకల మాటలతో అందర్నీ ఆకట్టుకొంటాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

5. పగటివేషాలు

1. అర్ధనారీశ్వరుడు

శివుని రూపాన్ని ముఖంపై ఒకప్రక్క, స్త్రీరూపాన్ని (పార్వతి) ఇంకో ప్రక్క అలంకరిస్తారు. ముక్కుసగభాగంపై గుడ్డను తలమీదుగా అడ్డంగా కడతారు. ఒకకాలికి చీర, ఒకచేతికి గాజులు, ఇంకోచేతికి ఇంకోకాలికి పురుషుల అలంకరణ, తొడ భాగంలో పులిచర్మం ధరిస్తారు. తలపై గంగికోసం స్త్రీ బొమ్మనుంచి వెంట్రుకలో ఉంచుకొంటారు. ఆ బొమ్మనోటివెంబడి నీరు వచ్చే విధంగా అమర్చుతారు. కావల్సినపుడు ఒకచేత్తో నడుము భాగంలో అమర్చుతారు. నడుము భాగంలో అమర్చుకొన్న నీటి తిత్తిద్వారా వాటిని బయటికి పోనిస్తారు. ఇలా పండుగ దినాల్లో వేసుకొని లేదా ఇల్లిల్లూ తిరుగుతూ ఇద్దరు ముగ్గురు వెంటవస్తూ హార్మోనియం శ్రుతి తోనూ, తాళాల గతులలోనూ శివ పార్వతుల సంబంధమైన కథను తెలియచేస్తూ ఉంటారు. స్త్రీ రూపాన్ని కొద్దిసేపు పురుషరూపాన్ని కొద్దిసేపు తెరను మారుస్తూ స్త్రీ పురుష భంగిమలను అభినయిస్తూ వుంటారు.

2. కాటికాపరి

కాటికాపరి కులంవాళ్ళు ఏడాదికొకమారు ఇల్లిల్లూ తిరుగుతూ భిక్షాటన చేస్తారు. తలకుకిరీటం లాంటిది వెనక భాగానుంచుకొని రకరకాల గుడ్డలు ధరించి చేతిలో చెక్కతో చేయబడ్డగంటను పట్టుకొని ప్రతి ఇంటి ముంగిట కూర్చొని గంటను వాయిస్తూ లయాత్మకంగా మాటలు పాటలవలె పాడుతూ వుంటారు. ఇవన్నీ వారి భాషలో శివసంబంధమైన విషయాల్ని తెలియచేస్తూ వుంటాయి. ఇటీవల కాలంలో ఏడాది కొకమారు కూడా రావటం మానేశారు[41]

3. దొమ్మరాట

డొమ్మరి కులంవారు ఆడే ఆట 'దొమ్మరాట' ఐదారుమంది కలిసి వుంటారు. చిన్నపిల్లలు మొదలు పెద్దలదాకా అందరూ ఆటలోపాల్గొంటారు. స్త్రీలు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కూడా పాల్గొంటారు. పొట్టకూటి కోసం ఆడే ఆట సర్కస్ లాంటింది. డోలువాద్యాన్ని ఉపయోగిస్తారు మొదటిగా డోలును వివిధగతుల్లో వాయిస్తారు. పల్లెలోని జనమంతా గుమిగూడిన వెంటనే ఆట మొదలవుతుంది. మొదటిగా చిన్నపిల్లలు పల్టీలుకొట్టటం నేలపై తలను వంచి శరీరమంతాకిందపటటం తార్వాత తలవంచకుండా మనిషి గాలిలోనే గిర్రున తిరిగి నిలబడటం ఒకేసారి రెండు మూడుసార్లు తిరుగుతూ యదాస్థానానికి రావటం రెండుచేతులను నేలపై మోపి కొద్ది దూరం నడచివెళ్ళటం స్త్రీలు శరీరాన్ని విల్లులాగా వీలున్నంతవరకు వంచి రకరకాల విన్యాసాలు చూపించటం.

చిన్నపిల్లలు గుండ్రాకారంగా వుండే ఇనుపకడ్డీలలో పరుగెత్తుకొని వచ్చి తలను దూర్చి పల్టీకొడతారు. దీన్నే 'కప్పదూరు' అంటారు. అదే ఇనుపకడ్డీ. రెండు మూడుచోట్ల నిప్పుఅంటించి మండుతున్న కడ్డీలలో కప్పదూరు[42] పోస్తారు, ఇనుపకట్టీలను పొట్టపై నుంచి వంచటం, అలాగే కంటిలో వుంచుకొని వంచటం గొంతుకింద వుంచుకొని వంచటం. తార్వాత వెదురు బొంగను (సుమారు పది మూరలు పొడవు కల్గిది) చేత్తో పట్టుకొని దానిపై చిన్న పిల్లవాన్ని పొట్టపై నుంచుకొని రెండుచేతులను వాదలి 'బ్యాలెన్సు'గా పట్టుకోవటం ఇలాంటి భంగిమలు ప్రాణానికి తెగించి ప్రాణం కోసం (పొట్టకూటికోసం) చేస్తుంటారు. చూసేవారికి ఆశ్చర్యాన్ని ఒక్కొక్కసారి గుండెలు పగిలిపోయినంతగా అనిపిస్తాయి.

పై భంగిమలుచేసేటపుడు డోలును ఇలావాయిస్తూ ఉంటారు.

డుబు డుబ్
డుబు డుబ్
డుబు డుబ్
డుబు డుబ్

వీరు సంచార జీవులు తమ ఆటను అన్ని గ్రామాలకు వెళ్ళి చూపిస్తుంటారు.

4, పులివేషం

పులులులాగా అలంకరించుకొని తప్పెట వాద్యానికనుగుణంగా వేసే భంగిమలు పండగల్లో ఈ నాటికీ చూడవచ్చు. మోహరం, ఉగాది దసరా వేడుకల్లో 'పులివేషం' తప్పనిసరిగా చూడవచ్చు. కళ్ళు చెదిరిపోయేరంగులు,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శరీరమంతా పులుల సారలుంటాయి. సెడ్డీ మాత్రం మర్మాంగానికి వేసుకొంటారు. ఇక మిగిలిన భాగమంతా పులిపారలు రంగులతో వేస్తారు. తలకు విగ్గు లాంటిది పులితలను ధరిస్తారు. వెనకవైపు తోక పైకివంచబడి వుంటుంది. నోటిలో నిమ్మకాయను పండ్ల సహాయంతో పట్టుకొంటారు. రెండుచేతులు, కాళ్ళను, పులిలాగా నేలపై భంగిమలకు నడకలను చూపిస్తారు. తప్పెటలో పులి అడుగు 'అనే కోపును ఇలావాయిస్తారు. దీనికనుగుణంగా అడుగులు వేస్తుంటారు

జెగ్ జెగ్ జెగ్నకన్
జెగ్ జెగ్ జెగ్నకన్
జెగ్ జెగ్ జెగ్నకన్
జెగ్ జెగ్ జెగ్నకన్

5. పోతేషికం

పోతేషికాలు మోహరం (పీర్లపండగ) పండుగలో తప్పనిసరిగా వేస్తారు. ప్రతి పల్లెలోనూ ఈనాటికీ మనం చూడవచ్చు. కాళ్ళకు గజ్జెలుకట్టుకొని యర్ర సెడ్డీతొడుక్కొని తెల్లటి పంచె సెకల్‌కట్టు కట్టుకొని, దీనిపై సెడ్డీగజ్జెలు కడతారు. ముఖానికి బొట్లు రంగు రంగులవి పెట్టుకొని, వేపమండలను తలకు రుమాలుగా అమర్చు కొంటారు. తప్పెటలో పులిఅడుగు, గుండంకోపు వాయిస్తుండగా వాటి కనుగుణంగా అడుగువేస్తుంటాడు.

పులిఅడుగు : జెగ్ జెగ్ జెగ్నకన్
గుండంకోపు : జెగ్నకన్ జెగ్నకన్
జెగ్నకన్ జెగ్నకన్

పోతేషికానికి మెడకు ఇనుపకడ్డీని తగిలించి దానికి కట్టెను చెక్కి ఇంకొ కరుపట్టుకొంటారు. అతడుకూడా అవే భంగిమలలో అనుసరిస్తూవుంటాడు. ఐస్కీలు[43] పోయటం శరీరంలోని అవయాలను ఏ విధంగనైనా ఆడిస్తూ వుంటారు. బాగా తాగికూడా ఆడతారు.

6. బారకట్టేసికం

ఐదుఏడు సంవత్సరాల నడుమవయస్సున్న పిల్లవానికి శరీరంపై గుడ్డలు లేకుండా చేసి నులకమంచంపై వెళ్ళకిల పండబెట్టికాళ్ళు చేతులుకట్టుతారు. 'మర్మాంగచుట్టూ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చూరులోదాచి పెట్టిన తలవెంట్రుకల్ని దట్టంగా కప్పుతారు. 'మర్మాంగం' కనిపించే విధంగా జాగ్రత్తపడతారు ఒకరు పూజారిలాగా రుమాలుచుట్టి నామంపెట్టి పంచెకట్టుకొని చేతిలో నిప్పులున్న మూగటి పుట్టుని మంచాన్ని నలుగురు ఎత్తుకొని గుంపులో వుండేస్త్రీల దగ్గరకు వెళ్ళి మంచానికి ముందు భాగంలో వుండేవారు దించి 'మర్మాంగం' వారికి కనిపించే విధంగా చూపెడుతారు. పూజారి నిప్పులున్నమూగట్లో ఎండుమిరపకాయల్ని వెంటుకల్ని వేసి, మర్మాంగం చుట్టూ తిప్పి ఆ పొగను గుంపులోటి స్త్రీలపక్క తిప్పుతాడు. అందరూ గొల్లున నవ్వుతూ మిరపకాయల కారంతో దగ్గటం, కళ్ళలోనీరు రావటం వుంటుంది. వెంటనే మంచాన్నెత్తుకొని ఇంకో గుంపులో వుండేవారిదగ్గర కెళ్ళటం ఆలా తిరుగుతూ వుండటం చేస్తారు. తర్వాత మంచాన్ని ఇంటికి తెచ్చి పిల్లవాన్ని విడిపించటం వుంటుంది

7. బూరుబూరు సుంకలమ్మ

'శక్తికి నిదర్శనం సుంకలమ్మ. స్త్రీరూపంగా బొమ్మను తయారుచేసుకొని, గంపలో పెట్టుకొని వేపమండలు, గాజులు బండారు పెట్టిస్త్రీలు నెత్తినెత్తుకొని చిన్న 'ఉరుము'ను బూర్‌బూర్ మంటూ వాయిస్తూ పురుషుడు కొరడా (పెట్టకోలి) ను పట్టుకొని లంగాను ధరించి నడుముకు గజ్జెలు కట్టుకొని ముందర వస్తుంటాడు. అలా ప్రతి కూడలి దగ్గర బొమ్మను దింపి ఇల్లిల్లూ తిరగుతూ అడుక్కొంటూ పొట్టగడుపుకొంటున్నారు. కొరడా 'ఫెళఫెళ' మని తన వీపుకు కొట్టుకొంటాడు. చేతినుంచి రక్తాన్ని చుక్కచుక్కలుగా కారుస్తాడు. అది చూడలేక ఇంటిలోని వారు వెంటనే బిక్షము పెట్టటం పంపించటం జరుగుతుంది. శరీరమంతా రక్తపు మరకలతోనే వుంటాడు. అలా ప్రతి నెలకు రెండునెలలకొకసారి ఊరూర తిరుగుతూ 'సుంకలమ్మ' దేవతలను వూరేగిస్తూ వుంటారు. ఉరుము ఇలా వాయిస్తారు.

బూర్ బూర్ బూర్
బూర్ బూర్ బూర్
బూర్ బూర్ బూర్
బూర్ బూర్ బూర్

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

8. బుడబుడక్కలవారు

బుడబుడక (డమరుకంకంటె చిన్నది) అనే వాద్యాన్ని కుడిచేతిలో పట్టుకొని, నల్లని గొడుగు పట్టుకొని నల్లనికోటు, దానిపై రకరకాల చీరలు, మెడలో పూసల దండలు, పంచెను ధరించి నుదుట బండారు బొట్టుపెట్టి, తెల్లవారు జామున్నే గ్రామమంతా తిరుగుతారు ఆ బుడబుడక నుంచి తనే వాయిస్తూ ఆశబ్దాలకను గుణంగా మంచి చెడ్డలు జరుగబోయే దినాల్లో సంగతులను (భవిష్యత్తు) తెలియ చేస్తుంటారు. అలా గ్రామమంతా తిరిగి తెల్లవారిన తర్వాత ప్రతి ఇంటిదగ్గర కొచ్చి అడుగొంటారు. వీరిపై నమ్మకమెక్కువ జానపదులకు వీరు వస్తే గ్రామానికి మంచిదని భావిస్తారు. అందుకు భిక్షమేస్తూ పంపిస్తారు. బుడ బుడక నుంచి పుట్టే ధ్వనులుఇలా వుంటాయి

ఆరడుక్
యరడుక్
వురడుక్
బుర్లడుక్
డురడుక్[44]

బుడబుడక్కవార్ని చూస్తూపిల్లలు భయపడుతూ వుంటారు. వీరికి భవిష్యత్తు ఇలా తెల్సుకొంటారని వారే చెప్తారు. శ్మశానంలో (వడికోల్లే) శకునపక్షిద్వారా అర్థరాత్రి సమయాలలో భవిష్యత్తును తెల్సుకొని గ్రామాల్లో చెప్తారని అంటారు. శకునపక్షిభాష వీరికి మాత్రమే తెల్సునట. వీరిని చూడగానే ఎవరైన కనిపెడ తారు. వాద్యం మ్రోగే మ్రోతను పట్టివారు భవిష్యత్తును శకునపక్షిద్వారా వూహించి చెప్తారట. 'బుడబుడక'ను మాత్రం తెల్లవారు జామునుంచి పొద్దుపుట్టే వరకు వాయిస్తారు తర్వాత ప్రతి ఇంటిదగ్గర వాయిస్తూఉంటారు లయాత్మక మైన మాటలు అంటూ వుంటారు. కొద్దిసేపు వాద్యాన్ని మ్రోగించటం, కొద్దిసేపు మాటలు లయాత్మకంగా చెప్పటం ఉంటుంది వీరు చెప్పేమాటలపై జానపదులకు నమ్మకమెక్కువ వీరు సంచార జీవులు అపుడపుడు గ్రామాలు తిరుగుతూపోతూ ఉంటారు.

9. రామలక్ష్మణులు-రావణుడు

రామలక్ష్మణులిద్దరూ, రావణాసురుని లాగా ఒకరు అలకరించుకొని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆయుదాలు ధరించి రావణుడు ఒక ప్రక్క రామలక్ష్మణులు ఇంకో ప్రక్క ఎదురు బదురుగా నిలబడతారు. ప్రక్కన హార్మోనియం శ్రుతివాయిస్తుండగా మాటలు పాటలు-పద్యాలు పాడుతూ యుద్ధ రంగంలాగా ప్రతి ఇంటి దగ్గరా యుద్ధంచేస్తూ వెళుతూ ఉంటారు. ఉగాదిపండగ, మోహరం (పీర్ల పండగ) పండగల్లో తప్పనిసరిగ వేస్తూ ఉంటారు. రావణుడుపది తలలు నకలీవి తయారుచేసుకొని ధరిస్తారు గ్రామంలోకి వారికి ఆ అలంకరణ పట్ల ఆసక్తితో చూస్తూవారివెంబడి పోతుంటారు

ఇంకా కొద్దిమంది సంచారా జీవులుపొట్టకూటికోసం రకరకాల పురాణ పాత్రలను రోజుకొకసారి అలంకరణ చేసుకొని పట్టణాలలో అడుక్కొంటూ వుంటున్నారు.

10. గొల్ల కాపర్లు

జానపదులు పండగల సందార్భాల్లో సల్లడం తొడుక్కొని కంబళి భుజంపై వేసుకొని, వుత్తపయ్యతో కట్టెను చేతపట్టుకొని. తలకు చీరను రుమాలు కట్టుకొని, ఒక్క మీసం కుండమస్సితో జంపుగా తీసుకోని కుడితినీరును 'కుండలో' బెట్టు కొని, కొన్ని గుడ్డపేలికలు దాంట్లో వుంచుకొని గుంపుగా వుండే స్త్రీ పురుషుల దగ్గర కెళ్ళి వేషం వేసుకొన్న వారికి వరసఅయిన స్త్రీ పురుషుల దగ్గరకెళ్ళటం అపుడు

"దా దా టుర్ టర్
కెవ్ కెవ్ కెవ్"

అంటూ వెళ్ళటం వారుపరుగెత్తుతూ వుంటారు. ముసలివాళ్ళ దగ్గర కెళ్ళి పురుషున్ని "దా దా మేకలమీదికి మేకపోతు లేక అరసి మొత్తుకుంటున్నాయి" అంటూ ఈడ్చుకొని వస్తారు. అందరూ బాగా నవ్వుతూ ఉంటారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పాదసూచికలు

1. ఈ వంశస్థులు పెద్దమ్మ కాపులు
2. స్త్రీ మర్మాంగాన్ని చెప్తారు
3. సాదును మూత్రం అంటారు
4. జమిడిక రూపాంతరం
5. వాద్యం మ్రోగటానికి వీలుగా వుండటానికి
6. అమ్మవారు-అట్లమ్మ-అమ్మయ్య-ఆటలమ్మ-పెద్దమ్మయ్య-నల్లలమ్మ
7. ఈ మండలంలో తిప్పుకొనిపోయింది అని వాడుక
8. మేకపోతు-గొర్రి-పొట్టి-కోడి-దున్నపోతు (ఎనుపోతు)
9. ఇలా వరాన్ని అడిగే ఆచారం సుగాలీలలో కూడా వుంది. ఇది ఇంకా ఆసక్తికరంగ వుంది. వీరు మేకపోతును బలియిస్తారు. మేకపోతులను అలాగే 'గొర్లపిల్లల' గూటికింద వుంచి వారంరోజులు భజనచేస్తారు. అపుడు వారిభాషలో పాటలు (చూ. అధ్యాయం -4 - సుగాలి పాటలు) పాడుతూ తట్టనాదం చేస్తారు. వారంరోజుల తర్వాత తలను పూజించి వరం అడుగుతారు. అపుడు వరమిస్తే ఆ ఏడాదంతా పంటలు బాగా పండుతాయని నమ్ముతారు. లేదా వరమియ్యకపోతే మరలా దేవర చేస్తారు. భక్తితో సుగాలీలు ఈనాటికీ చేసే దేవర 'తండాల' లలో చూడవచ్చు.
10. చూ చిగిచర్ల కృష్ణారెడ్డి-గ్రామీణసంస్కృతి (అనంతపురం జిల్లా జానపద గేయాలు) పొలిపాటలు
11. ఆషాఢశుద్ధ ఏకాదశి - తొలిఏకాదశి - దుక్కులేకాదశి-ఇత్తనాలేకాదశి
12. స్వాధీనం
13. హెచ్చరిక
14. వృద్ధి-అయ్యవారు అనే పదాలు ఈ మండలంలో వాడే మాండలికాలు
15. సంగీతంలో అది తాళంలాంటిదిది. అంటే అప్రదక్షిణ మార్గాల్లో తిరుగుతూ ఎదురుబదురుగా పరస్పరం కట్టెలతో కోపువేయటం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

16. టక్‌టక్ - టుక్ అనే శబ్దాలు చేయటాన్ని తాల్చటం అంటారు వెలుద్ది రెండు కట్టెల్ని అడ్డంగా పట్టుకొని వుంటాడు. లోవుద్దిరెండు కట్టెల్ని టకటక మని కొట్టుకొని టుక్ మని వెలుద్ది కట్టెలపై కొడతాడు దీన్ని తాల్చడం అంటారు
17. దీన్ని కుప్పటికట్టి అంటారు
18. గణనాథ
19. పెనుకొండకు పదిమైళ్ళ దూరం (శనీశ్వరదేవున్ని పూజచేస్తారు) నవగ్రహాలు
20. ఇది జానపద వైద్యం
21. పెళ్ళిళ్ళ సమయంలో బియ్యాన్ని 'సేసబ్రాలు' పోస్తారు· ఆలాంటిదే జాడి
22. అందుకే వీరిని చిత్తూరుప్రాంతంలో మల్లయ్యకుక్కలు అనిపిలుస్తారు.
23. తరుముకొని-వెంబడించటం
24. తాళభజన -'చిరతలభజన'-చెక్కభజన-చేతులభజన
25. నారాయణదాసు -శ్రీపాండురంగబృందావన సంకీర్తనలు
26. రతి అంటే స్త్రీపురుషల సంగమం అనే అర్థంకాదు మనిషికి ఏమైనా గాలిచేష్ట తగిలినపుడు (దయ్యం పట్టినపుడు) అర్థరాత్రి సమయంలో మూడు త్రోవలు కలిసేచోటున ముగ్గుపిండితో రకరకాలుగా గీతలు పోస్తారు. నిమ్మపండు బూడిదతో బాగా పోస్తారు. దీన్నే 'రతి' పోయటం అంటారు. కానీ ఇక్కడ బాగా ఆవుపేడతో అలికి ముగ్గుపిండితో అందమైన 'ముగ్గు' పోసి దానిపైజ్యోతిని తయారుచేసి ఉంచుతారు.
27. గుజ్జిం సర్వయ్య చౌడమ్మపదాలు -(పుట-)
28. గుజ్జిం సర్వయ్య చౌడమ్మపదాలు (పుట-2)
29. గుజ్జిం సర్వయ్య చౌడమ్మపదాలు (పుట-7-8)
30. గుజ్జిం సర్వయ్య చౌడమ్మపదాలు (పుట-22-23)
31. గుజ్జిం సర్వయ్య చౌడమ్మపదాలు (పుట-28-30)
32. గుజ్జిం సర్వయ్య చౌడమ్మపదాలు (పుట-49-50)
33. గుజ్జిం సర్వయ్య చౌడమ్మపదాలు (పుట-7071)
34. -పూనకం
35. చూ. వివరాలకు కేతిగాడు బంగారక్క సంభాషణ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

36. ఈ శ్లోకంలో తప్పులున్నాయి. కాని నేను సవరించటానికి ప్రయత్నపూర్వకంగానే ప్రయత్నించలేదు. వాళ్ళు ఎలా పాడు కొంటున్నారో అలాగే వుంచటం జరిగింది.

37. గణనాథ

38. బోయ కులంలో ఒక వంశం

39. ఏమిరా గంగిరెద్దులాగా అలా తలూపుతున్నావు

40. ఏమి గంగిరెద్దులా ఆముస్తాబు

41. ఖలిజేపల్లి లక్ష్మికాంతం కాటికాపరి వర్ణన 'హరిశ్చంద్రనాటకంలో' కల్లకు కట్టినట్లు వర్ణించారు.

42. కప్పదూరు: గ్రామాల్లో బావుల్లో ఈత ఈదుతారు. కప్పలు తలను ముందుకువంచి కాళ్ళను వెనక్కి చాపుకొని నీటిలో దూకుతాయి. అదే మాదిరిగా ఈతాడే సమయంలో ఎత్తునుంచీ నీటిలోకి అలాగే దూకుతారు. నీటిలో రకరకాల విన్యాసాలు చేస్తారు. నీటిలో మునగటం కాళ్ళుచేతులతో కొట్టటం, పల్టీలు కొట్టటం, నీటిలో అనేక రకాల శరీర అవయవాల చలనంచేస్తారు.

43. బస్కీలు: శరీరాన్ని వంచటం నేలపై కూర్చొని కుడికాలును ఎడమ చేతిని పైకెత్తటం ఒక్కొసారి చాపటం తర్వాత ఎడమకాలును చాపటం కుడిచేతిని పైకెత్తటం మరలా లేవటం ఇలా ఒక్కసారిచేస్తే బస్కీ అంటారు.

44. మహేశ్వర సూత్రాలలాంటివిగా వినిపిస్తాయి. వర్ణాలు దమరుక ధ్వనుల్లో అంతరిస్తాయని ఊహించటం వెనుకకూడా ఈ జానపద జీవితనేపథ్యం ఉందనిపిస్తుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నాల్గవ అధ్యాయం

నాగరిక ఛ్ఛాయలు కల్గిన జానపద నృత్యాలు

అ. జానపద నృత్య నిర్వచనం :

'Folk dance is a dance done by the folk' అని నిర్వచించటం చాలా సులభం. ఇంతకన్నా సులభంగా జానపద నృత్యాన్ని నిర్వచించలేం కాని అసలు సమస్య 'Folk' అంటే ఏమిటో నిర్వచించటంలో ఉంది. ముఖ్యంగా Alan Dundes అనే జానపద విజ్ఞాన పరిశోధకుడు Flok అంటే ఇలా నిర్వచించాడు. 'Alan Dundes tells us that 'The folk' are any group of people "who share at least one common factor." Immediately we get into trouble it we consider a group whose common denominator is a non-flok dance from. For example, if a classical ballet company comprises a folk. Its dance, by this logic, is folk dance clearly no folklorist would find that conclusion tenable. Neitheir would the ballet Company. The ballet company would admit, however that much of Their choreography, many of Their steps, and several of their story themes are based on or inspired by flok dance what do they mean by folk dance? they mean "National" dance and/or "ricial" dance and they usually mean the "Unrefined" dances of European peasants.[1]

జానపదులంటే సమానమైన సాంస్కృతిక ధర్మాల్ని జనసమూహమని అంగీకరిస్తే వారి నృత్యరీతులే జానపదనృత్యాలని నిర్వచించాలి. ఇలా నిర్వచిస్తే జానపదం కాని నృత్యమేమిటి? అనే ప్రశ్నకు సమాధానం చెప్పవలసి వస్తుంది. ఉదాహరణకు సురభినాటక 'కంపెనీ ఉంది. అందులో పనిచేసే కళాకారులు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దాదాపు సమానమైన సాంస్కృతిక నేపథ్యమున్నవారు. అలా గని వార్ని జానపదులని మనమన్నా వారే ఒప్పుకోరు, కానీ వారి నాటకాల్లో జానపదాంశాలు చాలా ఉండవచ్చు. ఉదాహరణకు తోలు బొమ్మలాట ఉంది. దీనికి ఈనాడు ప్రభుత్వం వారు శిక్షణ కేంద్రం ఏర్పాటుచేసి శిక్షితులైన ఉపాధ్యాయుల ద్వారానే వాటిని ప్రజలకు నేర్పించారనుకొందాం అప్పటికీ అది జానపదనృత్యం కాదు. అందుకే జానపద నృత్యానికి దేశీయత, జాతీయత, అసంస్కృతత్వం మౌళికమైన ధర్మాలని డండస్ స్పష్టం చేశాడు. కూచిపూడి నాట్యాన్ని జానపద నృత్యంగా అంగీకరిస్తామా, అంగీకరించం అసలు ఆ కళాకారులే అంగీకరించరు. బృంద నృత్యరీతి, అడుగులు వేయటం, అడుగులు వేసే పద్ధతులు, ఇతి వృత్తాలు వీటిలో జానపదంశాలు కూచిపూడి నాట్యసంప్రదాయంలో కనిపించినా అది కేవలం జానపద నృత్యం కాదు.[2]

ఆ. సంప్రదాయ నృత్యం-జానపద నృత్యం

జాతీయ తెగకు సంబంధించిన అసంస్కృతమైన నృత్యాలు జానపద నృత్యాలు కావచ్చని కొందరంటారు[3] యూరప్‌లోని గ్రామీణుల్ని దృష్టిలో ఉంచుకొని చెప్పిందది.

In Asia we find dance forms that, in ethnoclassifications, are not folk dance but that are traditional as opposed to innovative, Such as Gagaku, and whose choreographers are lost in the pages of time and are even imputed to be mythical beings. They would reject the idia of nocation as the criterion to divide folk and Classic forms because often the most highly polished Performers of classic dance forms do not make dance a vocation. For example, the classical dances of java have, until recently, been performed only by the aristocracy or those attached to the royal house and they danced for pious as well as artistic motives. On the other hand, throughout Asia ther are traveling companies of Performers who make their living from dancing. Their work is not considered a classical art, but it is considered a folk form, for example the Burmese Traveling Troupes.[4]

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆసియా ఖండంలో ఈ నిర్వచనం ఎంతవరకు సరిపోతుందన్న విష యంగా కొంత ఆలోచించాలి. గగాకు తెగలో ఆ తెగకు సంబంధించిన సాహిత్య మంతా పోయింది. పురాణాలే వారికి ఇతి వృత్తాలయ్యాయి. ఆ తెగవారికి నృత్యం వృత్తికాదు. జావాలో సంప్రదాయ నృత్యాలున్నాయి. వాటిని చేసేవారు రాజ కుటుంబీకులు. అయిన రాజాశ్రయమున్న సంపన్న కళాకారులు. వారు జానపదులు కారు. కానీ అవి జానపద నృత్యాలే. ఇక బర్మాలో నృత్యాన్ని ఆధారంగా పొట్టపోసుకొనే సంచార జీవులున్నారు. వాళ్ళ నృత్యాల్లో శాస్త్రీయ లక్షణాలున్న వాటిని జానపద నృత్యాలుగానే పరిగణిస్తారు.

ఇండియాలో కూడా సాంఘికంగా జానపదులైన వాళ్ళు శాస్త్రీయ నృత్యా లకే నాగరికులైన వాళ్ళు తోలుబొమ్మలాట వారు తమ జీవితాన్ని ప్రదర్శించ కుండా రామాయణ కథల్ని ప్రదర్శిస్తున్నారు అలాగే నాగరికమైన ఈనాటి సినిమాల్లో నృత్యమంతా జానపదీయం, అంటే నృత్యాన్ని వృత్తిగా కలిగి వుండటం, కలిగి వుండ పోవటమనేది జానపద నృత్యాన్ని నిర్వచించటానికి పనికిరావన్నమాట. ఈ సందర్భంలో **Joann wheller keallinohomoku'** ఇలా అంటున్నాడు. **"For Asia it seems that the major distriction between folk dance and art dance is the degree of recognition and prestige awarded to the dance from by the national governament.** [5]

ఈ అంశం చాలా ప్రధానమైంది ప్రభుత్వం ఆదరిస్తే శిష్టమవుతోంది. నిరాదరిస్తే జానపదమవుతోంది. అందుకే మాన్యాలు పొందిన భరతనాట్యం. కూచిపూడి మొ॥ ఆరాధనా నృత్యాలు శిష్ట నృత్యాలుగా నాగరిక వర్గాల్లో మాత్రం మిగిలి వున్నాయి.

ఇ. ఆదిమజాతి నృత్యం-జానపద నృత్యం కాదా :

Curt Sachs అనే విమర్శకుడు ఇలా అంటున్నాడు. **Primitive dance is not folk dance for example, Claimed that folk dance fits on an evolutionary continuum, midway between primitive and civilized dance, and its presence in the contemporary world is a kind of living relic.** [6]

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

Arnold Hoskell tells us the distinction is that primitive dance is communal and segregated by sex whereas folk dance is characterized by couples dancing with partners of the opposite sex.[7]

పై అభిప్రాయాన్ని గమనిస్తే ఆదిమజాతి నృత్యాలకు నాగరిక నృత్యాల మధ్యలో జానపద నృత్యమందని అంగీకరించాలి. అంతే కాకుండా ఆదిమ నృత్యం గత జీవితాన్ని ప్రతిబింబిస్తుంటే, జానపద నృత్యంలో అది ప్రధమంగా కనిపించటం లేదు స్త్రీ పురుషులు విడివిడిగా ఆడటం, కలిసి ఆడటం, అన్నది కూడా జానపద నృత్యాన్ని నిర్వచించటానికి పనికిరాదు. కొంతమంది అమెరికన్లు జనప్రియ నృత్యాన్ని కూడా జానపద నృత్యం కన్నా భిన్నంగా అంగీకరిస్తున్నారు." Popular dance is nonritual, nonprofessional, unself-conscious, anonymously choreographed, and usually performed by couples of the Opposite sex."[8] ఈ నిర్వచనం కూడా జానపద నృత్యాన్ని ఎలా వేరు చేయాలో చెప్పడంలేదు.

ఈ. దేశీయ నృత్యం - జానపద నృత్యం :

ఇంకా కొంతమంది ప్రాంతీయ నృత్యమన్న పేరిట వెర్నాకులర్ డ్యాన్స్‌ని జానపద నృత్యమని పిలుస్తున్నారు[9] జాజ్ నృత్యాన్ని వాళ్ళు ప్రాంతీయ నృత్యమంటున్నారు. మరి కొందరి అభిప్రాయం ప్రకారం ఇది జనప్రియ నృత్యం. ఏమైనా జాజ్ నృత్యం కూడా జానపదీయమైందే.

ఉ. జానపద విజ్ఞానం జానపద నృత్యం :

అలన్ దండస్ పై పద్ధతిలో కాకుండా జానపద విజ్ఞానంలో చేరగల్గిన అంశాలన్నింటిని ఒక పట్టికలో ఇచ్చాడు దానిలో నృత్యంతో సంబంధమున్న భాగాలు ఇలా ఉన్నాయి. "Folklore eucludes myths, legends, folktales, jokes, proverbs, riddles, chants, charms blessings curses, Oaths, insults, retorts tauts, teases, tongue twisting and greeting and loave taking formulas. It also includes folk costume, folk dance (and mine) folk art folk belief (or superstition) folk medicine, folk instrumental music folk

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

songs, folk speech, folk similies, folk metophory and names. This list provides a sampling of the forms of folklore. It does not include all the forms These materiale and the study of them are both referred to as folklore. To avaid confussion it might better to use the term folklore for the materials and the them folkloristice for the study of the materils. డండస్ పట్టికలో చేరని మౌళిక జానపదాంశమే ఇంత విస్తృతమైన పట్టిక నిచ్చి కూడా ఆయన జానపద విజ్ఞానంలో ఈ అంశాల సేకరణ విశ్లేషణ సూత్రీకరణ ఇవన్నీ భాగమే అన్నాడు.

ఊ. జానపద నృత్యంలో - రెండు దశలు :

జానపద నృత్యాన్ని జానపద సంగీతాన్ని రెండు దశలు కల్గిందిగా హేర్‌బర్గర్ గుర్తించాడు.[10] వాటిని ఆయన ప్రాథమిక దశ ద్వితీయదశ అని పేరు పెట్టాడు ప్రథమ దశలో ఇవి ఒక సమూహ జీవితంలో అవి భాజ్యంగా వున్న అంశమని, రెండవ దశలో విభక్తమై కేవలం ఆసక్తి వున్న కొందరి చేతుల్లా కళారూపంగా మిగిలిపోతుందని చెప్పారు.[11] ఈ భేదాన్ని గుర్తించటం జానపద నృత్యాన్ని అతి సూక్ష్మంగా నిర్వహించటానికి సహాయపడుతుంది. అంటే ప్రాథమిక దశలో నృత్యసంగీతాలు నేర్చుకోబడనవి కావు. రెండవ దశలో నేర్చుకోబడుతున్నాయి ఇపుడు నృత్యాల్లో ఈ రెంటిలో ఏ దశ కన్పిస్తుందో చూడాలి, సహజంగా చూసి నేర్చుకోడం ఉంది, కొన్ని సందర్భాల్లో నేర్పించటం ఉంది. ఈ విషయాన్ని ఆలన్‌దండస్ గుర్తించాడు.[12] అంటే జానపద నృత్యంలో ఈ రెండు దశలూ ఉన్నాయనే అర్థం. దీన్ని గురించి జాన్ పీ-ర్ కిలినోహామోకు ఇలా అంటున్నాడు.[13]

ప్రథమ దశ - మౌఖికం :- In any case, the method of transmission for first existence folk dance is compareble to an oral tradition in depending upon a one to-one relationship between the transmitter and the receives.

ద్వితీయదశ-అభ్యాస్తం :- Second existence folk dance, as Hoerburger points, out is more fixed or less dynamic. It is usually excerpted from the dramatic context and is not a part

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

of a larger complex that requires oral transmission. But insofor as it is often a recreative process through how to-do-it manuals, and by mnemonic aids and natation sistems used by the dance leader.

అందువల్లా జానపద నృత్యాల్లో ప్రాథమిక దశ కూడా అక్కడక్కడా ప్రాచీనతకు చిహ్నంగా కన్పిస్తుంది.

ఋ. జానపద నృత్య నిర్వచనం :-

పై అంశాలన్నింటిని దృష్టిలో ఉంచుకొని Joannwheeler Kaalino-homoku ఇలా జానపద నృత్యాన్ని నిర్వచిస్తున్నాడు.[14]

"A vernaculal dance form performed in elther its first or second existence as part of the little tradition within the great tradition of a given society. It Is understond that dance is an affective mode of exprossion which requires both time and space. It employs motor behavior In redundant patterns which are closely linked to the definitive features of musicality.

జానపద నృత్యం ఒక సంఘానికి చెందిన విశిష్ట సంప్రదాయాన్ని కానీ అందులో భాగమైన విలక్షణమైన సంప్రదాయాన్ని కానీ జీర్ణించుకొన్న ప్రాంతీయ నృత్యం. అవి ప్రాథమిక ద్వితీయ దశల్లో ఏ దశలోనైనా ఉండ వచ్చు. ఈ నృత్యానికి ప్రధానమైన లక్షణం భావ వ్యక్తీకృతి రసవ్యంజకత, నిర్దిష్ట దేశకాలాలు గీతాత్మకమైన అనుగుణమైన భౌతికమైన ఇంద్రియాల క్రమ చలనం. ఇది కూడా కేవలం ప్రాయోగికమైన నిర్వచనం మాత్రమే. ఒక జాతి కున్న సంప్రదాయాల్లో విశిష్టమేదో విలక్షణమేదో గుర్తించటం చాలా క్లిష్టమైన పని ఉదాహరణకు చోడిగాని కలాపం విలక్షణ మనుకుంటే లంకాదహనం విశిష్ట మనుకోవాలి. కానీ అందులోనే మైరావణ చరిత్ర ఉంది. అది విలక్షమైన అంశం అంటే ఈ రెండు అంశాలు కూడా ఒక జాతి జీవితంలో కలిసే వుంటాయని అర్థం. అయినా పై నిర్వచనాన్ని ఆధారంగా జానపద నృత్య లక్షణాలను ఇంత వరకు చర్చించటం జరిగింది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఋా. భారతీయ నృత్య కళావిశిష్టత

భారతదేశంలో అనేక తెగలున్నాయి. ఒక్కొక్క తెగకు ఒక్కొక్క నృత్యం ఉంది. కోలాటం లాంటి నృత్యాలు కొన్నింటిని మాత్రం అన్ని తెగల వారు నేర్చుకొంటున్నారు. కూచిపూడి నృత్యం జానపద నృత్యం ద్వారా ప్రభావం పొందిన శిష్ట నృత్యాలుగానే మిగిలినవి. జానపద నృత్యాలు జానపద నృత్యాలుగానూ, గిరిజన నృత్యాలు గిరిజన నృత్యాలుగానూ చిరస్థాయిగా నిలిచి పోతాయి. దీనికి భారతదేశ సాంస్కృతిక చరిత్ర కారణమని ప్రొజష్ బెనర్జి అభిప్రాయ పడ్డారు.

The very existence of folk-dance implies a certain complexity of development in the social order; and also even by its name, implies a distinction based more or less roughly on this complexity, whereby the ruder arts of the less cultureld members of society are distInguished from the more sophisticated arts of the educated classes.[15]

ఈ దృష్టితో జానపద నృత్యాన్ని ఇలా నిర్వచిస్తున్నాడు. "We may say that folk-dancing Is that dancing which has developed among the peasantry, and is maintained by them in a fluid tradition without the aid of the proffessional dancer, teacher or artists; and is not at least in its particular from, observed and practlsed in towns on the stage, or in the ball-room.[16]

గ్రామీణ జీవితంలో పుట్టి పెరిగి ధారావాహికంగా ఏ నృత్యశైలి ప్రవహిస్తూ వుంటుందో అది జానపద నృత్యం. దీన్ని నేర్చుకోవడానికి వృత్తి కళాకారుల శిక్షణ అవసరం లేదు. ప్రత్యేకంగా గురువు అక్కరలేదు. నగర జీవితంలో ఏ రంగంలోనూ ఈ నృత్యాలు కనిపించవు. ఈ నిర్వచనంలో సాధక బాధకాలు ఇలా వున్నాయి. గ్రామీణ జీవితంలో పుట్టటం మార్పులు రావటం, గురువు అక్కరలేకుండా పోవటం, గ్రామీణ జీవితంలో పుట్టి నగర వాతావరణంలో పెరుగుతున్నా, మార్పులు వస్తున్నా నృత్యాన్ని (విద్య) నేర్చుకోవటానికి గురువు అవసరం. గురువు లేకుండా నృత్యవిద్య ఎలా అబ్బుతుందని ప్రశ్న రావచ్చు. ఇలాంటి సాధకబాధకాలతో కూడుకొన్నది జానపద నృత్యం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

౫. నృత్యవికాసం - జానపద నృత్య నిర్వచనం :

శిష్ట జానపద గిరిజన నృత్యాలను మూడింటిని వేరు చేస్తూ ప్రొజెష్‌బెనర్జీ ఇలా అంటున్నాడు. "Unlike classical dance, folk-dance was made for the sheer pleasure of the performers and not for the entertainment of the public. While the primitive and aboriginal dancing was nothing but a spontaneous and emotional rhythmic expression preparatory to a ritual or battle. Folk-dance, with the progress of civilisation, has developed from aboriginal dancing and this less primitive form of dance discards much of the spontaneity, crudeness and the occasional Indecency of the other. Nevertheless' primitive dance was the foundation of folk-daance and folk-dance was the foundation of the refined forms. Refined when degenerates re-enters the category of folk-dance, just as folk-dance with culture and development ascends to that of refined dance.[17]

ఈ భేద పరిగణన చాలా సూక్ష్మంగానూ అర్థవంతంగానూ ఉంది. ఆదిమ నృత్యాలే జానపద నృత్యాలకు, జానపద నృత్యాలే శిష్టనృత్యాలకు మూలమని గుర్తించటంతోపాటుగా శిష్టనృత్యం అపభ్రష్టమైతే, జానపద నృత్యమవుతుందని జానపద నృత్యాలే సంస్కృతీ అభివృద్ధితోపాటుగా సంస్కరింపబడి శిష్టనృత్యాలవుతాయి అని ఆయన అభిప్రాయపడ్డాడు.

శిష్టనృత్యం రంగస్థలంపై ప్రదర్శించేటపుడు రసభావ ప్రధానంగా ఉంటుంది జానపద నృత్యం అకృత్రిమంగా మౌలికంగా వుంటుంది. మానవుడు నాగరికుడు కాగా వాడిలో వివేకం పెరిగి సహజస్పందం తగ్గిపోయి భావాన్ని యథాతథంగా బాహాటంగా ప్రదర్శించటానికి సిగ్గుపడతాడు. భావానికి ఏదో ఒక అడుగు జతకూడనిదే ప్రదర్శించడు. ఆ దృష్టితో చిన్నపిల్లలు స్వేచ్ఛగా ఎగిరి గంతులు వేయటంలాంటిది. గిరిజన నృత్యం 'డ్రిల్లు' టీచరు ముందు చేసే 'ఎక్సర్‌సైజు' లాంటిది. శాస్త్రీయ నృత్యం అసలు గిరిజన నృత్యాలతో పోల్చి చూస్తే జానపద నృత్యంతో కొన్ని సందర్భాల్లోనైనా కృత్రిమత కన్పిస్తుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దీనికి కారణం జానపద నృత్యాలలో శిష్టనృత్య అపభ్రష్ట రూపాలు కావడం (కూచిపూడి)

జానపద నృత్యానికి మరో లక్షణం అది జాతికి దర్పణంగా ఉండటం. ఒక జాతి మనుషుల స్వభావం కళాసంస్కృతి స్వచ్ఛత సామాజిక చరిత్ర ఆచార వ్యవహారాలు తెగల వీక్షణతలు అన్నీ కన్పించే నృత్యమే జానపద నృత్యం.

భారతదేశంలోని జానపద నృత్యాలలో మరో ప్రత్యేకత ఇలా ఉంది. ఇతర దేశాలలో శిష్టనృత్యాలలో కనిపించే తాత్వికనేపథనం జానపద నృత్యంలో కన్పించదు. కానీ భారతదేశంలో తత్వనేపథ్య విషయంలో జానపద శిష్ట అన్న భేదాలు కన్పించటం లేదు.

కూచిపూడిని భరతనాట్యాన్ని పోల్చి చూస్తే ఈ విషయం బాగా తెలుస్తుంది. భరతనాట్యంలో కన్నా కూచిపూడిలో ఉన్న అభినయ ప్రాధాన్యం దేశీయమైన సంస్కృతి సంప్రదాయం భాగవత తత్వదృష్టిని బాగా ప్రదర్శిస్తారు.

భారతదేశంలో జానపద నృత్యానికి మరో లక్షణం ఇలా వుంది. ప్రకృతితో ప్రత్యక్ష సంబంధం. ఉదాహరణకు పాచ్య పాశ్చాత్య నృతరీతుల్లోనే ఆయా ప్రదేశాల నైసర్గిక పరిస్థితుల ప్రభావం కనిపిస్తోందని బెనర్జీలాంటివారు ఇలా తెలియజేస్తున్నారు.

"This influence of natural environment on the movements of the dance is perhaps to some extent responsible for the difference between the energetrc activity of the dance of the west, with ite genarally exhilarating climate; and the gentler swaying movements of that of the East with its heavy atmosphere drained by the hot sun of all incentive to physical energy.[18] ఆయన ఒక ఉదాహరణ చూపించాడు. మణిపూర్ ప్రాంతంలో ఎక్కడ చూచిన భయంకరమైన అరణ్యాలు కన్పిస్తాయి. గాలివానల బెడద విపరీతం. చెట్లు భయంకరంగా ఊగిపోతూ వ్రేళ్ళతోసహా పైకి లేచి పోవటం చాలా సహజం. మణిపూరి నృత్యంలో ఈ ప్రాకృతి భీభత్యాన్ని ప్రతీ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కరించే అభినయ మొకటుంటి. నాట్యంచేస్తూ వున్నట్టుండి నటులు క్రిందికి కూలబడతారు. నడుముకు పై భాగాన్ని చేతులు పైకి సాపి అతివేగంగా ఆడిస్తారు.[19]

జానపద నృత్యం కొన్ని సాంఘిక మత సంబంధమైన కార్యకలాపాలకు సంబంధించిన చేష్టలను ముద్రాల రూపంలోనూ, గతుల రూపంలోనూ ప్రదర్శి స్తుంది. నాట్యమాడే వారి సంఖ్య కూడా జానపద జీవిత విలువలతో ముడిపడే వుంటుంది. అందుకే ఉదయశంకర్ ప్రతిభారతీయుడు ఒక నృత్యకళాకారుడే అన్నాడు.[20] ఈనాటికీ ప్రతిభారతీయుడూ జానపదుడే. జానపదుడికి శ్రుతిలయ జ్ఞానాలు పుట్టుకతోనే వస్తాయి. జానపదులు వాయించే వాద్యాలు కూడా అతి సులభంగా చేర్చుకోగలుగుతారు పాడే రాగాలు అంతే.

పాశ్చాత్య దేశాల్లో నాట్యాలు మతంచేత చాలా తక్కువగా ప్రభావితమైన దన్న విషయం ముందే సూచింపబడింది భారతదేశంలో నృత్యం మతంతో అని వార్యంగా ముడిపడింది. అందుకే పురాణేతిహాసాలు వస్తువులతో సంబంధమున్న నృత్యాలే ఎక్కువ. ఆదిమజాతి నృత్యాలు స్త్రీ పురుషులు ఇద్దరూ పాల్గొంటారు. స్త్రీకి కొన్ని బాధ్యతలు స్త్రీ పురుషులలో కుటుంబ సంఘ జీవితాల్లో అధికారాలూ బాధ్యతల్లో వచ్చిన మార్పుకి సూచనమా అన్నట్లు జానపద నృత్యంలో స్త్రీ పురు షులు కలిసి పాల్గొనటం రానురాను తగ్గిపోవటాన్ని చూడవచ్చు. వారికి వీరికి వేర్వేరుగా ఆటలు పాటలు ఏర్పడటం కూడా జానపద జీవిత విధానంలో స్త్రీ పురు షుల నడుమ ఏర్పడిన శ్రమజీవన సూచిస్తోంది.

ఇూ. దాక్షిణాత్య నృత్యాలు :

ద్రావిడ భాషా సంబంధమున్న తమిళ, మళయాళ, కర్నాటక, కేరళ, ప్రాంతాలలో ప్రచార యత్నంగా వ్యవహరించే దాక్షిణాత్యనృత్యాలతో తెలు గులో కూడా చాలా సన్నిహిత సంబంధాలున్నాయి.

1. తమిళనాడు :- బిందునృత్యం, కరగం, కుమ్మి (కోలాటం)
2. కేరళ :- కథాకళి, పులియన్ల నృత్యం, ఏనేలకండి నృత్యం, ఫల యార్ కలి నృత్యం, మోహ్లాకలి, వెలక్కలి, కోల్ కలియో పిల్లపట్టు, ఒట్టంటుల్లర్ (కుమ్మి)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

3 కర్నాటక : బాలకత్ నృత్యాలు

4. బతకమ్మ, సిద్ధీ, దండారియా నృత్యాలు

కొరవ, కల్లవ, కురిలి, కరణ్ వంటి దేశ దిమ్మరులు బిందు నృత్యాన్ని కర్నాటకలో చేస్తారు. ఆరుగురు వ్యక్తులు వలపన్ని పిట్టల్ని పట్టుకొనే నృత్యాల్ని చూపెడతారు.

కరగ నృత్యంలో సాముగరిడీ లుంటాయి. నాలుగైదు చిన్న కుండలతో ఒకేసారి చమత్కారాలు చేయటం ఈ నృత్యంలో ప్రత్యేకత. కుమ్మి (కోలాటం) అన్ని రాష్ట్రాల్లోనూ వుంది. కొన్ని కోపులు (రకాలు) వేర్వేరుగా ఉన్నప్పటికీ అన్ని రాష్ట్రాల్లోనూ కుమ్మి కోలాటం అనే పేర్లతో సమానంగా పల్లెల్లో ఈనాటికీ చూడవచ్చు.

కథాకళి కేరళలో ప్రాధాన్యం. ఒకే నర్తకుడు స్వయంగా పాడుతూ తానే అభినయిస్తాడు. తోడుగా మద్దెల గంట మ్రోగుతుంది. పులియన్లు అనే వారు పండగ దినాల్లో దేవాలయాల ముందు చేసే నృత్యం పులియన్ల నృత్యం. 'ఇరుల' అనే కొండజాతివారు మృగాలను వేటాడే విషయాన్ని తెలిపేది 'విపేల కరడి' నృత్యం. రామాయణ భారత పురాణాలనుండి కథను గైకొని తప్పెట వాద్యాన్ని కనుగుణంగా 'జనం' పండగలో పులయాలు (హరిజనులు) చేసే నృత్యం పుంయార్ కలి నృత్యం. మంచారు ముస్లిం చేసేది మోప్లాకలి నృత్యం చిన్న కర్రముక్కలు పట్టుకొని వలయాకారంగా తిరుగుతూ కొట్టటం. కేరళ వీర సంప్రదాయాలకు సజీవంగా నిల్చిన నృత్యం 'వెలక్కలి'.

కర్నాటక పంటకోతలోనూ, పండగల్లోనూ 'కుప్కా' అనే పొడుగాటి నల్లని కోటును, తెల్లని తలపాగా ధరించి పురుషులు చేసేది బాలకత్ నృత్యం.

ఆంధ్రప్రదేశ్‌లో దండారియా నృత్యం పురుషులు మాత్రమే చేస్తారు. సిద్దీ నృత్యాల్ని తెలుగునాట కన్పించే ఔత్తరాహ సంప్రదాయంలో వివరించటం జరుగుతుంది.

ఎ. ఔత్తరాహ సంప్రదాయ నృత్యాలు :

అస్సాం :- బగురుంబ నృత్యం, మెయ్‌గెన్‌య్ నృత్యం, బిహునృత్యం ఖొల్ల నృత్యం, వేటనృత్యం, లాహోనృత్యం, నాగానృత్యం మొ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బగురుంబ నృత్యాన్ని సాయంత్రం చేస్తారు ప్రేమ ఉత్సాహ వివశత మహోల్లాస గతులకు ఇది పేరుపొందింది. ఖోదో సంగీతగాన వాద్యాల గానం ఈ నృత్య ఆకర్షణను ద్విగుణీకృతోత్సవం చేస్తుంది. మెయ్‌గెన్‌య్ నృత్యం పంటకోతల నృత్యం. బోదోజాతి వారు పంట కోతల సమయంలో దీన్ని ఆడ తారు. బహునృత్యం మిజోజాతి అతిథులకోసం చేసే నృత్యం వేట నృత్యాన్ని జైతులు అనే కొండజాతివారు చేస్తారు. సుందరంగా చేసే నృత్యాలు లాహోనాగ నృత్యాలు.[21]

మణిపూర్ :- రాసనృత్యం, లయ్‌హరోబి, పుంగ్‌చోల నృత్యం, హెలాయ్‌నృత్యం, లైపోచోంగ నృత్యం, నాగజాతి నృత్యం, ఫైచక్ నృత్యం, సుడిగాలి నృత్యం, టండన్ పెయ్‌బాక్.

మత సంబంధమైంది రాసనృత్యం. శివపార్వతులకు సంబంధించింది లాయ్‌హరోబ. ఒకరుగానీ అంతకంటె ఎక్కువమంది గుమికూడి చేసే బృంద నృత్యమే పుంగ్‌చోల నృత్యం. మానవుని యొక్క సృష్టిగాథ ప్రదర్శన చూపె ట్టేది వైపోచోంగా నృత్యం. రీతిలోనూ, కథావస్తువులలోనూ చాలా విస్తారమైన్ల వైవిధ్యం కలవి నాగజాతి నృత్యాలు సుడిగాలి వేగాన్ని మహావేగంతో తిరుగు చున్న రథచక్రాన్ని అనుకరిస్తూ చేసే కేవలం ఆంగిక చలన నృత్యం ఫైచక్ నృత్యం. ఆలుమగలు చేయిచేయి పట్టుకొని దేవతల్ని ప్రసన్నుల్ని చేసుకోవటాని కనుగుణంగా చేసే నృత్యం టండన్‌ఫెయ్ చోక్ నృత్యం.[22]

ఈశాన్య సరిహద్దు ప్రాంతం :- యాక్ నృత్యం, దుహినృత్యం సంగ్‌తం నృత్యం.

ప్రజల జవసత్వాలకనుగుణంగా వుంటూ ప్రాచీన కథ బీజం కల్గింది. తంద్రిచేత వెళ్ళకొట్టబడటం, జడలబర్రె (దూర్) ఎదురుపడటం వంటి అసాధా రణ అనుభవాన్ని యాక్ నృత్యం ప్రదర్శిస్తుంది. వేటకు సంబంధించింది. దుప్పి నృత్యం. సంగ్‌తం జాతివారు పులులవేటకు బయలుదేరే ముందు సంగ్‌తం నాగులు చేసే పనుల్ని సంగ్‌తం నృత్యం ప్రదర్శిస్తుంది.[23]

డార్జిలింగ్ ప్రాంతం :- లేపాచ్ నృత్యం, పాప్‌థో నృత్యం, లేపాచ్ నృత్యంలో స్త్రీ పురుషులుభయాలూ పాల్గొని నిదానంగా కదలికలు మొదలు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పెడతారు. తర్వాత కదలిక మరింత దృఢతరమౌతుంది. సిక్కిం నృత్యాల్లో పాప్థో నృత్యం ప్రసిద్ధం పాప్థో అంటే 'పాదగతి' అని అర్థం-స్త్రీ పురుషులు ఉభయాలూ వేర్వేరుగా నృత్యం చేస్తూ వర్తులాకారంగా తిరుగుతారు.[24]

హిమాచల్ ప్రదేశ్ :- రాసనృత్యం, ఛతోరి నృత్యం, డంగీ, దీపక్ ఝుంజర్, చంబానృత్యం, పాంగినృత్యం, బన్నినృత్యం, కొరకుక్ నృత్యం, కుమౌన్.

శృంగారానికి సంబంధించింది రాసనృత్యం. స్త్రీ పురుషులు రంగురంగుల బట్టలు ధరించి చేయిచేయి పట్టుకొని మధ్యలోనుండు వాద్యగాళ్ళ చుట్టూ నృత్యం చేస్తారు దంపతులు పాల్గొంటూ చేసే నృత్యం ఛత్రారి నృత్యం. దీన్నే దంగి, దీపక్, ఝుంజర్ అని మూడు రకాలుగా చేస్తారు. స్త్రీ పురుషులు కలిసి ఆడేది చంబానృత్యం చలికాలంలో సంతోషంతో పూర్యాత్రకు వెళ్ళి చేసే నృత్యం పాంగెనృత్యం మత సంబంధమైన సమావేశాలలో స్త్రీ పరుషులు చేయిచేయి పట్టుకొని అర్ధచంద్రాకారంగా తిరుగుతూ చేసేది ఖని నృత్యం. మోకాలితో చలనం ఎక్కువగా చేస్తూ చటుక్కున క్రిందికి క్రంగటం, కాళ్ళు కత్తెరలాగా వెడఃతూ స్త్రీ పురుషులు కలిసిచేసే నృత్యం కొరకున్ నృత్యం. అనేక సాంఘిక వుత్స వాల్లో చేసేది కునకాన్ నృత్యం.[25]

ఊ) ఉత్తరప్రదేశ్ :- బరాదినటి నృత్యం, చౌపలకేదార నృత్యం, పాండవ నృత్యం.

మత సంబంధమైన నృత్యం బరాదినటి నృత్యం యువతీ యువకులు బాగా అలంకరించుకొని రెండు అర్ధచంద్రాకారాలుగా ఏర్పడి గిర్రుగిర్రున తిరుగుతారు. ప్రేమగాధల్ని గానం చేస్తారు. భక్తికి సంబంధించిన నృత్యం చౌపలకేదార నృత్యం. పాండవ నృత్యంలో భారతగాథలుంటాయి. నృత్యగాళ్ళంతా విండ్లు. గదలు పట్టుకొంటారు ద్రౌపదిలాగా ఒక స్త్రీ వుంటుంది.[26]

ఋ) పంజాబ్ :- భాంగ్రానృత్యం, ఝుమర్ నృత్యం, కర్తీ నృత్యం ధమ్సాల్ - పంజాబ్ పురుషులు చేసే జాతీయ సామాజిక నృత్యం 'భాంగ్రా'. రైతుకు సంబంధించింది. ఝుమర్ నృత్యం. పంటకోతల తర్వాత కర్తీలోయలో చేసే నృత్యం 'కర్తీ' చేతులు చేతులు పట్టుకొని వలయాకారంగా ఏర్పడటంతో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆరంభమవుతుంది. స్త్రీలు పాడే అనుసరణ గీతం వేగం పుంజుకొనే కొద్దీ చేతులతో పాదాలతో తాళంవేస్తూ అన్నివైపులా ఊగుతారు. ధమానల్ నృత్యం రానున్న వసంతాన్ని గూర్చి సస్యసమృద్ధిని గూర్చి ఆనందాన్ని ప్రకటిస్తే- కొన్ని భక్తిభావాన్ని ప్రకటిస్తాయి. ఇతి వృత్తాలు మిశ్రితాయి [27]

ఋ) **కాశ్మీర్ :-** కర్జీ నృత్యం, బండానృత్యం, బాలుర నృత్యాలు' గద్దీ నృత్యం స్త్రీలుమాత్రమే గుంపుగా పాట పాడుతూ ఒకరి చేతులొకరు పట్టుకొని ఒకరి చేతినొకరు చరుస్తారు. ఇద్దరిద్దరు కలిసి గిర్రున తిరుగుతారు. అప్పుడప్పుడు రెండు వరసలు ఏర్పడి జంటలుగా దూరివచ్చి ఒకరితో ఒకరు నృత్యం చేసేది 'కర్జీ' - కసరత్తులతో కూడుకొన్నవి బాలుర నృత్యాలు బాలుర మోకరించి సలాం చేయుట, శరీర అవయాల్ని సంచలింప చేయుట ముఖ్యం. గద్దీ నృత్యంలో పిల్లన గ్రోవుల డొళ్ళు వాయిస్తుండగా ప్రశాంతగతుల్లో ప్రారంభమై వేగం పుంజుకొంటుంది. చప్పట్లు కొడతారు. [28]

ౠ) **తూర్పు ప్రాంతం ఒరిస్సా:-** చౌనృత్యం, గరుద్వహన్, మాయాశబరి బృద నృత్యం, కరణ్ నృత్యం జదూర్ నృత్యం.

ఒరిస్సా యొక్క విశిష్ట నృత్యరూపం చౌనృత్యం. కళింగ యుద్ధానికి సంబంధించిన పురాణగాథ నృత్యానికి కేంద్రం. పైక్ నృత్యంలో కర్షకసేవ సభ్యులు పాల్గొంటారు. కిరాతార్జునీయం ఇతివృత్తం. ఖడ్గాలను, డాలును అద్భుతంగా ఉపయోగించే గరుద్వహన్ నృత్యం బృంద నృత్యం మాయాశబరి నృత్యం. శివసంబంధమైంది. మయూర్‌భంజ్‌లోని భూమియాలు చేసేది కరణ్ నృత్యం. భూమియాలు తమదేవుడైన 'బురుబాంగ' ప్రీతికోసం చేసేది జదూర్ నృత్యం. [29]

ఌ) **బెంగాల్ :-** సంతార్ నృత్యం, కీర్తన్, స్త్రీలు చేసే నృత్యం' సంతార్ నృత్యం. అడవుల్లో నివసించే కల్పిత దేవతల్ని ప్రీతి పరచినట్లు భావిస్తారు. కులప్రసక్తి లేకుండా ఆడే నృత్యం కీర్తన్ నృత్యం. [30]

ఎ) **బీహార్ :-** జదూర్ నృత్యం, ఖరియాల నృత్యం, జటియా నృత్యం శృంగారి యువకుడు, కన్య కలిసి పాడుతూ చేసేవి జదూర్ నృత్యం. రాంచి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రాంతంలోని దుర్గమ పర్వతాలలో నివసించే ఖరియాలు చేసే నృత్యాలు ఖరియాల నృత్యాలు. ప్రేమ భావప్రకటన నృత్యగతులు తెల్పేది జటియానృత్యం.[31]

ఏ) మధ్యప్రదేశ్ :- కర్మానృత్యం, కట్‌పుత్లీ నృత్యం, లక్ష్మీజాగర్ నృత్యం, గోండుజాతి ప్రధాన నృత్యం కర్మా. బొమ్మల నృత్య ప్రదర్శనం కట్‌పుత్లీ నృత్యం. లక్ష్మీదేవి విగ్రహాన్ని షేమాల్ వృక్షం క్రింద వుంచి యువతీ యువకులు రాతి సమయంలో నెల రోజులపాటు చేసే నృత్యం లక్ష్మీ సాగర్ నృత్యం. (లక్ష్మీకై మేల్కొని వుండుట).[32]

ఐ) రాజస్థాన్ :- ఝురియా నృత్యం, తీర్‌తల్వార్ నృత్యం, గౌర్ నృత్యం, గరసియాల వలార్ నృత్యం, తేరాతేవీ, కుచ్చియోరి (కీలుగుఱ్ఱం).

ఝురియాలంటే కొయ్యకత్ర అని అర్థం. స్త్రీ పురుషులు వేర్వేరుగా వలయాకారంగా చుట్టుకొని డోలు, సన్నాయి నగారా ధ్వనుల కనుగుణంగా ఉల్లాసం పుట్టిపడేటట్లు నృత్యం చేస్తారు. తీర్‌తల్వార్ నృత్యంలో పురుషులు కత్తులు, విండ్లు అంబులు పట్టుకొని చేస్తారు. వలయాకారంగా చేసే నృత్యం గౌర్ నృత్యం. తేరాతేవీ నృత్యం బృందనృత్యం, ముగ్గురు పురుషులు మాత్రమే కలిసి చేస్తారు.[33]

ఒ) ఉత్తరప్రదేశ్ : కథక్ నృత్యం, రాసలీల. నౌతంకి నృత్యం, అహేరుల నృత్యం, చమార్‌ల నృత్యాలు.

అహేరుల జాతిలో చేసే నృత్యం అహేరుల నృత్యం. కృష్ణుని జననం గూర్చి తెలిపేది చర్మకారులు చేసే హాస్యనృత్యాలు చమార్‌ల నృత్యాలు.[34]

ఓ) పశ్చిమ ప్రాంతం :- సౌరాష్ట్ర-గుజరాత్-మహారాష్ట్ర !- రాసలీల దాండి యారాస నృత్యం, టిప్పని నృత్యం, భక్తి నృత్యాలు, పధర నృత్యాలు, నారికేళ దినసృత్యం, హోలీ నృత్యం, గర్బానృత్యం, దీపకనృత్యం, దీహికళ్ (దహబండి) నృత్యం నక్టానృత్యం, తమాషా నృత్యం, పావడారూపకం, కుంచి గుమ్మెట్ నృత్యం, పంటినృత్యం, దబ్బినృత్యం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శ్రీ కృష్ణుని జీవితగాథలే రాసలీల నృత్యాలు. దాండియా రాసనృత్యంలో నృత్యగాండ్లు మువ్వలుకట్టిన కోలాటపు కర్రలు పట్టుకొని కోలాటమేస్తారు. కోలాటపు కర్రలు ఒకదానిపై ఒకటి కొట్టినపుడల్లా గజ్జెలు గల్లుగల్లున మ్రోగుతుంటాయి. రకరకాలుగా కోలాట మేస్తారు[35] శివునికి సంబంధించిన భక్తి నృత్యాలు పధరనృత్యంలో సముద్రమత్స్య పారిశ్రామికుల జీవితాల్ని తెలియజేసేవి. వలయంగా, అరవలయంగా నృత్యం చేస్తారు. నారికేళ నృత్యం, తొలకరి నృత్యం, దంపతులు చేసేది హోలీనృత్యం, నక్షానృత్యం హాస్యం. శివుని వీరగాథలు తెలిపేది పావడా నృత్యం. పుంగడి ఆటను ఇద్దరు కలసి ఆడతారు. భుజాలపై పాదాలు పట్టుకొని పురుషులు స్త్రీలు వారితో కలిసి నృత్యం చేసేది కుంచి గుమ్మోన్ నృత్యం. పంటలకు సంబంధించిన పనుల్ని చూపించేది పంట నృత్యం.[36]

ఏ. తెలుగునాట కనిపించే ఔత్తరాహ సాంప్రదాయాలు :

అ) సుగాలీ నృత్యం :- ఈ నృత్యాన్ని లంబాడీ, బంజారా, తాండా నృత్యమనీ కూడా పిలుస్తారు. ఆంధ్రప్రదేశ్‌లో గిరిజనులుగానే మిగిలారు. పల్లెలకు దూరంగా కొండల్లో ఇల్లు స్వంతంగా నిర్మించుకొని కట్టెలు కొట్టుకుంటూ అమ్ముతూ జీవనం సాగిస్తున్నారు. కూలీనాలీ చేయటం, వ్యవసాయం చేయటం వీరికి బాగా తెలుసు కష్టించి పనిచేయటం వీరి వృత్తి, పండుగలు పబ్బాలు చాలా సాంప్రదాయ పద్ధతిలో చేస్తారు. స్త్రీలు ప్రత్యేకమైన దుస్తుల్ని ధరిస్తారు. అద్దాలతో కుట్టిన రవిక, పైట, చీర ముక్కలు పొడుగాటి పాగంలు చేతులనిండా ఏనుగు దంతాలతో చేసిన గాజులు, వెంట్రుకలకు రకరకాల పూసలు కాళ్ళకు గజ్జెలు కటుకొని ఉంటారు. అనంతపురం జిల్లా ధర్మవరం మండలంలో వీరి నృత్యం ప్రతి ఏటా 'కామునిపున్నమి' రోజున తప్పనిసరిగా చేస్తారు. కల్లు సారాయి బాగా తాగి స్త్రీలుమాత్రం నృత్యం చేస్తారు.

వీరి నృత్యంలో ముఖ్యంగా చేతుల నూపటం, గుండ్రాకారంగా తిరగటం, ముదుసలులు, యవ్వనంలో వుండే స్త్రీలు నృత్యంలో పాల్గొంటారు. వీరి మధ్యలో లేదా పక్కన ఒక పురుషుడు మాత్రం తప్పెటగతి కొడుతుంటాడు. తప్పెట

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గతుల కనుగుణంగా స్త్రీలు రకరకాల అడుగులు గుండ్రాకారంగా తిరుగుతూ చేస్తారు పాటలు వారి భాషలోనే పాడుతారు.

నృత్యంలో సుమారు 10 మంది పాల్గొంటారు. అందరు సాంప్రదాయంగ ధరించే సుగాలీ దుస్తుల్నే ధరిస్తారు. కాళ్ళకు గజ్జెలు కట్టుకొంటారు. గుండ్రా కారంగా తిరుగుతూ చేతుల చప్పట్లుకొడుతూ తప్పెట లేదా 'తట్టలతో' 'టకటక' అనే శబ్దాని కనుగుణంగా నృత్యంచేస్తారు. స్త్రీలు చేతులను పైకెత్తుతూ వెనక్కి తిప్పుతూ ముందుకి వంచుతూ ఉంటారు. ప్రతిసారి అందరూ, ఒకేసారి లయగా చప్పట్లు కొడతారు. పాట ఒకరు పాడుతుండగా మిగిలిన వారంతా వంత పాడుతారు. వీరి పాటలను వీరి గురువైన 'సేవలాక్' మీదనే ఎక్కువగా పాడు తారు. మొదటిగా గుండ్రాకారంగా నిలబడి చేతులతో ముందరికి వంగి చప్పట్లు కొడుతూ పాడేపాట. ఈ పాటలను వారికి యిష్టమున్న అడుగునే వేస్తూ పాడతారు. పలానా అడుగులూ పలానా పాట పాడాలనే నియమం లేదు. వారి పాటలు ఇలా వున్నాయి.

కోయినారియే కోచళోసోసో
కోయినారియే కూణినచోడో
కోయినారియే శంకనచోడో
కోయినారియే కాయ్ అంకుదీచ
కోయినారియే రవియ్యదీచ
సమసోలిలి జోర జానలిజో

వెంటనే గిర్రున తరిగి శరీరాన్ని కిందికి పైకి వంచుతూ లేస్తూ చేతుల్ని పైకెత్తి చప్పట్లు కొడుతూ గుండ్రాకారంగా తిరుగుతూ ఆడే సమయంలో పాడే పాటను ఒకరు పాడుతుండగా మిగిలినవారంతా వంత పాడతారు.

బాలెపెంచనే వెంటాపర్ రెడి బోలిరీచ
రెడి బోల రీచక్ జినం దేకరేచ
సావుకార్ భీకి య్యార్ చోరలూట్ రేచ
బాయేపెంచనే వెంటాపర్ రెడి బోలిరేచ
రెడి బోలి రీచక్ జనం దేకరేచ
సావుకార్ హనుమంతరెడ్డిర్ చోరలూటరేచ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బాఏ పెంచనవెంటావర్ రెడి బోలదీచ
రెడిబోల రీవక్ జనం డేకరేచ
సావుకార్ రంగార్ చోరటాటరేచ
బాఏ పెంచన వెంటాపర్ రెడి బోయిరేచ
రెడి బోలరేచక్ జనం రేకరేచ
సావుకార్ నాజిర్ చోర టాటరేచ

ఇంకొ పాటలో ఒక్కో చరణం అయిపోగానే గుండ్రాకారంగా వుండే వారంతా విడిపోయి ఇద్దరూ ముగ్గురు చేరి వెంటనే ఇంకో చరణం పాడి తర్వాత అందరూ ఒకచోట గుమిగూడి గుండ్రాకారంగా తిరగటం, చప్పట్లు బిరబిరా కొట్టటం, నృత్యం బిరబిరా చేయటం వుంది అలాంటి పాట

రస్త రస్తగాయితే లిమిలిక్ బజ్జేయే
పైసా ఫోలింగ్ మేన జోకిటరాద
జాకిటి ఫాడవే ఆవే గీచ
ఒర మొలసగాద

రస్తర స్తగాయిలే లిమిలిక్ బుజ్జాయే
పైసాఫోలేంగ్ మన సోడోదరాద
సాడో ఫాటనే ఆవగోచ
ఓరమొలసగాద.

రస్తర స్తగాయిలే లిమిలిక్ బజ్జాయే
పైసాఫోలింగ్ మన ఛంటియ్యాదరాద
చంటియ్యా ఫాటనే ఆవగోచ
ఓరమొలసగాద

రస్తర స్తగాయిలే లిమిలిక్ బజ్జాయే
పైసాఫోలింగ్ మన ఆడకాంట్ దరాద
ఆడకాంట్ తూటనే ఆవగోచ
ఓర మొలసగాద.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ర స్తర స్తగాయిలే లిమిలక్ జిజ్జాయే
పైఫో లేంగ్ మన కమ్మలదరాద
కమ్మల తూటనే ఆవగోచ
ఓరమొలసగాడ

ర స్తర స్త గాయిలే లిమిలిక్ బజ్జాయే
పైసాపోలింగ్ మన గోలుసు దరాద
గొలుసు తూటానే ఆవగోచ
ఒరమొలసగాడ

ర స్తర స్తగాయిలే ఆమిలిక్ జిజ్జాయే
పైసా ఫోలింగ్ మన పైనా దరాద
నైనా తూటోవే అవగోచ
ఓర మొలసగాడ

ర స్తర స్తగాయిలే ఆమిలిక్ బజ్జాయే
పైసా పోలింగ్ మనసత్తుదరాద
సత్తు తూటోనే ఆవగోచ
ఒరమొలసగాడ.

సుగాలీలు నివసించే స్థలానికి తండ (తాండా) అని పేరు, వీరిని 'లంబా డీలు' అని పిలుస్తారు. వీరి నృత్యాల్లో పాడుకోనే మరికొన్ని పాటలు.

ఖాశీయా మాఏలేక సోరి పోలేరిచ
ఖాశీమాయా ఏలే సానేరి ఫీరేరిచ
పానకకు ఛరే పెంచిధారి మోటో
పెంచిధారి మోటో వోకడ ఒరచోటి

ఖాశీయాకు ఏలే సపారి రిఫోలేరిచ
ఖాశీయాకు ఏలే సపారి ఫీంరిచ
సపారికమ్ ఛరే పెంచి ధారిమొటో
పెంచిడారిమొటో వో కడ ఒరచోటి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కాళగోడశేఒర్ బేటి ఏ
కాళలింగళ మామా బేటిబేటి
మశాల్ మండారియే కాళంగళ మాయా
రతడ ఘోడ శేపర్ బేటి ఏ
రతడ్ లింగళ మాయ బేటి బేట
వజా వజారియే రతడ్ అంగళమాయ
వేళ ఘూడశేపర్ బేటిఏ
వేళ అంగళమువం బేటిబేట
ముగ్గుకడారియే వేళ అంగళ మాయ

ఇంకా సుగాలీల మీద ఇతరులు తెలుగులో పాడే పాటలుకూడా ఉన్నాయి. ఈ పాటలు సుగాలీ నృత్యం ఇతరులు నేర్చుకొన్నపుడు పాడే పాటలు అవి-

1. ఏమె సుగాల పాపిడి బాసతో బగలిడుదువు
బాసగోసా నాకు తెలవదు తెలుగులో తెగచెప్పుము ॥ఏమె॥

ఏమె యర్రాగుం టాకుపోయి నేను యర్రపావడ తెచ్చితి
మర్రపావడ కట్టుకోని రైకకావా లంటివి ॥ఏమె॥

ఏమె రేనిగుంటాకుపోయి రైక వకటి తెచ్చితి
రైక ఏమో తొడుక్కొని పైట కావాలంటివి ॥ఏమె॥

ఏమె పొప్పరికి పోయి నేను పైట వకటి తెస్తిని
పైట ఏమో వేసుకొని పూలు తెమ్మని చెప్పితివి ॥ఏమె॥

ఏమె పులివెందులకు పోయి నేను పూలు ఏమె తెచ్చితి
పూలు ఏమె పెట్టుకొని సబ్బు కావాలంటివి ॥ఏమె॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అ) **సిద్దీ నృత్యం :-** హైదరాబాద్ ప్రాంతంలోని సిద్దీలు చేసేది సిద్దీ నృత్యం. ఇది భారతీయేతరమైన జానపద నృత్యం. పుట్టుకతో సిద్దీలు ఆఫ్రికన్లు. 14వ శతాబ్దం మధ్య భాగంలో (అరబ్బులు, టర్కీలు, ఇరానీలు వంటి ఇతర ముస్లింలతోపాటు) హైదరాబాదుకు బానిసలుగా వలస వచ్చారు. నవాబు సేనల్లో నియమితులై నిజాం ప్రత్యేక అంగరక్షక దళంగా ఏర్పాటయినారు. అంతేగాక నిజాం సైన్యంలోని అద్వితీయ అశ్వదళాలుగా వారు పేరు గాంచారు. వీరి నృత్యాల్లో వాటి పూర్వపు ఆఫ్రికారీతులు ఇంకా నిలచాయి. అలాంటి యుద్ధ నృత్యాల్లో 'ఖడ్గనృత్యం' ఒకటి. ఇది వివాహ సందర్భాల్లో చేస్తారు. నృత్యగాళ్ళు రంగురంగుల లుంగీలు ధరించి నడుమ పటకాలో బాకు బిగించి చేతిలో ఖడ్గం ధరించి నృత్యం చేస్తారు. నృత్యగాళ్ళు అర్ధవలయాకృతిలో ఏర్పడి వెనక గానమాలపించగా రకరకాల ఖడ్గయుద్ధ రీతులు ప్రదర్శిస్తారు. వేగం ఎక్కువయ్యే కొద్దీ నృత్యం పరాకాష్ఠనందుకోగా నృత్యగాళ్ళు బాకుల్ని నోట కరుచుకొని పైకెగురుతారు. నవదంపతుల్ని ఆశీర్వదించే నినాదాలు చేస్తూ నృత్యంతో రంగం అవతలికి వెళ్తారు డప్పు వాద్యం సిద్ధినృత్యానికి భిన్నంగా వుంటుంది. దీని రీతి ఎక్కువ ప్రసన్నం నృత్యమనటం కంటే వాద్యగోష్ఠి అనవచ్చు.[37]

ఇ) **బతకమ్మ :** బతకమ్మ నృత్యం తెలంగాణాలో ప్రాముఖ్యం. ఇది స్త్రీలు వేసే నృత్యం. అన్ని కులాలవారు ఈ నృత్యాన్ని వేస్తారు. ఈ నృత్యం ప్రతి ఏడాది ఆశ్వయుజ మాసంలో చేస్తారు. 'బతుకమ్మ'ను పూలతో పేరుస్తారు. 'బతకమ్మ పండగ' అనే పేరుతో వైభవంగా జరుపుతారు. ఇది తొమ్మిది రోజులు జరుగుతుంది. చివరిరోజు 'సద్దుల బతకమ్మ' ఇది పెద్ద పండుగ. మొదటి ఎనిమిది రోజులు చిన్న ఆడపిల్లలు, పెళ్లి కెదిగిన అమ్మాయిలు ఆడుకుంటారు. అంతా కలిసి బతుకమ్మను పూలతో పేరుస్తారు. బతకమ్మ చుట్టూ చేరి సాయంత్రం చేతులతో లయాత్మకంగా చప్పట్లు చరుస్తూ గుండ్రాకారంగా తిరుగుతూ పాటలు పాడుతారు. పాటల్లో చివరిగా ఊతపదం 'ఉయ్యాలో - వలలో - చందమామ' అనేవి ముఖ్యం. చివరిరోజు నవమిరోజు 'బతకమ్మ'ను నదిలో లేదా బావిలో వేసి వస్తారు. బతకమ్మను అలా చేస్తే పెళ్లిళ్లూ తొందరగా అవుతాయని జానపద స్త్రీల నమ్మకం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ నృత్యంలో పాడే పాటలు ఇలా వున్నాయి.

రామ రామ రామ ఉయ్యాలో
రామనే సీరామ ,,
అయ్యయ్యో సీరామ ,,
అయ్యయ్యో ఓరామ ,,
యిద్దరక్క సెల్లెండ్లను ,,
పక్కూరికిచ్చి ,,
పక్కడే మాయన్న ,,
వచ్చన్నపోడు ,,
యెట్లొద్దు సెల్లెలా ,,
వేరడ్డమాయె ,,

బతకమ్మకు సంబంధించిన జానపదకథలు రెండు ప్రచారంలో ఉన్నాయి. శ్రీపాద గోపాలక్రిష్ణమూర్తిగారు సేకరించిన పాట ఇలా వుంది.

శ్రీ లక్ష్మిదేవియూ చందమామ
సృష్టి బతుకమ్మయ్యె ,,
పుట్టినా రీతి చెప్పవే ,,
బట్టు నారసింహ్మ కవి ,,
ధర్మాంగుడను రాజు ,,
వా రాజు భార్యయు ,,
అతి సత్యవతియనూ ,,
నూరు నోములునోమి ,,
నూరు మందిని గాంచె ,,
వారి గురుపులాయె ,,
వైరులచే అతమైరి ,,
తల్లిదండ్రులపుడూ ,,
తరగని సోకంబున ,,
దన రాజ్యములను బాసి ,,
దాయాదు:ను బాసి ,,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వనితతో వా రాజు ,,
వనమందు నివసించె ,,
కలికి లక్ష్మిని గూర్చి ,,
ఘనతపం బొనరించె ,,
ప్రత్యక్షమై లక్ష్మి ,,
పలికెవర మడిగమని ,,
వినుతించె కాడుచు ,,
వెలసి గర్భమున ,,
పుట్టమని వేడగా ,,
పూబోని వరమిచ్చె ,,
సత్యవతి గర్భమున ,,
జన్మించె లక్ష్మి ,,
వంతలో మునులును ,,
అక్కడికి వచ్చిరి ,,
కపిల గాలవును ,,
కశ్య పాంగిరసులను ,,
అత్రివశిష్టులు ,,
ఆకన్నియను జూచి ,,
బతుకనే యీ తల్లి ,,
బతుకమ్మ యనురంటి ,,
పలుతరి వరమంది ,,
ప్రేమగా తలిదండ్రి ,,
బతుకమ్మ యనుపేరు ,,
ప్రజలంతా అంటారు ,,
తాను ధన్యుడనుచు ,,
తను బిడ్డతో వా రాజు ,,
నిజ పట్టనమున వేగె ,,
నేల పాలించగా ,,
శ్రీమహా విష్ణువు ,,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చక్రాం కాడనుపేర ,,
రాజు వేషంబున ,,
రాజు యింటికి వచ్చి ,,
యిల్లింట మనువుండి ,,
అతివ బతకమ్మను ,,
పెండ్లాడి కొడుకులా ,,
పెక్కుమందిని గాంచె ,,
ఆరువేల మంది ,,
అతి సుందరాంగుడు ,,
ధర్మాంగుడను రాజు ,,
తన భార్య సత్యవతి ,,
సరిలేని సిరులతో ,,
సంతోష మొందిరీ ,,
టవేలిపై బ్రతకమ్మ ,,
శాశ్వితంబుగ వెలసె ,,

పై గేయం ప్రకారం బతకమ్మ శాశ్వితంగా వెలిసింది ఆమె పేరుమీదనే యీ పండగను జరుపుకొంటున్నారు. ఈ కథలో బతకయ్య శ్రీ మహావిష్ణువు, బతకమ్మ శ్రీమహాలక్ష్మి.

మరోకథ పౌరాణిక సంబంధం. గౌరీదేవి మహిషాసురుని చంపి ఆ అలసటతో ఆశ్వయుజ శు॥ మొదటినాడు మూర్ఛపోయింది. ఆమె మూర్ఛను తీర్చటానికి స్త్రీలందరు గుమిగూడి పాటలు పాడారు. పదవరోజు ఆమెకు తెలివి (స్పృహ) వచ్చింది. మూర్ఛపోయిన మహిషాసుర మర్దనిని 'బతుకమ్మా' అని తిరిగి జీవించమని ప్రార్థించారు. అపుడామె మరలా బతికింది.

బతుకమ్మ పండగ చేయటంలో ముఖ్యం లక్ష్మీపార్వతుల్ని పూజించడమే. పెళ్ళికాని యువతులు బతకమ్మ నోమునోమితే మంచి భర్తలు దొరుకుతారని తెలంగాణా జానపద స్త్రీల నమ్మకం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పాద సూచికలు

1. Alan Dundes – The study of Folk lore P – 2
2. ఇప్పటికి కూచిపూడి నాట్యానికి భరత నాట్యంతో సమానంగా శాస్త్ర గౌరవం పండితులు ఇవ్వకపోవటాన్ని ఈ సందర్భంలో స్మరించాలి.
3. Walter Terry – Folk Dancing in America (PP. 370-371)
4. Joann wheeler KealiinohomoKu-Folk Dance (PP. 382-383)
5. ,, ,, ,, ,, (P. 383)
6. Curt Sachs, world Histary of the Dance (P. 216)
7. Arnold Haskell, The wonderful world of Drama (P. 50)
8. Joann wheeler keallinohomoku, Folk Dance, (P. 384)
9. Marshall Stearns and Jeansteams, Jazz Dance, The story of American vernacuiar Dance (New Yark. Macmillanco : Landon collier – Macmillan Ltd,, 1968)
10. Joann wheeler KealiinohomoKu, Folk Dance P. 385
11. ,, ,, ,, ,, ,, P. 386
12. ,, ,, ,, ,, ,, P. 386
13. ,, ,, ,, ,, ,, P. 386
14. ,, ,, ,, ,, ,, P. 387
15. Frojesh Banerji, The folk dance of India P. 1
16. ,, ,, ,, P. 1, 2
17. ,, ,, ,, P. – 2
18. ,, ,, ,, P. – 4
19. ,, ,, ,, P. – 4
29. ,, ,, ,, P. – 6
21. ఊట్ల కొండయ్య (అనువాదం) భారతీయ జానపద నృత్యాలు పుట. 27-40

(కపిలా వాత్స్యాయన్, సచ్చిదానంద వాత్స్యాయన్)

22. ,, ,, ,, పుట - 41 - 45

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

23. ,, ,, ,, పుట - 57 - 59
24. ,, ,, ,, పుట - 59 - 61
25. ,, ,, ,, పుట - 61 - 67
26. ,, ,, ,, పుట - 67 - 74
27. ,, ,, ,, పుట - 75 - 81
28. ,, ,, ,, పుట - 81 - 83
29. ,, ,, ,, పుట - 85 - 93
30. ,, ,, ,, పుట - 93 - 97
31. ,, ,, ,, పుట - 97 -102
32. ,, ,, ,, పుట-103 - 106
33. ,, ,, ,, పుట - 106-119
34. ,, ,, ,, పుట- 119 - 123
35. చూ. మూడవ అధ్యాయం కోలాట నృత్యం.

36. ఊట్లకొండయ్య అనువాదం "భారతీయ" జానపద నృత్యాలు. పుట - 124 - 141

37. ,, ,, ,, పుట - 147 - 148

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉపసంహారం

జానపద కళారీతుల్ని వివరించడానికే ప్రయత్నం చేశానే తప్ప శిష్ట నృత్య రీతుల్లో ప్రవహిస్తున్న జానపద నృత్య లక్షణాలను ప్రత్యేకించి పరిశీలించడానికి ప్రయత్నించలేకపోయాను. ఈ పని అటు శిష్టనృత్యరీతులు తెలిసిన వారూ, ఇటు జానపద కళారీతులు తెలిసినవారు ముందు ముందు ప్రయత్నించ వలసి ఉంటుంది.

నృత్యకళాకారులు చేసే రంగస్థల నిర్మాణం, ఆహార్యం, సంగీతం మొదలైనవీ, ఆహారపు టలవాట్లు, విహార నియమాలు గాత్రపోషణ పద్ధతులు, నాటువైద్యం మొదలైన అంశాలు ఈ గ్రంథంలో చేర్చలేదు. వీటిని ప్రత్యేకంగా పరిశోధించాల్సిన అవసరం కనిపిస్తున్నది.

జానపద కళారూపాల్లో కనిపించే తాత్విక దృక్పథం ప్రాపంచిక జ్ఞానం కూడా పరిశీలించదగిన అంశాలు కళాకారులతో జరిపిన సంభాషణవల్ల ఇలాంటి అంశాలు చాలా ఉన్నాయని తెలుస్తుంది. చివరిగా గుర్తించిన అతి ముఖ్యమైన అంశాన్ని విన్నవిస్తాను. ప్రభుత్వపరంగా గానీ, విద్యా సంస్థల్లోగానీ జానపద కళాకారులమీద కన్పిస్తున్నంత అనురాగం ఆప్యాయత ఆ కళాకారుల మీద కనిపించటంలేదు. నేను చర్చించిన నృత్యరీతుల్ని తమ జీవనోపాధికి వాడుకొంటూ కళే తమ జీవితపరమావధిగా, స్వధర్మంగా బ్రతుకుతున్న కళాకారులందరూ కడుపేదవారు. వీళ్ళలో కొందరికి కొద్దోగొప్పో వ్యవసాయం ఉండగా ఆసాదులు, గొరవయ్యలు, తప్పెట కళాకారులు, ఉరుమలోల్లు మొదలగువారికి ఏ జీవనాధారమూ లేదు. వీళ్ళ బొందెలలోనే ఈ కళారూపాలు శాశ్వతంగా కనుమరుగయ్యే ప్రమాదముంది. శిక్షణ శిబిరాల ద్వారా జీవనోపాధి కల్పించి ఈ కళాకారులను ప్రాచీనతా కళకి ప్రతిరూపంగా గౌరవించాల్సి ఉంటుంది. వర్తమాన కాలంలో ఈ కళల్ని భద్రపరుచుకోవాలి. కళాకారులకి చేయూతనివ్వాలి. ఇది మనందరి విధి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆధార గ్రంథాలు

1. అన్నమాచార్యులు, తాళ్ళపాక 1976 - శృంగార సంకీర్తనలు సంపుటం - 12 తిరుమల తిరుపతి దేవస్థానం ప్రచురణ తిరుపతి.

2. అనంతకృష్ణశర్మ, రాళ్ళపల్లి - నృత్తరత్నావళి జాయపసేనాని (అనువాదం), ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ ప్రచురణ.

3. ఆచార్య సి. ఆర్. (1989) - కూచిపూడి ఆరాధనా నృత్యాలు - ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ.

4. ఎఱ్ఱాప్రెగ్గడ, హరివంశం.

5. ఎల్లోరా (1960) మన ప్రాచీన కళలు పుట్టుపూర్వోత్తరాలు

6. కుటుంబరావు, కొడవటిగంటి, కళలు - సారస్వతం ఎవరికోసం (మావో-సే-టుంగ్ అనువాదం)

7. కృష్ణకుమారి, నాయిని (1977) తెలుగు జానపదగేయ గాథలు.

8. కృష్ణారెడ్డి చిగిచర్ల (1984) ధర్మవరం తాలూకా జానపద గేయాలు
   1987 — గ్రామీణ సంస్కృతి [అనంతపురం జిల్లా జానపద గేయాలు.
   1989 — జానపద కళారూపం - చెక్కభజన జానపద యువకళాకారుల సంఘం రిజిష్టర్ 245/88 ప్రచురణ సుబ్బరావుపేట, ధర్మవరం మండలం, అనంతపురం జిల్లా.

9. గోపరాజు కొలువి, సింహాసన ద్వాత్రింశిక

10. జాగృతి (1984) దీపావళి ప్రత్యేక సంచిక

11. తిక్కనామాత్యుడు, ఆంధ్రమహాభారతం (విరాటపర్వం)

12. దొణప్ప, తుమాటి (1975) జానపదకళా సంపద నిర్మలా పబ్లికేషన్స్ విశాఖపట్నం
   (1972) తెలుగులో కొత్తవెలుగులు. రేడియో ప్రసంగాలు (సం 1)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

13. దేవకి, యం.కె (1983) తెలుగు బాలగేయ సాహిత్యం

14. నన్నయ - ఆంధ్ర మహాభారత (ఆది పర్వం)

15. నన్నెచోడుడు - కుమార సంభవం

16. నారాయణరెడ్డి, సి, (1988) కర్పూర వసంతరాయలు. ఏమెస్కో ప్రచురణ.

17. నారాయణచార్యులు, పుట్టపర్తి, శివతాండవం.

18. నాట్యకళ, మాసపత్రిక, జానపద, కళోత్సవ సంచిక (1970 ఫిబ్రవరి, మార్చి.)

19. బ్రహ్మయ్య, భాస్కర, పరిష్కర్త బ్రహ్మానంద హెచ్. యస్., గుత్తి చరిత్ర (1988) (బుర్రకథ) రాయలకళాగోష్ఠి ప్రచురణ అనంతపురం

20. మాధవశర్మ జమ్మల మడక - నాట్యవేదం - అభినవ భారతి గుంటూరు (1957).

21. రఘుమారెడ్డి. యెల్దండ - (1988) పల్లె పదాలలో ప్రజాజీవనం-స్వీయ ప్రచురణ.

21. రామమూర్తి, జి - వి, (1982) నవరణ - దేశీబుక్ డిస్ట్రిబ్యూటర్స్ విజయవాడ.

22. రామరాజ భూషణుడు - వసుచరిత్ర

23. రామకృష్ణ, నటరాజ -

1964 - నర్తన కథ -
1968 - దాక్షిణాత్యుల నాట్యకళ
1970 - నృత్యజ్యోతి
1970 - నర్తనరాణి
1971 - నృత్యకళ
1984 - పేరిణి శివతాండవం
1984 - నవజనార్ధనం
1984 - ఆంధ్రనాట్యం

24. రామరాజు, బిరుదురాజు - (1958) తెలుగు జానపదగేయ సాహిత్యం స్వీయ ప్రచురణ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

25. లింగారెడ్డి గోపు (1982) తెలంగాణా గ్రామీక గేయాలు -
26. లక్ష్మణన్ చెట్టియార్, ఎస్. ఎమ్. ఎన్. నరసింహానాయకల్, ఎస్ - (1982) తమిళనాడు జానపద సాహిత్యం - సంస్కృతి.
27. వాత్సాయన్, కపిలా (1960) భారతీయ జానపద నృత్యాలు వాత్సాయన్, సచ్చిదానందా అనువాదం ఊట్ల కొండయ్య
28. శ్రీకృష్ణదేవరాయలు - ఆముక్తమాల్యద
29. శ్రీరామ అప్పారావు, పోణంగి (1962) నాట్యశాస్త్రం (గుప్తభావప్రకాశ సహితం) ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ
30. శ్రీనాథుడు - కాశీఖండం, క్రీడాభిరామం, పల్నాటి వీరచరిత్ర
31. శ్రీనివాసులు, కామిశెట్టి (కూర్పు) (1977) అన్నమాచార్య సంకీర్తనలు తిరుమల తిరుపతి దేవస్థానం తిరుపతి.
32. సంగ్రహాంధ్ర విజ్ఞాన కోశం - (సంపుటి - 4)
33. సత్యనారాయణ, కంభంపాటి - (1981) ఆంధ్రుల చరిత్ర - సంస్కృతి (సంపుటి-1) హైదరాబాద్ బుక్ ట్రస్ట్
34. సత్యనారాయణ, విశ్వనాథ - కిన్నెరసాని పాటలు
35. సాంబశివరావు ఉ. (1988) జానపద గేయాలు జనం పాటలు
36. సుందరం, ఆర్వీయస్ - (1983) ఆంధ్రుల జానపద విజ్ఞానం-ఆ. సా. అకాడమీ.
1976 - జానపద సాహిత్య స్వరూపం
1978 - తెలుగు కన్నడ జానపదగేయాలు
37. సుబ్రహ్మణ్యం, పి. యస్. (1977) ద్రావిడ భాషలు - సరస్వతీ ప్రచురణలు అణ్ణామలైనగర్.
38. సోమనాథుడు - పాల్కురికి - బసవ పురాణం, పండితారాధ్య చరిత్ర

కన్నడం

1. ఆద్యరంగా జేయన్ (1968) భారతీయ రంగభూమి - నేషనల్ బుక్ ట్రస్టు ఇండియా
2. చిదానందమూర్తి, ఎం - 1968 కన్నడ శాసనగళ సాంస్కృతిక అధ్యయన (క్రీ. శ. 450-1150)

Forwarded Free of Cost And ... the Compliments of The Department of Education, Government of India, New Delhi

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

English

1. Anctote chuju and manchester, D. W. The Dance Encyle pedie (ed)
2. Banerji, Projesh - (1959) The Folk Dance of India - Kitabistan Allahabad.
3. Dundes, Alan - (1965) The Study of Folklore - University of California.
   Berkeley 1978 Essays in Folklori
   stics Folklore Institute
4. Dorson Richard M. - (1972) Folklore and Folklife (Ed.) The University of chicago press
5. Haskell Arnold - The wonderful world of of Dance.
6. Kealiinohomoku, Joann Wheeler - (1965) A Comparative Study of Dance as a consellation of motor Behaviors Among African and United States Negroes.
7. Mary Clarke and clement Crip – The History of Dance
8. Ram Artar VIR - Indian Dances (First Steps)
9. Speen, Hildegard, L - (1945) Folk Dances of South India.
10. Sachs, curst - World History of the Dance
11. Terry, Walter - Folk Dancing in America
12. Vastsyayan Kapila - (1980) Traditional Indian theatre : Multiple Streams.
    National Book Trust, India, New Delhi
13. Hildegard L. Spreen - (1945) Folk Dances of South India.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తప్పొప్పుల పట్టిక

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
2	7	అత్యుత్తకు	అత్యుత్తమ
2	25	తెలిపే	తెలిసే
8	28	అపయవాలుగా	అవయవాలుగా
8	7	పజీవ	సజీవ
9	5	శిష్య	శిష్ట
11	7	హాయసలుల	హోయసలుల
11	13	తంజావూరు లోని	వరంగల్లు జిల్లాలోని
12	16	జనాలయలో	జైనాలయములో
15	8	ఇతల	ఇతర
23	10	శశిమౌశిన	శశిమౌళిని
24	27	మల్లిణ	మల్హణ
25	12	ప్రచీన	ప్రాచీన
26	5	సాటలు	పాటలు
32	18	పీధుల్లో	విధుల్లో
39	22	నిరాకారస్యరూపు	నిరాకారస్వరూపుడు
40	9	నృత్తల	నృత్తం
50	6	అనారక	అనాగరిక
52	29	వేలెవేరే	వేరేవేరే
65	15	ఇత	ఇంత
79	17	వీరనృత్యం	వీరనృత్యం
80	24	పిల్లను	పుల్లను
136	9	మొదరి	మొదటి
137	5	పందిరి	[illegible]
144	20	రెండు రూపయల	[illegible]యల
151	11	ఉరిబయట	ఊరిబయట
152	27	చూడగగ్గది	చూడదగ్గది
161	25	చేసే కులంవారు	నేసే కులంవారు
164	12	ఆడుతున్నాడు	ఆడుతున్నారు

8312

గాంధీ భారతి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జానపద నృత్యకళ —డా॥ చిగిచర్ల కృష్ణారెడ్డి

ART OF FOLK DANCE —Dr. Chigicharla Krishna Reddy

జానపద నృత్యకళలను గురించి తెలిపే పరిశోధక గ్రంథం ఇది.

ఈ అంశంపై చాలా తక్కువ కృషి జరిగింది. నృత్యకళలపై వచ్చిన పరిశోధనలలో ఇది మొదటిదని చెప్పవచ్చు. ఈ పరిశోధకుడు స్వయంగా జానపద నృత్య కళాకారుడు. అందువల్ల ఎన్నో కళా మెలకువలు ఈ గ్రంథంలో కనిపిస్తాయి.

నృత్యాలు, నృత్య స్వరూప స్వభావాలు, నృత్య గేయాలు, నగర ఛాయలు కనిపించే నృత్యాల్ని ఈ గ్రంథంలో పరిశీలించారు. ముఖ్యంగా జానపద నృత్యాల్లో అడుగులు, ఆహార్యం, వాద్యాలు, వాద్యపుగతులు నృత్యానికి సంగీతానికి ఉండే సంబంధం గురించి వివరించారు.

సాహిత్యాలలో నృత్య సందర్భాలు, జానపద జీవితంలో, ఆటపాటల్లో ఉన్న నృత్యం, జానపదుల నృత్యాలు ఇలా జానపద జీవనంతో పెనవేసు కొన్న నృత్యాన్ని విడదీసి విడమరచి రూపొందించిన గ్రంథం ఇది.

జానపద నృత్యాలపై ఎంతో విలువైన సమాచారాన్ని సేకరించి మీ ముందుంచుతున్నారు రచయిత డా॥ చిగిచర్ల కృష్ణారెడ్డి.

—ప్రచురణకర్తలు.

Cover Printed at Sri Balaji Art Printers, Chikkadpally, Hyderabad-20.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar